ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 63 పేజీలు: 16 వెల: 6.50

**నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి**

**బావిలో విషవాయువు: 8మంది దుర్మరణం** 5లో


## ప్రవాసాంధ్రుల కోసం 33 అంతస్తుల ఐకానిక్ భవనం


ఐకానిక్ భవనం నమూనా

### అమరావతిలో నిర్మాణానికి ప్రణాళిక

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయిలో నిలిపేందుకు ప్రభుత్వ అడుగులు ముందుకు వేస్తోంది.అందులో భాగంగాపరిపాలన నగరంలో ప్రవాసాంధ్రుల ఐకానిక్ భవన నిర్మాణంలో మొదటి దశకు ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ (ఆంధ్రప్రదేశ్ నాన్‌రెసిడెంట్ తెలుగు సొసైటీ ఐకాన్ టవర్) టెండర్లు పిలిచింది. టెండరు దాఖలుకు ఈ నెల 10వ తేదీ వరకు గడువిచ్చింది. రూ.600 కోట్ల వ్యయపుటంచనాతోఅమరావతిలో జగన్ పక్కనబెట్టిన ఒక్కో కీలకప్రాజెక్టు కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టాలెక్కుతోంది. 2014-19 మధ్య ఎన్ఆర్‌టీ ఐకాన్ భవనానికి నాటి సీఎం చంద్రబాబు శంకుస్థాపన కూడా చేశారు. ఐకాన్ భవనంలో ఫ్లాట్ల కొనుగోలుకు 104 మంది ప్రవాసాంధ్రులు 33కోట్ల రూపాయల డబ్బు కూడా చెల్లించారు. భవన నిర్మాణం వేగం పుంజుకుంటున్న దశలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అమరావతిపై కత్తిగట్టిన జగన్ APNRT భవనాన్నీ మూలన పడేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో న్యాయపరమైన సమస్యలన్నీ అధిగమించి ఈ భవన నిర్మాణానికి మార్గం సుగమం చేసింది. ఎన్ఆర్‌టీఐకాన్ పేరుతో ఐదెకరాల్లో నిర్మించే భారీ భవనానికి సంబంధించి ఫౌండేషన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ టెండర్లు పిలిచింది. పోడియంతో కలిపి 36 అంతస్తుల ఎన్ఆర్‌టీ ఐకాన్ భవనాన్ని 3 దశల్లో నిర్మిస్తారు. మొదటి దశలో నిర్మించే ఫౌండేషన్‌కు ఇప్పుడు టెండర్లు పిలిచారు. తదుపరి బిల్డింగ్ సూపర్ స్ట్రక్చర్‌కు, ఆ తర్వాత బయటకు కనిపించే భాగానికి టెండర్లు పిలిచి నిర్మాణం చేపట్టనున్నారు. దాదాపురూ.600 కోట్ల అంచనా >>2

## ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు



### అవసరాన్ని బట్టి పిహెచ్‌సి, సిహెచ్‌సిలో వైద్యసేవలు
### అమరావతిలో మెగా గ్లోబల్‌మెడిసిటీ ప్రాజెక్టు
### కేన్సర్‌స్క్రీనింగ్ ప్రక్రియ మెరుగుపరచాలి
### వైద్యఆరోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100పడకల నుంచి 300 పడకల సామర్థ్యంతో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు స్థాపించేలా కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మొత్తం 175 నియోజకవర్గాలకుగాను 100 పడకలకు పైగా సామర్థ్యం ఉన్న ఆస్పత్రులు ఇప్పటికే 70 వరకు ఉన్నాయని, మిగిలిన 105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మాణం జరిగేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నిర్మించి, నిర్వహించేలా ఆలోచన చేయాలని, ఇందుకోసం ముందుకొచ్చే సంస్థలకు పరిశ్రమల తరహాలోనే సబ్సిడీలు ఇచ్చే విధానం రూపొందించాలని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రామీణ స్థాయి నుంచి వైద్య ఆరోగ్యసేవలను విస్తృతంగా పెంచుతామన్నారు. తరుణవ్యాధుల సమయంలో స్థానికంగా వైద్యసేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడా వైద్య సేవలు అందుబాటులో లేక రోగులు ఇబ్బంది పడ్డారనే సమస్య రాకూడదన్నారు.క్షేత్ర స్థాయిలోనే క్యాన్సర్ స్క్రీనింగ్ నుంచి కీలకమైన వైద్య పరీక్షలు అందుబాటులో ఉంటాయన్నారు.కీలకంగా ఆస్పత్రుల్లో అన్ని విభాగాల్లో వైద్యులు,పారా వైద్యసిబ్బంది అందుబాటులో ఉంచడానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు.రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూతో ఒక బాలిక మరణించిన సందర్భంలో వైద్యశాఖ అప్రమత్తం కావాలని, ఈ వ్యాధి ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

**వర్చువల్ వైద్య సేవలు:** విద్యవైద్య రంగాలు తమ ప్రాధామ్యాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో >>2

## పట్టాల పంపిణి తొలి అడుగు

### మంగళగిరిని అన్ని రంగాల్లో నం-1 చేస్తా: మంత్రి లోకేష్

**మంగళగిరి,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:** ఇళ్ల పట్టాల పంపిణీ తొలి అడుగు మాత్రమే అని, అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్ పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో నీరుకొండ గ్రామం, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్లపట్టాలను మంత్రి లోకేష్ బట్టలు పెట్టి స్వయంగా అందజేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నీరుకొండకు చెందిన 99మంది, మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన 199మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది. 2019లో మంగళగిరిలో పోటీచేయాలనే ఐడియా వచ్చిందన్నారు.నాకు పరిచయంలేని నియోజకవర్గం ఇది. 21రోజుల ముందునాకు మంగళగిరి టికెట్ ఇచ్చారని చెప్పారు. నేనేంటో మీకు తెలియదు, మీ సమస్యలేంటో నాకు అర్థంకాలేదు 2019ఎన్నికల్లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయా.దాంతో మరింతకసి పెరిగిందన్నారు.ఓడిపోయిన రెండోరోజు నుంచే కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడే నిశ్చయించుకున్నానని స్పష్టంచేశారు.ప్రతిపక్షంలో ఉన్నఐదేళ్లు మీకోసమే అహర్నిశలు కష్టపడ్డా. 26సంక్షేమ,అభివృద్ధికార్యక్రమాలు చేపట్టానని చెప్పారు.


శుక్రవారం మంగళగిరిలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న మంత్రి లోకేష్

**మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారు:** 2024 ఎన్నికల సందర్భంగా రచ్చబండ నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నా. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. మేం నివసిస్తున్న ఇళ్లకే పట్టాలు ఇవ్వాలని కోరారు. దూరంగా ఇస్తే పనులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడతామని తనకు చెప్పారు. 53వేల మెజార్టీతో నన్ను గెలిపించాలని అప్పుడు కోరా. ఎన్నికల సమయంలో సర్వేలు చేస్తారు. ఆ సర్వేల్లో కుప్పం, మంగళగిరిని చూస్తే మన మెజార్టీ తక్కువగా కనపడేది. నేను చంద్రబాబుతో పోటీ పడేందుకు ప్రయత్నిస్తా. ఇంతచేసినా తక్కువ మెజార్టీ ఏంటని అనుకున్నాం. ఎన్నికల తర్వాత కుటుంబ సభ్యులం బయట దేశానికి వెళ్లాం.అప్పుడు కుప్పం కంటే ఒక్కఓటైనా నాకు ఎక్కువగా వస్తుందని బాబుతో చెప్పా. కుర్రోళ్లు స్పీడ్ కాబట్టి అంత సీన్ లేదన్నారని, మంగళగిరి ప్రజలు చరిత్ర తిరగరాశారని సంతోషం వ్యక్తం చేశారు. గౌరవంగా బట్టలు పెట్టి, పసుపు, కుంకుమతో పట్టాలు ఇస్తానని చెప్పా,3వేలు పట్టాలు ఇచ్చేందుకు 6 రోజులు పడుతోంది. ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకే ఈ రోజు లోకేష్ మీ ముందుకు వచ్చాడు. మీరు ఏ బాధ్యత అయితే నాపై పెట్టారో ఆ బాధ్యతను నా భుజస్కంధాలపై మోస్తున్నా. మీరు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడేచెప్పా. అప్పుడే బాబుతో, పవనన్నతో పోరాడి నిధులు తెచ్చేందుకు బలమొస్తుందని చెప్పా. ఈ రోజు నాకు ఆబలం, శక్తిఇచ్చారు.అందుకే కేబినెట్‌లో మంగళగిరికి వంద పడకలఆసుపత్రి గురించి అడిగితే ఎవరూ కాదనలేదనీ >>2



శుక్రవారం బిమ్‌స్టెక్ దేశాల నేతలతో ప్రధాని మోదీ

## బిమ్‌స్టెక్ దేశాల్లో యుపిఐ అమలు

### ప్రధానిమోడీ పిలుపు

**బ్యాంకాక్,ఏప్రిల్ 4:** బిమ్‌స్టెక్‌సదస్సు కోసం థాయి లాండ్ పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ ఈదేశాల మధ్య చెల్లింపు వ్యవస్థలతో యుపిఐని అనుసంధానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ చర్యతో సభ్య దేశాల మధ్య వ్యాపారం వాణిజ్యం, పర్యాటకం కూడా అభివృద్ధిచెందుతాయన్నారు. అలాగే బిమ్‌స్టెక్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఏర్పాటుచేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆరవ బిమ్‌స్టెక్ >>2

## 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లు

### ఎంఎంసి ఛైర్మన్ పదవుల్లో టిడిపి-31, జనసేన-6, బిజెపి-1

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నామినేటెడ్ పదవుల కేటాయింపు కొనసాగుతోంది. అందులో భాగంగా 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల పేర్లను ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ఏఎంసీ ఛైర్మన్ పదవుల్లో 31 టీడీపీ, 6 జనసేన, 1 బీజేపీ నేతలకు కేటాయించిందీ ప్రభుత్వం. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అందుకోసం కసరత్తు జరుగుతోందని పేర్కొంది. నామినేట్ అయిన ఎంఏసీ ఛైర్మన్లుల్లో తుని అక్కమరెడ్డి సత్యవెంకట సూర్యనారాయణ రెడ్డి, రాప్తాడుకు సుధాకర్ చౌదరి, పత్తిపాడు బడ్డి మణి,పెడన బిమిని అనంత లక్ష్మీ(జెఎస్పీ),గుడివాడ చాట్రగడ్డ రవికుమార్, పొత్తూరు డిఎస్ గణేష్, దర్శి దారం నాగవేణి, పాయకరావుపేట దేవర సత్యనారాయణ, గన్నవరం గరికపాటి శివశంకర్(జెస్పీ) వేమూరు గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి, పర్చూరు గుంజి వెంకటేశ్వరరావు, ఐపూర్ జరపాల రాములుబాయి, ఉండి జగ్గుతా నాగరాజు,(జెస్పీ) విజ యనగరం కర్రోతు వెంకట, పాలకోలేకు కోడివిజయభాస్కర్, ఆలమూరుకు కొత్తపల్లి >>2

## లైంగిక వేధింపులతో మహిళ ఆత్మహత్య


నాగాంజలి(ఫైల్)

**రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 4ప్రభాత వార్త:** లైంగిక వేదింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి పన్నిండు రోజులు మృత్యువుతో పోరాడి శుక్రవారం మరణించింది. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఆమె మరణంపై ఆసుపత్రి తీరుపట్ల విమర్శలు వస్తున్నాయి. రాజమహేంద్రవరం బొల్లినేని ఆసు పత్రిలో పని చేస్తున్న ఎంజిఎం దీపక్ ఉద్యోగి లైంగిక వేదింపులు తట్టుకోలేక గత నెలలో ఫార్మసీ విద్యార్థిని సూసైడ్‌నోట్ రాసి మత్తు ఇంజెక్షన్‌తో ఆత్మహత్య ప్రయత్నంచేసింది. ఇది రాష్ట్రంలో సంచలనంగా మారింది. బాధితురాలు తల్లిదండ్రులు, >>2

## సచివాలయంలో అగ్నిప్రమాదం

### పూర్తిస్థాయి విచారణకు హోంమంత్రి అనిత ఆదేశం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం జరిగింది. రెండో బ్లాక్ లో ఉన్న బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న సచివాలయ సిబ్బంది వెంటనే ఫైర్ సేఫ్టీ, ఎస్పీఎఫ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన చేరుకున్న ఫైర్ సేఫ్టీ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. సచివాలయం అగ్ని ప్రమాద ఘటనపై తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేయాల్సిందిగా హోం మంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు. అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న బ్యాటరీ, యూపీ ఎస్ రూంలో ఫైర్ అలారం లేకపోవడంపై హోం మంత్రి ఆరా తీశారు. సచివాలయంలో అన్ని బ్లాక్ లలో ఫైర్ అలారంలను తనిఖీ చేయాలని హోం మంత్రి సూచించారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లుగా ప్రాథమికంగా గుర్తించినట్లు అధికారులు వివరించారు. అగ్ని ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫైర్ అడిట్ చేయించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ఫోరెన్సిక్ విభాగం కూడా ఈ ఆధారాలు సేకరిస్తుందన్నారు.సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పేషీలు ఉన్నాయి.


శుక్రవారం సచివాలయంలో అగ్ని ప్రమాద దృశ్యం

**అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు** 2లో

## బర్డ్‌ఫ్లూపై ఆందోళన అవసరం లేదు:సిఎం

**విజయవాడ, ఏప్రిల్ 4.ప్రభాతవార్తప్రతినిధి:** బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన అవసరం లేదని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.నరసరావుపేటలో బర్డ్ ఫ్లూ వైరస్ (బీ5వి1) లక్షణాలతో ఇటీవల బాలిక మృతి చెందిన ఘటనపై అధ్యయనం కోసం రాష్ట్రానికి వచ్చిన ఐసీఎంఆర్(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. నరసరావుపేటలో పర్యటన అనంతరం తనను కలిసిన ఐసీఎంఆర్ బృందంతో బాలిక మృతికి గల కారణాలను చర్చించారు. బాలిక నుంచి సేకరించిన నమూనాలలో బీ5వి1 లక్షణాలు బయటపడినప్పటికీ, ఇతర అనారోగ్య కారణాలు కూడా బాలిక మృతి చెందడానికి దారితీశాయని బృందం సభ్యులు చెప్పారు. ఉడికించని మాంసంతినడం, చిన్నారి కావడంతో వ్యాధి నిరోధకశక్తి లేకపోవడం, లెప్టోస్పిరోసిస్(ఎలుకల విసర్జనవల్ల వ్యాపించే వ్యాధి), అపరిశుభ్ర వాతావరణం కూడా మృతికి కారణాలుగా తమ అధ్యయనంలో తేలిందన్నారు. ప్రస్తుతం ఆ పరిసర ప్రాంతంలో ఎలాంటి బర్డ్ ఫ్లూ లక్షణాలు లేవని, 8 బృందాలతో సర్వే చేపట్టామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. చిన్నారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్థానికుల నమూనాలు పరీక్షించామని ఎవరికీ బర్డ్ ఫ్లూ లక్ష ణాలు లేవని చెప్పారు. దీనిపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని చెప్పారు. >>2

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్‌బుకింగ్‌లు

### ప్రస్తుతం 26 జిల్లా కేంద్రాల్లో ఆరంభం, 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దశల వారీగా అమలు: మంత్రి అనగాని


శుక్రవారం సచివాలయంలో స్లాట్ బుకింగ్ అవగాహన కరప్రతాన్ని, పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, అధికారులు

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ సేవలను శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్‌స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు. రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా, రిజిస్ట్రేషన్స్ అండ్‌స్టాంప్స్ ఐజీ హరి నారాయణ, అడిషనల్ ఐజీ ఉదయ భాస్కర్, జాయింట్ ఐజీలు రవికుమార్, సరోజలతో కలిసి స్లాట్ బుకింగ్ అవగాహన కరప్రతాన్ని, పోస్టర్‌ను మంత్రి సత్యప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సులభతరంగా సేవలు అందించాలనే సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ >>2

5-4pg2exHMNWJQE.qxd:5-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:46 AM Page 1





శుక్రవారం మంగళగిరిలో లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న మంత్రి లోకేష్

# పట్టాల పంపిణీ తొలి అడుగు

>> చెప్పారు. పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తున్నాం. కల్యాణ మండపాలు కడుతున్నాం. డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం కోసం భూగర్భ డ్రైనేజీ, నీరు, భూగర్భ గ్యాస్ అందిస్తాం. భూగర్భ కరెంట్ కూడా అందిస్తాం. మీరు పవిత్రమైన కార్యక్రమం కోసం వచ్చారు. దశాబ్దాలుగా అనేకమందికి శాశ్వత పట్టాల కోసం విజ్ఞాపనలు అందించారు. జిరాక్స్ ల కోసమే వేల రూపాయలు ఖర్చుపెట్టారు. ఎవరూ న్యాయం చేయలేదు. వేదికపై ఉన్న జనసేన, బీజేపీ, తెలుగుదేశం కలిసికట్టుగా మీ ఇంటికి వచ్చి కచ్చితమైన కొలతలు తీశారు. మీవద్ద నుంచి టీ కూడా తాగకుండా పారదర్శకంగా పట్టాలు అందజేస్తున్నాం. 3వేల కుటుంబాలకు వెయ్యి కోట్ల రూపాయల విలువైన పట్టాలు ఎన్డీయే ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. ఇది తొలిఅడుగు మాత్రమే. చరిత్ర రాసేం దుకు వచ్చా. మీ అందరి ఆశీస్సులతో అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. స్వచ్ఛ భారత్ లో మంగళగిరిని నెం.1గా చేయడమే నా లక్ష్యం స్వచ్ఛ మంగళగిరికోసం అధికారులు బాగా కష్టపడుతున్నారు. పూడిక, చెత్తను తొలగి స్తు న్నారు. 30రోజుల్లో వెయ్యిటన్నుల చెత్త బయటపడింది. స్వచ్ఛభారత్‌లో మంగళగిరిని నెం.1గా చేయ డమే నాలక్ష్యం. అధికారులు, ప్రజాప్రతినిధులుగా మేము కష్టపడతాం. ప్రతిరోజు చెత్త ఎత్తే కార్యక్రమం తీసుకుంటాం. పారిశుద్ధ్యకార్మికులు బాగా కష్టపడుతున్నారు. దయచేసి తిరిగి చెత్తవే యవద్దని కోరు తున్నా. చెత్తనురోడ్లపై వేయకుండా డస్ట్ బిన్‌లలో వేయాలని కోరుతున్నా. సంవత్సరం ఓపిక పడతా. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తా. రెండోఏడాది కర్రపట్టుకుని తిరుగుతత. ఎవరి ఇంటి ముందైనా చెత్త కన పడితే మిమ్మల్నేనిలదీస్తా. ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.మనలో కూడా మార్పు రావాలి. నాపై పెద్దబాధ్యత పెట్టారు. ఎన్నో ఆశలతో నన్ను గెలిపిం చారు. మొదటి పదినెలల్లోనే శాశ్వతపట్టాలు అందిస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు, నేను వ్యక్తిగతంగా ఇచ్చి న హామీలు నెరవేరుస్తా. వందపడకల ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తాం. అందుకు మీ అందరి సహకారాలుకావాలి. నేను ఎక్కడికి వెళ్లినా మంగళగిరి నా గుండెల్లో ఉంటుందని చెప్పారు.

# సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్‌బుకింగ్‌లు

>> డిపార్ట్‌మెంట్ అధికారిక వెబ్ సైట్ లో స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏ రోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి కొచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుక్ చేసు కోవచ్చని తెలిపారు. దీని ద్వారా ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకు నేందుకు వేచి ఉండాల్సి న అవసరం లేదన్నారు. అమ్మకందారులు, కొనుగోలుదారులు, సాక్షియులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు తమకు కుదిరిన సమయాల్లో వచ్చి పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ ఆధారిత అపాయింట్మెంట్లు మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గిస్తాయ న్నారు. ఈరోజున మొత్తం 26 జిల్లా ప్రధాన కార్యాల యాల రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని, మొత్తం 296 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో ఈ స్లాట్ బుకింగ్ సిస్టమ్ దశలవారీగా అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఇప్పటికే గాంధీనగర్, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేశామని, ప్రజల నుండి సానుకూల స్పందన వస్తోందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానం ద్వారా అన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి డాక్యుమెంట్ ప్రీపేర్ చేసుకొని ఫీజు కూడా కట్టేసి ఆ తర్వాత స్లాట్ బుక్ చేసుకుంటే సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చిన 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయిపోతుందన్నారు. ఒక వేళ స్లాట్ బుకింగ్ చేసుకోలేకపోయిన వారు సబ్ రిజిస్టార్ ఆఫీసుకు వస్తే సాయంత్రం ఐదు గంటల తర్వాత రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా రూ. ఐదు వేల రూపాయల ప్రత్యేక ఫీజు తీసుకొని రిజిస్ట్రేషన్లు చేస్తామని చెప్పారు. ఉగాది,రంజాన్ పండుగల సందర్భంగా వరుసగా వచ్చిన మూడు రోజుల సెలవుల్లో దాదాపు రూ.74 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఆదాయం లభించిందన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత ఆటోమ్యూటేషన్ను సులభతరం చేయడం కోసం రిజిస్ట్రేషన్ సాఫ్ట్ వేర్ ను రెవెన్యూ డేటాబేస్ తో అనుసంధానం చేశామన్నారు. ఇతర శాఖలతోనూ అనుసంధానం ప్రారంభించామన్నారు. ఈ ప్రక్రియ 2025 ఏప్రిల్ 15వ తేదీ నాటికి పూర్తవుతుందని తెలిపారు. ఈ అనుసంధానంతో ఆస్తిపై యాజమాన్యం ఉన్న వ్యక్తి మాత్రమే రిజిస్ట్రేషన్ చేయగలుగుతారని చెప్పారు. డబుల్ రిజిస్ట్రేషన్, నకిలీ డాక్యుమెంట్ల సృష్టి లాంటి రియల్ ఎస్టేట్ మోసాలను నివారించేందుకు శాఖ అనేక చర్యలు తీసుకుందన్నారు. ఆధార్ సేవలను రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. డాక్యుమెంట్లను సమర్పించినప్పుడు పార్టీల డిజిటల్ సంతకాలు కూడా తీసుకోబడతాయని, పేద ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో రెవెన్యూ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న, భూ యజమానులకు ఇబ్బందిగా ఉన్న నాలా యాక్ట్ ను రద్దు చేస్తున్నామన్నారు. 2024-25 ఏడాదికి రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గిందని అవినీతి పుత్రికగా ఉన్న ఒక పత్రిక వార్తలు రాసిందని, డబ్బు కోసం గడ్డితినే ప్రభుత్వం మాది కాదని అన్నారు. పేదల అభ్యున్నతి తోపాటు, అభివృద్ధిని కూడా సాధిస్తూ ఆదాయాన్ని పెంచుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం భూ అరచాకాలు చేసిందని, ఫ్రీ హోల్డ్ పేరుతో పెద్ద కుంభకోణానికి పాల్పడిందని విమర్శించారు.ంవెన్యూ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోదియా మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల శాఖలో వరుసగా తీసుకొస్తున్న సంస్కరణల కారణంగా అవినీతి తగ్గిపోయి పారదర్శకత పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఫేస్ లెస్, పేపర్ లెస్, క్యాష్ లెస్ గా రిజిస్ట్రేషన్లు జరపాలనేది తమ లక్ష్యమని చెప్పారు.

# ముంబయి ఇండియన్స్ ఆశలు చిత్తుచేసిన లక్నో సూపర్ జెయింట్స్

## 12 పరుగుల తేడాతో ముంబయి జట్టు ఓటమి

**లక్నో, ఏప్రిల్ 4:** ఐపిఎల్ 2025 సీజన్‌లో 15వ మ్యాచ్‌గా జరిగిన లక్నోసూపర్‌జెయింట్స్, ముంబయి ఇండియన్స్ జట్ల మధ్యజరిగిన శుక్రవారం మ్యాచ్ చివరివరకూ ముంబయి ఇండియన్స్ గెలుస్తుందన్న ధీమాను లక్నోజట్టు పటాపంచలుచేసింది. 12 పరుగులతేడాతో ముంబయిపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నోసూపర్‌జెయింట్స్ 20 ఓవర్లలో 203 పరుగులుచేసి ముంబయికి 204 పరుగుల లక్ష్యం విధించింది. అయితే కేవలం 191 పరుగులుమాత్రమే చేసిన ముంబయి చేతులెత్తేసింది. ముంబయి స్టార్‌ప్లేయర్ సూర్యకుమార్‌యాదవ్ ఒక్కటే అద్భుత బ్యాటింగ్‌చూపించాడు. 43 బంతుల్లో 67 పరుగులుచేసారు. ఇందులో తొమ్మిది ఫోర్లు ఒక సిక్స్ బాదాడు.చివరి ఓవర్‌లో ముంబయి గెలవడానికి 22 పరుగులు అవసరం అయింది. మొదటి బంతికి సిక్స్‌కొట్టిన కెప్టెన్ హార్థిక్‌పాండ్యా రెండో బంతికి 2 పరుగులుతీసాడు. మూడో బాల్ డాట్ అవ్వగా నాలుగోబాల్‌కూడా డాట్‌చేసాడు. బౌలర్ ఆవేశ్‌ఖాన్ ఇక ఐదో బంతికి కేవలం సింగిల్ మాత్రమే వచ్చింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఎల్ఎస్‌జి 20 ఓవర్లలో 8 వికెట్లనష్టంతో 203 పరుగులుచేసింది. ఓపెనర్లు మిచెల్‌మార్ష్,మార్క్‌రమ్‌లు అద్భుత ఓపెనింగ్ అందించారు. మార్ష్‌కేవలం 31 బంతుల్లో 60 పరుగులుచేసాడు. ఇందులో రెండు సిక్స్‌లు తొమ్మిది ఫోర్లు ఉన్నాయి.

# 100 పడకల ఆసుపత్రులు

>> అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధి కారులకు చెప్పారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ స్థాయిలో వైద్యులు అందుబాటులో లేని సమయంలో రోగులకు వర్చు వల్ విధానంలో ప్రాథమిక సేవలు అందేలా చూడాల న్నారు. అన్యారోగ్యం బారిన పడిన తర్వాత వైద్యసేవలు అందించే పరిస్థితి నుంచి ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకునేలా అవగాహన కల్పించాల న్నారు. ఆహారపు అలవాట్లను, జీవన విధానాన్ని మార్చు కోవడం ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్ వంటి వ్యాధు ల నుంచి చాలావరకు బయటపడవచ్చన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. గతం లో ఎన్నడులేని రీతిలో ఈ టెస్టులు ప్రజలకు అందుబా టులోకి తీసుకుని వస్తామన్నారు.రాష్ట్రంలో వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. త్వరలో భారీ స్థాయిలో పెట్టుబడులు రానున్నాయి. పలు మెడికల్ కాలేజీలు ఏర్పాటు కాబోతున్నాయి. వీటికి సంబంధించి ఇప్పటికే ఒప్పందాలు జరిగాయి అని తెలిపారు. ఉద్యోగులు, జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు ఇచ్చామని, సంచార వైద్యం కింద 200కి పైగా వాహనాలు ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్ లాంటి కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వైద్యసేవల్ని మరింత విస్తృత పరచాలని చెప్పారు. అమరా వతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ దేశాలన్నీ వైద్యం కోసం అమరావతి వచ్చేలా అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని చెప్పారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అధికారులకు చెప్పారు.

**కొత్తగా 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లు :** రూ.32.5 కోట్లతో 25 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను బలోపేతం చేయడంతో పాటు, కొత్తగా మరో 13 డ్రగ్ డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సమావేశంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ఏరియాలోని పీహెచ్‌సీల్లో వైద్య ఖాళీల భర్తీ, విజయ నగరంలో కొత్తగా 8డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు, ఎన్టీఆర్, విజయనగరం, బాపట్ల జిల్లాల్లో డయాలసిస్ మెషిన్లు పెంచడం, కొవ్వూరునిడదవోలు సీహెచ్‌సీలను అప్‌గ్రేడ్ చేయడం తదితర అంశాలపైన మార్గదర్శకాలు జారీ చేశారు.

**కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్:** కుప్పంలో అమలు చేస్తున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అభివృద్ధి చేసిన వినూత్న ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం డిజిటల్ నెర్వ్ సెంటర్ (డీవిడి) పురోగతి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి ఆరోగ్య సంరక్షణ అందించడానికి డిజిటల్ నెర్వ్ సెంటర్ దోహదపడుతుంది. దేశంలోనే అత్యధికంగా 4.47 కోట్ల (88 శాతం) మందికి రాష్ట్రంలో అభా కార్డులు జారీ అయ్యాయి. అలాగే, పీఎం జన్మాన్‌లో భాగంగా టీబీ ఎలిమినేషన్ కింద 82,693 గిరిజనులకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ చేయగా 5,072 మందికి పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 10,11,461 మంది గిరిజనులకు స్క్రీనింగ్ చేయగా 1,977 మందికి సికిల్ సెల్ ఎనీమియా పాజిటివ్‌గా తేలింది.రాష్ట్రంలో 95.60శాతం జనన, మరణాల నమోదు జరిగింది. 13,26,621 శిశుఆధార్‌లు జారీఅయ్యాయి.?వ్యాధులను గుర్తించే దిశలో ఆరోగ్యకార్యకర్తలు విస్తృతంగా సర్వేలు నిర్వహించాలన్నారు. ఆరోగ్య శ్రీసేవలు విస్తృతంగా అందాలన్నారు.ఆరోగ్యబీమాపై అందరికి అవగాహన కలగాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్వా తిరుమల కృష్ణబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిమ్‌స్టెక్ దేశాల్లో యుపిఐ అమలు

>> సదస్సులో ప్రధాని మోడీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో స్థానిక కరెన్సీలో వ్యాపారాన్ని ప్రోత్సహించే మార్గాలను అన్వేషించాలనిసూచించారు. విపత్తు సంసిద్ధత పునరావాసంపై ఒకరికొకరు సహకరించుకునేందుకు భారత్‌లో బిమ్‌స్టెక్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ఫర్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ ఏర్పాటుగురించి ప్రస్తావించారు. ఇటీవలే మైన్మార్, థాయిలాండ్‌లో భూకంపం సంభవించింది. థాయిలాండ్‌లో ఈ విపత్తు తీవ్రత స్వల్పంగానే ఉన్నా మైన్మార్‌లో తీవ్ర ప్రాణ ఆస్తినష్టాన్ని చవిచూసింది. ఈ క్రమంలోమోడీనుంచి ఈ ప్రతిపాదన వచ్చింది. సదస్సులో బ్యాంకాక్ విజన్ 2030కి ఆమోదం లభించింది. బంగాళాఖాతంలో ఉమ్మడిశ్రేయస్సు భద్రతకు పరస్పరం కట్టుబడి ఉంటామని సభ్యదేశాలు అందులో స్పష్టంచేసాయి. బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ మహ్మద్‌యూనస్‌తోప్రధాని భేటీ అయ్యారు. బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా బ్యాంకాక్‌లో బంగ్లా చీఫ్‌తోపాటు మైన్మార్‌చీఫ్ మిన్ ఆంగ్ హ్లైయిర్‌తో కూడా భేటీ అయ్యారు. యూనస్ బాధ్యతలుచేపట్టాక భారత ప్రధానితో తొలిభేటీ ఇదే కావడం గమనార్హం. థాయిలాండ్‌నుంచి శ్రీలంకకు బయలుదేరిన మోడీ ఆదేశంలో మూడు రోజులపాటు పర్యటిస్తారు.

# అమరావతికి రండి:సీఎం చంద్రబాబు

**విజయవాడ ఏప్రిల్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** కృత్రిమ మేధలోనే కాదు క్వాంటమ్ టెక్నాలజీ రంగంలోనూ ముందంజలో ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.తదుపరి భారత్ పర్యటన సందర్భంగా అమరావతికి ఆహ్వానిస్తున్నామని,మా లక్ష్యాలను మీతో పంచుకుని భాగస్వాములమవుతాం అని ఓపెన్ ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్‌ను ఉద్దేశించి అన్నారు. ఏఐ ఇతర సాంకేతికతలను వినియోగించే విషయంలో భారత్‌లో చూపిస్తున్న సృజనాత్మకత ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. ప్రపంచాన్ని భారత్ అధిగమిస్తోందంటూ సామ్ ఆల్ట్‌మన్ చేసిన ట్వీట్‌పై సీఎం చంద్రబాబు రీట్వీట్ చేశారు. భారత్ ఇప్పుడే తన ప్రయత్నాన్ని ప్రారంభిస్తోంది. ఏఐ టెక్నాలజీలో ప్రధా కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది అని పేర్కొన్నారు.

# విడదల రజనీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి విడదల రజనీ ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఏపీ హైకోర్టులో విచారణ వాయిదాపడింది.ఈ కేసును నేడు విచారించిన ఏపీ హైకోరువచ్చే మంగళవారానికి వాయిదా వేసింది.విడదల రజని తరఫున న్యాయవాది తన వాదనల్లో రాజకీయ కక్షతో రజని పై కేసు నమోదు చేశారని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.

2021లో ఘటన జరిగిందంటూ ఇప్పుడు కేసు నమోదు చేశారుఈ కేసులో ఏ2గా ఉన్న ఐపీఎస్ జాషువా ఇచ్చిన స్టేట్మెంట్ ను ప్రస్తుత ఎంపీ లావు శ్రీకృష్ణదే వరాయలు సోషల్ మీడియా లో పోస్ట్ చేశారు లావు శ్రీకృష్ణదేవరాయలు గత ప్రభుత్వంలో రజనీతో పాటు ఒకే పార్టీలో అదే జిల్లాలో ఎంపీ గా ఉన్నారు ఇప్పుడు అధికార పార్టీలో ఉన్నారు. విజిలెన్స్ కు విచారణ లో ఏ2 ఇచ్చిన స్టేట్మెంట్ కి సంబంధించిన నివేదిక లావు శ్రీకృష్ణదేవ రాయలు బయట పెట్టరంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చుప్రభుత్వం సమయం కొరటంతో తదుపరి విచారణ వచ్చే మంగళ వారానికి ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

# కోలుకుంటున్న కొడాలి నాని

## బైపాస్ సర్జరీ సక్సెస్

**విజయవాడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా గుడిగాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు కు ముంబయిలోని ఏషియన్ హార్ట్ కేర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈ నెల 2న నిర్వహించిన బైపాస్ సర్జరీ విజయవంతమైనట్లు వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతురావు తెలిపారు. గురువారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ ఆసుపత్రి చీఫ్ సర్జన్ రమాకాంత్ పాండే సుమారు 8 నుంచి 10 గంటల పాటు శస్త్ర చికిత్స చేశారు. కొన్ని రోజులపాటు నాని ఐసీయూలో వైద్యుల పర్యవేక్షణలో ఉంటారు. ఆయన అవయవాలన్నీ బాగా స్పందిస్తున్నాయని వైద్యులు ధ్రువీకరించారు. మరో నెల రోజులపాటు నాని ముంబయిలోనే ఉంటారు. వీలైనంత త్వరగా ఆయన కోలుకుని తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు.

# కసిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:**మద్యం కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మద్యంకుంభకోణం కేసులో సాక్షిగా తమ ముందు హాజరుకావాలని కసిరెడ్డికి సీఐడీ) నోటీసులు (సీఆర్పీసీ సెక్షన్ 160) ఇచ్చింది. అయితే సీఐడీ నోటీసులను కొట్టివేయాలని కోరుతూ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. సీఐడీ ఇచ్చిన నోటీసులపై జోక్యం చేసుకునేందుకు న్యాయస్థానం నిరాకరించింది. తదుపరి నోటీసు జారీ చేసి విచారణకు పిలిచే ముందు సహేతుకమైన సమయం ఇవ్వాలని సీఐడీకి హైకోర్టుఆదేశాలు జారీ చేసింది. మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి కూడా హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నిన్న హైకోర్టులో విచారణ జరిగింది. అయితే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టివేసింది .

# ప్రవాసాంధ్రుల కోసం 33 అంతస్తుల ఐకానిక్ భవనం

>> వ్యయంతో జంట టవర్లుగా దీన్ని నిర్మించనున్నారు. 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కేవలం ప్రవాసాం ధ్రుల కోసం, వారి నిధులతోనే ఈ భవనం నిర్మించనున్నారు.

ఇందులో నివాస ఫ్లాట్లను, కార్యాలయ ప్రాంతాన్నీ వారికే విక్రయిస్తారు. పార్కింగ్ కోసం రెండంతస్తుల సెల్లార్, దానిపై మూడంతస్తుల పోడియం ఉంటుంది. దానిపై 33 అంతస్తుల్లో భవనం నిర్మిస్తారు. రెండు టవర్లలోనూ ఒక్కోదానిలో 29 అంతస్తులు ఉంటాయి. మొదటి టవర్‌లోని 29 అంతస్తుల్లో ఒక్కో అంతస్తుకు 2 చొప్పున రెసిడెన్షియల్ ఫ్లాట్లు ఉంటాయి. రెండో టవర్‌లో కార్యా లయాలు ఏర్పాటవుతాయి. ఈ కార్యాలయాల్లో ఏర్పాటయ్యే కంపెనీలతో 30 వేలమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించే అవకాశముంది.

**360 డిగ్రీల్లో అమరావతిని వీక్షించవచ్చు :** రెండు టవర్లను కలుపుతూ పైన నాలుగంతస్తులు నిర్మిస్తారు. దీన్ని పూర్తిగా వాణిజ్య అవసరాలకే కేటాయిస్తారు. రెండు టవర్ల మధ్యలో ఏర్పాటు చేసే గ్లోబ్ ఈ భవనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

అందులో కూర్చుంటే 360 డిగ్రీల్లో అమరావతి నగరం మొత్తాన్ని వీక్షించవచ్చు. గ్లోబ్‌లో 10 నుంచి 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రెస్టారెంట్లు, కిచెన్, ఎగ్జిక్యూటివ్ డైనింగ్ హాల్, లాంజ్ వంటివి ఏర్పాటు చేస్తారు. ప్రత్యేకంగా ఎన్ఆర్‌టీ క్లబ్ హౌస్ ఉంటుంది. సదస్సులు, సమావేశాల నిర్వహణకు 2 వేల సీట్ల ఆడిటోరియం, 1500 సీట్ల యాంఫీ థియేటర్ ఏర్పాటు చేస్తారు.



బొడ్డపాడు గ్రామం నుంచి డోలీలో రోగిని తరలిస్తున్న దృశ్యం

# గిరిజన మంత్రి ఇలాకాలో గిరిపుత్రులకు తప్పని డోలీ మోతలు

**సాలూరు, ఏప్రిల్ 4(పార్వతీపురం మన్యం జిల్లా) ప్రభాతవార్త :** ఎవరో వస్తారని ఏదో చేస్తారని మొదటి నుండి మోస పోతున్న గిరిజనుల తలరాతలు మారడం లేదు. తమ డోలి కష్టాలకు తెరపడటం లేదు. సాక్షాత్తు గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇలాకాలో సైతం డోలిమోతలు తప్పడం లేదు. మంత్రి సంధ్యారాణి స్వంత నియోజకవర్గం, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలం జిల్లేడు వలస పంచాయతీలో ఉన్న బొడ్డపాడు గ్రామంలో ఉంటున్న సీదరపు నాగేశ్వరరావు అనే గిరిజనుడి ఆరోగ్యం చావుబతుకుల మధ్య ప్రమాదకరమైన పరిస్థితిలో ఉండగా ఆ గ్రామస్తులు డోలికట్టి ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లే ఘటన చోటు చేసుకుంది. మండుటెండలు ఆ గ్రామం నుండి అనారో గ్యంతో ఉన్న ఆ గిరిజనుడ్ని డోలి సాయంతో కాలినడక న సుమారు మూడు కిలోమీటర్లు భుజాలపై మోసుకొని జిల్లేడువలస తీసుకువచ్చారు. అక్కడ నుండి ఆటోలో తరలించి సాలూరు ఏరియా ఆసు పత్రికి వైద్యం కోసం చేరుకున్నారు. వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నాగేశ్వరరావును విజయనగరం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సంఘటన ఒక ఉదాహరణ మాత్రమే. ఈతరహా క్లిష్టమైన, కష్టతరమైన గిరిజనుల ప్రయాణాలు ఈ ప్రాంతంలో నిత్య కృత్యమయ్యాయి. దీనిపై ఆదివాసి గిరిజనసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సీదరపు అప్పారావు తీవ్రంగా స్పందించారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్ళు గడిచిన గిరిజనులకు ఈ డోలిమోత కష్టాలు తీరండం లేదని ఆవేదన చెందారు. అంతే కాకుండా గిరిజనశాఖమంత్రి ప్రకటనలు చేస్తున్నారే తప్ప సమస్యలు పరిష్క రించడంలేదని ఆరోపించారు.ఇప్పటికైనా గిరిశిఖ గ్రామాలకు రహదారి సదుపాయం కల్పించి డోలి మోతలు లేకుండా చేయాలని కోరారు.నాయకులు రాంబాబు సీదరపు బాలకృష్ణ వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



సచివాలయం దగ్గర జరిగిన అగ్ని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలిస్తున్నచంద్రబాబు

# సచివాలయంలో అగ్నిప్రమాద ప్రదేశాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్ 4 :** వెలగపూడి సచివాలయంలోని రెండవ బ్లాక్‌లో తెల్లవారుజామున చోటు చేసుకున్న అగ్నిప్రమాద ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోంమంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగిందని, ఏ సమ యంలో చోటు చేసుకుందని సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రతిచోటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రమాదానికి గల కారణాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్ బృందం ఎన్ని గంటలకు వచ్చిందని అడిగారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అవసరమైన ఆధారాలను సేకరించిందీ లేనిది అడిగారు. సచివాలయంలో అన్ని చోట్లా భద్రతా ప్రమాణాలన్నీ పాటిస్తున్నారా లేదా అన్నది ఆడిట్ చేయాలని సూచించారు. అనంతరం మొదటి బ్లాక్‌లోని బ్యాటరీ రూమ్‌ను కూడా సీఎం పరిశీలించారు. ఇటువంటి బ్యాటరీ గ్యాలరీనే రెండవ బ్లాక్‌లో అగ్నిప్రమాదానికి గురైందని సీఎంకు సీఎస్ వివరించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడి అపరిశుభ్రతపై అసంతృప్తిని వ్యక్తం చేసిన సీఎం, 24 గంటల్లో చెత్తనంతా క్లీన్ చేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఎక్కడా తాత్కాలికంగా కూడా చెత్త కనబడటానికి వీల్లేదని అన్నారు.

# 38 మార్కెట్ కమిటీలకు చైర్మన్లు

>> వెంకటలక్ష్మి(జెఎస్పీ),చీరాలకు కౌతారపు జనార్దనరావు,బీమునిపట్టణంకు కురిమిన రామస్వామి నాయుడు,మద్దిపాడు మన్నం రాజేశ్వరి,రెపల్లే మత్తి అనురాధ,వినుకొండ మీసాల మురళీకృష్ణ,రోంపిచర్ల మొండితోక రాణి,పెద్దాపురం నూనె మంగాలక్ష్మి,కూచినపూడి ఓజిగిబోయిన వెంకటేశ్వరరావు,గజపతినగరం పీవీవీ గోపాలరాజు,నరసన్నపెట పొగాటి ఉమామహేశ్వరి,రాజం పొగిరి కృష్ణవేణి(జెఎస్పీ), కంభం పోనూరు భూపాల్‌రెడ్డి, యర్రగుంట్ల రామిరెడ్డిపల్లి నాగరాజు(బిజెపి) తిరువూరు రెగళ్ళ లక్ష్మీఅనిత,కమలపాలెం సిరిగిరెడ్డి రాఘవరెడ్డి, జములూరు తత్ర బలరామ్, సంతమగులూరు తేలప్రోలు రమేష్, రాయదుర్గం ఉండాల హనుమంతరెడ్డి,దుగ్గిరాల ఉన్నం ఝాన్సీరాణి, నంది కోట్కూరు వీరం ప్రసాదరెడ్డి,గోపాలపురం యద్దనపూడి బ్రహ్మ రాజు, కనిగిరి యర్వ రమాదేవిలు ఉన్నారు.

# బర్డ్‌ఫ్లూపై ఆందోళన అవసరం లేదు: సిఎం

>>భవిష్యత్‌లో ఇలాంటి కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో యాంటీవైరల్ డ్రగ్స్ సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఈ విషయంలో వైద్యాధికారులు పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆదేశించారు.ప్రజారోగ్య సిబ్బంది చికెన్ దుకాణాల దగ్గర పారిశుద్ధ్యం తదితరంశాలపై దృష్టి పెట్టాలన్నారు.

# లైంగిక వేధింపులతో మహిళ ఆత్మహత్య

>> రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు నిందిత ుడు దీపక్‌ను కఠి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనిపై పోలీసులు నిందితుడుని అరెస్టు చేసి జైలుకు పంపారు. మృత్యువుతో పోరాడి మరణించిన నాగాంజలికి మాత్రం న్యాయం జరగలేదు. ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం వలన ఆత్మహత్యకు కారణం అని ప్రజా సం ఘాలు ఆరోపిస్తున్నారు. లైంగికంగా వేధిస్తు న్నాడని యాజమాన్యానికి తెలిసినా పట్టించుకోలేదు. సరైన సమయంలో స్పందించి ఉంటే నాగాంజలి ఆత్మహత్య చేసుకునే కాదు అని అంటున్నారు. నాటకీయం గా ఆసుపత్రి యాజమాన్యం శుక్రవారం ఉదయం మరణించినట్లు ప్రకటించారు. ఇది అంతా ముందుగా ప్రణాళిక ప్రకారం జరిగిందని పలువురు నాయకులు తెలుపుతున్నారు. బాధితురాలు కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు, అధికారులు చేతులు దులుపుకున్నారు. బాధితురాలు కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆర్థిక భరోసా లేక ఆసుపత్రి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసిన నాయకులు లేకపోవడం దురదృష్టకరం.

## వారం - వర్జ్యం

తేది : 05-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల అష్టమి రా.7.32
పునర్వసు తె.5.32
వర్జ్యం మ.1.49 - మ.3.29
దు.ఉ.6.00-ఉ.7.37
శుభసమయం : లేదు
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** పదులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. కుటుంబంలో ఏర్పడిన తగాదాలు పరిష్కారం.

**వృషభం :**దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మిథునం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి విదేశీపర్యటన అవకాశాలు పొందుతారు.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. జీవితభాగస్వామి నుండి ధనలాభం.

**సింహం:**వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :**సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

**తుల :**వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. విలువైన పత్రాలు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**ధనుస్సు:** మీ అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తుసేకరణ.

**మకరం:** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:**దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. అనుకోని అతిథులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**మీనం :** ఋణ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. గృహ నిర్మాణం ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్




## కోకోకు అంతర్జాతీయ ధరలపై 10% అధికంగా ఇవ్వాలి

### - వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ ఏప్రిల్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** కోకో గింజలను స్థానిక రైతుల నుంచి నాణ్యమైన అంతర్జాతీయ మార్కెట్ ధరల కంటే 5% నుంచి 10% అధికంగా చెల్లించి కొనాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రాసెసింగ్ సంస్థలను ఆదేశించారు. ఆఫ్ సీజన్ కోకో బీన్స్‌కు ఎంత చెల్లిస్తారో కూడా ముందే తెలియజేయాలని సూచించారు. ప్రాసెసింగ్ సంస్థలు దీనిపై సోమవారం లోపు తమ నిర్ణయాన్ని చెప్పాలన్నారు. కోకో రైతులు, ప్రాసెసింగ్ సంస్థల ప్రతినిధులు, ఉద్యానశాఖ అధికారులతో గురువారం ఆయన సచివాలయంలో సమావేశమయ్యారు. 700 టన్నుల ఆఫ్ సీజన్ కోకో బీన్స్ నిల్వలున్నాయని, వాటిని ముందు కొనుగోలు చేసేలా చూడాలని రైతులు మంత్రిని కోరారు. నాణ్యత పేరుతో ధర తగ్గిస్తున్నారని వాపోయారు. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధర కిలో రూ.680-720 ఉండగా, రాష్ట్రంలో రూ.550 మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు. రైతుల సమస్యలపై ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు. 25 ఏళ్లుగా లేని నాణ్యత, గ్రేడింగ్ సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. కోకోలో నాణ్యతా ప్రమాణాలు పెంచేలా రైతులకు శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు.

# వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం ప్రజాస్వామ్య విజయం కంటే ఎక్కువ : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం ప్రజాస్వామ్య విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ "ఎక్స్" ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని,



ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వం ఇలా పని చేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశ పెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సంస్కరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఎంపీకి, అలాగే వారి మద్దతుకు ముస్లిం సమాజానికి కూడా తాను కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు.2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కొత్త ఖిగీలీనినిదీఖి చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని,

న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది. వక్ఫ్ సవరణ బిల్లు(యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ (యూఎంఈఈడీ- ఉమీద్)కు లోక్‌సభ ఆమోదం తెలపడంతో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



సచివాలయంలో అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న హోంమంత్రి అనిత,జిఎడి సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా

# సచివాలయంలో అగ్ని ప్రమాదంపై విచారణ చేస్తాం : హోంమంత్రి అనిత

### - ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని ప్రాథమిక నిర్ధారణ

**సచివాలయం,ఏప్రిల్ 4,ప్రభాతవార్త :** సచివాలయంలోని రెండో బ్లాక్‌లో జరిగిన అగ్ని ప్రమాదం ఘటనపై విచారణకు ఆదేశించామని రాష్ట్ర హోం,విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాటా ్లడి ఘటన పూర్వాపరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉదయం 6.30గంటల సమయంలో రెండో బ్లాక్‌లోని బ్యాటరీల నుంచి పొగలు రావడాన్ని ఎస్పిఎఫ్ సిబ్బంది గమనిచి ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారన్నారు. కేవలం 10నిమిషాల్లోపై అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారన్నారు. జిఎడి, సీఆర్డీఏ శాఖాధికారులు షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనాకు వచ్చారని పేర్కొన్నారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదంలో కేవలం బ్యాటరీలు మా త్రమే దగ్ధమయ్యాయని, అంతకు మించి ప్రమాదం ఏమి లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

# ఘనంగా అమరావతి చిత్రకళా ప్రదర్శన

### సిఎం స్వీయ చిత్రం రూ.1,01,116లకు కొన్న డిప్యూటీ స్పీకర్

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ఏప్రిల్ 4 ప్రభాతవార్త** రాష్ట్రంలో కళలకి, కళాకారులకి పూర్వ వైభవం ఖచ్చితంగా వస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో కళకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. స్థానిక సెంట్రల్ జైలు ప్రధాన రహదారిపై అమరావతి చిత్రకళ



ప్రదర్శను ముఖ్య అతిథిగా పాల్గొని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రియేటివ్టీ అండ్ కల్చరల్ కమీషన్ చైర్మన్ తేజస్వి పొడపాటి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లుగా రాజమహేంద్రవరం లో ఈ ప్రదర్శన నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శన చూడడంతో పాటు కళలు, కళాకారులను ప్రోత్సహిస్తూ చిత్రాలను కొనుగోలు చేయాలని కోరారు. కళ ప్రదర్శనకు అమరావతి పేరు పెట్టారు, అమరావతి లోనే ఇది నిర్వహిస్తే బాగుంటుంది అని నేను చెబితే, సాంస్కృతిక రాజధాని లో రాజమహేంద్రవరం లో పెట్టడం సముచితం అని మంత్రి దుర్గేష్ సూచించడం జరిగిందన్నారు. మరో ముఖ్య అతిథి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇక్కడ కు అనేక మంది కళాకారులు గీసిన చిత్ర పటాలు చూసి ప్రతిభను గుర్తించి కొనుగోలు చేస్తే కళాకారులకి ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. కల్చర్ కమీషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతం అంటే గుర్తుకు వచ్చేలా .. కళలకి కణాచికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్నీ తీర్చి దిద్దేలా వుందన్నారు.శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణ లు మాట్లాడుతూ, రాజమహేంద్రవరంలో గత ప్రభుత్వం హయంలో కళకి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీయ చిత్రాన్ని ఉప సభాపతి కె. రఘు రామకృష్ణంరాజు రూ.1,01,116/ లకు కొనుగోలు చేశార. దీనిలో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైను, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. చిత్ర కళా ప్రదర్శనతో ట్రాఫిక్ ఇక్కట్లు.. రాష్ట్ర ప్రభుత్వం సృజనాత్మక సాంస్కృతి సమితి ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు ప్రధాన రహదారిపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చిత్ర కళా మహోత్సవంలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. జైలు రోడ్డు పూర్తిగా మూసి వేశారు.

# తిరుపతి ఐఐటిలో కోటుటెల్లే పిహెచ్‌డికి అగ్డర్ యూనివర్సిటితో ఒప్పందం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో ఎప్పటి కప్పుడు విద్యా ర్థులకు ఉపయో గపడే సబ్జె క్టులతో ముందడుగు వేస్తుంది. పదేళ్ళలో ఎన్నో విజయాలతో శరవేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తున్న ఐఐటి మరో అడుగుముందుకు వేసింది. శుక్రవారం నార్వేలోని అగ్డర్ యూనివర్శిటీతో కోటుటెల్లే పిహెచ్‌డి కోర్సు కోసం ఒప్పందంపై సంతకాలు చేసారు. రెండుస సంస్థల మధ్య విద్యా,పరిశోధనా సహాకారాన్ని పెంచుతుందని డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ సత్యనారాయణ మీడియాకు వివరించారు. ప్రపంచ భాగస్వామ్యాలను పెంపొందించటంలో ముఖ్యమైన మైలు రాయి అని అభివర్ణించారు.



నార్వే యూనిర్శిటిలో తిరుపతి ఐఐటి ఒప్పందం

ఆగ్డర్ యూనివర్శిటి నుంచి వచ్చిన ప్రతినిధి బృందానికి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో ప్రొఫేసర్లు,రిసెర్చ్ గ్రూప్ లీడర్ ప్రొఫేసర్ లింగారెడ్డి సెంకెరమద్ది టెక్నాలజీ విభాగానికి చెందిన ప్రొఫేసర్ పోల్కెహంగ్లాండ్,ఇంజనీరింగ్ సైన్స్ విబాగంకుచెందిన ప్రొఫేసర్ పాల్ రాగ్నార్‌స్వెన్నెవిగ్ నాయకత్వం వహించారు. డైరెక్టర్ ప్రొఫేసట్ సత్యనారాయణ సీనియర్ అధ్యాపకులు డీన్, డాక్టర్‌శేధర్‌గుమ్మా ల సారధ్యంలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తిరుపతి ఐఐటి కార్యకలాపాల అవలోననంతో ప్రారంభం అయ్యిందన్నారు. లింగారెడ్డి మాట్లాడుతూ యుఐఎ విద్యాక్రమాలను ప్రశంసించారు. ఉమ్మడి పరిశోధన అధ్యాపకులు మరియు విద్యార్థుల మార్పిడికి రెండు సంస్థల నిబద్ధతలను ఉమ్మడి పర్యవేక్షణలో పరిశోధనలు చేస్తూనే డాక్టరల్ విద్యార్థులు రెండు సంస్థల నడుంచి డిగ్రీలను సంపాదించటానికి వీలు కల్పించే ఒదుకు కోటుటెల్ పిహెచ్‌టి ప్రోగ్రాంపై సంతకాలు చేసినట్లు వివరించారు. ఒప్పందంపై సంతకాలు చేసిన తరువాత రెండు సంస్థలు సంభావ్య ఉమ్మడి పరిశోధనల ప్రాజెక్టులు,అధ్యాపకులు మార్పిడి కార్యక్రమాలు,కోటుటెల్లే ఫ్రం వర్కు కింద విద్యార్థుల చలనశీతకు అవకాశాలను అన్వేషిస్తూ ముందుకు సాగేలా మార్గంలో చర్చలు జరిగాయి. ఈ ఒప్పందం తిరుపతి ఐఐటి యుఐఎ మద్యదీర్ఘకాలిక విద్యా సంబంధానికి నాంది పలికిందన్నారు. సహాకార పిహెచ్‌టి ప్రోగ్రాం ద్వారా ప్రపంచ జ్ఞాన భాగస్వామ్యం సాంకేతిక పురోగతికి దోహాపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేసారు.


**డెట్స్ రికవరీ ట్రిబ్యూనల్**

(భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ)

రికవరీ ఆఫీసర్-I కార్యాలయం: 31-31-21, క్రింది మరియు 1వ అంతస్తు నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

ఫారం నెం. I.T.C.P 17

(ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క రెండవ షెడ్యూలు నందలి రూల్ 53 చూడండి)

**సేల్ ప్రాక్లమేషన్ ప్రక్రియ పరిష్కారం కొరకు నోటీసు**

**R.P. No. 293 of 2023 in OA No. 516 of 2020**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రా బ్యాంక్), మహారాణిపేట బ్రాంచ్, విశాఖపట్నం

వర్సెస్

M/s త్రిపుర ఫుడ్ ప్రొడక్ట్స్

టు:

(CD-1) M/s త్రిపుర ఫుడ్ ప్రొడక్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీమతి బలివాడ త్రిపుర వాణి, భర్త: శ్రీ బలివాడ వెంకట అప్పారావు, డి నెం. 4-55-7/3, ఎఫ్ఎఫ్ నెం. 102, ఆనంద్ సాయి రెసిడెన్సీ, పోస్ట్ ఆఫీస్ దగ్గర, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి జారీ చేసిన ఒ.ఎ. నెం. 516/2020 కు సంబంధించిన తేది 23.05.2023 నాటి రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ. **69,09,917/- (అక్షరాల అరవై తొమ్మిది లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల పదిహేడు రూపాయలు మాత్రమే)** (రూ. 37,34,394/- వడ్డీ @ 11.65% p.a; రూ. 22,52,792/- వడ్డీ @ 12.70% p.a ; రూ. 3,08,567/- వడ్డీ @ 12.70% p.a మరియు రూ. 6,14,164/- వడ్డీ @ 11.85% p.a) తో పాటు తేది 14.09.2020 నుండి తదుపరి వడ్డీ కలిపి మొత్తం వసూలు చేయుటకు చర్యలలో భాగంగా దిగువ సంతకందారు క్రింద తెలిపిన ఆస్తుల అమ్మకం కొరకు ఆదేశించినారు.

పైన పేర్కొన్న సర్టిఫికెట్ డెటార్స్/డిఫెండెంట్స్ అయిన మీకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు జారీచేసిన పదిహేను దినముల లేదా ఆ తరువాత ప్రాక్లమేషన్ ఆఫ్ సేల్ ప్రక్రియ ద్వారా పరిష్కరించబడును. సదరు దిగువ తెలిపిన ఆస్తులపై ఎటువంటి లేదా ఏవేని ఎన్‌కంబ్రెన్స్‌లు, ఛార్జీలు, క్లెయిమ్‌లు లేదా బకాయిలు ఉన్నట్లయితే దిగువ సంతకందారుని యొక్క దృష్టికి తీసుకురావల్సిందిగా కోరటమైనది.

ఈ దిగువ సంతకందారు నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సర్టిఫికేట్ డెటార్స్ అయిన మీరు ఈ దిగువ తెలిపిన ఆస్తులను ఏవిధంగాను బదిలీచేయుట లేదా ఛార్జ్ చేయుటకు నిషేధించబడినారు మరియు నియంత్రించబడినారని ఆదేశిస్తున్నాము మరియు ఏ విధంగానైన బదిలీ లేదా ఛార్జ్ ద్వారా ఎటువంటి ప్రయోజనం పొందకుండా మీరు మరియు వ్యక్తులందరూ నిషేధించబడినారు.

**షెడ్యూలు "బి" ఆస్తి:**

(సబ్బవరం యస్ఆర్ఒ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. **2047/2010, తేది 24.07.2010** ప్రకారం ప్రతివాది అయిన శ్రీమతి బలివాడ త్రిపుర వాణికు చెందిన ఆస్తి).

విశాఖపట్నం జిల్లా, సబ్బవరం ఎస్.ఆర్.ఒ, సబ్బవరం మండలం, గుల్లేపల్లి గ్రామం, మెట్ట భూమి, సర్వే నెం. 15/4ఎ, 15/5, 15/6 నందు ఎ. **0.15** సెంట్లు లేదా **0.060** హెక్టార్లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఎమ్ రామారావు యొక్క భూమి, పడమర: ఎమ్ రామారావు యొక్క భూమి, ఉత్తరం: దారి, దక్షిణం: జి గోపాల కృష్ణ యొక్క భూమి.

**నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.27-03-2025 న జారీచేయడమైనది**

(అవసరాల అనీల్) రికవరీ ఆఫీసర్-I
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం


## ఆస్తులు కాజేసిన మేనమామగా జగన్ చరిత్రలో మిగిలిపోతారు: వైఎస్ షర్మిల

**విజయవాడ ఏప్రిల్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** సరస్వతి పవర్ షేర్ల ఎంవోయూపై వైకాపా అధ్యక్షుడు జగన్ స్వయంగా సంతకం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఆస్తి కూడా జగన్ తనకు ఇవ్వలేదని చెప్పారు. విజయమ్మకు సర్స్వతి పవర్ షేర్లను జగన్ గిఫ్ట్‌డీడ్ కింద ఇచ్చారు. ఇచ్చిన షేర్లు మళ్లీ తనకే కావాలని ఆయన కోర్టుకు వెళ్లారు. స్వయంగా తల్లినే జగన్ మోసం చేస్తున్నారు. తల్లిపై కేసు వేసిన కుమారుడిగా మేనల్లుడు, మేనకోడలి, ఆస్తులు కాజేసిన మేనమామగా ఆయన చరిత్రలో మిగిలిపోతారు. జగన్‌కు విశ్వసనీయత ఉందో లేదో వైకాపా వారే ఆలోచించాలి అని షర్మిల వ్యాఖ్యానించారు.

## రికార్డు స్థాయిలో రైలు బోగీల ఉత్పత్తి



రైలు బోగీల ఇమేజ్

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 4,ప్రభాతవార్త** రాబోయే భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ రైలు బోగీలను ఉత్పత్తి చేయడంలో అభివృద్ధి పథం వైపు పయనిస్తోంది. 2024-25ఆర్థిక సంవత్సరంలో అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో 7,134రైలు బోగీలను ఉత్పత్తి చేసి రికార్డు నెలకొల్పింది. చెన్నైలోని ఇంటగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసిఎఫ్) 3,007రైలు బోగీలను ఉత్పత్తి చేయగా, కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)-2,102 బోగీలను, రాయ్ బరేలీలోని మోడ్రన్ కోచ్ ఫ్యాక్టరీ (ఎంసిఎఫ్) 2,025బోగీలను వెరసి మొత్తం 7,134రైలు బోగీలను అందుబాటులో తెచ్చింది.

# అన్న కర్మకాండ కార్యక్రమానికి వెళ్తూ సోదరులు మృతి

**అంబాజీపేట,ఏప్రిల్ 4, ప్రభాతవార్త..** మండలంలోని గంగలకుర్రు గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు సోదరులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగలకుర్రుకు చెందిన మంగిపూడి సూర్యనారాయణ, రామచంద్రరావు, నాగరాజులు సోదరులు. కాగా ముగ్గురులో పెద్దవాడైన సూర్యనారాయణ మార్చి 24న మృతి చెందారు. సూర్యనారాయణ కర్మకాండల కార్యక్రమంలో భాగంగా వారి ఇంటికి కొంత దూరంలో ఉన్న కౌశిక పాయకు తమ మోటార్ సైకిల్ పై రామచంద్రరావు, నాగరాజులు శుక్రవారం ఉదయం వెళ్తున్నారు. వారి ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న నాలుగు రోడ్ల సెంటర్ కు వచ్చేసరికి ముక్కామల, ఇరుసుమండ మీదుగా అంబాజీపేట వైపు వస్తున్న లారీ వీరి మోటార్ సైకిల్ ను బలంగా ఢీ కొట్టి, కొంత దూరం ఈడ్చికి వెళ్ళింది. ఈ ప్రమాదంలో ఇరువురు సోదరులకీ తీవ్ర గాయాలు కావడంతో 108 లో అమలాపురం ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. మార్గమధ్యంలో నాగరాజు (64) మృతి చెందగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామచంద్రరావు(67) కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. 11రోజుల వ్యవధిలో ముగ్గురు సోదరులు మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు భీతిల్లిపోయారు. రామచంద్ర రావు అవివాహితుడు కాగా నాగరాజుకు భార్య, కుమార్డు ఉన్నారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ కె.చిరంజీవి చేరుకుని ప్రమాదం జరిగిన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ అక్కడ నుండి జారుకుని పోలీస్ స్టేషన్ కి వచ్చాడని ఎస్ఐ తెలిపారు. ఈ కేసును పి. గన్నవరం సిఐ రుద్రరాజు భీమరాజు దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక సర్పంచి కాండ్రేగుల శ్రీనివాసరావు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించేందుకు సహకరించారు.

## కన్నులపండువగా ముగిసిన కోదండరాముని బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధీనంలోని తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో తొమ్మిదిరోజులు అత్యంత వైభవంగా జరిగిన కోదండరాముని వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయంతో ముగిశాయి. ఉదయం కోదండరాముని ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఊరేగింపుగా కపిలతీర్థంలోని పుష్కరిణి వద్దకు మంగళవాయిద్యాల నడుమ తీసుకెళ్ళారు. అక్కడ సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తులకు శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం వేదోక్తంగా నిర్వహించారు. ఇందులో ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహావచనం, ,ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం,రాజోపచారం నిర్వహించారు.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
**Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)**

NIT No. 04/CRDA-14023(34)/1/2025-ESM, Dated:03.04.2025

**E Procurement Tender Notice**

**Name of Work** :APCRDA-"Expression of Interest for Establishment and Operation of Construction and Demolition (C & D) Waste Recycling Plant of 50 TPD capacity in Amaravati capital city.

The bid can be downloaded on AP e-procurement portal from 07.04.2025 to 22.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 22.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 22.04.2025 @16.00Hrs.For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

Sd/- Commissioner, APCRDA, Vijayawada.

**MUNICIPAL CORPORATION :TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-procurement platform from the " **eligible contractors"** for the following works.

| IFB Nos | Name of the works | No of works | ECV amount in Rs. in Lakhs |
|---|---|---|---|
| IFB No: (Recalls RFP.03) & 01 to 03/ TPT/2025-26/GEN/T, Dated: -04-2025 | Providing Third Party Quality Assurance for the Works taken, Extension of VC Hall on 1st Floor of Temporary Municipal Office Building, Arrangement of shade by Providing Pre-painted Galvalune Trapexoidal Profile Roofing Sheets. | 4 works | 12.52 lakhs |
| Total | | **4 works** | **12.52 lakhs** |

For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-procurement market place: https://tender.apeprocurement.gov.in

**Commissioner, Municipal Corporation, Tirupati**


# తిరుపతి ఐఐటి పదేళ్ల ప్రస్థానం: ఎన్నో విజయాలు

### ప్రభాతవార్తతో డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ సత్యనారాయణ మాటామంతి

(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)

**తిరుపతి ఐఐటి కేంద్ర విద్యాసంస్థను 2014లో అప్పటి పాలకులు ప్రకటించారు.ఈ కేంద్ర విద్యాసంస్థను ఏర్పేడులో సుమారు 540 ఎకరాల్లో నిర్మించారు.శుక్రవారం పదవ వార్షికోత్సవం జరుపుకో నుంది. ఈ సందర్భంగా ప్రభాతవార్త డైరెక్టర్ ప్రొఫేసర్ ఎస్‌సత్యనారాయణను కలసినపుడు ఆయన పదేళ్ళ ప్రస్థానం ఓడుదుడుకులను పంచుకున్నారు. ఆయనతో సాగిన మాటా మంతిని యథాతథంగా అందిస్తున్నాము.**

**ప్రభాతవార్త: తిరుపతి పేరుతో స్థాపించిన ఐఐటి ఏర్పేడులో నిర్వహించటం పట్ల మీ అనుభూతి ఏమిటి?**

**డైరెక్టర్** :తిరుపతి,శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాలు మధ్యలో ఏర్పేడులో మళయాళ సద్గురు ఆశ్రమం ఇక్కడ ఐఐటి ఏర్పాటు చేయటం ప్రశాంత వాతావరణంలో 2022 నుంచి పూర్తి స్థాయిలో నిర్వహించటం చక్కటి కాంపస్‌ను ఏర్పాటు చేసుకోవటం మరపు రాని అనుభూతి

**ప్రభాతవార్త:** పదేళ్ళ ప్రస్థానంలో మీరు ఎలా ఫీలౌతున్నారు?

**డైరెక్టర్** :2015 స్థాపించినప్పటికి దశాబ్ద కాలంలో విద్యానైపుణ్యం,మౌళిక సదుపాయాలు,శాశ్వత కాంపస్,పరిశోధనలు, అవిష్కరణల,పరివర్తన ప్రభావాన్ని సాధించటంలో ఎంతో సంతృప్తి చెందాను

**ప్రభాతవార్త : కళాశాల అభివృద్ధి మాటేమిటి?**

**డైరెక్టర్** : పదేళ్ళుగా తమ కృషి ఫలించిందని భావిస్తున్నాను.జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రముఖ సంస్థగా తీర్చి దిద్దటంలో తమ కృషి ఫలించిదని భావిస్తున్నాను. భవిష్యత్ విద్యార్థి నాయకులుగా తీర్చి దిద్దటంలో తమ వంతు కృషి చేసాము.అత్యాధునిక పరిశోధనలు,పరిశ్రమల సహాకారంద్వారా విజ్ఞానాన్ని పెంపోందించటానికి అంకితం చేసాము.

**ప్రభాతవార్త :** మీరు సాధించిన విజయాలేమిటి?

**డైరెక్టర్** : 2014లో కేంద్ర ప్రభుత్వం ఐదు కొత్త ఐఐటిలను ప్రకటించింది. అందుతో తిరుపతి ఐఐటి ఒకటి. 2015 మార్చి 28న పునాది రాయి వేసారు.2015 ఆగస్టు 5న తాత్కాలిక క్యాంపస్ నుంచి దాని మార్గదర్శక సంస్థ ఐఐటి మద్రాస్ మద్దతుతో కార్యక్రమాలను ప్రారంభించాము.ఒక పర్వతంలో శాశ్వత క్యాంపస్‌ను బహుళ దశల్లో ప్రణాళిక బద్ధంగా చేపట్టాము.12వేల మందికి



అనుగుణంగా క్యాంపస్‌ను నిర్మించటానికిమాస్టర్‌ప్లాన్ రూపకల్పన చేసాము.విద్యార్థులకు సరైన ప్రయోగశాలలు, హాస్టళ్ళు, తరగతి గదులు,క్రీడాసౌకర్యాలతో కూడిన దాదాపు 35 ఎకరాల సౌత్ క్యాంపస్ 2018 నాటికి ప్రీఫ్యాబ్ మరియు స్థిరమైన సాంకేతికలను ఉపయోగించి పూర్తి చేసాము. నాల్గవ సంవత్సరం శాశ్వత క్యాంపస్ నుంచి పాక్షికంగా పనిచేయించాము. మొదటి బ్యాచ్ విద్యార్థులు వారిచివరి సంవత్సరం శాశ్వత క్యాంపస్‌లో గడిచేలా ఏర్పాటు చేసామన్నారు.

**ప్రభాతవార్త : విద్యా కార్యక్రమాల మాటేమిటి?**

**డైరెక్టర్** : తిరుపతి ఐఐటిలో 2015 విద్యాసంవత్సరం బిటెక్ సివిల్,కంప్యూటర్,,ఎలక్ట్రికల్ ఇంజనీర్,మెకానికల్ ఇంజనీరింగ్‌తో ప్రస్తానం ప్రారంభించాము. 106 మంది విద్యార్థులతో ప్రస్థానం ప్రారంభించారు.2018లో కెమికల్ ఇంజనీరింగ్ బిటెక్‌లో ప్రారంభించారు. పరిశోధనల ద్వారా 2017లో ఎంఎస్,పిహెచ్‌డిల ద్వారా విద్యావ్యవస్థను విస్తరించుకున్నాము. 2018లో ఎంటెక్ ప్రారంభించాము. ఇప్పుడు 11 ప్రత్యేక రంగాల్లో అందుబాటులోకి తెచ్చాము. అదనంగా సైన్స్ విభాగాలు కెమిస్ట్రి,మ్యాథమ్యాటిక్స్ మరియు స్టాటిస్టిక్స్,ఫిజిక్స్‌లో ఎంఎస్‌సి ప్రారంభించాము. 2022లో ఇన్‌స్టిట్యూట్ పబ్లిక్‌పాలసీలో మాస్టర్ ప్రోగ్రామ్స్‌ను ప్రవేశపెట్టడం ద్వారా పాఠ్యాంశాలను మరింత వైవిద్యపరిచింది. ఇలా అమలు చేసిన ఐఐటిల్లో భారత దేశంలో మూడవదిగా అనతి కాలంలోనే ఎదిగింది. సంస్థలో నేడు సుమారు 1700 మంది విద్యార్థుల భాగస్వామ్యం సాగుతుంది.47మంది ఎంఎస్ పరిశోధన విద్యార్థులు, 346మంది పిహెచ్‌టి పరిశోధన విద్యార్తులు ఉన్నారు.కళాశాలలో 23.7 మంది మహిళలు ఉన్నారు.

**ప్రభాతవార్త** : క్యాంపస్‌లో మౌళిక సదుపాయాలు ఏం కల్పించారు?

**డైరెక్టర్:** : దశ ఏ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసాము. బిదశ నిర్మాణం కోసం వివరణాత్మక డిపిఆర్‌ను విద్యా మంత్రిత్వ శాఖకు సమర్పించింది. 10ఎకరాల విస్తీర్ణంలో రెండు సరస్సులు ఏర్పాటుచేసాము. ఇవి స్థిరమైన వర్షపు నీటి నిర్వహణ కోసం 80 మిలియన్ల లీటర్ల సామర్థ్యం కలిగి ఉన్నాయి. బలమైన నీటి నిర్వహణ వ్యవస్థలో 600 కెఎల్‌డి నీటి శుద్ధి కర్మాగారం రెండుమురుగునీటి శుద్ధి కర్మాగారాలు,మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు ఉన్నాయి. అలాగే 1 ఎండబ్ల్యుయ రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టలేషన్ నీరు మరియుగాలి చల్లబడి చిల్లర్లతోకూడిన కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థను అగ్నిమాపక భద్రతావ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాము. 2024లో జాతీయ అంతర్జాతీయ అవార్డులను సంపాదించాము.


మిగిలిన షేర్‌హోల్డర్‌ల యొక్క గమనిక నిమిత్తం ఎగ్జిట్ ఆఫర్

**స్కూటర్స్ ఇండియా లిమిటెడ్**

(ఒక భారత ప్రభుత్వ సంస్థ)

కార్పొరేట్ ఐడెంటిటీ నంబర్ : L25111UP1972GOI003599

నమోదిత కార్యాలయం : 3/481, 1వ అంతస్తు, వికల్పఖండ్ గోమ్తీ నగర్, లక్నో, ఉత్తర ప్రదేశ్, ఇండియా-226010: ఫోన్ నం: 0522-3119593

వెబ్‌సైట్ : www.scootersindialimited.com, ఇ-మెయిల్ ID : csscootersindia@gmail.com

[illegible]

(ఎగ్జిట్ లెటర్ ఆఫ్ ఆఫర్ చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి) | (ఎగ్జిట్ దరఖాస్తు ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి) | (షేర్ ట్రాన్స్‌ఫర్ ఫారం చదవడానికి ఈ QR కోడ్‌ను దయచేసి స్కాన్ చేయండి)

ప్రదేశం : లక్నో
తేదీ : ఏప్రిల్ 05, 2025

ఎక్వైరర్ తరఫున మరియు కొరకు
సం/- నవీన్ కౌల్
(అధీకృత సంతకందారులు)

వార్త

కృతజ్ఞత మూడు రూపాల్లో ఉంటుంది. అది గుర్తుంచుకోవడంలోనూ, మాటల వ్యక్తీకరణలోనూ, తిరిగి ఇవ్వడంలోనూ కనిపిస్తుంది.

-ఇ. గిబ్బన్

# కాలం కాని కాలంలో..

తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నిన్నటివరకు వడగాల్పులు నేటి నుంచి వడగళ్లు. ఏదిఏమైనా సామాన్యునికి సైతం 'వడ' దెబ్బ తప్పడం లేదు. వేసవి తాపాన్ని ముందుగానే చవిచూసిన వారు అకాలవర్షాలకు ఆశ్చర్య పోతున్నారు. కాలాలు, రుతువులు, కార్తెలు.. ఇవన్నీ ప్రాచీనకాలం నుంచి ఖగోళ శాస్త్రం నుంచి వచ్చినవే. ఉరుములు, మెరుపులు, పిడుగులు ఇవేమీ ఇప్పటివి కాదు. సృష్టితో పాటే పుట్టాయి. అయినా ఆధునిక శాస్త్ర సాంకేతిక విజ్ఞానాభివృద్ధి జరిగాక ఏక్షణాన ఎక్కడ పిడుగులు పడతాయో చెప్పగలుగుతున్నారు. ఒకప్పుడైతే ఆకాశవాణి మాధ్యమంలో వర్షసూచన చెప్పిన సమయానికి వర్షంరాక, ఇక రాదనుకున్న సమయంలో వానచినుకుల గందరగోళం వలన రైతు దిగాలుపడేవాడు. పనల మీద నున్న పంటను జాగ్రతనతపరచుకునే సమయమూ ఉండేదికాదు. ఇప్పుడలాకాదు. చిరుజల్లుల సవ్వడిలు చిటపటలాడకుండానే వాతావరణ సూచన చెవిన పడుతుంది. ఇలా ఉంటే ఎల్‌నినో పుణ్యమా అని కాలంకాని కాలంలో వానలు, ఎండలు జనాన్ని ఇబ్బంది పెడుతున్నాయి. అకాల వర్షాలు వచ్చినప్పుడల్లా జనంపరుగులు తీస్తున్నారు. అయినా తమ పంట ఉత్పత్తులను కాపాడుకోలేకపోతున్నారు. ప్రధానంగా ఈ రోజుల్లో మామిడి తోటలకు బాగా నష్టం వాటిల్లుతోంది. పూత దశ దాటి కోత దశకు చేరుకునే సమయంలో వర్షాల ప్రభావం మామిడి దిగుబడిపై పడింది. అసలే మామిడి పూత ఆలస్యమైన కారణంగా మామిడి రైతులు లబోదిబోమంటున్నారు. రాబడి మీద ఆశ వదులుకున్నారు. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లే ఉంది వారి పరిస్థితి. తెలంగాణలో గురువారం నాడు ఉన్నట్టుండి వాతావరణ పరిస్థితులు మారిపోయాయి. సంగారెడ్డి జిల్లాలో ఒక్కసారిగా పిడుగులు పడి దాదాపు 20 మేకలు మృతిచెందాయి. పిడుగులపై హెచ్చరికలున్నా జీవాల మీద పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యమైన పనికాదు. రెండు, మూడు రోజుల పాటు కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం ముందుగానే హెచ్చరించింది. అయినా హైదరాబాద్ నగరం తడిసి ముద్దయ్యింది. ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. పలు చోట్లవృక్షాలు సైతం నేలవాలాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులతో వర్షానికి నేలకొరిగిన చెట్లను డిఆర్‌డిఎ బృందాలు తొలగిస్తే తప్ప ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుకోలేకపోయారు. నగరంలోని భారీ సంపుల వద్ద చెత్తాచెదారం పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డుపడటంతో వరద నీటిలో జనావాసాలు మగ్గిపోయాయి. అటువైపుగా జనం కదలికలు ఆగిపోయాయి. జంట నగరం చాలాసేపు జల దిగ్బంధంలో ఉండిపోయింది. రోడ్లన్నీ ఏరులైపారింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు రైతులు బలయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో చెట్లు కొమ్మలు విరిగి రహదారులను దిగ్బంధనం చేశాయి. కుండపోతవర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. సంగారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్ లోనూ కుంభవృష్టి కురిసింది. ద్రోణి ప్రభావంతో క్యుములో నింబస్ మేఘాలు ఏర్పడినందున వివిధ ప్రాంతాలలో భారీవర్షాలు కురిశాయి. ఈ విషయాన్ని వాతావరణశాఖ ముందుగా చెప్పినా అప్రమత్తమయ్యే అవకాశం లేని చోటల్లా పంటలు నాశనమయ్యాయి. కళ్లాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. మరో మూడు రోజులు ఇలాంటి పరిస్థితులే ఉన్న కారణంగా వాటిని సంరక్షించుకోవడం కష్టమే. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ ఉష్ణోగ్రతల కంటే మూడు డిగ్రీలు సెల్సియస్ మేరతగ్గాయి. నేడో రేపో ఉత్పత్తులు చేతికందిమార్కెట్‌కు తోలితే రాబడి దొరకబుచ్చుకోగలమన్న కన్న ధాన్యం, మామిడి కాయలు నేలనంటాయి. వ్యవసాయ మార్కెట్‌లలో ఎండబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. ఒకవేళ ఎండకు ఎండే పరిస్థితి వచ్చినా మొలకలొచ్చేస్తాయి. కొనేవారెవరూ ఉండరు. ఆరబెట్టిన పొగాకు వానకు తడిసింది. రోడ్లపై ఆరబోసిన ధాన్యాలన్నీ పాడయ్యాయి. పసుపు, మక్కలు తడిసిపోయాయి. మిర్చిబస్తాలు తడిసాయి. టమోటో తోటల్లోకి చేరిన నీరు ఆ పంట ఉత్పత్తులకు ఏమేరకు నష్టం చేకూరుస్తాయో అప్పుడే చెప్పలేం. ఆంధ్రా ప్రాంతంలో శుక్ర, శనివారాలు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోస్తాజిల్లాలో పిడుగులు పడే అవకాశమున్నందున గాలివానకు తడిసి ఏ చెట్టు కిందకో చేరాలనేప్రయత్నం చేయవద్దని విపత్తు నిర్వహణ సంస్థ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ఇలాంటి వర్షాలు పంటలకు ఎంత నష్టం కలిగిస్తాయో అంతేస్థాయి నష్టాలను భాగ్యనగర వాసులకు కలిగిస్తాయి. ట్రాఫిక్ రద్దీగా తయారై జనం ముందుకు కదిలేఆస్కారం కనిపించదు. నేలవాలిన చెట్లు, తెగిపడిన విద్యుత్ తీగలు ఇవన్నీ జనజీవనాన్ని స్తంభింపచేసే ఆటంకాలే! వరదనీటిలో మునిగిపోయిన వాహనాలకూ నష్టమే. నగరంలో తెరచి ఉన్నమ్యాన్‌హోళ్ల ఆచూకీ తెలియకపోతే ఆనక ఇబ్బంది పడాల్సిందే. ప్రజలు అందుచే వానాకాలంలో డీప్ మ్యాన్‌హోళ్ల దగ్గర ఖచ్చితంగా ఒక జవాబుదారీ వ్యక్తిని పురమాయించాలి. విశేషంగా చెప్పదగిన విషయం భారీ వర్షాల దెబ్బకు పెద్ద ప్రజలు ఎత్తున గాలి వీచి చార్మినార్ నిర్మాణం ఉంచి పెచ్చులు ఊడిపడ్డాయి. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాకపోవడంతో ఆ ప్రాంతానికి వచ్చిన పర్యాటకులు భయభ్రాంతులయ్యారు. ఇలాంటి భారీవర్షాల వల్లదెబ్బతినకుండా జంట నగరాల్లోని చారిత్రిక కట్టడాలను సంరక్షించేందుకు ప్రత్యేక ఆర్కియాలజీ టీమ్‌ను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.

మనుషులను వారి మిత్రుల్ని బట్టి, వారి స్వభావాన్ని బట్టి అంచనా వేయవచ్చు.



స్వీడెన్‌బర్గ్

వయస్సులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి. ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.



స్పెన్సర్

# ప్రజావాక్కు



## విద్యా హక్కులపై ముసురు

భూములపై వివాదం మళ్లీఒక్కసారిగా చర్చనీయాంశంగా మారింది. గచ్చిబౌలిప్రాంతంలోని విశ్వవిద్యాలయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించడంతో విద్యార్థులు, అధ్యాపకులు, సామాజిక కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈభూములు మొదట విశ్వవిద్యాలయానికి ఎలా కేటాయించబడ్డాయి? ఇప్పుడు ప్రభుత్వంవాటినిస్వాధీనం చేసుకోవడాన్నిఎలా సమర్థించుకోవచ్చు? ఈ ప్రశ్నలు గంభీరంగా మారాయి. హైదరాబాద్‌విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూములు విద్య, పరిశోధన, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించాలి అనే నిబంధనలున్నాయి. తాజాగా సుప్రీంకోర్టు ఈ భూసేకరణవ్యవహారంపై కీలకతీర్పు వెలువరించింది. విశ్వవిద్యాలయ భూములను మౌలిక సదుపాయాల కోసం వినియోగించడంలో పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని, విద్యార్థులప్రయోజనాలను దృష్టిలోఉంచాలనికోర్టు స్పష్టంగా పేర్కొంది. అంతేకాక, ఈభూముల స్వాధీనంపై తక్షణ స్టేవిధిస్తూ, మరింత విచారణ అవసరమని ప్రకటించింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## కాలనీలలో ఇండ్ల స్థలాల కబ్జాలు?

గతంలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో పేద ప్రజలకు పంచిన ఇండ్లస్థలాలు కబ్జాలుచేస్తున్నారు. ఇంటి ప్రక్కవారు కొంత స్థలాలు ఆక్రమించుకొనికొన్ని గజాలస్థలాలలో మరుగుదొడ్డి స్నానం గదులను నిర్మించడం జరుగుతుంది. పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయాలలో ఫిర్యాదు చేసినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. వికలాంగులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు ఈవిధంగా కబ్జాలకు జరుగుతున్నాయి. అడిగితే దాడులు దౌర్జన్యాలు గొడవలు దూషణలు చేస్తున్నారు. రెవిన్యూశాఖవికలాంగుల సంక్షేమశాఖ తప్పనిసరిగా కబ్జాలకు గురైన వికలాంగుల భూములను వారికి ఇప్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ఉపాధ్యాయుల కొరత

తెలంగాణ ఆదర్శపాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. విద్యార్థులకు ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు కూడాలేడు. ఉపాధ్యాయులను వలంటీర్లుగా నియమించుకుని అరకొరజీతాలతో నెట్టుకుస్తుంది ప్రభుత్వం. ఉపాధ్యాయులకొరతవలనవిద్యార్థులలోక్రమశిక్షణ లోపిస్తుంది.

-జి. ప్రశాంత్, గోధుర్, జగిత్యాల జిల్లా

## నేరాలు.. ఘోరాలు

నవ మాసాలు మోసి రక్తధారలతో కన్నతల్లికి తన బిడ్డల యోగక్షేమం కోసం ఎటువంటి త్యాగానికైనా తయారుగా ఉంటుందే. ఆ దేవుడు సృష్టించెను తనకు మారుగా అన్న కీర్తిని పొందినది మాత మాత్రమే. అమ్మ మొదటిగురువు, దైవం. తరువాత వరుసగా తండ్రి, విద్య నేర్పిన గురువు, నాలుగవ వారు దేముడు అని అన్ని శాస్త్రాలు విశదంగా చెప్పాయి. అటువంటి తల్లులు ఈ మధ్య తమ వివాహేతర సంబంధాలకు అడ్డు వస్తున్నారని తన పిల్లలను అతి క్రూరంగా చంపి, కట్టుకున్న భర్తను వదిలి లేదా అతన్నికూడా మట్టుబెట్టి పరపురుషుని చెంత చేరుతున్నారు. అలాగే భర్తలు కూడా భార్యలను పిల్లలను అంతమొందించి ప్రియురాళ్ల పాలన పడుతున్నారు. చివరకు జైళ్లకు చేరుతున్నారు. మరి వీళ్ల ఆశించినది దక్కినట్టా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## న్యాయ స్వతంత్రతే శ్రీరామరక్ష

భారత రాజ్యాంగ లక్షణాలలో ఒకటి న్యాయ స్వతంత్రత కూడా ఒక భాగం అయితే ఇప్పుడు అదే ప్రమాదంలో పడింది. ఎప్పుడెప్పుడు కొలీజియంలో తప్పులు దొరుకుతాయా అని ఎదురుచుస్తున్నట్టు ఉందిప్రభుత్వం పరిస్థితి. ఎందుకంటే జాతీయ న్యాయనియామకాల చట్టంతెచ్చి తలఊపేవాళ్లను నియమించుకోవాలి అని ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నది. తల ఊపి తీర్పులు చెబితే న్యాయమూర్తుల పదవీ విరమణ తరవాత పెద్దల సభకు పంపే ఏర్పాటుచేస్తుంది. ప్రభుత్వం లేదా గవర్నర్ గిరి అయిన ఇచ్చే సాంప్రదాయం ఉంది. ఇదే ఉదంతాలు జస్టిస్ రంజన్ గొగోయ్ కేస్‌లోను, జస్టిస్‌నజీర్ కేస్‌లోను చూడొచ్చు. రాజ్యాంగ సవరణ చట్టంను కొట్టివేస్తూ జస్టిస్ కెహార్ ఇచ్చిన తీర్పులో రాజ్యాంగం హామీపడిన హక్కులను రక్షించాలంటే న్యాయస్థానాల స్వతంత్రతను కాపాడడం ఒక్కటే మనం చేయాల్సింది.

-మిథునం, హైదరాబాద్

## ప్రమాదకరం !

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డు దాటుతున్న పాదచారులని ఢీకొడుతూ వారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు. ట్రాఫిక్‌రూల్స్ పాటించమని, హెల్మెట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనం పైన ఇద్దరు కంటే ఎక్కువ మంది ప్రయాణించవద్దని, అతివేగం వద్దని జరిమానాలు విధిస్తున్నా కొందరు అసలు లెక్కచేయడం లేదు.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శాస్త్రం ఒకటే.. భాష్యాలే వేరు!

**సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్ఠులైన మన పూర్వీకులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి కానీ పొగడ్తల్లో కాదు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, వైజ్ఞవిజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతలకోసం కొందరు స్వామిజీలు శాస్త్రాలను వక్రీకరిస్తున్నారనే అనుమానాలకు బలం చేకూర్చేవిధంగా వ్యవహరించకూడదు. ఏదిఏమైనా పంచాంగశ్రవణ కర్తలు శతాబ్దాలతరబడి అనాదిగా వస్తున్న పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

ఏ శాస్త్రమైనా మథించే కొద్దీ కొత్త విషయాలను ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు స్వామిజీలు, పీఠాధిపతులు, ఇతర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని ఆంతర్యాన్ని, మారిన కాల, మాన పరిస్థితులకు అనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో విషయాలు అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన వాటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసమే కాదు, ఆరాధన కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే పెద్దల పాత్రేకీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమేకాదు వీలైనంతవరకు ఆచరించి చూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి ప్రవర్తన, వ్యవహార శైలి, వేషభాషలు కూడా వారి గౌరవం పెంచేలా ఉండాలి. అందుకు భిన్నంగా ప్రవర్తన ఉన్నట్లు ప్రజలు గ్రహిస్తే వారి బోధనలకు ప్రవచనాలకు ఏమాత్రం విశ్వసనీయతఉండదు. అందుకే కొందరు మఠాధిపతులకు, స్వామిజీలకు, పీఠాధిపతులకు ఎక్కడలేని ప్రజాదరణ ఉండి, జనం వారి ప్రవచనాలు వినేందుకు తండోపతండాలుగా తరలివస్తుంటే మరికొందరు స్వామిజీల ప్రసంగాలకు, రాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలి జనాన్ని తరలించాల్సి వస్తుంది. వాస్తవంగా భారత్‌లో శాస్త్రాలకు కొరతలేదు. ఏదిఎప్పుడు ఎలా చేయాలో అనే వివరాలు చాలాస్పష్టంగా మన పూర్వీకులు శాస్త్రాల్లో స్పష్టంచేశారు. దాన్ని అర్థంచేసుకొని అన్వయించుకోవడంలోనే అసలు విషయం దాగిఉంది. తెలుగు ప్రజలకు ప్రధానమైన పండుగలలో పవిత్రమైనది తొలి పండుగ ఉగాది. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా ఈ పండుగకు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవాధారం. అవి నూతన ఉత్తేజాన్ని ఇస్తాయనే విషయాన్ని కాదనలేం. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనంతో ఈపండుగ కొంతవరకు ముడిపడి ఉంది. వ్యవసాయానికి సంబంధించి రైతులు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసుకునేందుకు ఈ పండుగసందర్భంగా స్వామిజీలు, పీఠాధిపతులు, పండితులు చేసే పంచాంగ శ్రవణంపై ఆధారపడుతుంటారు. ఉగాదిరోజు తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామంలో సైతం రాబోయేకొత్త సంవత్సరంలో వర్షాలు ఎలాఉన్నాయి? ఏ పంటలకు అనుకూలం? ఆదాయ వ్యయాల పరిస్థితి, ప్రభుత్వాల పరిస్థితి కూడా పంచాంగ శ్రవణంలో పంచాంగం చూసి పండితులు వివరిస్తుంటారు. అందుకోసం గ్రామాల్లో ఉన్న రైతులు ఉగాది రోజు సాయంత్రానికి దేవాలయాల వద్దనో, లేక గ్రామపంచాయతీ కార్యాలయాల వద్దనో అవీఇవి కాకపోతే రచ్చబండల వద్ద సమావేశమై పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధాభక్తులతో ఆలకిస్తారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వం అధికారికంగానే ఈ పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేయడం ఎంతోకాలంగా ఆనవాయితీగా వస్తున్నది. రాష్ట్రం విడిపోయిన తరువాత రెండు తెలుగురాష్ట్రాల్లోనూ ఈ పంచాంగ శ్రవణాలు జరుగుతున్నాయి. ఎందుకోఏమోకానీ రానురాను పంచాంగ శ్రవణాలు శాస్త్రానికి క్రమేపి దూరంఅవుతున్నా యోమోననే అనుమానాలు సామాన్యుల్లో సైతం రేకెత్తిస్తున్నాయి. పర్యావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. వరుణదేవుడి అడుగులు వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకే అందడంలేదు. ఇక పంచాంగాలు లెక్కకు మించి తయారు చేస్తున్నారు. కానీ ఒక్క విషయం ఎన్ని పంచాంగాలు వచ్చినా, ఎన్నిరకాలుగా అన్వయించినా శాస్త్రం మాత్రం ఒక్కటే. కానీ అన్వయించే శాస్త్రుల ఆలోచనలను, అవసరాలను బట్టి అవి మారిపోతున్నాయి. ఇందులో కూడా రాజకీయాలు ప్రవేశించాక పరిస్థితి మరింత దిగజారింది.


## ఒక్క మాట

ప్రతి యేడాది ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించి పార్టీ ఆఫీసుల్లో ఈ పంచాంగ శ్రవణం జరిపించుకుంటారు. కానీ ప్రతి పార్టీకి కొత్త సంవత్సరంలో ఎదురు ఉండదని, ముఖ్యంగా ఆపార్టీ నేత జాతకం ప్రకారం ఆయన మాటకు తిరుగు ఉండదని అధికారంలో ఉన్నవారైతే తిరిగి అఖండ విజయం సాధిస్తారని, ప్రతిపక్షంలో ఉన్నవారైతే అధికారంలోకి రావడం ఖాయమని చెబుతుంటారు. ఈసారి కూడా మొన్నటి విశ్వావసు నామ సంవత్సరం ఉగాది సందర్భంగా ఆదివారం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి పంచామాది, సప్తమాధిపతి వెళ్లి బుధ మహాదశ మొన్ననే ప్రారంభమైందని ప్రముఖ పండింతులు తన పంచాంగ పఠనంలో వెల్లడించారు. రిజిస్ట్రేషన్లు పెరిగి రియల్ ఎస్టేట్‌రంగం పరుగులు పెడుతుందని చెప్పారు. రాజు ఒంటిచేత్తో బాధ్యతలు మోస్తారని, సేనాధిపతి శని అయ్యాడని, శాంతిభద్రతల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తారని వివరించారు. ఇక బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన పంచాంగ పఠనం కార్యక్రమంలో మరొక ప్రముఖ పండితులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పదవీగండం ఉంటుందని చెప్పారు. కుజుడు నీచస్థానంలో ఉండటంతో ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు నామమాత్రంగానే అమలు అవుతాయని, రైతులను పట్టించుకునే పరిస్థితి ఉండదన్నారు. పాలకులు పదవులు కాపాడుకోవడమే ముఖ్యంగా పనిచేస్తారని, ప్రభుత్వం నడిపేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ప్రజాభీష్టం మేరకు ఈ యేడాది ఆయనకు ముఖ్యమంత్రిగా పట్టంకట్టే అవకాశం ఉందని చెప్పారు. ఇక కాంగ్రెస్ పార్టీ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పంచాంగశ్రవణ కార్యక్రమంలో ఇంకొక ప్రముఖ పంచాంగ శ్రవణకర్త ఈసారి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, సంక్షేమపథకాలు బాగుగా అమలు అవుతాయని వెల్లడించారు. దేశమంతా గృహనిర్మాణపథకాలు అమల వుతాయన్నారు. ఇక బిజెపి రాష్ట్ర కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పంచాంగ పఠనం కార్యక్రమంలో పంచాంగ కర్త నరేంద్రమోడీ ఈయేడాది చండశాసనుడుగా ఉండబోతున్నారని ప్రపంచానికే దిశానిర్దేశనం చేయనున్నారనిచెప్పారు. భారతదేశ రాశి మకర రాశి. రామనామం దేశానికి అనుకూలమని, ఎంతమంది రామనామం జపిస్తే అంతమంచిదని సూచించారు. ఇక తెలంగాణ టిడిపి తన ప్రతిష్ఠను పెంచుకుంటుందని జ్యోతిష వాస్తు పండింతులు నాయకంటి మల్లిఖార్జున శర్మపంచాంగ శ్రవణంలో పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో టిడిపి ఆధ్వర్యంలో కూటమిగా ఏర్పడి తెలంగాణలో విజయం సాధిస్తుందని చెప్పారు. పంచాంగాలకుమూలమైన శాస్త్రం ఒక్కటే. శాస్త్రులే వేరు. కానీ వారివారిభాష్యాలు పూర్తిగా పరస్పర విరుద్ధంగా సాగాయి. ఇందులో ఏది నిజమో, ఏదికాదో కాలమే నిర్ణయించాలి. అందులో ఒక్కటి మాత్రమే వాస్తవరూపం దాల్చే అవకాశంఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పంచాంగ శ్రవణాలు ఇందుకు భిన్నంగా జరగలేదు. ఇలాంటి పంచాంగ శ్రవణాలవల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతున్నది. రాజకీయ నేతల కోసం కొందరు స్వామిజీలు, పంచాంగ శ్రవణకర్తలు శాస్త్రాలను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు జనంలో బలపడుతున్నాయి. ముఖ్యంగా హిందూమత సంప్రదాయాన్ని, దైవాలను విశ్వసించేవారిలో ఎలాంటి ప్రభావం చూపుతాయో పండితులు, స్వామిజీలు ఆలోచించాలి. సాంకేతిక పరిజ్ఞానం ఇంత పెరుగుతున్నా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి విజ్ఞానం అందుబాటులోకి వస్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో మానసిక ఒత్తిడి నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవంపట్ల మొగ్గుచూపేవారి సంఖ్య క్రమేపీ పెరుగుతున్నది. ఇక సంసారమగ్నుడైన మానవుడి మనోవ్యాకులతను పోగొట్టేందుకు సుఖ దుఃఖాలను సమానంగా చూసేందుకు, పాపపుణ్యాలను వివరించి వాటి వల్ల సంభవించే ఫలితాలు తెలిపిసన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నోగ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తత్వరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి కానీ పొగడ్తల్లో కాదు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, వైజ్ఞవిజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరూ పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతల కోసం కొందరు స్వామిజీలు శాస్త్రాలను వక్రీకరిస్తున్నారనే అనుమానాలకు బలం చేకూర్చే విధంగా వ్యవహరించకూడదు. ఏదిఏమైనా పంచాంగ శ్రవణ కర్తలు శతాబ్దాల తరబడి అనాదిగా వస్తున్న పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. •

# క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడొద్దు

డా.పోలం సైదులు

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పదవ తరగతి పరీక్షలు ముగిశాయి. అతిత్వరలో పరీక్షా ఫలితాలు రాబోతున్నాయి. అందులో మొదటగా ఇంటర్మీడియట్ ఫలితాలు, ఆతర్వాత పదవ తరగతి పరీక్షల ఫలితాలు రాబోతున్నాయి. ఈ విద్యాసంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలలో స్వల్ప మార్పులో భాగంగా గ్రేడ్ సిస్టమ్ వదిలేసి మార్కులు ఇవ్వబోతున్నారన్న విషయం అందరికి తెలిసిందే. కావున విద్యార్థులు ప్రణాళికలు రూపొందించుకోని, రేయింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాశారు. తల్లిదండ్రులు సైతం ర్యాంక్‌లు, గ్రేడులు, మార్కులు అంటూపిల్లలపై ఒత్తిడిపెట్టి ఉంటారు. అలాగే కార్పొరేటు పాఠశాల పిల్లలపై వారి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఒత్తిడిపెంచి చదివించి ఉంటారనడంలో ఎలాంటి అవాస్తవం లేదు. ఆయా పరీక్షలు ఫలితాలొచ్చాక పొరపాటున తమ హాల్ టికెట్ నంబర్ కనబడకపోయినా, అనుకున్నన్ని మార్కులు, గ్రేడులు రాకపోయినా కొంతమంది విద్యార్థులు క్షణికావేశంలో తమ ప్రాణాలను తీసుకుంటుంటారు. గతంలో ఇంటర్మీడియట్ బోర్డులో కంప్యూటర్‌లో వచ్చిన సాంకేతికలోపం వలన జరిగిన నష్టం ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యతో వారిప్రాణాలు తీసుకోవడం, ఆ తర్వాత సరిదిద్ది ఎన్నిమార్కులు వేసినా ఏం లాభం? పోయిన ప్రాణాలు తిరిగివచ్చాయా ?అందుకే అలాంటి సంఘటనలకు గురికాకుండా ముందుజాగ్రత్తతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఎందుకంటే ప్రత్యేకంగా ఎక్కువ ఆత్మహత్యలు పదవతరగతి ఇంటర్మీడియట్ ఫలితాలతో ముడిపడి ఉంటాయి. కావున వీటిని శాశ్వతంగా ఆపుటకు ప్రతిఒక్కరు పాటుపడాలి. మరీముఖ్యంగా ప్రభుత్వంఎస్సెసి బోర్డు, ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాలను వెలువరించే సందర్భాలలో ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవాలి.



ఎలాంటి సాంకేతికలోపాలు జరగకుండా ముందుజాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. కారణం ఎవరో ఒకరయ్యి, విద్యార్థుల మరణానికి కారకులయితే, ఆ తరవాత వారు ఎంత సరిదిద్దుకున్న వారిప్రాణాలను వెనక్కితీసుకు రావడం కుదురదు. విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి. తర్వాత ఎంతోజీవితం ఉంటుంది. ఒక్కసారి చరిత్రను తిరగేయండి! ప్రపంచంలో ఎవరైతే ఆవిష్కరణలు గావించారో, ప్రత్యేక ప్రాధాన్యత కలిగివున్నారో, నేడు మనం వారిని ఆదర్శంగా తీసుకుంటూ, మన పాఠ్యాంశాలలో వారిగురించి చదువుతున్నామో ..వారందరు ఒకేసారి హఠాత్తుగా విజయ తీరాలకు చేరుకోలేదు. ఎన్నో ఓటములు, ఎంతో కష్టంతో వారు ఆయాస్థానాలను అధిగమించారు. అంతెందుకు మన పాఠశాలలో, కళాశాలలో బోధించే ఉపాధ్యాయులలో కొందరు ఎస్సెసి, ఇంటర్ విద్యలో తప్పిన సబ్జెక్ట్సలలోనే ప్రావీణ్యం గావించి, ఆ సబ్జెక్ట్‌నే బోధించి, ఉత్తమ ఉపాధ్యాయులని అనిపించుకుంటున్నారు. ఈ పోటీప్రపంచంలో ఏదో సాధించుకోవడానికి పరుగులు తీస్తుంటారు. ఆ క్రమంలోనే వివిధ కారణాలతో ఒత్తిడికి గురై ప్రాణం మీదికి తెచ్చుకుంటారు. మనం చదివే బట్టీ చదువుల వలన ఎలాంటి ప్రయోజనం చేకూరకపోగా, అనుకున్నది జరగకపోతే ప్రాణాలను తీసుకోవటానికి ప్రేరేపిస్తుంది. ఏ విషయానైనా విపులంగా అర్థం చేసుకొని చదవండి, పరిశీలన, అన్వేషణలతో పొందేజ్ఞానం మనకెంతో ఉపయోగపడుతుంది. ఇంకా మనకిష్టమైన రంగాన్ని ఎంచుకొని కష్టపడితే అనుకున్నది సాధించవచ్చు. అందులోసైతం మొదట ఓటములు ఉండవచ్చు. గానీ అలుపెరుగకుండా ఇష్టంతో ప్రయత్నమిస్తే గమ్యాన్నీ చేరుకోవచ్చు. జీవితమంటే అకాడమిక్ పరీక్షలలో పాస్, ఫెయిల్‌కాదు. ఎంతో భవిష్యత్తుతో కూడుకొని ఉండి, మీ అభీష్టం మేరకు మీకు, మీతల్లిదండ్రులకు, సమాజానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చిపలువురికి ఆదర్శంగా నిలవాల్సినఅవసరం ఉంటుంది. కావున ఏవిద్యార్థి కూడా క్షణికావేశానికి గురికాకూడదు. •

# అసాంఘిక చర్యల కట్టడికి తీర రక్షణదళ సేవలు

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత తీర రక్షణ దళం, నావికాదళం, మత్స్య శాఖ, రెవెన్యూ శాఖ (కస్టమ్స్), కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాల సహకారంతో పనిచేస్తుంది. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి తీర గస్తీకి నౌకదళం అవసరం ఏర్పడింది. స్మగ్లింగ్ నిరోధక ప్రయత్నంలో పెట్రోలింగ్ సహాయం కోసం భారత కస్టమ్స్ విభాగం తరచూ భారత నావికాదళాన్ని పిలిపించేది. క్రమంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. భారత తీరరక్షణ దళ స్థాపన కోసం భారత నావికాదళం మొదట దేశానికి సైనిక రహిత సముద్ర సేవలను అందించడానికి ప్రతిపాదించింది. సమస్యను అధ్యయనం చేయడానికి భారత నావికాదళం, భారత వైమానిక దళం భాగస్వామ్యంతో నాగ్‌చౌధురి కమిటీని ఏర్పాటు చేశారు. ఆగష్టు 1971లో, భారతదేశంలోని విస్తారమైన తీరప్రాంతంలో పెట్రోలింగ్ చేయవలసిన అవసరాన్ని కమిటీ గుర్తించింది. అక్రమ కార్యకలాపాలను గుర్తించడానికి ఆఫ్‌షోర్ ఫిషింగ్ ఓడల రిజిస్ట్రీని ఏర్పాటు చేసింది. చట్టవిరుద్ధ కార్యకలాపాలలో నిమగ్నమైన ఓడలను అడ్డగించడానికి సమర్థవంతమైన, సుసంపన్నమైన రక్షణ శక్తిని ఏర్పాటు చేసింది. ఆ సేవలను అందించడానికి అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బందిసంఖ్య, స్వభావాన్ని కూడా కమిటీ పరిశీలించింది. 1973 నాటికి, భారతదేశం పరికరాలను సంపాదించడానికి ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. అంతర్గత భద్రతా నిర్వహణ చట్టం నిబంధనల ప్రకారం, స్మగ్లింగ్ నిరోధక, చట్ట అమలు పనుల కోసం భారత నావికాదళానికి చెందిన సిబ్బందిని నియమించడం ప్రారంభించింది. అప్పటి నావికాదళ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ సౌరేంద్ర నాథ్ కోహ్లీ రక్షణ కార్యదర్శికి ఒక సిఫారసు చేసారు. రక్షణ విధులను చేపట్టడానికి ప్రత్యేక సముద్ర సేవ ఆవశ్యకతను, దాని స్థాపనలో నేవీ సహాయాన్ని అందించాల్సిన అవసరాన్ని వివరించారు. అడ్మిరల్ కోహ్లీ సిఫారసుపై, రక్షణ కార్యదర్శి 1974 ఆగస్టు 31 న కేబినెట్ కార్యదర్శికి నోట్ సమర్పించారు. పర్యవసానంగా, 1974 సెప్టెంబరులో, భారత మంత్రివర్గం ఖుస్రో ఫరాముర్జ్ రుస్తాంజీ అధ్యక్షతన రుస్తాంజీ కమిటీని ఏర్పాటు చేసింది. నేవీ, వైమానిక దళం, రెవెన్యూ శాఖల భాగస్వామ్యంతో భద్రత చట్ట అమలులో అంతరాలను పరిశీలించడానికిభారత నావికాదళం, కేంద్ర, రాష్ట్ర పోలీసు దళాలు, బొంబాయి హై నుండి చమురు ఆవిష్కరణ సముద్ర చట్ట అమలు రక్షణ సేవఅవసరాన్ని మరింత నొక్కి చెప్పింది. ఈ కమిటీ 31



జూలై 1975న రక్షణ మంత్రిత్వ శాఖలో ఇండియన్ కోస్ట్ గార్డ్ ఏర్పాటుకు సిఫారసు చేసింది. కేబినెట్ కార్యదర్శి ఈ సేవను హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ క్రింద ఉంచాలని సిఫారసు చేశారు. అప్పుడు ప్రధాని ఇందిరా గాంధీ కేబినెట్ కార్యదర్శిని తప్పుపట్టి, ఈ సేవను రక్షణ మంత్రిత్వశాఖ క్రింద ఉంచడానికి రుస్తాంజీ కమిటీ అసలు సిఫార్సును అంగీకరించాలని నిర్ణయించుకున్నారు. 1 ఫిబ్రవరి 1977 న తాత్కాలిక ఇండియన్ కోస్ట్ గార్డ్ అమలులోనికి వచ్చింది. ఇందులో రెండు చిన్న కొర్వెట్టలు ఐదు పెట్రోల్ బోట్లు నేవీ నుండి బదిలీ చేయబడ్డాయి. కోస్ట్ గార్డ్ చట్టంలో రక్షణదళం విధులు అధికారికంగా నిర్వచించబడ్డాయి. దీనిని భారత పార్లమెంట్ 18 ఆగస్టు 1978న ఆమోదించింది. తద్వారా వెంటనే అమలులోకి వచ్చింది. భారత నావికాదళానికి చెందిన వైస్ అడ్మిరల్ వి. ఎ. కామత్‌ను వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. సేవ ప్రారంభోత్సవంలో ప్రధాని మొరార్జీ దేశాయ్ గార్డ్ ఆఫ్ ఆనర్‌ను పరిశీలించారు. వైస్ అడ్మిరల్ కామత్ 1984 నాటికి ఐసిజిని శక్తివంతమైన శక్తిగా అభివృద్ధి చేయటానికి ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించాడు. కాని ఆర్థిక వనరుల సంక్షోభం కారణంగా ఈ ప్రణాళిక పూర్తి లక్ష్యం నెరవేరలేదు. ఇండియన్ కోస్ట్ గార్డ్ అధికారికంగా 18 ఆగస్టు 1978న భారత పార్లమెంట్ కోస్ట్‌గార్డ్ చట్టం, 1978 చేత స్థాపించబడింది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసిజి) ఒక ప్రత్యేక సముద్ర నేవీచట్టం కలిగి ఉంది. ఎన్ ఫోర్స్‌మెంట్ అండ్ సెర్చ్‌అండ్ రెస్క్యూఏజెన్సీ. రక్షణ మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తుంది. ఇది భారత దేశ సముద్ర ప్రయోజనాలను పరిరక్షిస్తుంది, సముద్ర చట్టాన్ని అమలు చేస్తుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐ.సి.జి) ప్రపంచంలోని ఇతర కోస్ట్‌గార్డ్‌తో కలిసి సమన్వయంతో పని చేస్తుంది. మే 2005లో, పాకిస్థాన్ మారిటైమ్ సెక్యూరిటీ ఏజెన్సీ (పిఎంఎస్‌ఎ) తో సంబంధాలు ఏర్పరచుకోవడానికి ఐసిజి అంగీకరించింది. 2006లో, ఇండియన్ కోస్ట్ గార్డ్ తన జపనీస్, కొరియన్ సహచరులతో కలిసి కార్యకలాపాలు నిర్వహించింది. 2008 ముంబై దాడుల తరువాత, భారత ప్రభుత్వం ఐసిజి ఫోర్స్, ఆస్తులు, మౌలిక సదుపాయాలను విస్తరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్ డైరెక్టర్ జనరల్ కోస్టల్ కమాండ్ తీర భద్రతకు సంబంధించిన అన్ని విషయాలలో కేంద్ర రాష్ట్ర సంస్థల మధ్య సమన్వయానికి బాధ్యత వహిస్తారు. కృత్రిమ ద్వీపాల రక్షణ, సముద్రంలో మత్స్యకారులు, నావికులకు రక్షణ, సహాయం, కాలుష్య నియంత్రణతో సహా సముద్ర పర్యావరణం, పర్యావరణ పరిరక్షణ, తీరం గురించి శాస్త్రీయ సమాచార సేకరణ, స్మగ్లింగ్ నిరోధక చర్యలలో కస్టమ్స్ శాఖ, ఇతర అధికారులకు సహాయం, రక్షణ, ప్రాదేశిక అంతర్జాతీయ జలాల్లో చట్ట అమలు, తదితర కార్య క్రమాలను నిర్వహిస్తుంది. •

5-4Pg5.qxd:5-4Pg5.qxd 1/1/02 6:14 AM Page 1



# నీట్ వ్యతిరేక బిల్లును తిరస్కరించిన రాష్ట్రపతి




## స్టాలిన్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

**చెన్నై, ఏప్రిల్ 4:** వైద్యవిద్యలో ప్రవేశాలకోసం నిర్వహించే నీట్ పరీక్షనుంచి తమిళనాడునుంచి మినహాయించాలని గత కొన్నేళ్లుగా రాష్ట్రం డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కేంద్రం డిఎంకె ప్రభుత్వం మధ్య వివాదంకొనసాగుతోంది. ఈ పరిణామాలవేళ స్టాలిన్ సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమిళనాడు పంపిన నీట్ వ్యతిరేక బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ అంశాన్ని సీఎం స్టాలిన్ రాష్ట్ర శాసనసభలోనే వెల్లడించారు. ప్రభుత్వం తరపున అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ నీట్‌నుంచి మన రాష్ట్రాన్ని మినహాయించేందుకు కేంద్రం తిరస్కరిస్తోందని, ఇది దక్షిణాది రాష్ట్రాన్ని అవమానించడమేనని అన్నారు. అయితే వారు మన అభ్యర్థనను తిరస్కరించినా మన పోరాటం ఆపలేరన్నారు. ఈనిర్ణయాన్ని సవాల్‌చేసేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తామని న్యాయనిపుణులను సంప్రదిస్తున్నట్లు చెప్పారు. దీనిపై సమగ్రంగా చర్చించేందుకు ఏప్రిల్ 9న అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. నీట్‌పరీక్ష కారణంగా తమిళనాడులో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని సీఎం ఆందోళన వ్యక్తంచేసారు.

ఎంబిబిఎస్, బిడిఎస్‌కోర్సుల్లోప్రవేశాలకోసం జాతీయ స్థాయిలో నిర్వహించే అర్హత పరీక్ష నీట్ పరిధినుంచి తమిళనాడును శాశ్వతంగా మినహాయించాలంటూ అక్కడి ప్రభుత్వం ఓ బిల్లును తీసుకొచ్చింది. దీని ప్రకారం 12వ తరగతి మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈబిల్లు ఇప్పటికే 2021, 2022ల్లో రెండుసార్లు తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. తర్వాత గవర్నర్‌కు పంపగా పలుమార్లు తిరస్కరించారు. దీనితో బిల్లులో కొన్ని మార్పులుచేసి రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. ఇప్పటికే హిందీ వివాదం, డీలిమిటేషన్ వంటి అంశాలపై కేంద్రం తమిళనాడు సర్కారుమధ్య వివాదం కొనసాగుతోంది. తాజాగా నీట్ బిల్లును తిరస్కరించడంతో ఇది మరింత ముదిరేలా కనిపిస్తోంది. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# నేనేమీ ఉగ్రవాదిని కాదు..

## ఏడుగురు ప్రధానులు నాతో చర్చించారు..

### వేర్పాటువాద నాయకుడు, జీవితఖైదు అనుభవిస్తున్న యాసిన్ మాలిక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** తాను రాజకీయ నాయకుడినని, ఉగ్రవాదిని కాదని వేర్పాటువాద నాయకుడు యాసిన్‌మాలిక్ వ్యాఖ్యలు చేసాడు. గతంలో తనతో ఏడుగురు ప్రధానమంత్రులు చర్చలు జరిపారని తెలిపాడు. ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమకూర్చాడనే కేసులో జైలుశిక్ష అనుభవిస్తున్న మాలిక్ విడియోకాన్ఫరెన్స్ ద్వారా సుప్రీంకోర్టు విచారణకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఉగ్రవాది అంటూ సిబిఐ చేసిన ఆరోపణలను మాలిక్‌తోసిపుచ్చాడు. జమ్ముకాశ్మీర్ లిబరేషన్‌ఫ్రంట్‌ను కేంద్ర ప్రభుత్వం నిషేధించిందే తప్ప ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చలేదని అన్నాడు. 1994లో తనకు 32 కేసుల్లో బెయిల్ ఇచ్చారని, కేసులను కూడా కొనసాగించలేదని గుర్తు చేసాడు. గతంలో ప్రధానులుగా పనిచేసిన పివి నరసింహారావు, హెచ్‌డి దేవెగైడ, ఐకె గుజ్రాల్, వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్ హయాంలోనూ తన సంస్థపై ఎలాంటిచర్యలు తీసుకోలేదని అన్నాడు. ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన మొదటి ఐదేళ్లలోనూ మునుపటి విధానాన్నే అనుసరించారని కానీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అకస్మాత్తుగా 35 ఏళ్లనాటి ఉగ్రవాద కేసుల విచారణను తిరిగిప్రారంభించారని ఆవేదన వ్యక్తంచేసాడు.

1989లో జమ్ములో ఆతడిపై నమోదయిన రెండుకేసుల్లో విచారించడానికి మాలిక్‌ను అక్కడి కోర్టులో హాజరుపరచాలని అధికారులుచేసిన ప్రతిపాదనకు అనుమతి ఇవ్వవద్దని సిబిఐ సుప్రీంకు విజ్ఞప్తి చేసింది. ఆ కేసులకు సంబంధించిన విచారణను జమ్ముకోర్టునుంచి ఢిల్లీకోర్టుకు బదిలీచేయాలని కోరింది. మాలిక్‌కు ఉగ్రవాదులతో సంబంధాలు న్నందున అక్కడికి వెళితే ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని సిబిఐ తరపున వాదిస్తున్న సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా సుప్రీంకు విన్నవించారు. ఈ క్రమంలో మాలిక్ మాట్లాడుతూ తానేమి ఉగ్రవాదిని కాదంటూ చెప్పు కొచ్చారు. 1990 జనవరి 25న పాత శ్రీనగర్ ఎయిర్‌ఫీల్డ్‌లో విధుల నిర్వహణకు సిద్ధమైన వాయుసేన సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారు. మాలిక్ నాయకత్వంలోనే ఈఘాతుకం జరిగిందన్న అభియోగాలున్నాయి. తర్వాత అరెస్టు అయిన ఆతడిపై సిబిఐ ఛార్జిషీట్ దాఖలుచేసింది.



1994లో మాలిక్‌జైలునుంచి విడుదలయ్యారు. అనంతరం ఉగ్రవాద కార్య కలాపాలకు నిధులు సమకూర్చాడనే ఆరోపణలు రుజువుకావడంతో ఆతడికి శిక్షపడింది. ప్రస్తుతం తీహార్‌జైలులో జీవితఖైదు అనుభవిస్తున్నాడు.



# హాసీనా అప్పగింతపై బంగ్లా అభ్యర్థన మాత్రమే చేసింది..

### విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ

**బ్యాంకాక్, ఏప్రిల్ 4:** బిమ్‌స్టెక్ సదస్సులో పాల్గొనేందుకు థాయిలాండ్‌లో పర్యటించిన భారత ప్రధాని నరేంద్రమోడీతో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాన సలహాదారు మహ్మద్‌యూనస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బంగ్లా మాజీ ప్రధాని షేక్ హాసీనా అప్పగింత గురించి ప్రస్తావనకు వచ్చిందా అన్న ప్రశ్నలపై విదేశాంగశాఖ కార్యదర్శి మిస్రీ స్పందించారు. భారత్‌కు బంగ్లాదేశ్ అధికారికంగా అభ్యర్థన చేసింది. అయితే ఇప్పటికిప్పుడు అంతకుమించి మాట్లాడటం సరైందికాదన్నారు. అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు అంశం వారిద్దరిమధ్య చర్చకు వచ్చింది. బంగ్లాదేశ్‌లో మైనార్టీల భద్రతపై ఆందోళనను ప్రధాని మోడీ యూనస్ దృష్టికి తీసుకెళ్లారని మిస్త్రీ చెప్పారు. గత ఏడాది ఆగస్టులో బంగ్లా తాత్కాలిక కేర్‌టేకర్ బాధ్యతలను యూనస్ తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇరుదేశాలమధ్య సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. మరోపక్క చైనా, పాకిస్థాన్‌తో ఢాకా దగ్గరవుతోంది. ఈ తరుణంలో ఇరువురునేతలమధ్యభేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. పదహారేళ్లపాటు కొనసాగిన షేక్ హాసీనా ప్రభుత్వం గత ఏడాది ఆగస్టులోజరిగిన ఉద్యమం కారణంగా పతనం అయింది. దీనితో పదవీచ్యుతురాలైన ఆమె స్వదేశం వీడి భారత్‌కు వచ్చి రహస్యప్రాంతంలో ఉన్నారు. ఆతర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులునమోదయ్యాయి. అరెస్టు వారంట్లుకూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హాసీనాను తమకు అప్పగించాలంటూ దౌత్యకార్యాలయం నుంచి లేఖ అందింది. అభ్యర్థనపై భారత్‌నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఇటీవలే యూనస్ అన్నారు. ఆమెను తిరిగి రప్పించేందుకు అవసరమైతే అంతర్జాతీయ మద్దతుకోరతామని కూడా యూనస్ గతంలో వ్యాఖ్యలు చేసారు.

# కేరళ సీఎం కుమార్తెపై విచారణకు కేంద్రం అనుమతి



**తిరువనంతపురం, ఏప్రిల్ 4:** కేరళ అధికార కూటమి లెఫ్ట్ డెమొక్రటిక్‌ఫ్రంట్(ఎల్డీఎఫ్)కు షాక్ తగిలింది. అవినీతి ఆరోపణలపై సీఎం పినరయి విజయన్ కుమార్తె టి.వీణను విచారించేందుకు కేంద్రం అనుమతినిచ్చింది. కొచ్చిన్ మినరల్స్ అండ్‌రూటిల్ లిమిటెడ్ అక్రమ లావాదేవీల్లో ఆమె ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపణలు రావడంతో కంపెనీల చట్టం ఉల్లంఘన కింద అభియోగాలు నమోదయ్యాయి. సీరియస్‌ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ కొచ్చిన్‌లోని ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జిషీట్ సమర్పించిన నేపథ్యంలో ఈ అనుమతి లభించింది. కొచ్చిన్ మినరల్స్ అండ్‌రూటిల్ లిమిటెడ్‌నుంచి వీణ, ఆమె సంస్థ ఎక్స్‌లాజిక్ సొల్యూషన్స్‌కు రూ.2.73 కోట్లు వచానచయి. దానికి బదులుగా ఎలాంటి ఐటి సేవలు అందించలేదు. రెండుసంస్థలమధ్య అధికారిక ఒప్పందం ఉన్నప్పటికీ అవి మోసపూరితంగా ఉన్నాయని ఎస్ఎఫ్ఐఒ తన అభియోగాల్లో వివరించింది. 2023 ఆగస్టులో వెలుగులోకి రాగా 2017 నుంచి 2020 మధ్యలో సిఎంఆర్ఎల్‌నుంచి రూ.1.72 కోట్లు పొందినట్లు ఈ ఆరోపణల్లో పొందుపరిచారు. ఈక్రమంలోనే పూర్తిస్థాయిలో వీణపై ఈడీ మనీ లాండరింగ్ కేసునమోదు చేసింది. ఇదిలా ఉంటే గతంలో సీఎం ఆయన కుటుంబంపై బంగారం స్మగ్లింగ్ కేసులో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో అవి రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే.

# బిజెపి రాష్ట్ర చీఫ్ రేసులో లేను: అన్నామలై



**కోయంబత్తూరు, ఏప్రిల్ 4:**రాష్ట్రాల్లో కొత్త అధ్యక్షుల నియామకాలపై బిజెపి హైకమాండ్ ముమ్మరకసరత్తులుచేస్తున్న వేళ తమిళనాడు పార్టీ అధ్యక్షుడు అన్నామలై తాను బిజెపి రాష్ట్ర అధ్యక్షరేసులో లేనని ప్రకటించేసారు. కోయం బత్తూరులో ఆయన మీడియాతోమాట్లాడుతూ తమిళనాడు బిజెపిలో నాయకత్వం కోసం నాయకులు పోటీపడరు. మేమంతా ఏకగ్రీవంగా నాయకుడిని ఎన్నుకుంటాం. కానీ నేనుకూడా ఈ రేసులో లేను అని అన్నారు. పార్టీకి ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటున్నానని, ఈ పార్టీప్రగతి కోసం ఎంతోమంది తమ ప్రాణాలర్పించారని ఎప్పటికీ పార్టీ బాగుండా లనే పరితపించే వ్యక్తిని నేను అన్నారు. ఎలాంటి రాజకీయ ఊహాగానాల పైనా స్పందించబోన్న అన్నామలై తాను ఏరేసులోనూ లేనన్నారు. ఇతర పార్టీలమాదిరిగా బిజెపిలో అధ్యక్షపదవికోసం 50 మంది నేతలు నామినేషన్లు దాఖలుచేసే పరిస్థితి ఉండదని స్పష్టంచేసారు. మరోవైపు అన్నామలై ఈనెల 7వ తేదీ ఢిల్లీకి వెళతారని, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాతో భేటీ అయి పలు కీలక అంశాలను చర్చిస్తారంటూ వార్తలు గుప్పుమన్నాయి.

# డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టాక తొలిసారిగా చైనా-యుఎస్ సైనిక చర్చలు



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** రెండోసారి అధ్యక్షుడి హోదాలో ట్రంప్ శ్వేతసౌధంలో అడుగుపెట్టిన తర్వాత తొలిసారి చైనా-అమెరికా మిలిటరీ చర్చలు జరిగాయి. ఈ విషయాన్ని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇరు దేశాలు సైనిక భద్రతపై చర్చలు జరిపాయి. చైనాలోని షాంఘై నగరం వీటికి వేదికగా నిలిచింది. మరోవైపు అమెరికా సైనిక ప్రధాన కార్యాలయమైన పెంటగాన్ కూడా దీనిని ధ్రువీకరించింది. ఇవి వర్కింగ్ లెవల్‌లో జరిగిన చర్చలుగా పేర్కొంది. వీటిని అమెరికా ఇండో-పసిఫిక్ కమాండ్, కోస్ట్‌గార్డ్ నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైనా దళాల దుందుడుకు చర్యలపై దృష్టి పెట్టారు. అమెరికా-చైనా మధ్య సెమీ కండెక్టర్, పెట్టుబడులు, టారిఫ్‌లపై తీవ్ర స్థాయిలో విభేదాలున్న విషయం తెలిసిందే. అయినా, ఇరుదేశాలు మిలిటరీ అధికారులు భేటీ కావడం, పరిస్థితి స్థిరంగా ఉందనడానికి చిహ్నంగా నిలిచాయి. ఓవైపు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తొలిసారి ఆసియా పర్యటనకు వెళ్లి ఇండో-పసిఫిక్‌లో చైనా బలపడకుండా మిత్రదేశాలతో చర్చలు జరిపారు. అదే సమయంలో చైనా ఈ సమావేశం నిర్వహించడం గమనార్హం. ట్రంప్ వాణిజ్యయుద్ధం మొదలుపట్టిన నేపథ్యంలో హెగ్సే పర్యటన ఆసియాలో అమెరికా సైనిక మోహరింపులకు సంకేతంగా నిలిచింది. తైవాన్ జలసంధి సహా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దూకుడును కట్టడి చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని జపాన్ పర్యటనలో ఆయన పేర్కొన్నారు.

ఇటీవల కాలంలో చైనాకు చెందిన నౌకాదళం ఇండో-పసిఫిక్‌లో యుద్ధ విన్యాసాలు నిర్వహించింది. ఇక ఫిబ్రవరిలో ఆస్ట్రేలియా తీరం సమీపంలో అంతర్జాతీయ జలాల్లో లైవ్‌ఫైర్ డ్రిల్స్ చేపట్టింది. ఈ చర్యలతో ఇండో-పసిఫిక్‌లో రక్షణపై ట్రంప్ కార్యవర్గం ఏమేరకు కట్టుబడి ఉందో పరీక్షించినట్టయింది. ఇక రెండు రోజుల క్రితమే తైవాన్ జలసంధిలో చైనా యుద్ధ విన్యాసాలను ముగించింది.

# బావిలో విషవాయువు పీల్చి 8 మంది మృతి



**భోపాల్, ఏప్రిల్ 4:** మధ్యప్రదేశ్‌లో విషాం చోటు చేసుకుంది. బావిలోని విషవాయువు పీల్చి ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. ఖాండ్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చైగావ్ మఖాన్‌ప్రాంతంలో గంగౌర్ పండుగ వేడుకల్లో భాగంగా విగ్రహాల నిమజ్జనంకోసం గ్రామస్తులు బావిని సిద్ధం చేస్తుండగా ఈఘటన చోటు చేసుకున్నట్లు ఖాండ్వా కలెక్టర్ రిషవ్ గుప్తా తెలిపారు. బావిలో పేరుకుపోయిన బురదను తొలగించడానికి ముందు ఐదుగురు వ్యక్తులు బావిలోకి దిగారు. వారు అందులోని విషవాయువుల కారణంగా స్పృహకోల్పోయి బురదలో మునిగిపోయారు. వారిని రక్షించేందుకు మరో ముగ్గురు బావిలోకి వెళ్లారు. విషవాయువు ప్రభావంతో వారుకూడా అందులోనే చిక్కుకు పోయి ప్రాణాలు వదిలారని కలెక్టర్ వివరించారు. సమాచారం అందుకున్న జిల్లా యంత్రాం గం, పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. సుమారు నాలుగుగంటల పాటుశ్రమించి ఎనిమిది మృతదేహాలను ఒక్కొక్కటిగా బావినుంచి వెలికితీసారు. మృతులు రాకేశ్‌పటేల్(23),అనిల్‌పటేల్(25), అజయ్‌పటేల్(24), శరణ్ పటేల్(35), వాసుదేవ్ పటేల్ (40),గజానన్ పటేల్ (35), అర్జున్‌పటేల్ (35), మోహన్ పటేల్ (53)గా గుర్తించారు.



# డ్రగ్స్‌రవాణాతో పట్టుబడిన కానిస్టేబుల్

### ఉద్యోగం నుంచి డిస్మస్ చేసిన హార్యానా సర్కార్

**చండీగఢ్, ఏప్రిల్ 4:** మహిళా పోలీస్ కానిస్టేబుల్ వ్యక్తిగత వాహనాన్ని పోలీసులు తనిఖీచేసారు. డ్రగ్స్‌తో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోవడంతో ఆమెను అరెస్టు చేసారు. ఈ నేపథ్యంలో సర్వీస్ నుంచి డిస్మిస్‌చేసారు. ఆమె కూడబెట్టిన ఆసులపై కూడా దర్యాప్తుచేస్తున్నారు. పంజాబ్‌లోని బటిండాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నారు. ఇందులోభాగంగా మహిళా పోలీస్ కానిస్టేబుల్ అమన్‌దీప్‌కౌర్ తన వాహనంలోడ్రగ్స్ స్మగ్లింగ్‌చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. పోలీసులు యాంటీ నార్కొటిక్స్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కలిసి కౌర్‌డ్రైవ్ చేస్తున్న వాహనాన్ని భటిండాలోని బాదల్ ఫ్లై ఓవర్‌సమీపంలో అడ్డగించారు. తనిఖీచేయగా గేర్‌బాక్స్‌వద్ద దాచిన 17.71 గ్రాముల హెరాయిన్ లభించింది. ఈక్రమంలో మహిళా కానిస్టేబుల్‌ను అరెస్టు చేసారు. అలాగే నిబంధనల ప్రకారం పోలీస్ ఉద్యోగం నుంచి ఆమెను తొలగించారు. మరోవైపు అమన్‌దీప్ కౌర్‌కు మహేంద్ర థార్‌తోపాటు ఆడి, రెండు ఇన్నోవాకార్లు, బుల్లెట్‌బైక్, రెండుకోట్ల విలువైన లగ్జరీ ఇల్లు, ఖరీదైన వస్తువులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీనితో డ్రగ్స్‌స్మగ్లింగ్‌ద్వారా వాటిని కొనుగోలు చేసిందా అన్నది దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ఆమెకు ఎవరైనా అధికారులు సహకరించారా అన్నదానిపై కూడా దృష్టిపెట్టారు.

# గోల్డ్‌కార్డు ఫస్ట్ లుక్ విడుదల చేసిన ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా పౌరసత్వం కావాలని కోరుకునే సంపన్నులకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల 'గోల్డ్ కార్డు' ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ గోల్డు కార్డ్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను ఆయన విడుదల చేశారు. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో ఆయన దీన్ని చూపించారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లతో ఎవరైనా సొంతం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. దీని తానే మొదట కొనుగోలు చేసినట్లు ప్రకటించారు. అయితే, రెండోది ఎవరు కొంటారనేది తెలియదన్నారు. ఈ గోల్డ్‌కార్డు రెండు వారాల్లో అమ్ముడుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇబి-5 వీసా విధానాన్ని రద్దు చేసి రూ.43.5కోట్లు (50 లక్షల డాలర్లు) వెచ్చించేవారికి ఈ గోల్డ్‌కార్డు అందిస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీన్ని కొనుగోలు చేసిన వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని అందజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా సంపన్నులను ఆకర్షించేందుకే దీనిని ప్రవేశపెట్టామి, వారు అమెరికాకు వచ్చి భారీగా ఖర్చు పెడితే స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఈ కార్డుకు భారీగా గిరాకీ వచ్చిందని, ఒక్కరోజే 1000 కార్డులను విక్రయిం చినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీవల తెలిపారు. వీటి ద్వారా 5 బిలియన్ డాలర్లు సేకరించామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 3.7 కోట్ల మందికి ఈ కార్డు కొనే సామర్థ్యం ఉందన్నారు. ఇబి-5 ప్రోగ్రామ్ వల్ల జరుగుతున్న మోసాలు, ఇతర అక్రమాలను అరికట్టేందుకు వీటిని తీసుకొస్తున్నట్లు తెలిపారు. చట్టబద్ధ ఇన్వెస్టర్లకు పౌరసత్వం, శాశ్వత నివాసం కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఇబి-5 వీసా విధానాన్ని 1990లో తీసుకొచ్చింది. వేలాదిమంది ఈ ఇన్వెస్టర్ వీసాలను పొందారు. అయితే, ఈ విధానంతో మోసాలు జరుగుతున్నాయని, కొందరు అక్రమంగా నిధులు పొందుతున్నారని ఇటీవల జరిపిన అధ్యయనంలో తేలింది. దీంతో 2022లో కొన్ని సవరణలు చేశారు. తాజా గా దీనిస్థానంలో గోల్డ్‌కార్డును ట్రంప్ ప్రకటించారు.

# ఉభయసభల్లో వక్ఫ్ సవరణబిల్లు ఆమోదం

## ఇక రాష్ట్రపతి సంతకానికి ఉమీద్ బిల్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** పార్లమెంటులో రెండు రోజులపాటు ఏకధాటిగా చర్చలుజరిగిన తర్వాత వక్ఫ్‌సవరణల బిల్లు ఉభయసభల్లోను ఆమోదం పొందింది. ఈ బిల్లును ఇక కేంద్రం రాష్ట్రపతి ఆమోదానికి పంపించనున్నది. రాష్ట్రపతి సంతకం తర్వాత ఈ బిల్లుచట్టరూపంలోకి వస్తుంది. ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన బిజెపి, ఎన్డీయే మిత్రపక్షాలతోపాటు తటస్థంగా ఉన్న ఎంపీలను సైతం దారికితెచ్చుకుని ఉభయసభల్లో మెజార్టీని కూడగట్టింది. లోక్‌సభలో 288 ఓట్లతో ఆమోదం పొందింది. 232 మంది ఈ బిల్లును వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. అంటే ఇండియా కూటమి పార్టీలు మాత్రమే వ్యతిరేకించాయి. ఇక రాజ్యసభలో చర్చ జరుగుతున్న క్రమంలోనే జెడియు ఈ బిల్లుకు మద్దతు ప్రకటించడంతో ఇద్దరుఎంపిలు రాజీనామా చేసారు కూడా గురువారంరాత్రి పొద్దుపోయేంతవరకూ జరిగినచర్చల తర్వాత రాజ్యసభలో 128మంది సభ్యులు ఈబిల్లుకు ఆమోదం తెలిపారు. 95 ఓట్లు వ్యతిరేకంగా పడ్డాయి. లోక్‌సభలో ఈ బిల్లుపై ఎనిమిది గంటల కుపైగానే చర్చజరిగితే రాజ్య సభలో అంతకుమించి 13 గంటలపాటు చర్చకొనసాగిం చారు. రాత్రి రెండు గంటలు దాటినతర్వాత ఓటింగ్‌నిర్వహించి ఆమోదం తెలిపారు. దీనితో సభలో వక్ఫ్ సవరణలబిల్లు 2025ను ఆమోదిం చినట్లు ప్రకటించారు. ప్రతి సవరణపైనా ప్రతిపక్షాలు ఓటింగ్‌కు పట్టుబట్టినా వాటన్నింటినీ అటు స్పీకర్ ఓంబిర్లా, ఇటు రాజ్యసభఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌లు తిరస్కరించడంతో వీగిపోయాయి. ఇదిలాఉంటే బెంగాల్, తమిళనాడుల్లో భారీ ఎత్తున ముస్లింలు నిరసనకు దిగారు. వక్ఫ్ సవరణ బిల్లును మేం వ్యతిరేకిస్తున్నామంటూ పలు ముస్లిం సంఘాలు ఆందోళనకు దిగాయి. బెంగాల్ లోనికోల్‌కత్తా, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లలో భారీ ప్రద ర్శనలు జరిగాయి. తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూరు, తిరుచిరాపల్లి వంటి నగరాల్లో టివికె కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.

# బాలివుడ్ సీనియర్ నటుడు మనోజ్‌కుమార్ కన్నుమూత



మనోజ్ కుమార్ (ఫైల్)

**ముంబయి, ఏప్రిల్ 4:** బాలివుడ్ సీనియర్ నటుడు మనోజ్‌కుమార్ 87వ ఏట కన్నుమూసారు. వృద్ధాప్యసమస్యలపై ఆయన ముంబయిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీర్ఘకాలికంగా ఆయన వయోసమస్యలతో చికిత్సలు పొందుతుననట్లు ఆయన కుమారుడు కునాల్‌గోస్వామి తెలిపారు. దేశభక్తి సినిమాల్లో ఎక్కువగా నటించిన మనోజ్‌కుమార్ 1960 నుంచి 1970వరకూ బాలివుడ్‌లో ప్రముఖ నటుడిగా వెలు గొందారు. ప్రధాని నరేంద్రమోడీ తనసంతాప సందేశంలో ఆయన్ను ఇండియన్‌సినిమా ఐకాన్‌గా పేర్కొన్నారు. మనోజ్ కుమార్ అసలుపేరు హారికృష్ణన్ గోస్వామి. 1937లో ఆయన పంజాబ్‌లోని ఉత్తర రాష్ట్రం లో జన్మించారు. తనంతతానుగానే అంచలంచెలుగా ఎదిగారు.

షహీద్, రోటీ కపడా ఔర్‌మకాన్, క్రాంతి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. మాతృభూమిపై ఉన్న మమకారంతో ఆయన ఎక్కువ దేశభక్తి సినిమాల్లోనే నటిం చారు. రైతు పోరా టాలు, భారత స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల చరిత్ర ఉన్న సినిమాల్లో ఆయన ఎక్కువ కనిపించారు. 200 ఏళ్ల బ్రిటిష్ సామ్రాజ్య వాదుల పాలన తర్వాత కూడా ఆయన తీసిన చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి. మనోజ్‌కుమార్‌కు బదులుగా ఆయన్ను భారత్‌కుమార్ అని కూడా పిలిచేవారు. నటనలో ఆయనకు అనేక పురస్కారాలు లభించాయి. పద్మశ్రీ పురస్కారం కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్నారు. దాదాసాహెబ్ పాల్కే అవార్డుతో కూడా ఆయన్ను సత్కరించారు.

# అమెరికా అధ్యక్షుడికి లండన్‌కోర్టు షాక్

## 7.41 లక్షల డాలర్లు జరిమానా

**లండన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌నకు బ్రిటన్ కోర్టులో చుక్కెదురయింది. యుకెకు చెందిన ఒక మాజి గూఢచారిపై దావా వేసేందుకు ప్రయత్నించిన ఆయనకు లండన్ హైకోర్టుజరిమానా విధించింది ఆరోపణలు నిరూపించడంలో విఫలం అయినందుకుగాను న్యాయఖర్చులకింద ట్రంప్ 7.41 లక్షల డాలర్లు అంటే భారత కరెన్సీలోసుమారు ఆరుకోట్లు చెల్లించాల్సిందేనని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. యుకె సీక్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ఎంఐ సంస్థ మాజీ అధికారి అయిన క్రిసోటఫర్‌స్టీల్ 2017లో ట్రంప్‌పై ఓ సంచలన పత్రం విడుదలచేసారు. స్టీల్ దోజియర్‌పేరుతో రూపొందించిన ఆడాక్యుమెంట్‌లో ట్రంప్‌పై సంచలన ఆరోపణలుచేసారు. రష్యా ఏజెంట్లతో ఆయన రాజీపడ్డారని క్రిస్టోఫర్ ఆరోపించారు. 2016లో ఆయన తొలిసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేయడానికి ముందు మాస్కో ఐదేళ్లపాటు ఆయనకు సాయం చేసిందని పేర్కొన్నారు. ఆ ఆపరేషన్‌ను రష్యా అధ్యక్షుడు పుతిన్ స్వయంగా పర్యవేక్షించారని ఆరోపించారు. అంతేకాకుండా 2013లో ట్రంప్ మాస్కో పర్యటనకు సంబంధించి కొన్ని అభ్యంతర కథనాలురాసారు. 2017లో ట్రంప్ తొలిసారి అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేయడానికి ముందు ఈ డాక్యుమెంట్స్ ప్రచురించారు. అప్పట్లో అమెరికా రాజకీయాలను ఈకథనం కుదిపేసింది. దీనిపై ట్రంప్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. లండన్ కోర్టులో క్రిస్టఫర్‌పై పరువునష్టం దావావేసారు. అయితే ఈ ఆరోపణలను రుజువుచేయడంలో అమెరికా అధినేత విఫలం కావడంతో లండన్‌కోర్టు తాజాగా ఆయనకు జరిమానా విధించింది.

న్యాయఖర్చులకింద 6.25 లక్షల యూరోలు అంటే 7.41 లక్షల డాలర్లు భారత కరెన్సీలో సుమారు ఆరు కోట్లు చెల్లించాలని ఆదేశించింది. క్రిస్టోఫర్ చేసిన ఆరోపణలపై యుఎస్ స్పెషల్ ప్రాసిక్యూటర్ రాబటర్ట్ ముల్లర్ అప్పట్లో దర్యాప్తు చేసారు. 2016 అమెరికా ఎన్నికల్లో రష్యా ప్రభుత్వ జోక్యం ఉందని తేల్చారు. అయితే ఈకేసు ఇప్పటికీ కొనసాగు తుండటం గమనార్హం.

# లీకయిన యెమెన్ యుద్ధ ప్రణాళికలు

## సిగ్నల్ యాప్ వినియోగంపై పెంటగాన్ విచారణ



**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా బలగాలు ఇటీవల యెమెన్‌పై భీకర దాడులు చేయడానికి సంబంధించిన ప్రణాళికలు ముందుగానే ఓ పాత్రికేయుడికి లీక్ అయినట్లు బయటికొచ్చిన సంగతి తెలిసిందే. సమాచారం లీక్ విషయంలో యుఎస్ రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. తాజాగా ప్రణాళికలపై చర్చించేందుకు వినియోగించిన సిగ్నల్ యాప్‌పై విచారణ జరుపుతున్నట్లు పెంటగాన్ పేర్కొంది. పెంటగాన్ క్రియాశీల ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టెవెన్ స్టెబిన్స్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. హెగ్సెత్ చాట్ కోసం వినియోగించిన సిగ్నల్ యాప్ రహస్య సమాచారం భద్రత, రక్షణ శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందో, లేదో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక అధికార సంభాషణల కోసం ఇలాంటి కమర్షియల్ యాప్‌ల వినియోగం శ్రేయస్కరమేనా అనేది తమ విచారణ లక్ష్యమని వెల్లడించారు.

యెమెన్‌లోని హూతీ రెబల్స్‌కు బలమైన సంకేతాలు పంపాలని అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించిన తర్వాత దాడులకు ప్రణాళిక సిద్ధమైంది. ఈ క్రమంలో వీటిని పర్యవేక్షించేందుకు జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ 'సిగ్నల్‌యాప్'లో రక్షణ మంత్రి పీట్ హెగ్సే, ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో సహా 19 మందికి యాడ్ చేశారు. ఈ క్రమంలో పొరబాటున అట్లాంటిక్ ఎడిటర్ జెఫ్రీ గోల్డ్‌బెర్గ్ కూడా యాడ్ అయిన వారిలో ఉన్నారు. ఈ గ్రూప్‌లో మెసేజ్‌లు వారం తర్వాత ఆటోమేటిక్‌గా అదృశ్యమై పోయేటట్లు సెట్టింగ్స్‌ను మార్చారు.

ఇటీవల ఈ గ్రూప్ చాటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్లను ఆ పత్రిక బహిర్గతం చేసింది. వీటిల్లో యెమెన్‌పై దాడులకు సంబంధించిన ప్లాన్లు చాలా స్పష్టంగా ఉన్నాయి. యుద్ధ విమానాలు బయల్దేరిన దగ్గర నుంచి అవి దాడులు చేసేవరకు అప్‌డేట్లు పోస్టు అయ్యాయి. హెగ్సెత్ గ్రూప్ చాట్‌లో టార్గెట్స్, అమెరికా ఆయుధాల మోహరింపు, దాడులు చేసే దిశ వంటి అంశాలపై చర్చించారు. ఆవిధంగానే దాడులు సైతం జరిగాయి. అయితే,వాన్స్‌గా గుర్తించిన వ్యక్తి ఈ దాడులను వ్యతిరేకించినట్లు వెల్లడైంది.

5 - 4pg6exHMNWJQE.qxd:5 - 4pg6exHMNWJQE.qxd 1/1/02 7:28 AM Page 1





## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీరాజ్‌కు చంద్రబాబు అభినందన

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీ రాజ్‌ను సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఆమెను స్వయంగా సత్కరించి, భవిష్యత్తులో రాష్ట్రానికి మంచి గుర్తింపును తీసుకుని రావాలని ఆమెను ప్రోత్సహించారు. ప్రభుత్వం తరపున ఆమెకు అన్ని విధాలుగా సహకరిస్తామని వాగ్దానం చేసారు. రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత జెస్సీ రాజ్ సీఎం చంద్రబాబును సచివాలయంలో కలిశారు. ఇటీవల తైవాన్‌లో జరిగిన అంతర్జాతీయ తైవాన్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రెండు గోల్డ్, ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్‌ను జెస్సీ రాజ్ సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో జెస్సీ రాజ్ సీఎంను కలవగా అభినందించారు.

## అనంతపురం కోర్టుకు బోరుగడ్డ అనిల్

### హాజరు పరిచిన పోలీసులు

**- పదో తేదీ వరకు రిమాండ్ విధింపు**

**అనంతపురం, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త బ్యూరో)**

ఫేక్ ఫోన్ కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని ఆరోపణపై అనంతపురం పోలీసులు వైసీపీ నాయకుడు బోరుగడ్డ అనిల్ ను శుక్రవారం అనంతపురం కోర్టుకు హాజరు పరిచారు. కోర్టు లో విచారణ ముగిసిన తర్వాత పదో తేదీ వరకు రిమాండ్ రిమాండ్ విధిస్తూ తీర్పు చెప్పడంతో బోరుగడ్డ అనిల్ ను రాజమండ్రి జైలుకు తరలించారు.. వివరాల్లోకెళ్తే... అధికారం ఉన్నప్పుడు ఇష్టమొచ్చినట్టుగా చెలరేగిపోయిన వైసీపీ నేత బోరుగడ్డ అనిల్ కు పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. ఓ కేసు విషయంలో ఇవాళ తెల్లవారుజామున 3గంటలకు రాజమండ్రి నుంచి అనంతపురం కోర్టుకు పోలీసులు తీసుకొచ్చి కోర్టు ఎదుట హాజరు పరచగా.. ఈ 10న మొబైల్ కోర్టుకు హాజరు కావాలని సూచించింది. అనంతపురం నగరంలోని రామచంద్రనగర్‌లో ఉన్న చర్చికి సంబంధించి హుండీ లెక్కింపు, ఇతర ఆస్తుల విషయంలో చర్చి సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయారు. అదే సమయంలో బందోబస్తుకు వెళ్లిన అప్పటి త్రీటౌన్ సిఐ మురళీకృష్ణ ను తాను ఐఎఎస్ ఆఫీసర్ ని అంటూ బోరుగడ్డ అనిల్ ఫోన్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వ ఫైనాన్స్ అడ్వైజర్, ఐఏఎస్ రాజశేఖర్ పేర్లతో సీఐకి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఒక వర్గానికి సపోర్ట్ చేస్తూ బందోబస్తు చేయాలని బోరుగడ్డ అని సిఐను దూషిస్తూ బెదిరించాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కోర్టుకు హాజరు కాకపోవడంతో.. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. దీంతో రాజమండ్రి నుంచి బోరుగడ్డను తీసుకొచ్చి కోర్టులో హాజరు పరచగా.. ఈనెల 10వ తేదీన మొబైల్ కోర్టు హాజరు కావాలని ఆదేశించినట్టు బోరుగడ్డ అనిల్ కి సంబందించిన లాయర్ నారాయణరెడ్డి విలేకరులకు తెలిపారు.

## జగనన్న కాలనీలలో కోట్ల రూపాయలు అవినీతి - మంత్రి పార్థసారథి

**తోటపల్లిగూడూరు (నెల్లూరు), ఏప్రిల్ 4, ప్రభాతవార్త** గత వైసీపీ ప్రభుత్వం జగనన్న లేఅవుట్ పేరుతో పేద ప్రజలకు పక్కా గృహాలు నిర్మించింది, ఆ గృహాలలో కోట్ల రూపాయలలో అవినీతి జరిగిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారధి శుక్రవారం తోటపల్లిగూడూరు మండలంలో ఉన్న వరిగొండ గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఏ పథకం తీసుకున్న అవినీతి అక్రమాలతో నిండిపోయిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఏర్పాటు చేసిన పక్కా గృహాలలో అంతులేని అవినీతికి పాల్పడి వందల కోట్లు సంపాదించుకున్నారని ఆ గ్రహం వ్యక్తం చేశారు. అయితే ఏ ప్రభుత్వం అయినా పేదలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు కావచ్చు, పక్కా గృహాలు కావచ్చు, ఎందులోనైనా అవినీతికి పాల్పడితే అధికారులను గాని, రాజకీయ నాయకులను గాని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పేదలకు న్యాయం జరిగే వరకు కూటమి ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందని ఆయన తెలిపారు. విలేకర్ల సమావేశంలో టిడ్కో ఇళ్లపై జగన్‌మోహన్‌రెడ్డి లోన్లు తెచ్చుకున్నాడని, అవి తిరిగి కట్టమని లబ్దిదారులను బ్యాంకర్స్ వేధిస్తున్నారని విలేకర్లు ప్రశినంచారు. అందుకు మంత్రి కొల్లు పార్థసారధి సమాధానం ఇస్తూ 2014-2019 మధ్యలో టీడీపీ ప్రభుత్వం ఆ టిడ్కో గృహాలను నిర్మించిందని, అప్పుడు ఒక్క ఇంటిపై కూబా బ్యాంకులో లోన్ లేదని, 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ఇళ్లపై కూడా లబ్దిదారుల పేరుతో లోన్లు తెచ్చి వాటిని ఎక్కడ ఖర్చు పెట్టాడో ఎవరికి తెలియదని సమాధానం ఇచ్చారు.

## నాటక రంగంలో అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా కందుకూరి పురస్కారాలు



**-రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు 177వ జయంతి సందర్భంగా 16వ తేదీన తెలుగు నాటక రంగ దినోత్సవం నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులకు కందుకూరి ప్రతిష్టాత్మక, విశిష్ట పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరి అవార్డుల అంశాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఈ నేపథ్యంలో సంబంధిత పురస్కారాలను కళాకారులకు అందించేలా పునరుద్ధరించామని మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటక రంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. నాటక రంగంలో కృషి చేసిన వారికి రాష్ట్రస్థాయిలో కందుకూరి ప్రతిష్టాత్మక రంగ స్థల పురస్కారం, జిల్లా స్థాయిలో కందుకూరి విశిష్ట పురస్కారాలు ప్రదానం చేయనున్నామన్నారు. ఈ నేపథ్యంలో కందుకూరి పురస్కారాలకు అర్హులైన రచయితలు, దర్శకులు, కళాకారులు, సాంకేతిక నిపుణులు ఏప్రిల్ 7వ తేదీ సోమవారం లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో జిల్లా స్థాయి అవార్డులు అందుకున్న వారు రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించ బోమన్నారు. దరఖాస్తులను విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ఆవరణలో ఎన్న ఎన్టీఆర్ పరిపాలన భవనం నాలుగో అంతస్థులో నేరుగా అందజేయవచ్చన్నారు. దరఖాస్తు ఫారమ్ లను నెట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చని వివరించారు. కందుకూరి పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో కళలు, నాటక రంగాలని పట్టించుకోలేదని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుర్తుచేశారు. ఈ క్రమంలో కనుమరుగైన కళలను, చేయూతకు నోచుకోని కళాకారులకు అండగా నిలిచి నాటక రంగానికి పునరుజ్జీవం తెస్తామన్నారు. కళా, నాటక రంగాలకు కూటమి ప్రభుత్వంలో ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ఇప్పటికే ఉగాది పురస్కారాలను ప్రదానం చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ గుర్తుచేశారు. ఆ వెంటనే కందుకూరి పురస్కారాలను ప్రదానం చేస్తున్నామని ప్రతి ఒక్క కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేగాక త్వరలోనే నందినాటకోత్సవాల నిర్వహణకు సంబంధించిన విధివిధానాలను ఖరారుచేస్తూ ప్రకటన చేస్తామన్నారు. భూత, భవిష్యత్, వర్తమానాలకు వారధిగా నిలిచే ఏకైక కళారూపం నాటకమని, ఒకప్పుడు సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప సాధనమని అలాంటి కళలను ప్రదర్శించే ప్రతిభ గల కళాకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రంగస్థలంపై హావభావాలతో, సంభాషణా చాతుర్యంతో, పాత్రోచితమైన వేషధారణతో, నవరసాలకు ప్రతినిధులై ప్రేక్షకుల మనోఫలకంపై చిత్రించేవే నాటకంలోని పాత్రలు అని తెలిపిన మంత్రి దుర్గేష్ ఇటీవల తాను ప్రదర్శించిన బాలచంద్రుడి ఏకాపాత్రాభినయ పాత్రను గుర్తుచేసుకున్నారు.

## రాష్ట్రానికి రూ. 8.5 లక్షల కోట్లు పెట్టుబడులు మంత్రులు టిజి భరత్,కొండపల్లి శ్రీనివాస్




ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యాచరణ మార్గదర్శకాల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మన రాష్ట్రానికి రూ. 8.5 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్, ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్ మెంట్, రిలేషన్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంలో రాష్ట్రంలో యువ, నూతన పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం ఇండస్ట్రియల్ పాలసీని తీసుకువచ్చామన్నారు., రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి. ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యాచరణ మార్గదర్శకాల బ్రోచర్‌ను మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖామాత్యులు టి.జి. భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలు పారిపోయారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తున్నామని, వారికి అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇండస్ట్రియల్ పాలసీ తీసుకువచ్చింది కాని గైడ్ లైన్స్ రూపొందించలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో బకాయి ఉన్న సబ్సిడీలను కూడా అతి త్వరలోనే విడుదల చేయనున్నామని మంత్రి హామి ఇచ్చారు. దేశంలోనే బెస్ట్ ఇన్సెంటివ్ లను అందించే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నూతన పారిశ్రామిక విధానం తీసుకురావడంతో పాటు గత ప్రభుత్వం విడుదల చేసిన పాలసీకి సైతం గైడ్ లైన్స్ రూపొందించడం జరిగిందని మంత్రి టి.జి. భరత్ తెలిపారు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, అలాగే మరో రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 175 ఇండస్ట్రీయల్ పార్క్ ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. కనీసం మండలానికో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగ కల్పనలో భాగంగా ఇప్పటి నుంచే పారిశ్రామిక అనుకూల విధానాలు అవలంభిస్తున్నామన్నారు. దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా ఇండస్ట్రీయల్ పాలసీ రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా సీఎం ఆధ్వర్యంలో ముందుకు వెళుతున్నామని వివరించారు. పి3, పి4 విధానంలో ఇండస్ట్రీయల్ పార్క్ లను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. పారిశ్రామికంగా ప్రైవేటు పార్కులు ఏర్పాటు చేయాలన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కూడా ప్రభుత్వం అవసరమైన ప్రోత్సహకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## సాంఘిక సంక్షేమ శాఖ ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 12 నెలల వేతనాలు ఇవ్వాలి

### తాడేపల్లిలో డైరెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

**విజయవాడ.ఏప్రిల్4.ప్రభాతవార్తప్రతినిధి:** ఈ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న వంట మనుషులు, సర్వెంట్లు, కాపలాదారులు కూడా ప్రభుత్వం 12 నెలల వేతనం ఇవ్వాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల ఔట్సోర్సింగ్ నాల్గవ తరగతి సిబ్బంది పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని శుక్రవారం గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం తాడేపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసింది. సంక్షేమ వసతి గృహాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు చిన్నం సుశీల (నాని), ప్రధాన కార్యదర్శి సిరిగం జ్ఞాన శేఖర్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు డైరెక్టర్ ని కలిసి సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పాణ్యం వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంక్షేమ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం 12 నెలల వేతనాలు చెల్లిస్తున్నప్పటికీ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం 10 నెలలకు మాత్రమే వేతనాలు చెల్లించడం బాధాకరమన్నారు. ఇతర సంక్షేమ శాఖలో అదే తరహా పనిచేస్తున్న వారందరికీ ఆయా శాఖలు 12 నెలలు వేతనాలు అందిస్తున్నప్పటికీ సాంఘిక సంక్షేమ శాఖ మాత్రం వారికి వేసవి సెలవుల్లో విధులు కేటాయించకుండా 50 రోజులు పాటు వీరిని తాత్కాలికంగా తొలగించడం జరుగుతుందన్నారు. 50 రోజులు పాటు వేతనం అందక సాంఘిక సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారి కుటుంబాలు పోషణ కష్టతరంగా మారిందని తెలిపారు. రోజువారీ ఖర్చులు, ఇంటి అద్దెలు, కరెంటు చార్జీలు, తదితర వాటికి తాత్కాలికంగా ఉపాధి కోల్పోయి జీతం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి కుటుంబాలను కాపాడుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. అన్ని సంక్షేమ శాఖలో వసతి గృహాల్లో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందికి వేసవి సెలవుల్లో విధులు కేటాయిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖలో మాత్రం ఇందుకు భిన్నంగా రాష్ట్ర అధికారులు వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు ద్వారా త్వరలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతుంది.

## అమెరికా నాసా ఎన్ఎస్ఎస్‌స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టులో వరుసగా 13వ సారి వరల్డ్ ఛాంపియన్‌గా శ్రీచైతన్య

**హైదరాబాద్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** అమెరికా నాసా, ఎన్ఎస్ఎస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో శ్రీచైతన్య స్కూల్ వరుసగా 13వ సారి విజయ దుందుభి మ్రోగించింది. ప్రపంచవ్యాప్తంగా 25 దేశాలు పాల్గొన్న ఈ పోటీలో ఇండియాకు మొత్తం 60 అవార్డులు రాగా అందులో 50 .. అంటే 30 అవార్డులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం ద్వారా ఇండియాను ప్రపంచ నం.1 గా నిలబెట్టారు. శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమ మాట్లాడుతూ వరుసగా మూడవసారి కూడా శ్రీచైతన్య స్కూలు క్యాష్ అవార్డులను గెలుచుకోవటం గర్వకారణమన్నారు. ఇంతవరకు ప్రపంచంలో ఏ విద్యాసంస్థ ఇటువంటి ఘనత సాధించలేదని ఆమె అన్నారు. సీమ మాట్లాడుతూ మొత్తంగా శ్రీచైతన్య స్కూలు, ఈ కాంటెస్టులో ప్రపంచస్థాయిలో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజులతో సహా 30 అవార్డులను గెలుచుకుందని తెలిపారు. ఇండియా గెలుచుకున్న 60 అవార్డులలో సగానికి సగం 30 అవార్డులను శ్రీచైతన్య విద్యార్థులే కైవసం చేసుకున్నారని తెలిపారు. తమ స్కూలు నుండి 30 అవార్డ్ విన్నింగ్ ప్రాజెక్టులలో 369 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

సాధించిన మొత్తం అవార్డుల సంఖ్యలో కానీ, క్యాష్ అవార్డుల సంఖ్యలో కానీ, ప్రపంచంలో మరే ఇతర విద్యాసంస్థ కూడా శ్రీచైతన్య స్కూల్ దరిదాపుల్లో కూడా లేదని తెలిపారు. వరుసగా 13వ సంవత్సరం శ్రీచైతన్య స్కూల్ వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిందన్నారు. శ్రీచైతన్య విద్యా సంస్థలను ఇంతటి ఘన విజయంతో ప్రపంచ నం.1 గా నిలపటంలో భాగస్వాములైన విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బందిని సీమ అభినందించారు.

## నేటి నుంచి సీమ మీదుగా మరికొన్ని వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 4,ప్రభాతవార్త** రాయలసీమ మీదుగా హుబ్లీ-బనారస్-హుబ్లీ, బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరు మధ్య వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి బెనారస్ వెళ్లే నెంబర్ 07323ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 5,12,19, 26, మే 3,10వ తేదీల్లో ప్రతి శనివారం ఉదయం 9గంటలకు హుబ్లీ నుంచి సోమవారం మధ్యాహ్నం 1-15గంటలకు బెనారస్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెనారస్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07324ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఏప్రిల్ 8,15,22,29, మే 6,13వ తేదీల్లో ప్రతి మంగళవారం ఉదయం 9గంటలకు బెనారస్ నుంచి బయలుదేరి గురువారం 10గంటలకు హుబ్లీ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో హావేరీ, రాణిబెన్నూరు, హరిహోర్, దావణగేరి, చిక్ బజార్, కదూర్, అరిసికెర, తుంకూరు.

## జగన్మాత దుర్గమ్మకు వేదోక్తంగా పుష్పార్చన

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 4, ప్రభాత'వార్త'** ఆదిపరాశక్తి, జగన్మాత దుర్గమ్మవారికి శుక్రవారం కాగడా మల్లెలు, జాజులు, మరువములతో ప్రత్యేక పుష్పార్చన నిర్వహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ దుర్గమ్మవారికి నిర్వహించే పుష్పార్చనకు సంబంధించిన పుష్పాలను నూతనంగా నిర్మించిన పూజామండపంకు మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనోచ్చారణల నడుమ తీసుకొచ్చారు. అక్కడ దుర్గమ్మ వారు పుష్పార్చనలందుకుని భక్తులను అనుగ్రహించారు. దుర్గమ్మవారికి శుక్రవారం నాడు పల్లకీసేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ గంగా భవానీ సమేత దుర్గమ్మవార్లను ప్రత్యేక పల్లకీలో వేంచేపు చేసి ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షణచేసి అనంతరం శ్రీ అమ్మవారికి దర్బార్ సేవ జరిపించి ప్రత్యేక పూజాదికాలు జరిపారు. శ్రీ అమ్మవారికి ఆలయ జమా ఖర్చుల వివరాలను ఆలయ పండితులు నివేదించారు. దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం సాయంత్రం కొండపల్లికి చెందిన ఆచార్యులు దాము చరిష్మాదేవి నేతృత్వంలో మూషికవాహన, అయిగిరి నందిని, ఆనందతాండవం, ముద్దుగారే యశోద, కొండలలో నెలకొన్న కీర్తనలకనుగుణంగా కూచిపూడి నృత్య ప్రదర్శనను శిష్యబృందం అభినయించి భక్తుల మన్ననలందుకున్నారు. ప్రదర్శన అనంతరం కళాకారులకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, మెమొంటోలను అందించారు. -2కిలోల 10 గ్రాముల బరువైన 5 వెండి గిన్నెలను శుక్రవారం ఆలయాధికారులకు అందించారు.

# తిరుమల సమాచారం

## చదువుతో బాటు ఉన్నత విలువలు బోధించాలి

**- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో స్వామివారిపేరున పాఠశాల నిర్వహించడం, ఇందులో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు ఎంతో అదృష్టవంతులని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్నారు. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడం తల్లిదండ్రులతోబాటు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందన్నారు. దేశానికి మంచి పౌరులను అందించడానికి చదువుతోబాటు ఉన్నత విలువలను బోధించాలని అధ్యాపకులకు సూచించారు. తిరుమలలోని ఎస్వీ ఉన్నతపాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ పాఠశాలలో అంతర్జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలు ఉండటం, అత్యుత్తమ విద్యాబోధన జరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి తన చిన్ననాటి జ్ఞాపకాలనుపంచుకున్నారు. చాలాకాలం తరువాత ఇలాంటి కార్యక్రమానికి హాజరవ్వడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాల ప్రాంగణంలోని ఖాళీస్థలాన్ని విద్యార్థులు నైపుణ్యం వెలికితీసే వివిధ కళలు, క్రీడల కోసం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలను చౌదరి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, అకడమిక్ ఇన్‌ఛార్జి రంగలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు తిరుమలకు సిజెఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నా -రేపు వేకువజామున శ్రీవారి దర్శనం



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం శనివారం రాత్రికి తిరుమలకు వస్తున్నారు. ఆయనతో బాటు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్‌ఠాకూర్ కూడా తిరుమలకు చేరుకోనున్నారు. నేటి మధ్యాహ్నం 2గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకోనున్న జస్టిస్ ఖన్నా తిరుపతిలో కొద్దిసమయం విశ్రాంతి తీసుకుంటారు. రాత్రి 8గంటలకు తిరుమల పద్మావతి అతిథిగృహం చేరుకుంటారు. ఆదివారం వేకువజామున సుప్రభాతసేవలో శ్రీవారిని దర్శించుకోనున్నారు. దర్శనానంతరం ఆయన తిరుగుప్రయాణం కానున్నారు. ఇద్దరు ప్రధాన న్యాయమూర్తులు తిరుమల,తిరుపతి పర్యటనతో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ,ప్రోటోకాల్, భద్రత, ఇతర సౌకర్యాలు,ఏర్పాట్లపై స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## రద్దీ సమయంలో భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ సులభతరం

**- రెండు మొబైల్ ఫాస్ట్‌ఫుడ్ వాహనాలు విరాళం**



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి పలురకాలుగా తమ స్థాయిలో విరాళాలిస్తున్న దాతలు రోజురోజుకూ ముందుకు వస్తున్నారు. తాజాగా తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వెలుపల క్యూలైన్లలో వేచివుండే వారికి అన్నప్రసాదాలు సులభతరంగా వితరణ చేయడానికి టిటిడికి దాతలు సహకరించారు. 45లక్షలు రూపాయలు విలువైన రెండు మొబైల్ పాస్టుఫుడ్ వ్యాన్లను విరాళంగా అందించారు. బెంగుళూరు దాత ఎంఎస్ రామయ్య విద్యాసంస్థలకు చెందిన ఎంఎస్ సుందర్‌రామ్ రెండు మొబైల్ వ్యాన్ వాహనాలను విరాళమిచ్చాడు. ఈ అత్యాధునిక వాహనాలు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఉపయోగపడతాయని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయంలో క్యూలైన్ల వెంబడి ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేసేందుకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఈ వాహనాలతో ఒకేసారి 3వేలమందికి అన్నప్రసాదాలు పంపిణీ చేయవచ్చు. ఉదయం ఆలయం ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శుక్రవారం నుండి ఈ వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చారు. దాత రెండు వాహనాలను అందించారని, మరో వాహనం త్వరలో అందివ్వనున్నట్లు అదనపు ఇఒ తెలిపారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల రవాణాశాఖ డిపో మేనేజర్ లక్ష్మీప్రసన్న, ఇన్‌ఛార్జి డిఐ హరిబాబు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలరవి, శ్రీసిటీ ఎండి డాక్టర్ రవిసన్నారెడ్డి వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అమెరికా ఎన్ఎస్ఎస్ కాంపిటేషన్‌లో 99 ప్రాజెక్టుల్లో అవార్డులు గెలిచిన నారాయణ

### వరల్డ్ గ్రాండ్ ప్రైజ్, వరల్డ్ నెం.1 స్థానంలో 12, వరల్డ్ నెం.2 స్థానంలో 17 సెలక్షన్స్, హానరబుల్ మెన్షన్స్‌లో 55 నారాయణ విద్యార్థులవే

**హైదరాబాద్, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన, నాసా ప్రోత్సహించిన నేషనల్ స్పేస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కాంపిటేషన్ 2024-25 విద్యా సంవత్సరంలో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. వరల్డ్ గ్రాండ్ ప్రైజ్‌తోపాటు వరల్డ్ నెం.1 స్థానంలో 12 సెలక్షన్స్ నారాయణ విద్యార్థులు దక్కించుకున్నారు. ఇండియాలో మరి ఏ ఇతర విద్యాసంస్థ ఇలాంటి అరుదైన రికార్డ్ సాధించలేదు, వరల్డ్ నెం. 2 స్థానంలో 17, వరల్డ్ నెం.3 స్థానంలో 14 సెలక్షన్స్‌తోపాటు 55 హానరబుల్ ప్రైజ్‌లను నారాయణ విద్యార్థులు కైవశం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ సింధూర నారాయణ, శరణి నారాయణ పేర్కొన్నారు. మొత్తం 99 ప్రాజెక్టుల్లో విజయకేతనం ఎగురవేసినట్లు తెలిపారు. విజేతల్లో నారాయణ విద్యార్థుల సక్సెస్ శాతం అంతర్జాతీయ స్థాయిలో 34.1 శాతం ఉండగా, జాతీయస్థాయిలో 58.5 శాతంగా ఉందన్నారు. ఈ ఘనవిజయంతో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ నారాయణ విద్యార్థుల విజయప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోందన్నారు. నేషనల్ స్పేస్ సొసైటీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కాంటెస్టులో ప్రపంచవ్యాప్తంగా వందలాది విద్యాసంస్థల నుండి వేలాది ప్రాజెక్టులతో ఈ కాంపిటీషన్‌లో పాల్గొంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోటీ పరీక్షల కోసం ప్రత్యేకంగా ప్రోగ్రామ్స్‌ను అమలుపరుస్తున్న ఏకైక స్కూల్ నారాయణ మాత్రమే అన్నారు. అందుకోసం సిఒ స్పార్క్, ఒలింపియాడ్, ఈటెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్‌లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రోగ్రామ్స్ కోసం ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి మెటీరియల్స్‌ను రూపొందించామన్నారు. వాటి ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో సింహభాగం నారాయణ విద్యార్థులు విజయం సాధించటం అనవాయితీగా కొనసాగుతోందన్నారు.



# గడువులోగా కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేయాలి


## వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎంవిప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఎం వి పి కాలని సెక్టార్ 1లో వి ఎం ఆర్ డి ఎ కి చెందిన కళ్యాణ మండపం పునఃనిర్మాణ పనులు గడువులోగా పూర్తి చేయాలని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆయన కళ్యాణ మండపం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సూచనల మేరకు స్థానికుల సౌకర్యార్థం కళ్యాణమండపం ఆధునీకరిస్తున్నామని చెప్పారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ఈ కళ్యాణ మండపం నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ వద్దని సూచించారు. ఏసి సదుపాయం కూడా కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని సూచించారు. ఈ నెలాఖరు కల్లా అన్ని పనులను పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# 'దమ్ము'ఆపకపోతే.. అంతే..!

- నేటి నుండి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం
- విశాఖలో కాట్పా-2003 చట్టం అమలు
- కాలేజీలు, స్కూళ్ల వద్ద 100 మీటర్ల పరిసరాల్లో పొగాకు అమ్మితే కఠిన చర్యలు.
- బహిరంగ ప్రదేశాల్లో పొగతాగితే రూ. 200 జరిమానా
- అన్నీ పోలీస్ స్టేషన్ల పరిధిలో పొగాకు నియంత్రణ కార్యక్రమాలు
- ఫోర్త్ టౌన్ పీఎస్ పరిధిలో తనిఖీలు.. జరిమానాలు
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి





సరదాగా మొదలయ్యే పొగతాగే అలవాటు వారి జీవితానికే పొగ పెడుతోంది. చుట్టుపక్కల ఉండేవారి ఆరోగ్యం కూడా పాడు చేస్తోంది. సినిమా హాళ్లలో హెచ్చరికలు, టీవీ సీరియళ్లలో స్క్రోలింగ్లు, హోర్డింగుల్లో సూచనలు తప్పితే ధూమపాన నిషేధ చట్టంవాస్తవంలో అమలు కావడం లేదు. బహిరంగ ప్రదేశాల్లోనే గుప్పుగుప్పుమంటూ పొగ వదులుతున్నా చర్యలు తీసుకునే నాథుడు.కానరావడం లేదు. యువకుల నుంచి వృద్ధుల వరకు ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారం పొగరాయుళ్లు 'టొబాకోపనిషత్తు'ను వల్లె వేస్తున్నా పల్లెత్తు మాటనే వాడు కనిపించడం లేదు. ఈ మేరకు విశాఖ నగర పోలీసులు రంగంలోకి దిగారు.. విశాఖలో పొగాకు నియంత్రణకు సరికొత్త ముందడుగు వేశారు.చాలా సీరియస్ గా కాట్పా-2003 చట్టం అమలులోకి తీసుకొచ్చారు.

తరువాయి 8లో..

## తమ అధినేత మాటపై

# కట్టుబడి ఉంటాం..

## అభివృద్ధి పనులు జరగాలంటే మేయర్ డిప్యూటీ మేయర్ మారాల్సిందే

## క్యాంప్ రాజకీయాలకు జనసేన దూరం



విశాఖపట్నం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకే తమ పార్టీ కార్పొరేటర్లు నడుచుకుంటారని జనసేన పార్టీ పి ఏ సి సభ్యులు కోన తాతారావు అన్నారు. శుక్రవారం సీతంపేట లోగల జనసేన పార్టీ నగర కార్యాలయం లో 11 మంది కార్పొరేటర్లు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పి ఏ సి సభ్యులు, గాజువాక ఇన్చార్జి కోన తాతారావు మాట్లాడుతూ జీవీఎంసీ మేయర్ డిప్యూటీ మేయర్ ల పై తమ కూటమి ఆధ్వర్యంలో మేయర్ , డిప్యూటీ మేయర్ల అవిశ్వాసాన్ని ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు సమర్పించినట్లు తెలిపారు. వీటిపై కలెక్టర్ స్పందిస్తూ ఈనెల 19న మేయర్

తరువాయి 6లో..

# నిర్వాసితులతో ఆర్డిఓ సమావేశం



(నక్కపల్లి, ప్రభాతవార్త)

వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పై మూలపర్ర లో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఆర్డీవో వివి రమణ పాల్గొన్నారు. ఈ గ్రామ సభకు హాజరైన రైతులు గ్రామ సభ లో ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. నక్కపల్లి మండలం అమలాపురం పంచాయతీ, మూలపర్ర లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పై తుఫాన్ భవనం లో గ్రామ సభ నిర్వహించారు . ఈ సందర్భంగా నర్సీపట్నం ఆర్డిఓ మాట్లాడుతూ నిర్వాసితులు సమస్యలు త్వరితగతిన పూర్తి చేసి

ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నదని, అందువల్ల నిర్వాసితులకు 2013 భూ సేకరణ ప్రకారం 2024 డిసెంబర్ 31

తరువాయి 8లో..



# ఫిల్మ్‌నగర్ క్లబ్ అధ్యక్ష పదవికి ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు నామినేషన్

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విశాఖలోని ఫిల్మ్‌నగర్ అధ్యక్ష పదవికి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఫిల్మ్‌మనగర్ క్లబ్ పాలక మండలికి సంబంధించి ఎన్నికలు ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారమే నామినేషన్ల దాఖలుకు రిటర్నింగ్ అధికారులు ఆఖరి రోజుగా గడువిచ్చారు. ఈనేపథ్యంలో ఇప్పటి వరకు 38నామినేషన్లు రాగా, అందులో అధ్యక్ష పదవికి సంబంధించి విష్ణుకుమార్ రాజుతో పాటు సినీ నిర్మాత కేఎస్ రామారావు కూడా నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే నామినేషన్లను క్లబ్ ఆవరణలోనే స్వీకరించి అక్కడే స్క్రూటినీ చేస్తారని సమాచారం . విష్ణుకుమార్‌రాజు నామినేషన్‌ను ఎన్నికలత అధికారి కేవీ నరసింహమూర్తికి అందజేశారు. ఆ సమయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు, వాల్తేరు క్లబ్ అధ్యక్షులు వంశీ కూడా అక్కడే ఉన్నారు.

# ఫిలింనగర్ క్లబ్ కార్యదర్శి పదవికి 'కంటిపూడి' నామినేషన్

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విశాఖలోని వైజాగ్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ (వీఎఫ్ఎన్‌సీసీ) కు సంబంధించి కార్యదర్శి పదవికి ప్రముఖ సామాజిక కార్యకర్త , సినీ నటుడు రొటేరియన్ కంటిపూడి వెంకటేశ్వరరావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈనెల 20న జరగనున్న ఎన్నికలకు సంబంధించి కంటిపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ పోస్టుకు నామినేషన్ పత్రాల్ని ఎన్నికల అధికారి ఎన్. నరసింహమూర్తికి అందజేశారు. ఇదిలా ఉంటే విశాఖలో కంటిపూడి అంటే అందరికీ సుపరిచితమే ఫిలింనగర్ క్లబ్ ఏర్పాటు నుంచీ క్లబ్ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు. కోర్ కమిటీ సభ్యుడిగా అవిరళ కృషి జరిపనారని క్లబ్ సభ్యులే చెబుతుంటారు. క్లబ్ కార్యదర్శి పదవిక



## ఆత్మ స్థైర్యంతోనే..

# అత్యున్నత శిఖరాలు

## నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



విశాఖపట్నం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

విద్యార్థినిలు ఆత్మ స్థైర్యంతో ముందుకు వెళ్లడం ద్వారా అత్యున్నత శిఖరాలకు చేరుకోవచ్చునని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు. శుక్రవారం పైడా మహిళా డిగ్రీ కళాశాల 27వ వార్షికోత్సవం వేడుకలను డాబాగార్డెన్స్ ప్రేమ సమాజంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ గారైన శంఖబ్రత బాగ్చి హాజరై గౌరవ అతిథులుగా పైడా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్, డాక్టర్ మీనాక్షి అనంతరామ్ CEO రాజ్ మతాజ్ , డాక్టర్ శ్రీవల్లి కోరాపట్టి, ఫౌండర్ అండ్ చైర్ పర్సన్ ఆఫ్ MAC అస్సుతిక్స్ ఇండియా, శ్రీమతి క్రాంతి సుధా మేక, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆఫ్ శశి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సరోజ్ లతో జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ మానసిక ప్రశాంతతను కలిగి ఉండాలని, ఎలాంటి ఆందోళనలకు, చింతలకు లోను కాకూడదు అని, ఆందోళనకు చింతలకు లోను కావడం వలన అవి తీరిపోయే అవకాశం లేదన్నారు. మానసిక ఎప్పుడు ధ్రుడంగా ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు

తరువాయి 8లో..

# ఏపీఎస్ఆర్టీసీ లగ్జరీ బస్సు బోల్తా..

- 22 మంది ప్రయాణికులు..
- ఆరుగురికి గాయాలు..
- టెక్కలి నుండి రాజమండ్రి వెళ్తున్న బస్సు..
- ఎలమంచిలి జాతీయ రహదారి పురుషోత్తపురం వద్ద బోల్తా..

ఎలమంచిలి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:

ఎలమంచిలి జాతీయ రహదారి పురుషోత్తం సమీపంలో శుక్రవారం టెక్కలి నుండి రాజమండ్రి వెళ్తున్న ఆర్టీసీ అల్ట్రా లగ్జరీ బస్సు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి బోల్తా పడటంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మొత్తం 22 మంది ప్రయాణికులు ఉండగా అందులో ఆరుగురికి గాయాలు అవ్వగా సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, హైవే పెట్రోలింగ్ పోలీసులు, రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని







ప్రమాదంలో గాయపడిన వారిన అంబులెన్స్ లో అనకాపల్లి ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు

తరువాయి 8లో..

## తమ అధినేత మాటపై కట్టుబడి ఉంటాం..

(7వ పేజీ నుంచి తరువాయి)

డిప్యూటీ మేయర్ల అవిశ్వాస తీర్మానంపై ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. వీటిపై జనసేన ఒక స్థిరమైన నిర్ణయాన్ని ఇప్పటికే తీసుకొందని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయమే శిరోధార్యం అని చెప్పారు. శుక్రవారం ఉదయం వీటిపై ఒక సమావేశం నిర్వహించి ఒక నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి మాట్లాడుతూ గడిచిన నెలరోజులుగా మేయర్ డిప్యూటీ మేయర్ లపై అవిశ్వాస తీర్మానం నడుస్తుందని ఆమె చెప్పారు. జనసేన తీర్మానంపై ఏ విధమైన ఆదేశాలు ఇస్తే ఆదేశాలు కట్టుబడి ఉంటామని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో ఎన్డీఏ కూటమిలో అభివృద్ధి పనులు జరగాలంటే మేయర్ డిప్యూటీ మేయర్లు మారాల్సిందే అని ఆమె తెలిపారు. పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ జీవీఎంసీ పాలకవర్గం ఏర్పడి నాలుగేళ్లు గడిచిందని వైసిపి ఆధ్వర్యంలో మేయర్ అనేక అక్రమాలకు పాల్పడ్డారని మేయర్ డిప్యూటీ మేయర్లు మారిన తర్వాత చేసిన అవినీతిని బయటకు లాగుతామని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ తమ జనసేన పార్టీ కార్పొరేటర్లందరూ కూడా ఒకే మాటపై ఉన్నామని తమ అధినేత సూచనల మేరకే నడుచుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. త్వరలో కార్పొరేటర్లతో అధ్యక్షులు సమావేశం కూడా ఉంటుందని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాలు తో జీవీఎంసీ కౌన్సిల్ మా విధానం ఉంటుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పి ఏ సి సభ్యులు కోన తాతారావు , గోవిందరెడ్డి ,ఉష శ్రీ , పూర్ణశ్రీ సురేష్, సాదిక్ తో పాటు సౌత్ నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు

## 'దమ్ము'ఆపకపోతే.. అంతే..!



(7వ పేజీ నుంచి తరువాయి)

నిర్వహించారు. కాట్పా 2003 చట్టం అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు, చట్టం ఉల్లంగించిన వారి మీద పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించారు, ద్వారకా పోలీస్ స్టేషన్, 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ కూడలి వద్ద పలు పాన్ షాప్ లలో పొగాకు ఉతపత్తులును పరిశీలన చేసి కొన్ని దుకాణాలకు జరిమానా విధించారు.జిల్లా వైద్య ఆరోగ్య శేఖ అధికారి డా.జగదీశ్వర రావు, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. హారిక సోషల్ వార్కర్ రేవతి ,సంబంధ్ ఆర్గనైజేషన్, పోలీస్ అడికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిర్వాసితులతో ఆర్డీఓ సమావేశం

(7వ పేజీ నుంచి తరువాయి)

నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి ప్యాకేజీ కి అర్హులుగా మూలపర్ర గ్రామంలో 198 లబ్ది దారులు వచ్చారని, వీరి కి ఒక్కొక్కరికి ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల రూపాయలు ప్యాకేజీ, పెద్ద బోదుగాలం రెవెన్యూ లో 5 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు.ఇతర భూమి సమస్యలు పరిష్కారం చేస్తామని,మూలపర్ర గ్రామంలో గ్రామ కంఠం,రాస్తా లో ఉన్న ఇల్లు కు కొద్దిరోజుల్లో నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, గ్రామ ఉప సర్పంచ్ గంటా నర్సింగరావు, వైయస్సార్ సిపి నాయకులు సూరకాసుల గోవిందరావు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి నిర్మాణ ఖర్చు లు పరిగణనలోకి తీసుకుని పద్దెనిమిది సంవత్సరాలు నిండిన అర్హత ఉన్న వారు కి అవార్డు ప్రకటించిన తేదీ నాటికి పద్దెనిమిది సంవత్సరాలు నిండి వివాహం అయిన మహిళలకు కూడా ప్యాకేజీ ఇరవై ఐదు లక్షలు రూపాయలు చెల్లించాలని అలా అయితే మరలా పునరావాసం కల్పించే ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోగలమని లేకపోతే ఇల్లు నిర్మించు కోలేక ఇక్కడ నివాసాలు కోల్పోయి తీవ్రంగా నష్టపోతామని సభలో స్పష్టం చేశారు. పరిశ్రమలు అభివృద్ధి కోసం భూములు, జీవితాలు త్యాగం చేస్తున్న మా సమస్యలు పరిష్కారం చూపకుండా నిర్మాణాలు ప్రారంభించారని, పరిశ్రమలకు భూములు కేటాయించారని ఇది ఎంత వరకు సమంజసమని నిర్వాసితులు అందరూ మమ్మల్ని ఆదుకోవాలని కలసికట్టుగా ఆర్డీవో కు తెలిపారు . దీనిపై స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ ప్యాకేజీ విషయం వెంటనే కలెక్టర్ ద్రుష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ శంకర్రావు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్,ఎస్.గోవిందరావు,వై.అప్పలరాజు, ఆర్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ స్థయిర్యంతోనే.. అత్యున్నత శిఖరాలు

(7వ పేజీ నుంచి తరువాయి)

అధిరోహించగలరు తెలిపారు. వివేకానందుని తత్వాన్ని అలవర్చుకుని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, మనలోనే అన్ని శక్తి సామర్థ్యాలు దాగి ఉన్నాయని, వాటిని వెలికి తీసినప్పుడే మనము అనుకున్న లక్ష్యాలు సాధించగలవని ఆయన తెలియజేశారు. సమాజంలో జరిగే చెడు విషయాలు, అసాంఘిక శక్తులపట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, ఏ సమయంలో ఏ అవసరమొచ్చినా తనకు నేరుగా గాని వాట్సాప్ ద్వారా కానీ తెలియజేయలని ఆయన యొక్క వ్యక్తిగత మొబైల్ నెంబర్ ను విద్యార్థినులకు అందరికీ అందజేశారు. పైడా విద్యా సంస్థల అధినేత పైడా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినిలు మంచి స్థాయిలో ఉంటే ఆ కుటుంబాలు దృఢంగా ఉంటాయి అన్నారు. ఎప్పుడు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. డాక్టర్ మీనాక్షి అనంతరామ్ CEO రాజ్ మతాజ్ మాట్లాడుతూ మీ జీవితమే మికు చక్కని ఉపాధ్యాయుడు మన జీవితం నుంచే మన పాఠాలు నేర్చుకొని ముందుకు నడవాలన్నారు. డాక్టర్ శ్రీవల్లి కోరాపట్టి, ఫౌండర్ అండ్ చైర్ పర్సన్ ఆఫ్ MAC అస్సతిక్స్ ఇండియా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ముఖ్యముగా మూడు విషయాలలో జాగ్రత్తగా ఉండాలన్న, తరువాత మన ఆలోచనలెంటొ తెలుసుకొని దానికి తగ్గట్టుగానే మన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి అన్నారు.క్రాంతి సుధా మేక, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆఫ్ శశి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ గారు మాట్లాడుతూ ఆడపిల్లలు ఎప్పుడు కూడా ఎట్లాంటి ప్రలోభాలకు లోను కాకూడదు ఎవరి ట్రాప్ లో పడకూడదని, ఎట్లాంటి ఎమోషనల్ కు గురికాకూడదని, భవిష్యత్తు పట్ల జాగ్రత్తగా వ్యవహరించి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, మొబైల్ ఫోను దూరంగా ఉంచాలని, దేని గురించి భయపడకూడదని తెలియజేశారు. అనంతరం విద్యార్థినిలు అందరూ తమ యొక్క నిత్య ప్రదర్శనలతో అలరించారు. ముఖ్యముగా శ్రీకృష్ణ లీల వినోదం అందరిని చాలా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గరైన డాక్టర్ డి. సరోజ్ తమ సందేశాన్ని విద్యార్థులకు అందజేశారు.

## ఏపీఎస్ఆర్టీసీ లగ్జరీ బస్సు బోల్తా..



(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రమాదంలో గాయపడిన వారి వివరాలు సిహెచ్ కిరణ్ కుమార్(50), టి వెంకటలక్ష్మి(65), ఈ ఆషారాణి(44) సిహెచ్ సుదర్శన్ (49), బి నవీన్ (30). కే సీతామహాలక్ష్మి (65)రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు

## చింతపల్లి రామాలయంలో ముహూర్తపురాట



చింతపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

చింతపల్లి మండల కేంద్రంలో స్థానిక రామా లయంలో ఈనెల 6 తేదీ జరిగే సీతారాముల కళ్యాణం కోసం పందిరి ముహూర్తపు రాట శుక్రవారం ఉదయం ఎనిమిది గంట ల 30 నిమిషాలకు రామాలయ ఆలయ ధర్మకర్త మాదా బత్తుల సత్తిబాబు, ముత్యాలమ్మ జాతర ప్రధాన కార్యదర్శి పసుపులేటి వినాయకరావు వారి ఆధ్వర్యంలో ముహూర్తపు రాట వేయడం జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రతి ఏటా శ్రీరామ నవమి నిర్వహించే సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు స్థానిక ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ సంవత్సరం సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరపడానికి ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమా లు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు పెదిరెడ్ల బేతాళుడు, మాదాబత్తుల బాబురావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ళ వానతో జీడి మామిడి తోటలు ధ్వంసం..

### హార్టికల్చర్ అధికారులు జాడేది... ఆదివాసీ నేతలు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం కింద్ర పంచాయితీ లో గల నాలుగు గ్రామాల్లో ఉన్న 150 ఎకరాల జీడిమామిడి తోటలు గత నెల 25 తేదీన వడగళ్ళ వానపడి జీడిమామిడి చెట్లు పూత, ఆకులు, బెరడు పూర్తిగా నష్టం జరిగినా నేటికీ హార్టికల్చర్ అధికారులు కనీసం పరిశీలనకు రాలేదని సర్పంచ్ బూసరి సత్యనారాయణ, ఆదివాసీ నేతలు తాము సూరిబాబు, గంప నాగరాజు ఆరోపించారు. శుక్రవారం జీడిమామిడి తోటలను మండల వ్యవసాయాధికారి చక్రధర్, వ్యవసాయ సచివాలయ సహాయకులుతో కలిసి తోటలను పరిశీలించారు. సమస్యను ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి, హార్టీ కల్చర్ అధికారులు దృష్టికి తీసుకొని వెళతామని గిరిజన రైతులు, సర్పంచ్ సత్యనారాయణ, ఆదివాసీ నేతలకు ఏ.ఓ చక్రధర్ తెలిపారు. ఈసమస్య హార్టికల్చర్ అధికారులు చూడాలని ఏ.ఓ అన్నారు.

### అల్లూరి జిల్లాను సేంద్రీయ జిల్లాగా

## మార్చడమే లక్ష్యం..

### డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు జాహ్నవి

చింతపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లాను2026-27 పర్యావరణహిత వ్యవసాయ మోడల్ జిల్లా(సేంద్రీయ జిల్లా)గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు కంట జాహ్నవి అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, రైతు సాధికారత సంస్థ, ఏపీ సీఎన్ఎఫ్, వెలుగు అలాగే మండల పరిషత్తు అధికారుల సేంద్రీయ వ్యవసాయ ప్రణాళిక సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి యు ఎస్ వి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస్, మరియు వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసు లతో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళిక తయారీలో భాగంగా 2026-27 నాటికి అల్లూరి సీతారామరాజు జిల్లాను పూర్తిగా సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయ జిల్లాగాఅభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రూపొందించిన ఈదిశానిర్దేశాలకుఅనుగుణంగా, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మార్గదర్శకత్వంలో ఈ సమావేశం నిర్వహించిన్నారు ఇందులో భాగంగా అన్ని సంబంధిత శాఖల అధికారులు, వ్యవసాయాన్ని పర్యావరణ హితంగా మార్చేలా రైతులకు అవగాహన కల్పించేందుకు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన కార్యాచరణను రూపొందించడానికి, గ్రామ స్థాయిలో పని చేసే క్యాడర్‌లతో చర్చలు జరిపారు. రైతులు సేంద్రీయ వ్యవసాయం వైపు మరింతగా ఆకర్షితులవేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నవధాన్యాల సాగు మట్టికి ఎంతో మేలు చేస్తుందనీ, అందుకే 32 రకాల దేశీ విత్తనాలను రైతులకు అందుబాటులోకి తేవాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. తొలికరి వర్షాల సమయంలో ఇవి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే, రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో, స్థానికంగా ఉన్న వ్యవసాయ భూమిని ప్రదర్శన ప్లాట్‌గా (డెమో ప్లాట్) ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్ఎఫ్ డివిజన్ ఇంచార్జ్ జె. వెంకటరమణ, ఐసిఆర్పిలు, విహెచ్ఎలు, వీఏఏలు, విఓఏలు, విఓఓబిలు, చింతపల్లి యూనిట్ ఇంచార్జ్ కొర్ర మోహన్ రావు, అన్నవరం యూనిట్ కిల్లో మోహన్ రావు, సుభద్ర, ఆనందరావు, కాసులమ్మ, రంగారావు, ఆదినారాయణమ్మ, సూర్యనారాయణ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఏడు బిఎస్.ఎన్.ఎల్ టవర్ సేవలు పనిచేయక ఇబ్బందులు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాల్లో ఏడు ప్రాంతాల్లో ఉన్న బి.ఎస్.ఎన్.ఎల్ టవర్లు పనిచేయక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభాతవార్తకు తెలిపారు. గొంటువానిపాలెం, పులిగోగులపాడు, రత్నాలపేట, వంచంగి, కరుదేవపాలెం, పెదగర్రంగి, బట్టవారివీధి గ్రామాల్లో బి.ఎస్.ఎన్.ఎల్ సేవలు నిలిపోయాయని, సమస్యను ఎవరికి చెప్పాలో తెలియడం లేదని గిరిజనులు అంటున్నారు. ప్రతీ టవర్ ప్రాంతంలో సంబంధిత అధికారి ఫోన్ నెంబర్ బోర్డు ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

## రెండు పంచాయితీలకు నూతన కార్యదర్శులు : ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలో బడదనాంపల్లి, కింద్ర సచివాలయాల కు నూతన పంచాయితీ కార్యదర్శులు ప్రమోషన్ పై వచ్చి విధుల్లోకి చేరారని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రస్తుత బడదనాంపల్లి పంచాయితీ కార్యదర్శి కోటేశ్వరరావు అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కె.సి. హెచ్. పూడి సచివాలయంకు ప్రమోషన్‌పై వెళ్లారు. ఇదే సచివాలయంకు సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామసచివాలయం నుండి కాకరపల్లి చిరంజీవి వచ్చి విధుల్లోకి చేరారన్నారు. కింద్ర సచివాలయంకు కాట్రేనికోన మండలం గెద్దనవల్లి సచివాలయం నుండి రవికుమార్ వచ్చారని విధుల్లోకి చేరాలన్నారు.

## ఆర్ అండ్ బి రహదారిలో ప్రయాణం భయం.. భయం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నాలుగు జిల్లాలకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి మధ్యలో ప్రమాద కర ప్రాంతాల్లో ఆర్ అండ్ బి అధికా రులు కనీసం నివారణ చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజవొమ్మంగి మండలంలో చెరుకుంపాలెం గ్రామం నుండి కాకినాడ జిల్లా ఏలేశ్వరం వైపు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి లో సంజీవనగరం నుండి ఊర్ల కులపాడు గ్రామం వరకూ రోడ్డు కు ఇరు ప్రక్కల కేబుల్ ఏర్పాటుకు గోతులు తీసి ఆ మట్టి రోడ్డు అంచు దాటి వేశారు. బోర్నగూడెం గ్రామ సమీపంలో కాలువ ఉన్న పురాతన ఇనుప వంతెనను ఆర్టీసీ బస్సు డీ కొట్టి లోయలో పడిపోయి ప్రమాదంలో ప్రయాణికులు గాయపడి ప్రాణాపాయం నుండి భయపడ్డారు. నేటికీ ఈ వంతెన ప్రాంతంలో కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. అడుగడుగునా గోతులు దర్శనమిస్తున్నాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం, అల్లూరి జిల్లా వాసులు కాకినాడ, రాజమండ్రి, కోనసీమ జిల్లాలకు వెళ్లడని ఇదే ఆర్ అండ్ బి రహదారిని నిత్యం ఉపయోగిస్తుంటారు. ఇప్పటికైనా కనీస ప్రమాదం నివారణ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు

## పింఛన్ సొమ్ముతో పరారైన గ్రామ సర్వేయర్

చింతపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త


చింతపల్లిమండలంలోని తాజంగి మేజర్ పంచాయతీ పరిధిలో గ్రామ సర్వేయార్ పింఛన్ సొమ్ముతో పరారయ్యాడు. వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్ నగదు పంపిణీ చేయకుండగా రెండు రోజులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. దీంతో ఎం పీడీవో పోలీసులు, జిల్లా కలెక్టర్, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ పిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే, తాజంగి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్ సాగిన రవి కుమార్ తన పరిధిలోనున్న 54మంది లబ్ధి దారులకు సంబంధించిన పింఛన్ నగదు రూ.2.46లక్షలు మార్చి 29న వెల్ఫేర్ అసిస్టెంట్ పాంగి చిలకమ్మ అం దజేసింది. గ్రామ సర్వేయర్ పింఛన్ నగదు తీసుకొని ఓ గ్రామదేవత జాతరకు వెళ్లి పేకాట ఆడి నగదును పోగొట్టు కున్నాడు. ఏప్రిల్ ఒకటోవ తేదీన 14 మంది లబ్ధిదారులకు రూ.58 వేల పింఛన్ పంపిణీ చేసి మరో 40మంది వృ ద్ధులు. దివ్యాంగులకు పంపిణీ చేయకుండగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. దీంతో పించన్ దారులు నగదు కోసం ఈనెల రెండోవ తేదీన పంచాయతీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేశారు. మూడోవ తేదీ వరకు గ్రామ సర్వేయర్ జాడకనిపించకపోవడం, పింఛన్దారులకు నగదు పంపిణీ చేయకపోవడంతో వెల్ఫేర్ అసిస్టెంట్ స్థానిక ఎం పీడీవో యూఎస్వి శ్రీనివాస్ కు,పోలీసులకు పిర్యాదు చేసింది. ఈవిషయం తెలుసుకున్న గ్రామ సర్వేయర్ శుక్రవారం ఉదయం వెల్ఫేర్ అసిస్టెంటికి రూ.లక్ష నగదుని అందజేశాడు. మరో రూ.88వేలు నగదు శనివారం అందజేస్తానని పోలీసుల ఎదుట ఒప్పుకున్నాడు. ఈ ఘటనపై గ్రామ సర్వేర్పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఎం. పీడీవో జిల్లా కలెక్టర్, డీఆర్డీఏ పీడికి పిర్యాదు చేశారు. అలాగే గ్రామ సర్వేతికి షోకాజు నోటీసు జారీ చేశారు.

## సీజనల్ వ్యాధులపై గిరిజనలు అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారి డీకే హిమబిందు

చింతపల్లి, ఏప్రిల్ 4,ప్రభాతవార్త

గిరిజనులు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చెరుకుమల్ల గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ లో భాగంగా వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో 102 మందికి వైద్యాధికారి ఆరోగ్య తనిఖీలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డీకే హిమబిందు మాట్లాడుతూ వాతావరణంలో కలిగిన మార్పుల వల్ల గిరిజన గ్రామాల్లో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఆదివాసీలు జ్వరాలు, అతిసారా వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్నరన్నారు. గిరిజనులు వ్యాధి సోకిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్స చేయించుకోవాలన్నారు. జ్వర బాధితులు కచ్చితంగా రక్తపరీక్షలు చేయించుకోవాలని, మలేరియా టైఫాయిడ్ నిర్ధారణ జరిగితే క్రమంగా మందులను వాడాలని ఆమె సూచించారు. జ్వరాలను నిర్లక్ష్యం చేయరాదని, నాటు మందులు పసరు మందులకు అవకాశం ఇవ్వరాదని ఆమె తెలిపారు. గర్భిణులు విధిగా ఆసుపత్రిలోనే ప్రసవం పొందాలని, ప్రసవ సమయానికి పది రోజులు ముందే ఆసుపత్రిలో చేరాలని ఆమె తెలిపారు. వేసవి ప్రారంభం కావడంతో ప్రజలు వడదెబ్బ తగలకుండగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిశువుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి లవ కుమారి ఏఎన్ఎంలు సీత, మత్స్యకొండ పాల్గొన్నారు.

## జగన్‌ను కలసిన ఎంపి దంపతులు



దుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

తన అభిమాన నాయకుడి ఆశీస్సులు పొందిన వైసీపీ యువనేత చెట్టి వినయ్ తాడేపల్లి జగనన్న క్యాంపు కార్యాలయంలో వైసిపి యువనేత మన అరుకు పార్లమెంట్ సభ్యురాలు (ఎంపీ) డా.గుమ్మ తనూజరాణి భర్త అరకు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తనయుడు చెట్టి వినయ్ అన్న తన జన్మదినం శుభ సందర్భంగా వైసీపీ అధినేత ఆంధ్ర, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా సతి సమేతంగా కలిసి జన్మదిన శుభ సందర్భంగా తన అభిమాన ఆరాధ్య ఆంధ్ర రాష్ట్ర ప్రజల నవరత్న పదాకాల సృష్టికర్త ఆశీస్సులు పొందిన వైసిపి పార్టీ యువనేత చెట్టి వినయ్. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్ కట్ చేసి వినయ్ అన్నగారికి తినిపించి ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఆదివాసి గిరిజన ప్రాంత ప్రజలకు సేవే సౌభాగ్యంగా ముందడుగులు వేస్తూ రాజకీయంగా అంచెలంచలుగా ఎదగాలని ఆకాంక్షించిన వైసిపి పార్టీ అధినేత వైయస్ జగనన్న ఈ ఆత్మీయ కలయికలో అరుకు ఎంపీ గుమ్మ తనూజరాణి వున్నారు.

# మంచి నీటి సమస్య పరిష్కారం చేయండి



నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం,చందనాడ పంచాయతీ శివారు గ్రామమైన తమ్మయ్య పేటలో మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఆందోళన చేపట్టారు ఇంటింటికీ జల జీవన్ మిషన్‌లో కుళాయి కనెక్షన్లు ఇచ్చి నెలలు గడుస్తున్నా నీరు ఇవ్వలేదు, అంతే కాకుండా ప్రస్తుతం రామచంద్రపురం నుండి వస్తున్న మంచి నీరు కూడా పదిరోజులు కొకసారి ఇరవై రోజులకు ఒకసారి కుళాయి ద్వారా కుటుంబానికి రెండు మూడు బిందెలు మాత్రమే మంచి నీరు వస్తుందని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఉన్న స్వంత బోర్ వెల్స్ ద్వారా ఉప్పు నీరు వస్తుందని అవి త్రాగడానికి,వంట చేసుకోవడానికి ఏమాత్రం ఉపయోగంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి మంచి నీరు సమస్య పరిష్కారం చేయాలని తమ్మయ్యపేట గ్రామంలో కాళీ బిందెలతో నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం.రాజేష్,ఆర్ పద్మ, ఎం.సిహెచ్.అమ్మాజీ, ఎం.ఈశ్వరమ్మ, ఆర్.శ్రీలక్ష్మి,సిహెచ్.వీరలక్ష్మి,ఎ.నాగమణి,కె.రోహిణి రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని జానకయ్య పేట గ్రామంలో కొండ కాలువ పనిచేస్తున్న ఉపాధి కూలీలకు శుక్రవారం బిజెపి నాయకులు ఈగల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

# కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు పెద్దపీట : కొప్పిశెట్టి వెంకటేష్



నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అమలు చేస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసికోవాలని మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం క్రింద గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో ఉపాధి కల్పించడం కొరకు శిక్షణలు ఇప్పించి వారికి ఉద్యోగ అవకాశం కల్పిం చడం కొరకు యువతీ యువకులకు ఒక క్యూఆర్ కోడ్ ద్వారా వారి వివరాలు నమోదు చేసుకున్నట్లయితే నేరుగా సీడాప్ (నైపుణ్య అభివృద్ధి, ఉపాధి కల్పన సంస్థ) వారు ఇంటర్వ్యూలో సెలెక్ట్ చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. ఐటీ, ఆటోమేటివ్, లాజిస్టిక్స్, ఎలక్ట్రానిక్ అండ్ హార్డ్ వేర్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ క్యాపిటల్ గూడ్స్ మొదలగు రంగాల్లో శిక్షణ ఇచ్చిన తర్వాత నెలకు రూ.12వేల నుండి రూ.18వేలు వరకూ జీతంతో ఉపాధి కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు. నక్కపల్లి మండలంలో గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నక్కపల్లి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈ నెల 8వ తేది నుండి పాయకరావుపేట నియోజక వర్గానికి సంబందించిన ఇంటర్వ్యూలు యలమంచిలి ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతుతాయని ఆయన తెలిపారు.

# తడి పొడి చెత్త సేకరణపై ఐవిఆర్ఎస్ డ్రైవ్



గొలుగొండ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త

మండలంలో ప్రత్యేక డ్రైవ్‌గా తడి పొడి చెత్త సేకరణకు మొదటి విడత ఆరు పంచాయతీలు ఎంపిక అయ్యాయని ఈవో పిఆర్ డి.శ్రీనివాసరావు తెలిపారు. కొత్త ఎల్లవరం, గుండుపాల చీడిగుమ్మల, కొత్త మల్లంపేట, గొలుగొండ, ఏఎల్ పురం ఈఆర్ పంచాయతీలు ఐవిఆర్ఎస్‌లో మొదటి విడతగా చేపట్టామన్నారు. ఈ సందర్భంగా కొత్త ఎల్లవరం పంచాయతీలో గురువారం ఐ.వి.ఆర్.ఎస్ డ్రైవ్‌లో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తడి పొడి చెత్త సేకరణ నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద లభ్యమయ్యే వ్యర్థాలను తడి పొడిగా వేరుచేసి క్లాప్ మిత్రులకు అందజేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొల్లు రాంబాబు మాట్లాడుతూ ప్రజలంతా స్వచ్ఛత వైపు దృష్టి సారించాలని ఇంటితోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకునేందుకు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రతి ఇంటికి అందించిన చెత్తబుట్టలో తడి చెపొడి చెత్తను వేరు చేసి ఉంచాలని వాటిని వచ్చి సంపద కేంద్రాలకు తరలిస్తారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఈ సందర్భంగా చెత్తను సేకరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పారావు, క్లాప్ మిత్రాలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కళ తప్పిన నక్కపల్లి వారపు సంత.. మండుటెండలో వ్యాపారులు..



నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన నక్కపల్లి వారపు సంత బుధవారం జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా పూర్తిగా వ్యాపారస్తులకు చెందిన పాకలు దగ్ధం కావడంతో నిర్మానుషముగా కనిపించింది. బుధవారం ప్రమాదవశాత్తు ఎన్నడూ ఎటువంటి సంఘటన జరగని నక్కపల్లి వారపు సంతకు అగ్రి ప్రమాదం సంభవించడం తో పూర్తిగా దగ్ధమైన విషయం పాఠకులకు తెలిసినదే.! అటు రాష్ట్రంలోని ఇటు ఉమ్మడి విశాఖ జిల్లాలోని పెద్దవారపు సంతగా పేరుంది. శుక్రవారం వచ్చిందంటే గురువారం అర్ధరాత్రి నుంచే అటు ఎండు చేపల వ్యాపారులతో సహా సందడిగా కనిపిస్తుంది. అటువంటి ఈ వారపు సంత రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదంతో పూర్తిగా పాకలు కాలిపోవడం వ్యాపారులకు వ్యాపారం చేసుకోవడానికి సరైన నీడ లేక వారి వారి స్థలాల్లో కాలిపోయిన ఆ కర్రల మధ్యనే శుక్రవారం సంతను పట్టాలు కట్టుకొని మొదలుపెట్టారు. అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయిన విషయం తెలుసుకున్న ప్రజలు శుక్రవారం సంతకు రావడంలో అంత ఆసక్తి చూపించకపోవడంతో సంత వెలవెల పోయింది.! నక్కపల్లి ఈవో మూర్తి గురువారం సంతలో ఉన్న చెత్తను తొలగించడంతో కొంత వ్యాపారులు వ్యాపారం చేసుకునేందుకు అవకాశం ఏర్పడినప్పటికీ ప్రజలు ఎవరూ ఆసక్తి చూపకపోవడంతో వ్యాపారస్తులు కన్నీరు మున్నీరై వినిపించారు. తక్షణమే అధికారులు స్పందించి పక్కా షెడ్యూలు నిర్మించాలని వ్యాపారం పూర్తిస్థాయి లో చేసుకునేందుకు అవకాశాలు ఇవ్వాలని కోరారు. జరిగిన ప్రమాద పరిస్థితులను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక మండల పరిషత్ అధికారి, జిల్లా మత్స్యశాఖ అధికారి జి ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. వ్యాపారస్తులతో జరిగిన పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. న్యాయం చేస్తామని చెప్పినట్లు తెలిసింది.

# గ్రామాల్లో తాగునీటి సమస్యపై సమీక్ష

గొలుగొండ ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు సమస్యలను గుర్తించాలని ఎంపీడీవో మేరీ రోజ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి సమస్యల గుర్తింపు పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం వేసవిలో గ్రామాల్లో ప్రధానంగా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాలన్నారు. అనంతరం ఆర్‌బ్ల్యూఎస్ఏఈ రాహుల్ మాట్లాడుతూ తాగునీరు సరఫరా చేసే పైప్లైన్లు వీధి కాలవల వెలుపల ఉండేలా చూడాలన్నారు. సమస్య తెలిసిన వెంటనే గుర్తించి తగు పరిష్కారం కూడా చూపించాలని కార్యదర్శులతో అన్నారు. ప్రస్తుతం మంచినీటి పథకాలు చేతిబోర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని సమస్య తెలిసిన వెంటనే తగిన పరిష్కారం కూడా చూపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఓ సూర్యమని, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు పరిశీలన

నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త




మండలంలోని ఉపమాక గ్రామం నాకు చెందిన చెవిటి చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తో కలిసి జిల్లా మత్స్యశాఖ అధికారి, మండల పరిషత్ ప్రత్యేక అధికారి పి.ప్రసాద్ క్షుణ్ణంగా పరిశీలిం చారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన కూలీలతో మాట్లాడారు. ఉదయం 6 గంటలకు వచ్చిన కొలతల ప్రకారం ప్రతి ఒక్కరు పని చేయాలని రోజుకు 307 రూపాయలు వచ్చేటట్లు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అటు కూలీలకు ఇటు ఏపీవో భాగ్యలక్ష్మికి సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎండిఓ దెందుకూరు సీతారామ రాజుతోపాటు ఇంచార్జ్ ఈవోపిఆర్ డి.మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్, వార్డు సభ్యులు గొడుగులు బంగారాజు, కార్యదర్శి నరసింహ రాజు తదితరులు ఉన్నారు.

# మాకవరపాలెం ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన సర్వేశ్వరరావు(సర్వం)



మాకవరపాలెం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మాకవరపాలెం మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులుగా రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) పాలనా బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చాంబర్లో తొలి సంతకం చేస్తూ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ బాధ్యతల స్వీకరణ ఉత్సవానికి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరయ్యారు. మాకవరపాలెం మండల పరిషత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన రుత్తల సర్వేశ్వరరావు (సర్వం) పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ మాకవరపాలెం మండల పరిషత్ ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. మాకవరపాలెం మండల సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు రుత్తల గోపాత్రుడు చిన్న కుమారుడుగా సర్వేశ్వరరావు మాకవరపాలెం మండల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తారన్న నమ్మకం ఉందని మాజీ ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. సర్వేశ్వరరావు



సోదరుడు రుత్తల శ్రీనివాసు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులుగా చేస్తూ పార్టీ బలోపేతవానికి ఎంతో కృషి చేశారని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. ప్రస్తుత మాకవరపాలెం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు చిటికెల వెంకటరమణ ఎంపీపీ సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్సార్ సిపి పార్టీ మరింత భరోపతం అవుతుందని ఆశాభావం గణేష్ వ్యక్తపరిచారు. ఎంపీపీ సర్వం బాధ్యతల స్వీకరించిన సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షులు చిటికెల వెంకటరమణ వైసీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు పెట్ల భద్రాచలం, సీనియర్ నాయకులు రుత్తల ఎర్రపాత్రుడు, కన్నూరి నాయుడు(బంకునాయుడు) మూకల బాలకృష్ణ బొడ్డు గోవిందరావు, రాచపల్లి మాజీ సర్పంచ్ పెట్ల దొరబాబు, పోలిరెడ్డి రమణ, కాళ్ళ త్రినాద్, మాకిరెడ్డి అయ్యప్ప గవిరెడ్డి ప్రసాద్,పాశపు నాగేశ్వరరావు, కృష్ణంరాజు,పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాకవరపాలెం మండల నూతన ఎంపీపీగా పదవీ బాధ్యతల స్వీకరించిన సర్వేశ్వరావును మండల ప్రత్యేక అధికారి మోహన్ రావు, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుకు ప్రజలు సహకరించాలి



మాకవరపాలెం ఏప్రిల్ 4, ప్రభాతవార్త

గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడాలంటే ప్రజల పూర్తిస్థాయిలో సహకరించాలని మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని బయ్యవరం పంచాయతీలో తడి పొడి చెత్త వేరే చేసే విధానము పారిశుధ్య పనులను ఎంపీడీవో సీతా మహాలక్ష్మితో కలిసి పరిశీలించారు. బయ్యవరం పంచాయతీలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు గూర్చి స్థానిక సర్పంచ్ లాలం కాశీ విశ్వనాథ్(కాశీ) అధికారులకు వివరించారు. పారిశుధ్య పనులు పరిశీలనలో భాగంగా బయ్యవరం పంచాయతీలో జరుగుతున్న వానపాముల పెంపకం (వర్మీ కంపోస్ట్) తయారు చేసే విధానాన్ని ప్రత్యేక అధికారి పరిశీలించారు. వర్మీ కంపోస్టు తయారీకి వానపాముల పెంపకంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య మెరుగకు పంచాయతీ పాలకులు బాధ్యత కార్మికులు చేస్తున్న కృషిని అభినందించారు. పారిశుద్ధ్య మెరుగు మరింతగా జరగాలంటే ప్రజల భాగస్వామ్యం కావాలని, ప్రజల చైతన్యవంతులై గ్రామాల శుభ్రంగా ఉంచడానికి సహకరించాలని కోరారు.

# ప్రత్యేక అధికారి ప్రసాద్ పల్లెల్లో పర్యటన.!







నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి మండల పరిషత్తు ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ప్రసాద్ గురువారం పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎండిఓ దెందుకూరి సీతా రామరాజు ఆధ్వర్యంలో ఆయన గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిర్మాణం జరిగినవి, నిర్మాణం జరగబోతున్న చెత్త నుండి సంపద తయారయ్యే కేంద్రాలను మత్స్య శాఖ అధికారి పి. ప్రసాద్ పూర్తిస్థాయిలో పరిశీలించి సంపద కేంద్రాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వాటి నిర్వహణకు సంబంధించి మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు గ్రామంలో కార్యదర్శి పివిపి రాజశేఖర్‌తో మాట్లాడారు. ఆ కేంద్ర నిర్వహణ చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయ సిబ్బందికి ఇంటి వద్దనే ఉండి పనిచేసే అవకాశం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం యొక్క సర్వే వివరాలను పరిశీలించారు. నూటికి నూరు శాతం ఈ సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందితో ముఖాముఖి నిర్వహించిన ఆయన తడి పొడి చెత్తను వేరుచేసి సంపత్ కేంద్రానికి ఏ విధంగా తరలించాలి అనేది ఇంటింటికీ ప్రతినిత్యం తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆహ్లాదకరంగా ఉండే విధంగా మొక్కలు నాటాలని కార్యదర్శిలకు తెలిపారు. ఆయన దృష్టికి మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ బొల్లం చంద్రావు, తదితరులు పలు విషయాలను తీసుకొచ్చారు. వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు ఇన్చార్జ్ ఈవో పిఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు ఉన్నారు.

# జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేస్తాం.!



నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని గొడిచెర్ల గ్రామంలో ప్రతిష్టాత్మంగా జరగాల్సిన జలజీవన్ మిషన్ పనులు మధ్యలో నిలిపి వేయడం పట్ల మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామస్తులు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన హోం మంత్రి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆదేశించారు. ఈ విషయంపై శుక్రవారం డిఈతో పాటు ఏఈ అరుగుల నాగభూషణంలు కలిసి ఆ పనులను పరిశీలించారు. వారం రోజుల్లోగా పనులు పూర్తి చేస్తామని గ్రామస్తులకు తెలిపారు.

# శానిటేషన్ పనులను పరిశీలించిన డిపిఓ శిరీష రాణి

నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛతహే కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్తను ఏ విధంగా వేరు చేయవచ్చు అనే విషయంపై ఇంటింటికి అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి పట్టణంలోని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి శుక్రవారం పాల్గొన్నారు. ఇంటింటికి ఆమె వెళ్లి తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త నుండి సంపదను తయారు చేసే కేంద్రానికి ఏ విధంగా తరలించవచ్చు అనేది ఇంటింటికి వెళ్లి మహిళలతో మాట్లాడారు. ప్రజలందరూ సహకరిస్తే రాష్ట్ర ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయగలుగుతామని, అందుకు ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని కోరారు. ప్రతి గ్రామం ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దరమే



లక్ష్యంగా ప్రతి ఒక్కరం పని చేయాలని కోరారు. ఆమెతోపాటు డీఎల్ పిఓ మూర్తి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ,నక్కపల్లి కార్యదర్శి మూర్తి తదితరులు ఉన్నారు.

# మానవ సహాయం, విపత్తు ఉపశమనం కొరకు ఎన్సిసి విద్యార్థి ఎంపిక



సబ్బవరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

సబ్బవరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతున్న పండూరి స్నేహలత అనే ఎన్‌సిసి నావెల్ విభాగానికి చెందిన క్యాండిడేట్. ఆంధ్ర యూనివర్సిటీలో గల అమెరికన్ సెంటర్ అమెరికా ఇండియా మానవ సహాయ, విపత్తులు ఉపశమనం హెచ్ఏడిఆర్ శిక్షణ కేంద్రం నకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.బి.సీతాలక్ష్మి తెలిపారు. ఈ శిక్షణ అమెరికన్ సేవా దళం, భారతీయ సేవాదళం వారి సంరక్షణలో, ఎన్సిసి క్యాడేట్స్‌కి మానవ సహాయం, విపత్తుల ఉపశమనం కొరకు శిక్షణ ఇవ్వడంజరుగుతుంది. సబ్బవరం డిగ్రీ కళాశాల నుండి ఎంపిక కాబడిన పండురి. స్నేహలతకు కళాశాల అధ్యాపకులు మరియు ఏఎన్ఓ డా.బి లక్ష్మి అభినందనలు తెలియజేశారు.

# లింగంపేట నూకాలమ్మ తల్లి హుండీ ఆదాయం రూ.1,32, 221

గొలుగొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



లింగంపేట శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. దేవదాయశాఖ ఇన్స్పెక్టర్ ఉమాదేవి ఆలయ అధికారి ఈవో దివ్య తేజ ఆధ్వర్యంలో చైర్మన్ వరలక్ష్మి, కృష్ణా దేవి పేట ఎస్ ఐ తారకేశ్వరరావు గ్రామ పెద్దల సమక్షంలో హుండీని తెరిచారు. అమ్మవారి జాతర మహోత్సవం ఏడు రోజులు పాటు నిర్వహించుగా ఉండి ఆదాయం 1, 32, 221 వచ్చినట్లుగా తెలిపారు. ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలకు భక్తులు హిందీలో సమర్పించిన కానుకగా ఈ వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పప్పల చలపతిరావు కలిసిన ధూళి రంగనాయకులు..

ఎలమంచిలి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవీ స్వీకారం చేసిన అనంతరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పప్పల చలపతిరావు కలిసిన దూళి రంగనాయకులు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు దూళి రంగనాయకులను సాలువాతో సత్కరించి అభినందించి పార్టీకి మంచి పేరు తేవాలని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ, బొద్దపు శ్రీనివాసరావు, నమ్మి రమణ, కరణం రవికుమార్, రాజాన సూరి నాగేశ్వరరావు, వీసం కోటి బాబు, గుర్రాల రాము, నాగేంద్ర పాల్గొన్నారు.

# ఒసి, బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు 250 మంది హాజరు

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త




స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఒసి, బిసి కార్పొరేషన్లు సబ్సిడీ రుణాలు కోసం ధరఖాస్తులు చేసిన నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించామని, 250 మంది ధరఖాస్తుదారులు ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యా రని ఎంపిడిఓ అంపిల్లి జయప్రకాశరావు తెలిపారు. మిగిలిన ధరఖాస్తుదారులు అందరికీ సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. ఎస్‌బిఐ (మెయిన్) బ్రాంచి, ఎస్‌బిఐ బృందావనం బ్రాంచి, ఐఒబి, ఎపిజివిబి పాయకరావుపేట మెయిన్ బ్రాంచి మేనేజర్లు, మండల పరిషత్ అధికారులు ఆధ్వర్యంలో ఈ ఇంటర్యూలు నిర్వహించామన్నారు. అదేవిధంగా సత్యవరం గ్రామీణ బ్యాంకు పరిధిలో శుక్రవారం జరిగిన ఇంటర్వ్యూలకు 126 మంది నిరుద్యోగులు హాజరయ్యారని చెప్పారు. ఈరోజు జరిగిన ఇంటర్వ్యూలకు హాజరుకాలేకపోయిన ధరఖాస్తుదారులు అందరూ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఇంటర్యూలకు హాజరు కావాలని ఎంపిడిఓ జయప్రకాశరావు తెలిపారు.

# ఔట్ సోర్సింగ్ వర్కర్లను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించరాదు

నర్సీపట్నం,ఏప్రిల్ 4,ప్రభాతవార్త




మున్సిపల్ ఔట్ సోర్సింగ్ వర్కర్లను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించరాదని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సీపట్నం పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ ఆప్కాస్లో ఉన్న మున్సిపల్ శానిటేషన్, వాటర్ సప్లై ఇతర విభాగల ఔట్ సోర్సింగ్ వర్కర్లని, ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను తక్షణమే విరమించుకొని, వీరిని పర్మినెంట్ చేయాలన్నారు. అనేక ఏళ్లుగా పర్మినెంట్ చేయాలని పోరాడితే వైసిపి ప్రభుత్వం అప్కాస్ పెట్టిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించాలని చూస్తుందని చెప్పారు. ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తే నెలనెలా జీతాలు చెల్లించకపోగా కార్మికలకు చెల్లించే జీతాలలో కోత విధిస్తారన్నారు. పీఎఫ్. ఈఎస్ఐ సక్రమంగా చెల్లించని పరిస్థితి ఉంటుందన్నారు. కార్మికులపై వేధింపులు పెరుగుతాయన్నారు. కావున అప్కాస్ను రద్దు చేయడంతో పాటు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. శానిటేషన్, వాటర్ సప్లై నాయకులు కె.రాజా, వి.రమణ, అర్జనమ్మ, మహేష్, శేఖర్ పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల దాడుల్లో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది శుక్రవారం జరిపిన దాడుల్లో అంబేద్కర్ కోలనీ, దుర్గా కోలనీకి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశామని పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు తెలిపారు. వీరి వద్ద నుంచి 15 కిలోల నల్ల బెల్లం, 3 కిలోల అమ్మోనియా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అదేవిధంగా 350 లీటర్లు బెల్లం ఊట, నాటుసారా తయారీ సామగ్రిని ధ్వంసం చేశామని తెలిపారు. వీరిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం యలమంచిలి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు పంపించామని చెప్పారు. ఈ దాడుల్లో పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి శ్రీనువాసు, హెడ్ కానిస్టేబుల్ బి రమణ, కానిస్టేబుళ్లు డి నాగ శంకరరావు, ఆర్ జగన్నాధం పాల్గొన్నారు.

# కమ్మేసిన మేఘం... కుమ్మేసిన వర్షం..!

## ఎండల తీవ్రత నుండి ఉపశమనం పొందిన మండలవాసులు

కొయ్యూరు ఏప్రిల్ 4 ప్రభాతవార్త



గత కొద్ది రోజులుగా తీవ్రమైన ఎండల తో 'ఉక్క'రి బిక్కిరి అవుతున్న మండల కేంద్రం, పరిసర ప్రాంత వాసులకు కొంత ఉపశమనం కలిగింది. శుక్రవారం సాయంత్రం పెద్ద స్థాయిలో మేఘాలు కమ్ముకొని వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో పాటు, అటుపై భారీ వర్షం కురిడంతో మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంత వాసులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు ఈ భారీ వర్షం జీడి మామిడి రైతులకు మేలు చేకూర్చుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మార్చి నెల నుండే తీవ్రమైన ఎండలతో ఉక్కపోతకు గురవుతున్న ప్రజలకు భారీ ఉపశమనం కలిగినట్లు అయింది.

## కేఎస్ఆర్ ప్రజానాయకుడు కేఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం: కేఎస్ఆర్‌కు కూటమి నాయకులు ఘన నివాళి

### మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షుడు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో అరకు మాజీ శాసన సభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ కీర్తి శేషులు కిడారి సర్వేశ్వరరావు 54వ జయంతి పురస్కరించుకుని కేఎస్ఆర్ ఘాట్ వద్ద రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌తో పాటు పార్టీ నాయకులు కిడారి అభిమానులు కూటమి నాయకులు ఘన నివాళి అర్పించి ఐదు నిమిషాలు మౌనం పాటించి జోహార్ సర్వేశ్వరరావు అమర్ రహే సర్వేశ్వరరావు సాధిస్తాం కిడారీ సర్వేశ్వరరావు ఆశయాలు అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నాయకుడు కిడారీ సర్వేశ్వరరావు అని ఆయన పుట్టుక గిరిజన ప్రాంతానికి ఎంతో అదృష్టం అని ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు అని ఆయన ఎప్పుడూ ప్రజా సంక్షేమ కోసం తపించేవారని అనేక మందికి రాజకీయ చైతన్యం చేసిన వ్యక్తి కిడారీ సర్వేశ్వరరావు అని గిరిజన చట్టాలు హక్కులు పటిష్ట అమలకు పోరాట యోధుడు సర్వేశ్వరరావు అని ఆయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాంగీ రాజారావు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి ట్రైకార్ సభ్యులు కూడా కృష్ణారావు, మాజీ మంత్రి మణి కుమారి, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు అబ్రహాం, మాజీ జీసిసి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యదర్శి సుందరరావు, శాస్త్రి బాబు, అధికార ప్రతినిధి బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, అనంతగిరి మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, అరకు మండల అధ్యక్షులు బాబూరావు, దుంబ్రిగూడ మండల అధ్యక్షులు సుబ్బారావు, హుకుంపేట మండల అధ్యక్షులు తులసీరావు, పెదబయలు మండల అధ్యక్షులు సుకుమారి పెదాలబుడు సర్పంచ్ దాసుబాబు, శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు,దారేల సర్పంచ్ పాండురంగ స్వామి, గూడ సర్పంచ్ సరోజినీ, జ్ఞానప్రకాష్, అందిబ సర్పంచ్ సత్యనారాయణ, లోతుగెడ్డ సర్పంచ్ సునీల్, హుకుంపేట ఎంపీటీసీ రామ, అనంతగిరి ప్రధాన కార్యదర్శి ఆనందరావు, హుకుంపేట ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ కార్యదర్శి సాయిరాం, మాజీ ఎంపీపీ కొండయ్య మాజీ ఎంపిటిసి త్రినాథ్, టీడీపీ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, వీరమల్లు శివ, లొట్టి చిన్ని, త్రినాథ్, లక్ష్మణ్ రామలింగం, నూకరాజు, లైకాన్ తిరుపతిరావు, కిషోర్ కామేష్, క్లస్టర్ ఇంచార్జీలు జగత్, మురళి, రమేష్ ,త్రినాథ్, జోగులు, నిర్మల ప్రసాద్, యూనిట్ ఇంచార్జి లు లక్ష్మణ్, నరేంద్ర, హరి, దోన్ను మంద్యగురు స్వామి, జక్కయ్యా ,గేన్ను రామారావు , ద్రౌపతి నూకరత్నం, కళావతి, కూడా వెంకట కుమారి,మాజీ ఫైనాన్స్ డైరెక్టర్ బూర్జ లక్ష్మీ, మాజీ సర్పంచ్ గులాబీ రఘునాథ్, మాజీ వైస్ సర్పంచ్ సత్యానందం బూత్ ఇంచార్జిలు రాధిక విజయ కుమారి, దీన ,సౌజన్య,రాంబాబు రాంబాబు,సాగర్, మహేష్, సునీల్, కామేష్,అచ్చి బాబు, తిరుపతిరావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అమ్మవారు ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమం

పాడేరు,ఏప్రిల్4,ప్రభాతవార్త



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ స్థలదాత లకే ఈశ్వరి, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శులు వంజంగి కాంతమ్మ, కేజీయ రాణి, కూడా సురేష్ కుమార్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శికి కోటిబాబు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ, దన్నేటి పలాస రాము, బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్, కొణతాల సతీష్, లకే రత్నాబాయ్ పలాసి రమణమ్మ, గబలంగి శంకర్రావు, ఈశ్వరరావు, జవ్వాది శ్రీనివాసరావు, అమ్మవారి సేవకులు మాజీ జెడ్పిటిసి రొబ్బా ఉషారాణి, కిల్లు సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుండ్రుపుట్టు శ్రీరామ నవమి ఉత్సవాలకు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయం తరుపున ఐదు వేల రూపాయలు నగదును విరాళం స్టలదాత లకే ఈశ్వరి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కో - సభ్యులు చేతులు మీదుగా ఉత్సవ కమిటీకి అందజేశారు. ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్ ఏ సత్యనారాయణ పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుతో గిరిజన భూములకు రక్షణ

### బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు



పాడేరు,ఏప్రిల్4,ప్రభాతవార్త

వక్ఫ్ సవరణ బిల్లు 2025 ద్వారా గిరిజన భూములకు రక్షణ కలుగుతుందనీ బీజేపీ గిరిజన మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు స్పష్టం చేసారు, గిరిజన మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం పాడేరు లో పాత్రికేయ సమావేశంలో అయన మాట్లాడుతూ నిన్న లోక్ సభ, రాజ్య సభలో ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లు సుధీర్ఘ చర్చల అనంతరం ఎన్డిఏ పక్షాల జెడియు, టీడీపీ, జనసేన పార్టీల ఎంపీల మద్దత్తుతో సవరణ చట్టం ఆమోదించడం శుభపరిణామం అన్నారు, వక్ఫ్ సవరణ చట్టం 2025లో గిరిజన సమాజానికి చెందిన చెందిన భూములను వక్ఫ్ ఆస్తులు గా ప్రకటించకుండా రక్షించే ప్రధాన నిబంధనను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు,ఈ సవరణ గిరిజన హక్కులను, భూ వివాదాల ను నీవారించడానికి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గతంలో కొన్ని గిరిజన భూములను వక్ఫ్ ఆస్తులు గా నమోదు చెయ్యటానికి ప్రయత్నాలు జరుగాయని అన్నారు. 5, 6 షెడ్యూల్ ప్రకారం గిరిజనులు భూములు ఇతరుల చేతిలోకి వెళ్లకుండా పెసా చట్టం, 1996, అడవి హక్కుల చట్టం 2006 లాంటివి కూడ గిరిజనుల భూముల రక్షణ కోసం రాజ్యాంగం పరిరక్షిస్తుందన్నారు, గతం లోను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో గిరిజన భూములు వక్ఫ్ బోర్డుకు చెందినవి అని వివాదాలు జరిగాయానీ తెలిపారు, తెలంగాణలో 2017 ఆదిలాబాద్ గిరిజనులు తమ సంప్రదాయ భూములను వక్ఫ్ బోర్డు వశపరుచుకుందుకు చేసిన ప్రయత్నలకు వ్యతిరేకంగా నిరసనలు జరిగాయని, 2020లో రాజస్థాన్,2022 లో మధ్య ప్రదేశ్ గోండు గిరిజనులు తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కోల్పోకుండా ఉండెందుకు నిలబడి వక్ఫ్ బోర్డుతో న్యాయ పోరాటం చేసారని గుర్తు చేసారు. 2025లో వక్ఫ్ బోర్డు సవరణ ద్వారా గిరిజన ప్రాంతంలో భూ వివాదాలు నివారించబడి, గిరిజన సమాజానికి న్యాయం, భద్రత కలుగుతుందన్నారు, గిరిజన హక్కుల పరిరక్షణలో ఇది ఒక ముఖ్య మైన అడుగుగా అభివర్ణించారు, వక్ఫ్ సవరణ బిల్లు లోక్ సభలో ప్రవేశ పెట్టిన మన దేశా ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్, షాకి సహకరించిన టీడీపీ, జేడీయు, జనసేన ఎన్డిఏ మిత్ర పక్షాలకు గిరిజన ప్రజలందరి తరుపున ధన్యవాదములు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ, వైస్సార్సీపీ వంటి పార్టీలు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించి హిందూ, ప్రజా వ్యతిరేక పార్టీలుగా చరిత్రలో నిలిచిపోయాయని అన్నారు. ప్రజలు కాంగ్రెస్, వైసీపీ కపట రాజకీయాలను గ్రహించాలని అయన సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, నాందోలి ఉమామహేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## నేడు పాడేరులో డీఎల్ఓ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ఎన్నికలు

పాడేరు, ఏప్రిల్4, ప్రభాతవార్త

ఈ నెల 5న దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర స్థాయి,,అల్లూరి జిల్లా నూతన కమిటీ ఎన్నికలు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో నిర్వహించనున్నామని డీ ఎల్ ఓ సలహాదారులు చెండా కేశవరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావునా ఈ నూతన కమిటీ ఎన్నికలకు డీఎల్ఓ సభ్యులు విధిగా హాజరుకావాలని కేశవరావు కోరారు.

## సర్వేశ్వరరావు ఆశయాలు కోసం పని చేద్దాం

హుకుంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ప్రజ సంక్షేమం కోసం పనిచేస్తూ కెఎస్ఆర్ ఆశయ నెరవేర్చడం కోసం మనం పని చేయాలని మాజీ మంత్రి జీసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. శుక్రవారం మండలంలో గల బాకురు పంచాయతీ కేంద్రంలో మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విఫ్ కీర్తి శేషులు కిడారి సర్వేశ్వరరావు జయంతి సందర్భంగా కే ఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తూ, చిరునవ్వుతో అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల మనసులో వెలిగిన మహా నాయకుడు సర్వేశ్వరరావు అని పేర్కొన్నారు. పేద గిరిజన ప్రజల అభ్యున్నతి కోసం పరితపిస్తూ వారి సేవలోనే చివరి ఊపిరి వదిలిన నాయకుడు మరల గిరిజన ప్రాంతంలో రాలేరన్నారు. అటువంటి నాయకుని ఆశయ సాధన లక్ష్యంగా ప్రజలకు ఉపయోగపడే పనులను కేఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. గిరిజన ప్రజల కోసం కెఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాగూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, డాక్టర్ సర్పంచ్ శశిభూషణ్ నాయుడు, ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, అండి బా సర్పంచ్ సత్యనారాయణ, కేఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు పాండురంగ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, మహిళ నాయకులు ద్రౌపతి ,దీని ,నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల వల్ల పుట్టబోయే పిల్లల ఆరోగ్యం క్షీణిస్తుంది



హుకుంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలో గల సుకూరు పంచాయితీ చాట్రాయిపుట్టు గ్రామంలో శిశు సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించామని సర్పంచ్ ధనసాని సత్యవతి తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతులుగా పుట్టారని, అలాగే తల్లి ఆరోగ్యం కూడా క్షీనిస్తుందన్నారు. రాజా వివాహాలు జరగకుండా కొట్టుకునే బాధ్యత మనందరిపై పుట్టిన శిశువులకు తల్లిపాలుకు మించిన ఆరోగ్యం మరొకటి రాదని, ఉల్లిపాయలు అందించడంలో కొంతమంది తల్లులు సిగ్గుపడుతూ ఉంటారని అటువంటి పనులు చేయవద్దని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలను తప్పక స్వీకరించి ఆరోగ్యవంతులుగా ఉండాలని పేర్కొన్నారు. ట్రాఫికింగ్, పోషకాహారం, తదితర అంశాల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ బాల చంద్రమణి దేవి,సూపర్ వైజర్ హైమావతి, స్థానిక నాయకులు మురళి,వార్డ్ మెంబర్స్, పీసా కమిటీ ప్రెసిడెంట్, మహిళాపోలీస్ సుభాషిణి, వీ.ఆర్ ఒ. కొండమ్మ,పాఠశాల హెచ్ ఏం. పద్మ, ఎ.యన్.ఏం. పూర్ణ ఆషా, అంగన్వాడీ టీచర్, తల్లులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## కాకరపాడు శ్రీరామనవమి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

కొయ్యూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



ఈనెల 6న శ్రీరామనవమి సందర్భంగా మండలం లోని కాకరపాడులో సుమారు వారం రోజులపాటు శ్రీరామనవమి తీర్థ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎంతో ప్రాచుర్యం గల కాకరపాడు శ్రీరామనవమి ఉత్సవాలు సుమారు 81 సంవత్సరాలుగా జలుమూరి కుటుంబీకులు ఆనవాయి తీగా నిర్వహిస్తున్నారు. ఈ తీర్థ మహోత్సవాలకు మండలంలోనే కాక, చుట్టుపక్కల మండలాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చి తిలకిస్తూ ఉంటారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో పాడేరు మోదకొండమ్మ, చింతపల్లి ముత్యాలమ్మ తీర్థ మహోత్సవాలు తర్వాత ఎక్కువ సంఖ్యలో జనం వచ్చే తీర్థ మహోత్సవాలుగా కాకరపాడు శ్రీరామనవమి ఉత్సవాలకు పేరుంది. అధిక సంఖ్యలో ప్రజలు వచ్చిపోయే ఈ తీర్థాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తమదైన శైలిలో చర్యలు తీసుకుంటున్నారు. కాగా ఈనెల 6న సీతారామ కళ్యాణానికి నిర్వాహకులు ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నారు.

## మాపై పనిభారం తగ్గించండి...

### ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి. సుభద్రను కోరిన గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు



ముంచంగిపుట్టు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

తమపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని గ్రామ సచివాలయం లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు వినతిపత్రం ఇస్తూ కోరారు. అన్ని శాఖలకు సంబంధించిన ఇంజనీరింగ్ పనులను తామే చేపట్టాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. వీటితోపాటు ప్రభుత్వం చేపట్టే సర్వే బాధ్యతలను కూడా తమకే అప్పగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముంచంగిపుట్టు మండలంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రను సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పిఐయు నీటి పారుదల తదితర శాఖల ఇంజనీరింగ్ పనులన్నీ ఒక సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు



చేయాల్సి వస్తుందని సచివాలయంలో పనిచేస్తున్న ఏ ఒక్కరికి లేని పని ఒత్తిడి తమకు మాత్రమే ఉంటుందన్నారు. అందుకే తమను పిఐయు, పిఆర్‌లు విభజించాలని వారంతా జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్రను కోరారు. ఈ విషయంపై స్పందించిన చైర్పర్సన్ సుభద్ర ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్చించి చర్యలు చేపడతామని అదేవిధంగా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకువెళ్తానని సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సచివాలయ సిబ్బందికి ఆమె హామీ ఇచ్చారు. అనంతరం సచివాలయ సిబ్బంది ఆమెను దుస్సాలువాతో సత్కరించారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ అండ్ యాన్యువల్ డే

పాడేరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



శుక్రవారం కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ అండ్ యాన్యువల్ డేను నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డా.వనము చిట్టబ్బాయి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు డిగ్రీతో చదువు ఆపకుండా ఉన్నత చదువులు పై దృష్టి సారించాలని అలాగే పోటీ పరీక్షల్లో శిక్షణ తీసుకోవాలని సూచించారు. అలాగే యువత శాస్త్ర సాంకేతిక రంగాల లో ముందు ఉండాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్ రసూల్ మాట్లాడుతూ యువత బ్యాంకిం గ్ రైల్వే గ్రూప్స్ మీద దృష్టిపెట్టాలని తెలియజేశారు. థర్డ్ ఇయర్ బిఏ బీకాం బీఎస్సీ ఫిఫ్త్ సెమిస్టర్‌లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతి గ్రూపు నుంచి ఫస్ట్ ప్రైజ్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థిని విద్యార్థులు సంస్కృత కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.రమేష్ బాబు మహిళా సాధికారిక కన్వీనర్ బి సౌజన్య, జి.దామోదర్ జి.భాస్కరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.జానకిరామ్, జి.గౌరీ శంకర్రావు, అచ్యుత్ డా.సునీత, రాధాకుమారి, వారిజ కళాశాల సిబ్బంది అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మీకోసంకు 105 ఫిర్యాదులు

పాడేరు,ఏప్రిల్4,ప్రభాతవార్త



పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 105 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, డిఆర్ఓ కె.పద్మలత వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయతీ లుగతంగి గ్రామానికి మెయిన్ రోడ్డు నుండి గ్రామం వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కె.లక్ష్మణరావు, ఎస్.భీమేశ్వరరావు వినతి పత్రం సమర్పించారు. గిరిజన ప్రాంతంలో వాటర్ ప్లాంటులు పెట్టి తాగునీటిని విక్రయిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారని అటువంటి తాగునీటిని, తాగునీటి ప్లాంట్లను తనిఖీ చేయాలని ఆదివాసీ పరిషత్ ఉపాధ్యక్షులు వంతాల నాగేశ్వరరావు ఫిర్యాదు చేసారు. చింతపల్లి మండలం లోతు గెడ్డ పంచాయతీ పరిధిలోని చెరపల్లి, మేదూరు, బందబయలు, లింగాచిగూడ, పిసిరి మామిడి, గొడ్డు మామిడి గ్రామాలలో సిసిరోడ్లు నిర్మించాలని సర్పంచ్ చింతర్ల సునీల్ కుమార్ వినతి పత్రంలో పేర్కొన్నారు. ముంచంగి పుట్టు మండలం రావిడిపుట్టు గ్రామం అంబేద్కర్ కాలనీకి విద్యుత్తు సౌకర్య కల్పించాలని గరం అర్జున రావు, పొంగి మన్మధరావు తదితరులు వినతి పత్రం అందజేసారు. జి.మాడుగుల మండలం గెమ్మిలి పంచాయతీ మద్దులబంద గ్రామస్తురాలు జాతీయ రహదారి విస్తరణలో తన కాఫీ తోట కు నష్టం వాటిల్లిందని నష్ట పరిహారం అందించాలని వినతిపత్రం సమర్పించారు. చింతపల్లి మండలం లబ్బంగి పంచాయతీ చెక్ మరమ్మతులు చేపట్టాలని డి.మోహనరావు, డి.జగన్నాధం తదితరులు వినతి పత్రం అందజేసారు. అనంతరం ఇద్దరు డిగ్రీ విద్యార్థులు దివ్యాంగులు వంతాల ఓనోత్, వంజంగి మంజు ప్రియలకు ల్యాప్టాప్లను పంపిణీ చేసారు. ఇంటర్మీడియట్ ఆపైబడి చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు టచ్ ఫోన్లకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వికలాంగ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జె.మాధవి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, ఐసిడి ఎస్ పిడి ఎన్. సూర్య లక్ష్మి, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం.హేమలత, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ జి. దేవిడ్ రాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహర్ కుమార్, ఎస్ఎంఐ డి ఇ.ఆర్.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ కళాశాలలకు నోట్, పాఠ్య పుస్తకాలు పంపిణీ



పాడేరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఇంటర్ కళాశాలలకు నోట్,పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య, నోట్ పుస్తకాలను స్థానిక ప్రిన్సిపాల్ శరగడం శ్రీనివాస్ రావు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో విద్యాసంవత్సరం చివరికి కూడా పుస్తకాలు విద్యార్థులకు అందేవి కావని,ప్రస్తుతం ప్రభుత్వం దానికి భిన్నంగా చరిత్రలో ఎన్నడూ లేని విదంగా విద్యాసంవత్సరం ప్రారంభం కాకుండా ముందుగానే పాఠ్య,నోట్ పుస్తకాలు పంపిణీ చేసి ఈ రాష్ట్రంలో విద్యార్థుల అభివృద్ధి మరియు భవిష్యత్‌కు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. విద్యార్థుల తరపున రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## దివంగత టిడిపి సీనియర్ నాయకుడు తాంగుల రఘునాథ్ కుటుంబానికి టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుంది

### మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్ని

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామం పంచాయతీ వనుగు పుట్టు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు తాంగుల. రఘునాద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతి చెందిన రఘునాథ్ కుటుంబానికి మండల తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మండల ప్రధాన కార్యదర్శి కొంతిరి జగత్ రాయి, క్లస్టర్ ఇంచార్జ్ మధ్య చిన్ని భరోసా ఇచ్చారు. గురువారం బాధ్యత కుటుంబాలను వారు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు ఈ సందర్భంగా సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న వారు దేశం పార్టీ తరపునుంచి వారికి తోచిన సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందించారు. మండల ప్రధాన కార్యదర్శి కొంతెరి జాగత్రాయ్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి, చిన్నిబాబు,టీడీపీ నాయకులు, పాల్గొని బియ్యం బస్తా అందించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పనసపుట్ పంచాయతీ ఉప సర్పంచ్ డి చిరంజీవి, బూత్ ఇంచార్జ్ టి బలరాం నాయకులు కె రామరాజు, జె భాస్కర్, గ్రామస్తులు కె సీతమ్మ, కె రఘునాద్, టి పొదలం, టి మహదేవ్, టి పూర్ణచందర్,టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడు కిడారి సర్వేస్వరారావు ఆశయ సాధనకు కృషి చేస్తాం..

### కేఎస్ఆర్‌కు ఘన నివాళి అర్పించిన మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు



ముంచంగిపుట్టు,ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో అరకు మాజీ శాసన సభ్యులు మరియు మాజీ ప్రభుత్వ విప్ కీర్తి శేషులు కిడారి సర్వేశ్వరరావు 54వ జయంతి పురస్కరించుకుని(కేఎస్ఆర్.ఘాట్) వద్ద మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించి ఐదు నిమిషాలు మౌనం పాటించి జోహార్ సర్వేశ్వరరావు అమర్ రహే సర్వేశ్వరరావు సాధిస్తాం కిడారి సర్వేశ్వరరావు ఆశయాలు అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగ మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధి కి ఎనలేని కృషి చేసిన నాయకుడు కిడారి సర్వేశ్వరరావు అని ఆయన పుట్టుక గిరిజన ప్రాంత నికి ఎంతో అదృష్టం అని ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు అని ఆయన ఎప్పుడూ ప్రజా సంక్షేమ కోసం తపించేవారు అని అనేక మందికి రాజకీయ చైతన్యం చేసిన వ్యక్తి కిడారి సర్వేశ్వరరావు అని గిరిజన చట్టాలు హక్కులు పటిష్ట అమలకు పోరాట యోధుడు సర్వేశ్వరరావు అని ఆయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దారెల సర్పంచ్, టిడిపి డివిజన్ నాయకులు పాంగి. పాండు రంగస్వామి, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ అడికటియ. తిరుపతిరావు,సీనియర్ నాయకులు కె లైకోన్,అరకు అసెంబ్లీ మాహిళ ఉపాధ్యక్షురాలు కె. సన్యాసమ్మ,(సంధ్య) క్లస్టర్ ఇంచార్జ్ ఎం చిన్నిబాబు,బూత్ ఇంచార్జ్ బి గోపాల్,సహదేవ్, టి సత్యం, కె సూర్యానారన్న, ఆర్ కృష్ణ, జె భాస్కర్, కె సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ మెడికల్ క్యాన్సర్ వైద్య శిబిరం విశేష స్పందన

### శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

పాడేరు,ఏప్రిల్4,ప్రభాతవార్త



పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి కళ్యాణ మండపంలో ఫ్రీ మెడికల్ క్యాన్సర్ వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. హెచ్‌సిజి క్యాన్సర్ శిబిరానికి 82 మందికి వివిధ క్యాన్సర్ సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ఓ జమాల్ భాష, పాడేరు ఎంపీడీవో తేజ రతన్, పాడేరు ఈవో ఆర్‌డి,రమేష్, ఉప సర్పంచ్ బూరేడ్డి రామునాయుడు, పంచాయితీ వార్డ్ మెంబర్లు, పాడేరు హెల్త్ సబ్ సెంటర్లు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో జేఏసి ఆధ్వర్యంలో చటర్జీ పురం ఆదివాసీలు నిరసన ర్యాలీ

పాడేరు,ఏప్రిల్4,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం వైసిపి జిల్లా పరిషత్ సభ్యుడు వారా నూకరాజు మార్చి 31వ తేదీన చటర్జీ పురం ఆదివాసీలపై దాడిని ఖండిస్తూ, గొలుగొండ మండలం పాత మల్లంపేటలో గదబపాలెం ఆదివాసీల సాగు చేస్తున్న భూములను అమెరిక పౌరుడైన దుగ్గిరాల బాలకృష్ణ పేరుతో రికార్డుల మార్పును నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ శుక్రవారం పాడేరులో నిరసన ప్రదర్శన నిర్వహించి పాడేరు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం జేఏసి నాయకులు అందజేశారు. అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, ఎం కె పట్న%శీ% రెవిన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 139లో చటర్జీ పురం పీవీటి జి ఆదివాసీలు దశాబ్దాలుగా సాగు అనుభవంలో ఉన్నారని వారు ఆ భూములలోనే జీవిస్తూ వ్యవసాయం చేస్తున్నారు. గతంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఆ గ్రామాన్ని సందర్శించి వారీ సాగు అనుభవాన్ని కూడా పరిశీలించిందన్నారు. దీనిపై ఉన్నతాధికారులు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి అల్లూరి జిల్లా కన్వీనర్ రామారావు దొర, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు కిరానాని కిషోర్, బూడిదే మాధవరావు,ఆదివాసీ జెఏసి పాడేరు ప్రధాన కార్యదర్శి తామరి సురేష్ బాబు, దుంప ఉమాప్రసాద్, మోసురు రాజు, సూరిబాబు, అప్పారావు, కేదరి దేవి, గెమ్మెలి చంటిలు తదితరులు పాల్గొన్నారు. చటార్జిపురం, గదబపాలెం, కొత్తవిధ, పాత మల్లం పేట, రొచ్చు పనుకు, పెద్దగారువు మొదలైన గ్రామాల నుండి 150 మంది వరకు ఆదివాసులు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే జరిమానా.. రెండోసారి షాప్ సీజ్

రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



దుకాణాల్లో సింగల్ యూజ్ ప్లాస్టిక్ సంచులు వినియో గిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ. సత్యనారా యణలు రాజవొమ్మంగిలో దుకాణదారులకు సూచించారు. శుక్రవారం రాజవొమ్మంగిలో ఉన్న అన్ని దుకాణాలను రెవిన్యూ, పంచాయితీ సిబ్బందితో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకసారి ప్లాస్టిక్ సంచులతో దుకాణంలో పట్టుకొంటే రూ. 500 జరిమానా, రెండోసారి అయితే దుకాణం సీజ్ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ యాదగిరేశ్వరరావు, తహసీల్దారు ఏ.సత్యనారాయణ వ్యాపారులకు వివరించారు. మండలంలో గల అందరు వ్యాపారులు ప్లాస్టిక్ పట్ల ఖచ్చితమైన నిభందనలను పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్వో లు గొర్లె సూర్యకాంతం, కనిగిరి మురళీకృష్ణ, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. చికిలింత గ్రామంలో పంచాయితీ కార్యదర్శి కోనేటి రాంబాబు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించవద్దని సచివాలయ ఉద్యోగులతో కలిసి దుకాణదారులకు నోటీసులు ఇచ్చారు.

# రాములోరి పెళ్లికి ఉడుపురాట

## 6న శ్రీరామ నవమి సందర్భంగా కల్యాణ మహోత్సవం

## శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ





(మధురవాడ - ఏప్రిల్ 4) ప్రభాతవార్త

విశాఖ నగరంలోని మధురవాడ, టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి పురస్కరించుకొని శుక్రవారం ఉడుపు రాట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి, ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, టెంటు మాధవి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ శర్మ మంత్రోచ్చారణ,మంగళ వాయిద్యాల మధ్య ఉడుపురాట కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు.. ముందుగా ఆలయ ధర్మ కర్త మండల సభ్యులు బంగారు అశోక్ కుమార్, ఝాన్సీ దంపతులు అలాగే వంకాయల సాయి కుమార్ దంపతులకు కంకణాలు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టి పూలతో అలంకరించిన ఉడుపు రాటను వేశారు.. అంతట శ్రీ సీతారాముల వారి నామస్మరణతో ఆ ప్రాంగణం మారుమ్రోగింది.. అనంతరం భక్తులకు తాంబూలాలు,తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులందరూ పాల్గొని రాములోరిని దర్శించుకుని తరించాలని ఆమె కోరారు.. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పోతిన శ్రీనివాసరావు,వంకాయల మారుతి ప్రసాద్, బొట్టా అప్పలరాజు, వట్టికుల నాగమ్మ,పసుపులేటి గోపి, రజని, పాపారావు, నారాయణమ్మ, మీడియా ప్రతినిధులు బి. ఆనందరావు, ఆర్. హరినాథ్ దాస్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పిల్లలలో అసాధారణ ప్రవర్తన 'ఆటిజం' కావచ్చు...

## ఆటీజం వ్యాధిపై అవగాహన సదస్సులో రెయిన్బో వైద్యులు




ఆరిలోవ , ఏప్రిల్ 4 , ప్రభాతవార్త

చూడటానికి సాధారణ పిల్లల్లాగే కనిపిస్తూ వయసుకు తగిన వికాసం లోపించినట్టు కనిపిస్తే అది అటీజం రోగంగా అనుమానించవచ్చని ఆరిలోవ రెయిన్బో చిల్డ్రన్ అస్పత్రి వైదులు తెలిపారు.త్వరగా రోగానిర్ధారణ జరిపి సత్వరమే 'వైద్యం అందిస్తే రుగ్మత' నుండి కాపాడవచ్చని రెయిన్బో పిల్లల వైద్య నిపుణులు తెలిపారు.శుక్రవారం ఆరిలోవ రెయిన్బో ఆధ్వర్యం లో ఆటీజం వారోత్సవం సందర్భంగా ఈ వ్యాది పై అవగాహనా సదస్సు జరిగింది. ఈ సదస్సు లో వైదులు మాట్లాడుతూ ప్రతి 68 మంది పిల్లలలో ఒకరు ఈ సమస్య తో బాధపడుతున్నారన్నారు. ఇతరులతో సమాచారం పంచుకోవడం (కమ్యూనికేషన్లో ఇబ్బంది), ఎదుటివారి కళ్లలో కళ్లు కలిపి చూస్తూ మాట్లాడలేకపోడం,ఎంత పిలిచినా పలకకుండా వినికిడి లోపం ఏదైనా ఉందేమో అనిపించేలా ప్రవర్తిస్తారని అన్నారు.కుదురుగా ఉండకుండా ఎప్పుడూ మీటతిమిరి పరుగెడుతూ, గెంతుతూ ఉంటడం,చేసిన పనులే పదే పదే చేస్తుండటం (రిపిటేటివ్ బిహేవియర్) ఇలాంటి లక్షణాలు వుంటే ఆటీజం గా అనుమానించి,వెంటనే వైద్యులును సంప్రదించాలన్నారు.రెయిన్బో లో ఈ వ్యాది నిర్ధారణ కు,చికిత్స కు మంచి నిష్ణుతులైన వైద్యబృదం అందుబాటులో ఉందన్నారు.వివిధ విభాగల పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అశ్విని మోహన్,డాక్టర్ప్రసన్న కుమార్, డాక్టర్ దీపా మోహన్,డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ దిబ్య జ్యోతిఈ రుగ్మత పై అవగాహన కల్పించారు.

# సంజయ్ గాంధీకాలనీలో పోలమాంబ అమ్మవారి రాట మహోత్సవం





ఆరిలోవ ఏప్రిల్ 4 ప్రభాతవార్త

స్థానిక తొమ్మిదో వార్డ్ సంజయ్ గాంధీ కాలనీ గ్రామదేవత శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం రాట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవరాటను ముఖ్యఅతిథిగా వార్డు ఇంచార్జ్ బదుమూరి గోవింద్ తో పాటు అర్చకులు వెంకట్రావు పాలుపంచుకున్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు అమ్మవారి పండుగ అత్యంత వైభవంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, మజ్జిగ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు, అధ్యక్షులు ఒమ్మి రాజు, కోశాధికారి అసిరినాయుడు, బమ్మిడి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీకాంత్ బదిలీ

## అయన స్థానంలో మురళీకృష్ణ బాధ్యతలు



ఆరిలోవ ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ విభాగం సబ్ ఇన్స్పెక్టర్ గా ఎల్. మురళీ కృష్ణ శుక్రవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ట్రాఫిక్ ఎస్ ఐ గా విధులు నిర్వహించిన సీహెచ్ శ్రీకాంత్ పద్మనాభం కు బదిలీ అయ్యారు. శ్రీకాంత్ తన విధి నిర్వహణలో డ్రంక్ అండ్ డ్రైవ్,స్పీడ్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి గుర్తింపు తెచ్చుకున్నారు.అయన స్థానం లో ట్రాఫిక్ ఎస్ ఐ గా చేరిన మురళీ కృష్ణ గతంలో హార్బర్ సీటీ, ఆరిలోవ క్రైమ్, కైలాసగిరి స్టేషన్ లో పనిచేసి ఇపుడు పద్మనాభం నుండి మరలా ఆరిలోవ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు.

# పట్టుబడిన అక్రమ మద్యం పారబోత



ఆనందపురం, మార్చి 4, ప్రభాతవార్త:

ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గత నాలుగేళ్లలో పట్టుబడిన అక్రమ మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం పారబోశారు. ఆనందపురం సిఐ వాసు నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2020 నుంచి 2024 వరకు ఆనందపురం పోలీసులు జరిపిన దాడులలో అక్రమ మద్యాన్ని పట్టుకొని 44 కేసులు నమోదు చేశారు. అందులో 42 మద్యం కేసులకు సంబంధించి 180 మిల్లీలీటర్ల పరిమాణం గల 1728 బాటిళ్లలో గల 302 లీటర్ల మద్యాన్ని, 10.5 లీటర్ల నాటు సారాని సీసాలు నుండి బోతే చేసి సమీపంలోని మురుగునీటి కాలువలో పారబోశారు. ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ బి.ఈశ్వరరావు, సిఐ చింతా వాసునాయుడు, వీఆర్వో గొంప వరహాలు సమక్షంలో సీసాలో మూతలను తీసి మద్యాన్ని కాలువలో పారబోశారు.

# ప్రేమోన్మాది చేతిలో దాడికి గురైన దీపిక వైద్యానికి సీపీ బాగ్చి భరోసా



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):

విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఔదార్యం చాటుకొన్నారు..సేవస్తలకు సింహ స్వప్నమే కాదు ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలుస్తానని మరో సారి రుజువైంది .. విశాఖలో ప్రేమోన్మాది చేతిలో దాడికి గురై మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు దీపిక కు అండగా నిలిచారు. దీపిక చికిత్సకు అవసరమయ్యే ఖర్చును ఎవరూ భరించలేకపోవడంతో విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ముందుకొచ్చినట్లు తెలుస్తుంది.. తన నిధుల నుంచి ఆసుపత్రి ఖర్చులను భరిస్తానని, యాజమాన్యం కూడా 50 శాతం రిబేట్ ఇవ్వాలని ఆయన కోరినట్లు దానికి ఆసుపత్రి యాజమాన్యం అంగీకరించినట్లు తెలుస్తుంది.అలాగే ప్రభుత్వం తరఫు నుంచి కూడా సాయం అందేలా చేయడానికి ఆయన కృషి చేస్తున్నారు. బాధితురాలి వైద్యానికి భరోసా ఇచ్చిన విశాఖ సీపీ బాగ్చి ని ప్రజలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

# రాములోరి కళ్యాణానికి రాటమహోత్సవం



ఆరిలోవ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని రాములోరి కళ్యాణ వేడుకకు స్థానిక 12వ వార్డు పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శాస్త్రోక్తంగా వేద పండితులచే ఉదయం 9:30 నిమిషాలకు రాములోరి కళ్యాణ వేడుకకు పందిరి రాట వేశారు. ఈ ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు కోలా బంగారయ్య మాట్లాడుతూ.. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, సీతారాముల కళ్యాణం రోజున వేకువజాము నుండే విశేష పూజలు చేయనున్నట్లు తెలిపారు. సీతారాముల కళ్యాణ వేడుకకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుంచిమాంభ కాలనీ వాసులకు

# రహదారి ఇక్కట్లు తొలగించండి



గాజువాక,ఏప్రిల్ 04,ప్రభాతవార్త :

జీవీఎంసీ 71వ వార్డ్ కుంచి మాంభ కాలనీ లోని రహదారిని ఆక్రమణల చెర నుంచి రక్షించి రోడ్డును విస్తరించాలని కుంచమాంభ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్ని సార్లు జోనల్ కమీషనర్ కి పట్టించుకోలేదని,ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,సచివాలయం సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం 30 అడుగులు వరకు వెడల్పు ఉండాలని,కానీ దానిని 10అడుగుల వరకు కుదించుకు పోయిన ఆక్రమణ దారులపై ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివలన రాకపోకలకు చాలా ఇబ్బందులను ఎదుర్కోవల్సివాస్తుందని,ప్రమాదాల బారిన పడవలసి వస్తుందని. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారిని విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ 'పెళ్లి రాట' మహోత్సవం



గాజువాక,ఏప్రిల్ 04,ప్రభాతవార్త:

జీవీఎంసీ 87వ పరిధిలో గల కణితి కలింగ వీధిలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముల వారి పెళ్లిరాట మహోత్సవాన్ని శుక్రవారం సన్నాయి మేళాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం జరగబోయే శ్రీరామనవమి సందర్భంగా తెల్లవారిజాము నుంచి శ్రీ సీతా రాములవారికి అభిషేకాలు పూజలు జరుగునని, అనంతరం లోక కల్యాణార్థం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగునని, అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్,ప్రగడ శంకర్రావు, బొడ్డ గోవిందా, దుగ్గపు దానప్పలు, కె.వి నారాయణ, బొడ్డ సన్యాసిరావు, ముద్దపు దామోదార్, బడగల రాము, బొడ్డ వెంకట సూరి, దాకా సత్తిబాబు, బొడ్డ సూరి, ప్రగడ అప్పలనాయుడు, ప్రగడ గోవిందరాజులు, ప్రగడ సన్యాసిరావు, పూడి శ్రీను, రమేష్, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

# బీజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

## బీజేపి నాయకుల పిలుపు



ఆనందపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

బీజేపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 6 న నిర్వహించనున్న దృష్ట్యా పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని వెల్లంకి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షురాలు పిల్లా విజయ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి సీనియర్ నాయకులు కె.యన్.పి.చక్రవర్తి, వేదుల దక్షిణామూర్తి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కె.రామానాయుడు, పార్టీ మాజీ మండల అధ్యక్షులు మీసాల రామునాయుడు పాల్గొన్నారు. ఈ నెల 6 న నిర్వహించబోయే బీజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో ప్రతి గ్రామంలో కార్యకర్తలు నిర్వహించాలన్నారు. అలాగే ఈనెల 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.

**నూతన కమిటీ వివరాలు**

మండల పార్టీ అధ్యక్షురా లుగా పిల్లా విజయ (తర్లువాడ నగరపాలెం), ఉపాధ్యక్షులుగా బంక సీతంనాయుడు (నేలతేరు ), మాద బత్తుల బుజ్జి(వెల్లంకి), అడ్డూరి సురేష్ (దుక్కవాని పాలెం), కనకల నరసింగ రావు, పిల్లా సూర్యనారాయణ, (బి.సి.డి.నగరాలు) %డ% (6) పాండ్రంగి గోవింద్, ప్రధాన కార్యదర్శులుగా దంగేటి పెంట జోగ శివవెంకట రత్నం (గొట్టి పల్లి), పోతిన జీవన సంతోష్ (పెద్దిపాలెం), కోశాధికారిగా గండ్రెడ్డి వెంకటరావు (సొంత్యం), కార్య దర్శులగా ఉప్పల ఉదయభాను (బోని), అడ్డూరి ఆనంద్ దుక్కవానిపాలెం), గండ్రెడ్డి భవాని (సొంత్యం), నిమ్మకాయలు అప్పలరాజు (పెద్ది పాలెం), బోర శ్రీను ( వెల్లంకి), కొలుసు శ్రీను ( ఆనందపురం) నియమితులయ్యారు. ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులుగా వెంకటరావు (దుక్కవాని పాలెం) యువ మోర్చ మండల అధ్యక్షులుగా దంతులూరి వెంకట సుబ్బ భాస్కర్ వర్మ, మహిళ మోర్చ అధ్యక్షురాలుగా సీపాన సరిత, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులుగా కర్రోతు సత్యం, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులుగా మల్లారపు కృష్ణ, మైనారిటీ మోర్చ అధ్యక్షులుగామొహమ్మద్ ఈర్షాద్ ఆలీ నియమితులయ్యారు.

# ఘనంగా శ్రీ కరకచెట్టు పోలమాంబ

# అమ్మవారి రాటోత్సవం



విశాఖపట్నం ఏప్రిల్ 4. ప్రభాతవార్త

పెద్దవాల్తేర్లోని శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం పందిరిరాట మహోత్సవం ఘనంగా జరిగింది.ముందుగా రాటతో దేవస్థానం చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేశారు. ఆ తరువాత వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య రాట వేశారు.శ్రీ అమ్మవారి వార్షిక జాతర శుక్రవారం నుండి మే ఆరవ తేదీ వరకు నేత్రపర్వంగా జరుగుతుంది. ఈ నెల 6 తేదీన పండుగ చాటింపు, 7న శ్రీ అమ్మవారి దేవర పండుగ(పుట్టబంగారం) 14న తోలేళ్ల ఉత్సవం, 15న అనుపు ఉత్సవం 22న మారువారం పండుగ జరుగుతుంది.26వ తేదీన మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.శ్రీ అమ్మవారి జాతర ఉత్సవాలను అత్యంత వైభవం నిర్వహిస్తామని రాట ఉత్సవంలో పాల్గొన్న దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ,ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.గాయత్రి తెలిపారు.శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నామని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఎండలు దృష్ట్యా త్రాగునీరు మజ్జిగ వంటివి పంపిణీ చేస్తామని తెలిపారు.ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు,అధికారులు, స్థానికుల సహకారంతో ఉత్సవాలు జయప్రదం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు ముఖ్యంగా ఈ నెల 15వ తేదీన అనుపు ఉత్సవం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం సకల ఏర్పాట్లు చేస్తోందని భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.14గ్రామాల ఆరాధ్య దైవం శ్రీ పోలమాంబ అమ్మవారి ఉత్సవాలను నేత్రపర్వంగా నిర్వహిస్తామని ఈఓ కె.గాయత్రి పేర్కొన్నారు. 14వ తేదీ సోమవారం రాత్రి 10గంటల నుండి శ్రీ అమ్మవారికి తొలి పూజ జరుగుతుందని ఈ పూజలో పాల్గొనే భక్తులు దేవస్థానంలో రెండు వేల రూపాయలు చెల్లించాలని చెప్పారు. ఉత్సవాల సందర్భంగా రెవిన్యూ, పోలీస్, ఇతర విభాగాల సహకారం తీసుకొంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఉత్సవాల కరపత్రంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పెద్దిరాజు,పీతల మూర్తి యాదవ్, స్థానిక నాయకులు బైరెడ్డి పోతన్న రెడ్డి, మరడ శ్రీనివాసరెడ్డి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ బైక్ ర్యాలీపై సన్నాహక సమావేశం



ఆనందపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

ఆనందపురంలోని శుభశ్రీ కళ్యాణ మండపంలో శుక్రవారం హనుమాన్ విజయోత్సవ బైక్ ర్యాలీ పై ర్యాలీ కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మేరకు విశాఖ జిల్లా హనుమాన్ ఉత్సవ కమిటీ నిర్వహణ ప్రతినిధి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఈనెల 12 న ఆర్కే బీచ్ లో జరగనున్న శోభాయాత్ర, బైక్ ర్యాలీ వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభమవుతాయ న్నారు. బైక్ ర్యాలీకి సంబంధించి ఆనందపురం, పద్మనాభం, భీమిలి గ్రామీణ మండలాల నుంచి పెద్ద ఎత్తులో యువత పాల్గొవాలని అందుకు తగ్గ కార్యాచరణ చేయాలన్నారు. భారీ ఎత్తున యువత హనుమాన్ భక్తులు ర్యాలీకి వచ్చే విధంగా గ్రామాల్లో కమిటీలు వేయాలన్నారు. గ్రామాల్లోని దేవాలయాలు, అయ్యప్ప, దుర్గమ్మ పీఠాల ప్రతినిధులతో మాట్లాడి ఎక్కువ మంది హనుమాన్ జయంతి రోజున బైక్ ర్యాలీలో పాల్గొనేటట్టుగా చేయాలన్నారు. దీనికోసం సోషల్ మీడియా పత్రికలు ద్వారా ప్రజల్లోకి వెళ్లాలన్నారు.

# ఒంటి పూట బడులు శతశాతం అమలు జరపాల్సిందే..



-ఏపీఎస్సీపిసిఆర్ సభ్యులు సీతారాం

జగదాంబ ఏప్రిల్ 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదౌతున్న దృష్ట్యా అన్ని పాఠశాలల యాజమాన్యాలు శత శాతం ఒంటిపూట బడులు పక్కాగా అమలు జరిగేలా ప్రత్యేక దృష్టి నిలపాలని ఇప్పటికే తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులతో పాటు విశాఖ జిల్లా ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో జారీచేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చెప్పారు. ఆయన మాట్లాడుతూ ఇదే అంశంపై ఇటీవల ఆర్ సి నెంబర్ 30027/2/2023-%ూడ×%,పేరుతో రాష్ట్ర విద్యాశాఖ కూడా ఉత్తర్వులు జారీచేసిందని గుర్తు చేశారు,ఇప్పటికీ రాష్ట్రంలో వివిధ పాఠశాలల్లో ఈ ఉత్తర్వులు పాటించకుండా తొమ్మిది,పదో తరగతులకు ప్రత్యేక తరగతులు పేరిట రెండుపూటలు,అలాగే సాయంత్రం నాలుగు గంటలనుండి ఎనిమిదిగంటల వరకు పరోక్షంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు తమ కమిషన్ కు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు వివిధ ఫిర్యాదులు అంద జేస్తున్నారని చెప్పారు,తమ కమిషన్ ఆదేశాలు,ప్రభుత్వ ఉత్తర్వులు పాటించని పాఠశాలల యాజమాన్యాలపై, దేగకళ్ళతో పర్యవేక్షణ జరపడంతో పాటు ఆయా స్కూళ్లు గుర్తింపు రద్దుతో పాటు క్రిమినల్ చర్యలకు వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు.

# ట్రాన్స్ పాండర్స్ బోట్ల నందు వినియెఆగంపై అవగాహన



విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ప్రధానమంత్రి మత్స్య సంపద యెఆజన పథకం క్రింద ప్రభుత్వం మెఉదటి విడతగా ఫిషింగ్ హార్బర్ విశాఖలో గల మెఖన్మెజ్డ్ ఫిషింగ్ బోట్ల కు 618ట్రాన్స్ ఫాండర్స్ 100శాతం సబ్సిడి పై సరఫరా చేయడం జరిగింది. ట్రాన్స్ పాండర్స్ వినియెగం పనితనం పై మరపడవల యజమానులు , డ్రైవర్స్ తో శుక్రవారం ఫిషింగ్ హార్బర్ నందు సమావేశం జరిపి వారి యెఉక్క సలహాలు సూచనలుతీసుకున్నారు. ట్రాన్స్ పాండర్స్ ఉపయెఆగించేటప్పుడు వచ్చే బ్యాటరీ సమస్యలు కమ్యూనికేషన్ కు సంబందించి ఆంశాలపైన అవగాహన కల్పించడమైనది బోటు యజమానులు సంఘ ప్రతినిధులు ఎమ్.లక్ష్మణరావు సిహెచ్ వీర్రాజు, ఎస్ నర్సింగరావు ఎమ్ బాలాజీ , చిన్న, ఎస్ రా ము, కాకినాడకు చెందిన ఫించింగ్ హార్బర్ కు సంబంధించి బోటు యాజమానులు హాజరైయ్యారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు

# రూ. 2 లక్షల 50 వేలు పరిహారం అందజేత

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త) :

రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం రూ. 2 లక్షల 50 వేలు పరిహారం అందజేశారు. ఇటీవల హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో మృతి చెందిన నాగిశెట్టి నూకలమ్మ కి రూ. 2 లక్షలు , తీవ్ర గాయాలు పాలైన కొట్టన దేవి కి రూ.50 వేలు చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేసారు. ఇప్పటివరకు జి ఐ కౌన్సిల్ ద్వారా 34 మందికి రూ. 29 లక్షలు కాంపెన్సేషన్ విశాఖ సిటీకి వారికి ఇవ్వడం జరిగిందని సీపీ శంఖబ్రత తెలియపరు. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరికైనా సహాయం కొరకు రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదించగలరని తెలిపారు

# విద్యాసాగర్ పాఠశాలలో భారత్ ఫెస్ట్ 2025

## మన దేశం బలం, ఆవిష్కరణల విశిష్టతలు తెలిపిన విద్యార్థులు





భీమునిపట్నం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం బ్యాంక్ కాలనీలో ఉన్న విద్యాసాగర్ పాఠశాలలో శుక్రవారం 'భారత్ ఫెస్ట్ 2025' అనే కార్యక్రమం సగర్వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.శాంత మాట్లాడుతూ ఇది ప్రతి సందర్శకుడిని ప్రేరేపించి ఆశ్చర్యపరిచిన అసాధారణ కార్యక్రమమని, పని చేసే నమూనాలు మరియు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా భారతదేశం యొక్క బలం, ఆవిష్కరణ, పురోగతిని ప్రదర్శించడానికి ఈ ఫెస్ట్ రూపొందించబడిందనీ, ఈ కార్యక్రమం ద్వారా మన దేశాన్ని ముందుకు నడిపించే కీలక స్తంభాలపై దృష్టి సారింస్తుందని చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన భారత్ వెస్ట్ నమూనాలు వ్యవసాయం,ఆయూర్వేద - స్థిరమైన వ్యవసాయం, నీటిపారుదల సేంద్రీయ పద్ధతులపై నమూనాలు. మొక్కలు నుండి విభిన్న మైన మందులు, భారత రక్షణ దళాలు - సాంకేతికత, వ్యూహం మరియు ధైర్యాన్ని ప్రదర్శించే సైన్యం, నౌకాదళం మరియు వైమానిక దళంపై ప్రదర్శనలు, కళ మరియు సంస్కృతి - శక్తివంతమైన ప్రదర్శనలు రోడ్ ట్రాఫిక్ వ్యవస్థలు - స్మార్ట్ ట్రాఫిక్ నమూనాలు, రహదారి భద్రతా అవగాహన మరియు ఆధునిక రవాణా ఆవిష్కరణలు. బ్యాంకులు మరియు ఆర్థికం - బ్యాంకింగ్ వ్యవస్థలు, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ చెల్లింపులపై ప్రదర్శనలు. యోగా మరియు ఆధ్యాత్మికత - ధ్యానం, ఆరోగ్యం మరియు సాంప్రదాయ వైద్యం పద్ధతుల శక్తి. సైన్స్ మరియు టెక్నాలజీ - వినూత్న సైన్స్ వర్కింగ్ మోడల్స్, రవాణా మౌలిక సదుపాయాలు - రైల్వేలు, మెట్రోలు, ఎలక్ట్రిక్ వాహనాలు మరియు భవిష్యత్తు చలనశీలత పరిష్కారాలు. పరిపాలన మరియు పాలన - చట్టాలు అమలు నుండి ప్రజా సేవల వరకు ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో తెలియచేయడం.మోటార్స్ మరియు ఆటోమేషన్- రోబోటిక్స్, ఇంజనీరింగ్ అద్భుతాలు మరియు పారిశ్రామిక ఆటోమేషన్. ఎఐ / యం ఎల్ - ప్రపంచాన్ని రూపొందించే భవిష్యత్తు సాంకేతికత. ప్రతి థీమ్ను వివరణాత్మక నమూనాలు ప్రతి గదిలో విభిన్నమైన థీమ్ మరియు సందర్శకులు ప్రదర్శనలో ఉన్న జ్ఞానం మరియు సృజనాత్మకత యొక్క లోతును చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేఎల్.నరసింహమూర్తి, పాఠశాల ప్రెసిడెంట్ డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మ్డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయ వార్షిక తనిఖీ

## ఆయుధాగారం, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం, డాగ్ స్క్వాడ్, వీఐపి సెక్యూరిటీ, వెల్ఫేర్ విభాగాల రికార్డుల సమీక్ష

## రేంజ్ డీఐజీ జాగిలం బన్నీ, వారి హ్యాండ్లర్ కు రివార్డు డీఐజీ గోపినాథ్ జట్టి



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త ):



విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి, కైలాసగిరిలోని ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) ప్రధాన కార్యాలయాన్ని వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు.డీఐజీ ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, అదనపు ఎస్పీ ఎం. దేవ ప్రసాద్, డీఎస్పీ పి.నాగేశ్వరరావు పూల మొక్కలను అందించి ఆహ్వానించారు. అనంతరం, కైలాసగిరి పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన పరేడ్‌లో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మన్మధరావు ఆధ్వర్యంలో జరిగిన సెరిమోనియల్ పరేడ్, స్క్వాడ్రిల్, ఆర్మ్స్ డ్రిల్ కార్యక్రమాలను వీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ వార్షిక తనిఖీల్లో ఆయుధాగారం, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం, డాగ్ స్క్వాడ్, విఐపి సెక్యూరిటీ, వెల్ఫేర్ విభాగాల రికార్డులను సమీక్షించారు. నార్కోటిక్స్ జాగిలం బన్నీ మత్తు పదార్థాలు కనిపెట్టినందుకు గాను రేంజ్ డీఐజీ జాగిలం బన్నీ , వారి హ్యాండ్లర్ కు రివార్డు ప్రకటించారు. ఆయుధాల నిర్వహణ, వాహనాల పనితీరు, శిక్షణా ప్రమాణాలు, భద్రతా ఏర్పాట్లపై సమగ్ర తనిఖీ నిర్వహించిన డీఐజీ గోపినాథ్ జట్టి , భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో పాటు అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు,మన్మధరావు, రమణమూర్తి, సంజీవరావు, ఆర్.ఎస్.ఐ ఆదినారాయణ తదితర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గతేడానికంటే తగ్గిన పోలమాంబ ఆదాయం

మక్కువ ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

రాష్ట్ర గిరిజన దేవతగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి 10 వారాల జాతరకు సంబంధించి గతేడాదితో పోల్చగా సుమారు 12 లక్షల ఒక్క వెయ్యి 542 రూపాయల ఆదాయం తగ్గుదల కనిపించిందని పోలమాంబ ఆలయ ఈవో వి వి సూర్యనారాయణ శుక్రవారం వెల్లడించారు. గత ఏడాది పది వారాల జాతరకు రూ కోటి 19 లక్షల 46వేల 517 రూపాయలు ఆదాయం భక్తుల నుండి వచ్చిందని 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ కోటి ఏడు లక్షల 44 975 రూపాయలు వచ్చిందని తెలిపారు. కొబ్బరి ముక్కలు తలనీలాలు మినహా అన్ని విభాగాల్లో కూడా గ తేడాదికంటే ఆదాయం తక్కువ వచ్చిందన్నారు.

## ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో భాగస్వాములు కావాలి : తహసీల్దార్ సుదర్శనరావు



నెల్లిమర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన చర్యలకు సంబంధించి రాజకీయ పక్షాల ప్రతినిధులు సూచనలు, సలహాలు అందించాలని నెల్లిమర్ల నియోజక వర్గ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్థానిక తహసీల్దార్ బి.సుదర్శనరావు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో నెలవారీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తహసీల్దార్ సుదర్శనరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పక్కాగా ఉండేందుకు, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మార్పులకు తప్పనిసరి అనుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమర్ధ ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. టిడిపికి చెందిన డెంకాడ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసన్నకుమార్, పాల్గొన్నారు

## ఈ నెల 7నుంచి జూట్ మిల్లు పూర్తి స్థాయి నిర్వహణ

### మిల్లు శ్రామిక సంఘం అధ్యక్షుడు గోవిందరావు వెల్లడి



నెల్లిమర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఈ నెల 7వ తేదీ సోమవారం నుంచి నెల్లిమర్ల జూట్ మిల్లు పూర్తి స్తాయిలో నడుస్తుందని మిల్లు శ్రామిక సంఘం అధ్యక్షుడు చిక్కాల వెంకట గోవిందరావు అన్నారు. స్థానిక జూట్ మిల్లు ప్రధానగేటు వద్ద శుక్రవారం జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నార కొరత కారణంగా గత జూన్ నెల నుంచి మిల్లు నిర్వహణ నిలిచిపోయిందని, తిరిగి గత 20 రోజులుగా మెయింటినెన్స్ పనులతో మిల్లు తిరిగి తెరుచుకుందని ఆయన వివరించారు. మిల్లులో కార్మికులు విధులకు హాజరుకావాలని సూచించే సైరన్ శుక్రవారం నుంచి మోగుతుందని అన్నారు. సోమవారం నుంచి మూడు షిఫ్టులూ మిల్లు తిరుగుతుందని ఈ విషయాన్ని కార్మికులు గమనించాలని గోవిందరావు సూచించారు. అలాగే గతంలో పదవీ విరమణ చేసి అందుకున్న చెక్కులు తిరిగి యాజమాన్యానికి రిటర్న్ చేసిన వారికి సంబంధించి గ్రాట్యుటీ చెల్లింపులు వారానికి మూడులక్షల రూపాయిలు చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన వివరించారు. 2023,2024 ఆర్థిక సంవత్సరాల్లో పదవీ విరమణ చేసిన కార్మికులకు జూన్ 15 నుంచి ఆర్థిక చెల్లింపులను చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన వివరించారు. పెరిగిన ఆగస్టు డిఎ 4.11 రూపాయిల చెల్లింపును కూడా ఇకపై అమలుచేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో చిక్కాల వెంకట గోవిందరావుతో పాటు, సంఘం నాయకులు బేతా అప్పారావు, సముద్రపు సత్యనారాయణ, సముద్రపు అప్పారావు, రెడ్డి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల మండల ఎపిఓగా రామారావు



నెల్లిమర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

నెల్లిమర్ల మండల ఉపాధి హామీ పదకం ఎపిఓగా చప్ప రామారావు విధుల్లో చేరారు. రామారావు గజపతినగరం ఎపిఓగా పనిచేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన అరుణకుమారి బొండపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. అలాగే ఎల్.కోట నుంచి ఇక్కడికు బదిలీపై వచ్చిన యుగేష్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్‌గా కూడా విధుల్లో చేరారు. ఇంత వరకు ఇక్కడ పనిచేసిన కార్తీక్ బొండపల్లి మండల ఇసిగా బదిలీపై వెళ్లారు.

## జీవనోపాదుల సర్వే కచ్చితంగా ఉండాలి..

చీపురుపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

జీవనోపాధి కల్పనకు సంబంధించి ఎన్యుమరేటర్లు జరుపుతున్న సర్వే పారదర్శకంగా ఉండాలని వెలుగు అదనపు పథక సంచాలకురాలు కే.సావిత్రి శుక్రవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో2025-2026 వ ఆర్థిక సంవత్సరం కి సంబందించి వార్షిక ఋణ మరియు జీవనోపాధుల ప్రణాళిక పైన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ స్వయం సహాయక సంఘాల సభ్యులకు వారి జీవనోపాధి కార్యక్రమం కోసం ఎంత మొత్తం అప్పు కావాలి, ఎప్పుడు కావాలి, ఏ అవసరం కోసం కావాలి అనే వివరాలు ఎన్యూమరేటర్ల ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి ప్రత్యేక యాప్ ద్వారా ఎలా నమోదు చేసుకోవాలో అనే అంశం పైన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంనకు అదనపు పథక సంచాలకులు కే.సావిత్రి హాజరు అయి వార్షిక ఋణ మరియు జీవనోపాధుల ప్రణాళిక సర్వే కచ్చితత్వంతో ఉండాలని, ఈ శిక్షణ అనంతరం గ్రామసంగం మరియు చిన్న సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి, సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అయిన స్త్రీనిధి ఏజీఎం ఏ.ఉమామహేశ్వరరావు ఏపిఎం ఎన్.అప్పలనాయుడు, సీసీలు, వివోఏలు, ఎన్యూమరేటర్స్ పాల్గొన్నారు.

## తల్లి బిడ్డ ..అదృశ్యం.. ముమ్మరంగా పోలీసుల దర్యాప్తు..

చీపురుపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని శివరాం రోడ్‌లో నివాసం ఉంటున్న ఐదు నెలల పసిబిడ్డతో ఓ తల్లి అదృశ్యం కావడంతో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై ఎల్ దామోదర్ రావు అందజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం పట్టణంలోని ఓఆర్ జనరేషన్ సంస్థ వారు పెంచి పెద్ద చేసిన జోత్స్న అనే అమ్మాయి విజయనగరంలోని శ్రీ లక్ష్మి నర్సింగ్ హెూమ్ లో నర్సింగ్ శిక్షణ తీసుకుంది. అనంతరం ఉప్పల్ రింగ్ రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హెూమ్ లో నర్సుగా పనిచేస్తుంది. అదే సమయంలో రమేష్ అనే వ్యక్తి ఆమెకు పరిచయం కావడంతో వీరి పరిచయం ప్రేమగా మారింది. అనంతరం వివాహం చేసుకున్న వీరు బ్రతుకుతెరువు కోసం చీపురుపల్లి పట్టణానికి చేరుకున్నారు. స్థానికంగా శివరాం రోడ్‌లో ఓ ఇంటిని అద్దెకి తీసుకొని నివసిస్తున్నారు. వివాహ సమయంకి జోష్నాకు మానసికంగా శారీరకంగా ఆరోగ్యం సరిగా లేదంటూ భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. వీరికి వేదశ్రీ అనే ఐదేళ్ల పాప కూడా ఉన్నది. గుంటూరు జిల్లా నూజివీడు మండలానికి చెందిన డి రమేష్ తాపీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈనెల 3న పాపతో పాటు తన భార్య కూడా కనిపించడం లేదంటూ రమేష్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై ఎల్ దామోదర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు 91 211 09 464 లేదా 91 211 09 432 నెంబర్లకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గుండెపోటుతో కల్లుగీత కార్మికుని మృతి




గజపతినగరం ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని ఎం.కొత్తవలస గ్రామంలో ఓ కల్లుగీత కార్మికుడు గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై కె.లక్ష్మణరావు అందించిన వివరాలు ప్రకారం, శుక్రవారం తెల్లవారుజాము 6 గంటల సమయంలో ఎం.కొత్తవలస గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు బోగాది సత్యం(46) రోజువారి దినచర్య లో భాగంగా తమ చెట్లనుండి కల్లు సేకరించే పనిలో పడ్డాడు. రెండు చెట్లు నుంచి కల్లు తీసిన అనంతరం మూడో చెట్టు నుండి కల్లు తీసిన తర్వాత అస్వస్థతకు గురయ్యాడు. ఈ క్రమంలో ప్రాణాలు విడిచాడు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ లక్ష్మణరావు సంఘటనా స్థలికి చేరుకుని సత్యం మృతదేహాన్ని గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. శవ పంచనామాలో గుండె పోటుతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు ఎస్ఐ లక్ష్మణరావు కేసు నమోదు చేశారు.

## రైతులను ప్రోత్సహిస్తూ జీవనోపాధులు పెరగాలి

### ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి సాధించాలి : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్



పార్వతీపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన రంగాలతో ఉజ్వల భవిష్యతు ఉండబోతుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర వద్ద గల డా.వై.యస్.ఆర్.ఉద్యానవన కళాశాలలో ఖరీఫ్ పంటల సాగులో ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన పద్ధతులను అవలంభించి, లాభసాటి పంటల ద్వారా రైతులకు అధిక ఆదాయం సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. తద్వారా రైతులను ప్రోత్సహిస్తూ, వారి జీవనోపాధులు మెరుగుపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి అంతర పంటల దిశగా రైతులను ప్రోత్సహించాలని కోరారు. జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక అధికారులు కె.రాబర్ట్ పాల్, బి.మాధవి, డా.ఎస్.మన్మధరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థల పథక సంచాలకులు సుధారాణి, కె.రామచంద్ర రావు, కేవికె శాస్త్రవేత్త శ్రీనివాసరాజు, ఇతర అధికారులు, మండల, గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలలో తాగునీటి సమస్య తలెత్తరాదు

### ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ



పార్వతీపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాలలో వేసవిలో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఛాంబరులో పీఎం జన్ మన్, గిరి ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి సరఫరాపై ఆయా శాఖల అధికారులతో పీఓ సమీక్ష నిర్వహించారు. పీఎం జన్ మన్ పథకం కింద మంజూరైన గృహాలను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. ముఖ్యంగా చివరి దశలో ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని అన్నారు. ప్రభుత్వం బీసీ,ఎస్సిలకు రూ.50,000లు, ఎస్టీలకు రూ.75,000లు, పీవీటీజీలకు రూ.1,00,000లు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన సంగతిని లబ్ధిదారులకు అవగాహన కల్పించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గృహ నిర్మాణాలు జరిగే ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆ దిశగా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. వేసవి కావడంతో గిరి ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య ఉండరాదని, తాగునీటి పరీక్షలు నిర్వహించాలని, క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరగాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఉప కలెక్టర్, గృహనిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.ధర్మచంద్రారెడ్డి, ఐటీడిఏ ఏపీఓ మురళీధర్, గృహ నిర్మాణ సంస్థ,గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక, ఉప కార్యనిర్వాహక, సహాయ ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ఉండాల్సింది ఎక్కడ?

### అంగన్వాడీలోనా? ప్రైవేట్ పాఠశాలల్లోనా? -ప్రైవేట్ పాఠశాలలు అనుమతి పొందినది 1 నుండి 5 తరగతులు వరకు -అనుమతుల్లేకుండా అంగన్వాడి విద్యార్థులను చేర్పించుకుంటున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు -ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ యంత్రాంగం -అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు

మెరకముడిదాం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త




వారంతా అమ్మ ఒడిలోనూ లేదా అంగన్ బడిలోనూ ఉండాల్సిన అభము శుభమూ తెలియని పసిపిల్లలు. వ్యాపార దృక్పథంతో రంకెలు వేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజ మాన్యాలు మూడు సంవత్సరాలు కూడా నిండని పసి పిల్లలను ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేటు వాహనాల్లో ఎక్కిస్తూ, కుక్కిస్తూ పసిపిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దీనిపై ఇటు పోలీస్ యంత్రాంగం కానీ అటు రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు గానీ కన్నెత్తి చూడకపోవడం విడ్డూరం. ఈ రకంగా మెరకముడిదాం మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు వ్యాపార దృక్పథంతో పసిపిల్లల జీవితాలతో చెలగాట మాడుతున్నారు. అభమూ, శుభమూ తెలియని చిన్నారులు తల్లిదండ్రుల అనుమతితోనే పాఠశాలలకు పంపిస్తున్నారు. చట్టాలు ఏమి చెబుతున్నాయో తెలీదు గానీ ఈ పసిపిల్లల విషయంలో అధికార యంత్రాంగము ఉదాసీనత వ్యవహరించడంపై ప్రశ్నార్థకంగా మారింది. బాల కార్మికుల విషయంలో ఉన్న చట్టాలు ఈ పసి హృదయాలకు వర్తించదా? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై స్పందించాల్సిన విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు మిన్నకుండి పోవడంపై అంతా ముక్కుని వేలేసుకుంటున్నారు. ఈ రకమైనటువంటి పరిస్థితుల్లో ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు తల్లికి వందనం వర్తింపజేయడం ఎంతవరకు సమంజసమని? ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తల్లికి వందనం అన్ని పాఠశాలలకు వర్తింపజేయడం హర్షించదగ్గ పరిణామమే అయినప్పటికీ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఇటు అంగన్వాడీ సెంటర్లను, ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడం ఎంతవరకు సబబు అని మండల ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## భూపాలరాజపురం గ్రామంలో రామాలయ ప్రతిష్ట

దత్తిరాజేరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మండల పరిధిలోగల భూపాల రాజపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రతిష్ట పూజా కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా చేపట్టారు. భక్తులు విగ్రహాల ప్రతిష్ట వద్దకు పసుపు నీళ్లు పట్టుకోని విగ్రహాల వద్ద పూజలు చేసారు. శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ శ్రీ లక్ష్మీ గణపతి శిలా విగ్రహ, పసిడి కలస ప్రతిష్టలు నిర్వహిస్తారు కావున భక్తులందరూ పూజా కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా గ్రామ పెద్దలు తెలిపారు ఈ కార్యక్రమాలు శ్రీమాన్ రేజేటి శ్రీరామాచార్యులు వారి సంపూర్ణ పర్యవేక్షణలో వీరి కుమారులు సీతారామాచార్యులు వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరపబడతాయన్నారు. భక్తులకు అన్న అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కళా

గుర్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అభివృద్ధి దేంగా కోటను ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో పనిచేస్తుందని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. దమరసింగి గ్రామం నుండి సతివాడ వరకు కోటిఎనభై లక్షల వ్యయ్యంతో నూతనంగా నిర్మించనున్న తారు రోడ్డుకు శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు అని అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతోందని అన్నారు. గత వైసీపీ హయంలో నిర్లక్ష్య ధోరణతో ఈ రాష్ట్రంలో గుంతల రోడ్లతో ప్రజలు నరకాన్ని చూశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా రూ.861 కోట్ల నిధులతో గుంతలరోడ్ల మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టారని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణాల్లో అంతర్గత బీటీ,సీసీ రోడ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం ఇచ్చి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు మండల దేశం పార్టీ అధ్యక్షులు చనమల మహేష్, జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్ రాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శివప్రసాద్ నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి మండల అప్పలనాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోనూ రాణించాలి

### తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వ విద్యాలయ ఉప కులపతి జెవి రమణ



గరివిడి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోనూ రాణించాలని తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జెవి రమణ అన్నారు. ఆటల్లోనూ రాణిస్తేనే ఆరోగ్యం అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే విద్య,ఇతర అంశాల్లో ను సాదించేందుకు అవకాశం ఉంటుందన్నారు. స్థానిక పశువైద్య కళాశాలలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఉపన్యశి స్థూ విద్యార్థులు విలువలు తో కూడిన విద్య నభ్యసించాలని కోరారు. దేశానికి సేవలందించే పశు వైద్యులు గా నిలవాలని సూచించారు. తమ భవిష్యత్‌ని ఉత్తమంగా మలచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న తమ తల్లిదండ్రులు ఆశలను నెరవేర్చేందుకు అంకితభావంతో చదవాలన్నారు. తమ జీవితాలను మలచు కొనేందుకు విద్యార్థి దశే కీలంగా నిలుస్తుందన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను అధ్యక్షత జరిగిన వార్షికోత్సవ వేడుకల్లో తిరుపతి ఎస్‌వివియు పశు వైద్య బోధకులు,డీన్ కె.వీరబ్రహ్మయ్య, సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ శశి భూషణ రావు, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ వై వి రమణ, డెప్యూటీ డైరెక్టర్ పి.మోహిని కుమారి, విద్యార్థి కార్యక్రమాల నిర్వహణాధికారి డాక్టర్ సుధారాణి,గోదావరి దేవి సెకండరీ పాఠశాల ప్రిన్సిపాల్ బలిజేపల్లి రవి విద్యా పరమైన అంశాలపై ఉపన్య శించారు. కాగా తొలుత వైస్ ఛాన్సలర్ జెవి రమణ నూతనంగా నిర్మించిన క్రీడా మైదానాన్ని ప్రారంభించారు.అలాగే జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. విద్యార్థులు తమ తమ హావభావాలతో ప్రదర్శించే నృత్య రూపకాలు, స్కిట్ ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు అలాపించే గీతాలు శ్రోతల్ని తన్మయత్వ పరిచాయి. అలాగే క్రీడల్లో పతకాలు సాధించిన విద్యార్థులకు ఉప కులపతి చేతులు మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు.

**విజయనగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కర్రోతు నరసింగరావు (విజయనగరం -ప్రభాతవార్త ప్రతినిధి)**



విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## నగరంలో విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ ప్రారంభం

### ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఇ.పి.డి.సి.ఎల్. -విద్యుత్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకే ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు -తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ సి.ఎం.డి. పృథ్వీతేజ్

విజయనగరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి



విద్యుత్ వాహనాలను ప్రోత్సహించాలనే రాష్ట్ర ప్రభుత్వ క్లీన్ ఎనర్జీ విధానంలో భాగంగా తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్లను ప్రైవేటు భాగస్వామ్యంతో పిపిపి విధానంలో ఏర్పాటు చేస్తున్నట్టు సంస్థ సి.ఎం.డి. ఇమ్మడి పృథ్వీతేజ్ చెప్పారు. తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో పది విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్‌లను పైలట్ విధానంలో తమ విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్నామని దీనిలో మొదటి ఛార్జింగ్ స్టేషన్ విజయనగరంలో ప్రారంభించినట్లు వెల్లడించారు. తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ, వి.ఎన్.గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ సంస్థతో కలసి నగరంలోని పాత జిల్లా కోర్టు కాంప్లెక్స్ ఎదురుగా విశాఖ రోడ్డులో ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల ఛార్జింగ్ స్టేషన్‌ను సి.ఎం.డి. శుక్రవారం ప్రారంభించారు. ఈ వేసవిలో ఇప్పటివరకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, రానున్న రోజుల్లోనూ ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడతామన్నారు. తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ ఫైనాన్స్ డైరక్టర్ డి.చంద్రం, సి.జి.ఎం. జంగా శ్రీనివాసరావు, ఇ.పి.డి.సి.ఎల్. ఎస్.ఇ. మువ్వల లక్ష్మణరావు, ట్రాన్స్ కో ఎస్.ఇ.బాలాజీ, ఆపరేషన్స్ ఇ.ఇ. పి.త్రినాథరావు, డి.ఇ.కిరణ్, టెక్నికల్ ఇ.ఇ.పి.మురళి రూరల్ డి.ఇ.సురేష్‌బాబు, కనస్ట్రక్షన్ డి.ఇ.హరి, ఎం.ఆర్.టి. డిఇ కె.వి.సత్యనారాయణ, ఇపిడిసిఎల్ సిబ్బంది, వి.ఎన్.గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన : డా.జగన్మోహన్

విజయనగరం, ఏప్రిల్4, ప్రభాతవార్త ప్రతినిధి

వేసవి దృష్ట్యా ఆరోగ్యం పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన చిన మార్కొ%శీ%డపుట్టి గ్రామంలో ఉపాధిహామీ వేతనదారులకు వడదెబ్బ, డీహైడ్రేషన్‌లకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించి అవగాహన కల్పించారు. వేసవి రీత్యా ఉష్ణోగ్రతల కారణంగా శరీరం నీరు, లవణాలు కోల్పోతుందని వాటిని ఎప్పటికపుడు భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఉందని లేకపోతే డీహైడ్రేషన్ తద్వారా వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.నీరు, నిమ్మ రసం, మజ్జిగ,ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, ఇంకా ఇంటి వద్ద అందుబాటులో ఉన్న అవసరమైన ద్రావణాలు త్రాగుతూ ఉండాలన్నారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు నీరు మొదలగు ద్రావణాలు వెంట తీసుకువెళ్లాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ ఎం.శిరీష,పిహెచ్ఎన్ విజయకుమారి,డెమో సన్యాసిరావు,ఎపిడెమిక్ ఈవో సత్తిబాబు, ఎన్ఆర్ఈజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ బి.సావిత్రి,వైద్య సిబ్బంది అనూష,పార్వతి,రమేష్, ఆశ కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 10న పండ్ల తోటల బహిరంగ వేలం : ఐటిడిఎ పి.ఓ అశుతోష్ శ్రీవాస్తవ

పార్వతీపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

2025-26 సం.రంకు గాను గుమ్మలక్ష్మీపురం మండలం సవర కోటపాడులో హెచ్.ఎన్.సి.టి.సి.ఫారంలో గల జీడిమామిడి, కొబ్బరి, సపోట, మామిడి పండ్ల తోటలు, కురుపాం మండలం రస్తా కుంటుబాయిలో జీడిమామిడి తోటకు సంబంధించి ఫలసాయం బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి గిరిజన రైతుల నుండి టెండరు దరఖాస్తులను కోరుతున్నట్లు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. దరఖాస్తును పథక నిర్వహణాధికారి, ఐటిడిఎ, పార్వతీపురం లేదా హెచ్.యన్.సి.టి.సి నర్సరీ, సవరకోటపాడు వద్ద రూ:200లు చెల్లించి పొందవచ్చని అన్నారు. ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు గిరిజన రైతుల నుంచి దరఖాస్తులను కార్యాలయపు పనిచేయు వేళలో స్వీకరించబడునని వివరించారు. వేలం 10వ తేదీ ఉదయం 10.30 గం.లకు గిరిమిత్ర సమావేశ మందిరం, ఐ.టి.డి.ఎ. ప్రాంగణం, పార్వతీపురం లో జరుగునని తెలిపారు. ఆసక్తి గల గిరిజన రైతులు ఈ వేలం పాటలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## నాణ్యమైన జీడిపిక్కలు కొనుగోలు చేయాలి : ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ

పార్వతీపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

వీడీవీకేలు ప్రారంభించబోతున్న జీడిపరిశ్రమ కొరకు నాణ్యమైన జీడిపిక్కలను కొనుగోలు చేయాలని పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీ వాస్తవ తెలిపారు. జీడి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుపై వివిధ శాఖాధిపతులు, సిబ్బందితో సమన్వయ సమా వేశాన్ని శుక్రవారం గిరిమిత్ర హాల్‌లో పీఓ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జీడి పరిశ్రమల స్థాపనకు జీడిపిక్కలు కొనుగోలు, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఆకర్షణీయమైన ప్యాకింగ్, బ్రాండింగ్ ప్రధానమని అన్నారు. రైతుల నుంచి నాణ్యమైన జీడిపిక్కలను కొనుగోలు చేయాలని, జీడి పిక్కల కొనుగోలు నిమిత్తం గ్రామస్థాయిలో ప్రొక్యూర్ మెంట్ కమిటీకి ఇవ్వాలని ఆదేశించారు. జిల్లా ఉద్యానవన అధికారి బి.మాధవి, పీడీ డిఆర్డిఏ సుధారాణి, వెలుగు ఏపీడి వై.సత్యం నాయుడు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, ఐటీడిఏ ఏపీడి మురళీధర్, పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లు భేష్

### అత్యుత్తమ 15 కేంటీన్లలో మూడింటికి చోటు -రాష్ట్రస్థాయిలో జిల్లాకు చక్కని గుర్తింపు -నిర్వహణపట్ల 98 శాతం మంది సంతృప్తి




విజయనగరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త ప్రతినిధి

అనునిత్యం పేదవారి ఆకలిని తీరుస్తున్న అన్న కేంటీన్లుకు చక్కని గుర్తింపు లభించింది. జిల్లాకు చెందిన మూడు అన్న క్యాంటీన్లకు రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకులు దక్కాయి. ఈ మూడు క్యాంటీన్ల నిర్వహణ పట్లా ప్రజలనుంచి 98 శాతానికి పైగా సంతృప్తి వ్యక్తం కావడం విశేషం. రుచికరమైన, నాణ్యమైన ఆహార పదార్థాలను నామమాత్రపు ధరకే అందిస్తూ, ప్రజల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లకు జిల్లా ప్రజలు జైకొట్టారు. ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన క్యూఆర్ కోడ్ ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాకు చెందిన మూడు అన్న క్యాంటీన్లు మెరుగైన ర్యాంకులను సాధించాయి. బొబ్బిలి ఆర్అండ్‌బి ఆఫీసు సమీపంలోని అన్న క్యాంటీన్‌కు రాష్ట్రస్థాయిలో ఐదో స్థానం, విజయనగరం ప్రకాశం పార్కులోని క్యాంటీన్‌కు ఏడో స్థానం, ఘోషా ఆసుపత్రిలోని అన్న క్యాంటిన్‌కు పదో స్థానం దక్కాయి.

**మరింత మెరుగ్గా నిర్వహణ : జిల్లా కలెక్టర్ అంబేద్కర్**

జిల్లాలోని మూడు అన్న క్యాంటీన్లకు రాష్ట్రస్థాయిలో మెరుగైన ర్యాంకులు లభించడం పట్ల అధికారులను జిల్లా కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్ అభినందించారు. వీటి నిర్వహణను మరింతగా మెరుగుపరిచి, ప్రజలకు రుచికరంగా, నాణ్యమైన భోజనాన్ని, అల్పాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని అన్న క్యాంటీన్లూ నిర్వహణలో ఒకదానితో ఒకటి పోటీపడి, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులను సాధించాలని కలెక్టర్ కోరారు.

## గజపతినగరం ఏఎంసీ చైర్మన్‌గా గోపాలరాజు



గజపతినగరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్గా గజపతి నగరంనకు చెందిన పీ.వి.వి గోపాలరాజు నియమితులయ్యారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ఏఎంసీ చైర్మన్ల జాబితాను విడుదల చేయగా, అందులో గోపాలరాజు ప్రకటించడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఏఎంసి చైర్మన్‌గా గోపాల రాజు పేరును ప్రతిపాదిస్తూ గతంలోనే ప్రభుత్వానికి పంపడం జరిగింది. అందరూ ఊహించినట్లుగానే ప్రభుత్వము గోపాలరాజు పేరును ప్రకటించింది.

**మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తా : గోపాలరాజు**

తనకు ఈ పదవి దక్కడం పట్ల పీవీవి గోపాలరాజు ఆనందం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు కొండపల్లి కొండలరావు అప్పగించిన ఈ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయనని ఈ సందర్భంగా అన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ చేస్తున్న ఎల్‌కోట పోలీసులు

లక్కవరపుకోట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలము లోని ఎస్ కోట విశాఖ ప్రధాన రహదారి పై ఎల్ కోట పోలీసులు ఎస్ ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యములో వాహనాలను ముమ్మరంగా తనిఖీచేస్తున్నారు ముక్యంగా గంజాయి రవాణా అరికట్టడం పై ద్రుష్టి పెట్టి ఈ తనికీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు కార్స్ కమర్షియల్ వెహికల్ అలాగే ద్విచక్ర వాహనాలని ఎస్ ఐ అపి తణికి చేస్తున్నారు ఈ సందర్బంగా అయన వాహనదారుని లైసెన్స్ ఇన్సూరెన్స్ సి బుక్ ఇతర పేపర్స్ లేకుండా ప్రయాణం చేయవద్దని ఆలా ప్రయాణం చేస్తే అపరాధ రుసుము చెల్లించవలసి ఉంటుందని వాహన దారులకి సూచించారు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయవద్దని లైసెన్స్ లేని వారికి మైనర్స్ కి వాహనాలు నడిపేందుకు ఇవ్వవద్దన్నారు మాదక ద్రవ్యాల అక్రమ రావానాకి పాల్పయితే శిక్షలు తప్పవని స్మగ్లర్లను హెచ్చరించారు ఈ తనికీలలో ఏ ఎస్ ఐ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ప్రారంభం



కంచిలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

కంచిలి మండల కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉద్యోగస్తులు అవసర నిమ్తిం స్వచ్ఛభారత్ నిధులు మరియు సాధారణ సంఘ ఎంపీపీ నిధులు 5లక్షల వ్యయంతో కమ్యూనిటీ ఖశానిటరీ కాంప్లెక్స్ ౧ నిర్మాణం పూర్తి చేసుకుని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి వి.తిరుమలరావు, విద్యాశాఖ అధికారులు ఎంఈఓ 1 ఎస్.శివరాంప్రసాద్, ఎంఈఓ2 కె.చిట్టిబాబు, ఎంపీపీ ఎఓ రమణమూర్తి, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మాజీ ఎఎంబి చైర్మన్ లడ్డుకేశవ పాత్రో, కార్యనిర్వాహకులు మడ్డు అభియాదవ్, శీర రమేష్, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

# గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ నూతన క్షేత్ర సహాయకులుగా వంజరాపు

కొత్తూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర వంశధార నిర్వాసిత ఆర్అండ్ఆర్ కాలనీ నూతన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ ఆర్ఈజీఎస్) క్షేత్రసహాయకులుగా వంజరాపు గోవిందరావును నియమించినట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు శుక్రవారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం పార్టీ క్యాంపు కార్యాలయంలో గూనభద్ర ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన పలువురు తెదేపా నేతల సమక్షంలో వంజరాపు గోవిందరావుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్ట నియమ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని సూచించారు. ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. పనులు జరుగుతున్న కాలంలో వేతనదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పని చేయాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలు యర్లంకి తిరుపతిరావు, గవర ఉమామహేశ్వరరావు, దొక్కా ఆనందరావు, యర్లంకి మన్మథరావు, గేదెల సురేష్, పెదకోట శ్రీను, పొడిని కృష్ణమూర్తి, పలువురు తెదేపా నేతులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# పాలవలస రాజశేఖరం సేవలు మరువలేనివి

## మండల సమావేశంలో సంతాప తీర్మానం -కంట తడిపెట్టుకున్న ఎంపీపీ ధమలపాటి



వీరఘట్టం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

తనకు రాజకీయ గురువు, నన్ను ఈ స్థానంలో కూర్చోబెట్టిన మహనీయుడు, ముఖ్యంగా వీరఘట్టం మండల అభివృద్ధి ప్రధాత పాలవల రాజశేఖరమేనని, ఆయన చేసిన సేవలు మరువ లేనివని ఎంపీపీ ధమలపాటి వెంకటరమణనాయుడు కొనియాడారు. ఎంపీపీ మాట్లాడుతున్నప్పుడు భావోద్వేగానికి గురై, సభలో కన్నీటి పర్యంతమయ్యారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడంచెల పంచాయతీ వ్యవస్థలో ప్రతి అంచెలోనూ ప్రజా ప్రతినిధిగా పని చేస్తూ గ్రామ సర్పంచ్ నుంచి జిల్లా ప్రజా ప్రతినిధిగా పని చేస్తూ గ్రామ సర్పంచ్ నుంచి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులుగా, రాజ్యసభ సభ్యునిగా, శాసనసభ సభ్యునిగా, డిసిసిబి చైర్మన్‌గా ఈ ప్రాంతానికి ప్రధానంగా వీరఘట్టం మండలానికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. జనవరి 13న పరమపదించిన పాలవలస రాజశేఖరంకు శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్యఅతిథిగా ఆయన తనయుడు శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ హాజరయ్యారు. వీరితో పాటు జెడ్పీటీసీ జంపు కన్నతల్లి, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, కర్రి లీలాప్రసాద్, కర్రి గోవిందరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు శ్రద్ధాంజలి ఘటించారు.

# కొత్త ప్రచారం ప్రారంభం

ఎచ్చెర్ల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

భారతదేశం అత్యంత ఇష్టపడే ఐస్‌క్రీమ్ బ్రాండ్లలో ఒకటైన లాట్టీ వెల్‌ఫుడ్ కంపెనీ లిమిటెడ్‌లో భాగమైన హ్యావ్‌మోర్ ఐస్‌క్రీమ్ ప్రజలు మరింత కోరుకునేలా చేసే అద్భుతమైన రుచి, క్రీమీ ఆనందాన్ని అందిస్తూ సో టేస్టీ, యు వన్నా మోర్ అంటూ సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. సరదాగా ఉండే ఈ ప్రచారం బ్రాండ్ సొంతమైన ఆనందాన్ని నొక్కి చెప్పడమే కాదు తన పేరు హ్యావ్ మోర్ అని తెలివిగా ప్రతిధ్వనింపజేస్తుందని హ్యావ్ మోర్ ఐస్‌క్రీం మేనేజింగ్ డైరెక్టర్ కోమల్ ఆనంద్ చెప్పారు. క్రికెట్ ఐకాన్ హార్థిక్ పాండ్యకు తోడుగా బాలీవుడ్ సెన్సేషన్ తమన్నా భాటియాను తన సరికొత్త బ్రాండ్ అంబాసిడర్‌గా స్వాగతిస్తూ హ్యావ్‌మోర్ తన తళుకుల ప్రచారాన్ని మరో స్థాయికి తీసుకెళ్తోందన్నారు.

# శ్రీచైతన్య అకాడమీ 'ఆత్రేయ' ప్రారంభం

టెక్కలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఇండియాలో ఫలితాల ఆధారిత అభ్యాసాన్ని పెద్దఎత్తున అందిస్తున్న ఏకైక హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ఇన్ఫినిటీ లెర్న్, శ్రీచతైన్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక నీట్ కోరుస 'ఆత్రేయ'ను ప్రారంభించాయి. ఇది డిజిటల్ టూల్స్‌తో పాటు రియల్ టైమ్ పనితీరు ట్రాకింగ్‌ను సమగ్రంగా అందిస్తుంది. నీట్ అభ్యర్థులకు ఎక్కువగా సవాలుగా నిలిచేది ఫిజిక్స్. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతోంది. ఈ కోర్సులోని ప్రత్యేకత ఏమిటంటే, పీ2 సీబీజెడ్ ద్వారా ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేస్తోంది. విద్యార్థులలో కాన్సెప్ట్ బలాన్ని పెంచి నీట్‌లో టాప్ ర్యాంకుల కోసం అవసరమైన శక్తిని అందిస్తుంది.

# గంజాయితో ముగ్గురు అరెస్ట్

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో రెండు కిలోల గంజాయి కలిగి ఉన్న ముగ్గురుని అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ సీఐ వీవీ అప్పారావు చెప్పారు. ఒడిశా మోహన బ్లాక్‌నకు చెందిన లక్ష్మీకాంత్ బిలార్‌సింగ్, మోహన్‌దాస్ ప్రధాన్, మహారాష్ట్రకు చెందిన షాజీ రాంజాదవ్‌లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. లక్ష్మీకాంత్ అతని బావ మోహన్‌దాస్‌లు గంజాయి కొని మహారాష్ట్ర ఔరంగబాద్ ప్రాంతంలో విక్రయించేవారని 7 నెలల క్రితమే సికింద్రాబాద్‌లో గంజాయి వ్యాపారం చేసే రాంజాదవ్‌తో పరిచయం ఏర్పడి కిలో 7500రూపాయలకు గంజాయి అమ్మకానికి బేరం కుదుర్చుకుని తరలిస్తుండగా ఇన్‌చార్జ్ టౌన్ ఎస్సై రవివర్మ అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీఐ ఎం.చిన్నంనాయుడు, ఇన్‌చార్జ్ ఎస్సై రవివర్మ అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సీఐ ఎం.చిన్నంనాయుడు పాల్గొన్నారు.

# మద్యం ధరలు ఎంఆర్‌పి కంటే ఎక్కువకు విక్రయిస్తే ఫిర్యాదు చేయండి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మద్యం షాపుల్లో ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తే 14405 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్ చెప్పారు. సన్యాసిపుట్టుగ, డొంకూరు గ్రామాల్లో నవోదయం2 ద్వారా నాటుసారావలన జరిగే అనర్ధాలను వివరించారు. దత్తత సిబ్బంది సింహాచలం, చంద్రశేఖర్, ఫారెస్ట్ బీట్ అధికారులతో సమావేశం నిర్వహించారు.


# 7న మోడల్ స్కూల్ నమూనా పరీక్ష

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో ఈ నెల 7 సోమవారం 6వ తరగతి ప్రవేశానికి ధరఖాస్తు చేసుకున్న వారికి నమూనా పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.వైకుంఠరావు చెప్పారు. ఈ నెల 20నర జరగబోయే ప్రధాన పరీక్షకు ఎలా సిద్ధమవ్వాలో అవగాహన కల్పిస్తామని, తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తామని, సూచనలు, సలహాలు చేస్తామని చెప్పారు.

# తల్లికి వందనం... అర్హులు వీరే?

జలుమూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన విద్యకు సంబంధించిన పథకాల్లో తల్లికి వందనం ఒకటి. ఈ పథకానికి సంబంధించిన కీలక అప్‌డేట్ అందుతుంది. 81లక్షల మంది విద్యార్థులకు గానూ 69.16 లక్షల మందిని మాత్రమే ఈ పథకానికి అర్హులుగా విద్యాశాఖ తేల్చినట్లు సమాచారం. తెల్లరేషన్‌కార్డు లేని వారిని, నెలకు 300 యూనిట్లు విద్యుత్ వినియోగించే వారిని, కారు కలిగి ఉన్నవారిని, అర్బన్ ప్రాంతంలో 1000 చదరపు అడుగులు కలిగి ఉన్నవారిని ఈ పథకానికి అనర్హులుగా తేల్చినట్లు సమాచారం.



# వీరఘట్టం ఇన్‌చార్జ్ ఆర్ఐగా మారుతీరావు

వీరఘట్టం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

వీరఘట్టం మండల ఇన్‌చార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ)గా శాసపు మారుతీరావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన పాలకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఆర్ఐగా పని చేస్తున్న లక్ష్మణనాయుడు సెలవుపై వెళ్లారు.

# తలవరంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తా

## ప్రారంభోత్సవంలో సర్పంచ్ మధుసూదనరావు

వీరఘట్టం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



తలవరం గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తానని ఇందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని సర్పంచ్ శిష్టు మధుసూదనరావు అన్నారు. శుక్రవారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కుళాయిలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ కాలనీకి చాలా కాలం నుంచి త్రాగునీటి సమస్య వలన ప్రజలు ఇబ్బందులు పడుతూ వస్తున్నారని ఆయన చెబుతూ దీన్ని గుర్తెరిగి వేసవి కాలం దృష్ట్యా ఈ ఏర్పాట్లును చేసినట్లు ఆయన తెలిపారు. వేసవికాలంలో త్రాగునీటి సమస్య పెరగకుండా ఉండేందుకు పంచాయతీ నిధులతో కొళాయి కనెక్షన్స్ ఏర్పాటు చేశామన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ కొళాయి కనెక్షన్‌ల ద్వారా సుమారు 100కు పైగా ఇళ్లకు త్రాగునీరు సౌకర్యం ఏర్పడుతుందని ఆయన అన్నారు. తమ బాధలను అర్థం చేసుకని త్రాగునీరు సమస్య తీర్చినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం అధ్యక్షులు చందక వెంకటరావు, ఎంపీటీసీ చందక గౌరీశ్వరమ్మ, మాజీ ఎంపీటీసీ చందక సత్తిబాబు, తమరాపు లక్ష్మణరావు, జనసేన వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు వందాన సాయికిరణ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

## పోస్టల్ సూపరింటెండెంట్ హరిబాబు -పోస్టల్ పరీక్షలో కీర్తి కిరీటం కావ్యశ్రీ




ఆముదాలవలస, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని శ్రీకాకుళం పోస్టల్ సూపరిటెండెంట్ వండాన హరిబాబు అన్నారు. ఇటీవల పోస్టల్ శాఖలో రాష్ట్రస్థాయిలో మొదటి విభాగంలో గెలిచిన కావ్యశ్రీకు శుక్రవారం శ్రీవాణి విద్యానికేతన్ స్కూల్‌లో బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తపాలా శాఖ జాతీయస్థాయిలో నిర్వహించిన లేఖ రచన పోటీల్లో ఆమదాలవలస శ్రీవాణి విద్యానికేతన్‌లో 8వ తరగతి చదవుతున్న విద్యార్థి ఈ.కావ్యశ్రీకి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి లభించిందన్నారు. ఇటీవల పోస్టల్ డిపార్ట్‌మెంట్ మూడు విభాగాల్లో టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. పోస్ట్‌కార్డు, ఇన్‌ల్యాండ్, ఎన్వలప్ విభాగంలో నిలిచారన్నారు. శ్రీవాణి విద్యానికేతన్ విద్యార్థి ఇ.కావ్యశ్రీ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ఆముదాలవలస, శ్రీకాకుళం జిల్లా కీర్తి పతాకాన్ని రాష్ట్రస్థాయిలో ఎగురవేసి కీర్తి కిరీటం అయ్యారని తెలిపారు. ఆమె సాధించిన విజయాన్ని స్థానిక పాఠశాలలో బహుమతి తల్లిదండ్రుల సమక్షంలో అందించడంతో ఆనందానికి అవధులు లేవు. అనంతరం శ్రీకాకుళం హెడ్ పోస్టాఫీసు సూపరింటెండెంట్ వండాన హరిబాబు 25వేల రూపాయల చెక్కును పాఠశాల ప్రాంగణంలో జాతీయస్థాయిలో జరిగిన ఈ పోటీలో సుమారు 8వేల మంది పాల్గొనగా ప్రథమ బహుమతిని శ్రీవాణి విద్యానికేతన్ విద్యార్థిని కైవసం చేసుకోవడం తపాలా శాఖకు జిల్లాకు దక్కిన గౌరవమని సూపరింటెండెంట్ అభినందించారు. విద్యార్థినికి తర్ఫీదు ఇచ్చిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు కె.వి.రాజారావును పాఠశాల డైరెక్టర్ బి.వెంకటేశ్వర్లు బి.నారాయణమూర్తి, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ఎస్.వి.రమణ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, ప్రణవి, తరుణ్, హరిబాబు, అప్పలనాయుడు, పోస్టల్ శాఖలో స్టెనో పూజారి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి పార్టీ పటిష్టతకు చర్యలు : తిలక్

## -వైఎస్సార్‌సీపీ నూతన కార్యవర్గానికి దిశానిర్దేశం

నందిగాం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



గ్రామస్థాయి నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ కోరారు. శుక్రవారం టెక్కలి పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన టెక్కలి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొని పార్టీ పటిష్టతకు తీసుకోవల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో కార్యకర్తలంతా కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న ఆరాచక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు గ్రామాల్లో గొడవలు సృష్టించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని, దీనిపై పోరాటానికి సిద్ధం కావాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక పాలన అంతమొందించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన టెక్కలి మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిలక్‌ను అభినందించగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని తిలక్ కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హనుమంతు వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి సత్తారు సత్యం, టెక్కలి టౌన్ ప్రెసిడెంట్ తమన్న గారి కిరణ్, టెక్కలి నియోజకవర్గ అనుబంధ విభాగం అధ్యక్షులు ఆట్ల రాహులత్ పాటు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్టీ బోగస్ కుల ధ్రువపత్రాలపై విచారణ



సీతంపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

బోగస్ కుల ధ్రువపత్రాలకు సంబంధించిన డిఎల్‌సి విచారణను శుక్రవారం ఐటిడిఎ పీవో సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా బోగస్ కుల దృవీకరణపత్రాలు పొందినట్లు విచారణ ఎదుర్కొంటున్న వారిని పీవో విచారించారు. ఈ సందర్భంగా వారి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించారు. అదే విధంగా మరిన్ని ఆధారాలు సేకరించి పూర్తి వివరాలు సమర్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, సూపరింటెండెంట్ దేశ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయసేవలు పత్రికలు ద్వారా ప్రజలకు తెలియజేయాలి

## జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



పత్రికలు మీడియాలలో విస్తృత ప్రచారం చేయడం ద్వారా జాతీయ లోక్ అదాలత్, ఉచిత న్యాయసహాయం, న్యాయవిజ్ఞాన సదస్సులు, వివిధ చట్టాల యొక్క సారాంశంలు ప్రజలందరిలోకి తీసుకుని వెళితే గ్రామ ప్రజలు, మారుమూల ప్రాంత ప్రజలు కూడా మండల న్యాయసేవా సంఘం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకుని వారి జీవితాలను సుఖమయం చేసుకుంటారని జూనియర్ సివిల్ జడ్జి మరియు అధ్యక్షులు, మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. శుక్రవారం స్థానిక విలేకర్లతో ఆమె ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాబోయే మే నెల 10వ తేదీన ఈ సంవత్సరంలో రెండవ జాతీయ లోక్ అదాలత్‌ను జరపబోతున్నామని, కనుక కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులు అదేవిధంగా భార్యాభర్తల కేసులు అన్నీ కూడా ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ అవుతాయని అదే విధంగా బ్యాంకులలో పెండింగ్‌లో ఉన్న లోన్ రికవరీ కేసులు అనగా ముందస్తు వ్యాజ్యముల రూపంలో కూడా కేసులను రాజీ చేయడం జరుగుతుందని, న్యాయవాదులు, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది, కక్షిదారులు మే 10వ తేదీన జరగబోయే జాతీయ లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# రాజాం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పొగిరి కృష్ణవేణి

రాజాం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పదవులు కేటాయింపులో భాగంగా 38 మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులను రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. ఇందులో భాగంగా రాజాం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పొగిరి కృష్ణవేణి ఎంపిక కావడంతో రాజాం జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

శ్రీకాకుళం వార్త



# శ్రీవిజ్ఞాన్ స్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం



కంచిలి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కంచిలిలో గల శ్రీవిజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో 23వ వార్షికోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం సాయంత్రం స్కూల్‌లో చిన్నారులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రుల వేషధారణలు, నవదుర్గలు, చిన్నారులు వేసిన నృత్యాలు అందరినీ ఎంతో ఆకట్టుకున్నాయి. మొత్తం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, కొల్లి ఈశ్వరరావు, మురళీమోహన్ పట్నాయక్, సర్పంచ్ లండ లక్ష్మి, కరస్పాండెంట్ సిహెచ్ ఆదినారాయణ, ఉమా అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్ లబ్ధిదారుల ధృవపత్రాల పరిశీలన

సోంపేట, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



సోంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సి.హెచ్.ఈశ్వరమ్మ సమక్షంలో బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారుల ధృవపత్రాలు పరిశీలన మరియు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్.ఈశ్వరమ్మ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# 8న విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం

ఆముదాలవలస, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 8న విద్యుత్ వినియోగదారుల పరిష్కార న్యాయస్థానం (క్యాంప్ కోర్ట్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆముదాలవలస పట్టణ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న తొగరాం సెక్షన్ కార్యాలయం వద్ద మంగళశారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫారం చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. వినియోగదారులకు విద్యుత్‌పై ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తెలియజేసి పరిష్కారం పొందగలరని సూచించారు. క్యాంపు కోర్టు కార్యక్రమం అనంతరం ఆముదాలవలస మండలం తొగరాం గ్రామంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు క్యాంపుపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

# లెక్కలు చెప్పకపోతే తరిమి తరిమి కొడతాం

## -పోలీసుల ఎదుటే రెచ్చిపోయిన టీడీపీ పార్టీ అధ్యక్షుడు భీమారావు




సంతబొమ్మాళి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

గ్రామానికి, కమిటీకి సంబంధించిన డబ్బుల ఈ వివరాల లెక్కలు చెప్పకపోతే గ్రామంలో తరిమి తరిమి కొడతామని దీనిపై మీరు మాత్రం కేసు పెట్టకండి అని మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీడి భీమారావు పోలీస్ స్టేషన్‌లో హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే మండలం మూలపేట గ్రామానికి చేపల కట్టు వేలంపాట ద్వారా, ఇతర మార్గాల ద్వారా ప్రతి ఏడాది లక్షల్లో ఆ గ్రామానికి ఆదాయం వస్తుంది. 15 ఏళ్లుగా టీడీపీ నాయకుడు కోట నారంనాయుడు ఆధీనంలో గ్రామం డబ్బులు ఉండేవి. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సర్పంచ్ జీరు బాబురావు చేతికి గ్రామం డబ్బులు మారాయి. అయితే మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ఏడాది నిర్వహించిన చేపలు కట్టు వేలంపాట ద్వారా వచ్చిన సుమారు 40 లక్షల రూపాయలు టీడీపీ నాయకుడు కోట నారంనాయుడు చేతిలోకి వెళ్లిపోయింది. అయితే గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ బాబూరావు దగ్గర ఉన్న గ్రామం సొమ్ము లెక్కలు చెప్పి తమకు అప్పజెప్పాలని టీడీపీ నాయకులు కోరారు. గత 15 సంవత్సరాలుగా మీ దగ్గర ఉన్న డుబ్బులు లెక్క చెప్తే నేను కూడా లెక్క చెప్తానని అనడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తడంతో నౌపడ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. మీ అందరూ వచ్చి ఇక్కడ అరవడం వల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వస్తుందని ఎస్సై చెప్పినా వినిపించుకోకుండా మేమంతా పబ్లిక్ అని పోలీసులకు సమాధానం ఇచ్చారు. సర్పంచ్ బాబూరావు లెక్క చెప్పాలని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మా ఊరు వదలం.. ఎవరికి పిడిఎఫ్‌లు ఇచ్చారు. ఎవరికి డబ్బులు ఇచ్చారని ఇల్లు ఖాళీ చేయమంటున్నారని రెచ్చిపోయారు. మధ్యాహ్నం వరకు పోలీస్‌స్టేషన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో చివరకు పోలీసులు రేపు సర్పంచ్ బాబూరావు లెక్కలు చెబుతారని నచ్చజెప్పి చెప్పడంతో అక్కడి నుంచి వెళ్లిపోవడంతో వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది.

# రానున్న రెండేళ్లలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపెడతా -మంత్రి అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఉన్న ప్రతి గ్రామాన్ని రానున్న రెండేళ్లలో అభివృద్ధి చేసి చూపెడతానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సంతబొమ్మాళి మండలంలోని పలు రహదారులు అభివృద్ధి పనులకు శుక్రవారం సాయంత్రం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. సంతబొమ్మాళి–కోటబొమ్మాళి వరకు పక్కా రహదారి కోసం రూ.2.50 కోట్లు రూపాయలు, అలాగే చెట్ల తాండ్ర నుంచి టెక్కలి వరకు రూ.1.43 కోట్లు మంజూరు చేశామన్నారు. ఈ రహదారులు వేసవిలోగా పూర్తి చేసి ప్రజలు ఇబ్బందులు తొలగిస్తానని మంత్రి చెప్పారు. మనమంతా ముఖ్యమంత్రి చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.420 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. దీని ద్వారా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించే కార్యక్రమం త్వరలో చేపడతామని పేర్కొన్నారు. హూ ఇస్ ది రిజర్వాయర్ నుంచి కోటబొమ్మాళి మండలం కొత్తపేట కొండ వరకు నీటిని తరలించి అక్కడ నుంచి ప్రతి ఊరూరా పంపిణీ చేసాతమని మంత్రి తెలిపారు. రానున్న రెండేళ్ళులో ఏ గ్రామం వెళ్లినా మట్టి రోడ్డు లేకుండా చేయడం తన ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా నడిపిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చే తీరుతారన్నారు. రానున్న రెండు నెలల్లో తల్లికి వందనం పథకం, మత్స్యకార భరోసా అందిస్తామని చెప్పారు. సీఎం ముఖ్యంగా 20లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం ఐదేళ్ల ప్రణాళికలు రూపొందించారన్నారు. టెక్కలి నుంచి చెట్లతాండ్ర, దండుగోపాలపురం, వడ్డితాండ్ర, సంతబొమ్మాళి దారి పొడవునా మంత్రికి జనాలు నీరాజనం పట్టారు. కొన్ని గ్రామాల్లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు హరిహరప్రసాదరావు, సంతబొమ్మాళి తెదేపా నాయకులు జీరు భీమారావు, బడాన రమణమ్మ, రెడ్డి అప్పన్న, పంగ అసిరినాయుడు, కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పప్పు కృష్ణారావు, తంగి వెంకటరమణ, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మిషన్ వాత్సల్యపై అవగాహన పెంచుకోవాలి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మిషన్ వాత్సల్యపై అవగాహన పెంచుకోవాలని దంత సర్పంచ్ గొండు చాందిని మురళి అన్నారు. శుక్రవారం మండలం దంత మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మిషన్ వాత్స ల్యపై నిర్వహించిన కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. భారతదేశంలో పిల్లల రక్షణను మరియు శ్రేయస్సును నిర్ధారించడంలో మిషన్ వాత్సల్య పథకం గణనీయమైన ప్రాముఖ్యత కలిగి ఉందని పాఠశాల హెచ్‌ఎం గొండు నారాయణరావు తెలిపారు. పిల్లల హక్కులు, కిశోర బాలికలకు శారీరక, సామాజిక సమస్యలు, వాటి నివారణ, బడిఈడు పిల్లలను బడిలో చేర్పించడం, బాల్య వివాహాల నివారణపై సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. కిశోర బాలికలకు పోషకాహార అవసరంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది నరేష్, రవి, నీలవేణి, చంద్రశేఖర్, గౌరీ చిన్నముడు, ఉపాధ్యాయులు నిర్మల, రామారావు, జ్యోతి, వేణుగోపాలరావు, గణేష్, అంగన్వాడీ కార్యకర్తలు ద్రాక్షాయిని, ద్రాక్షవేణి, రాజేశ్వరిలు పాల్గొన్నారు.

# పచ్చదనంలోనే ఆనందం

చాలామంది ఇప్పుడిప్పుడే సస్టైనబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ ఆయు త్రిపాఠి చిన్నప్పట్నుంచే దాన్ని వింటూ పెరిగారు. ఆచరణలోనూ పెట్టారు. మరి ఆయు త్రిపాఠి గురించి తెలుసుకుందాం. ముందుముందు స్వచ్ఛమైన గాలి కొనుక్కోవాల్సి ఉంటుంది. నీళ్లు కూడా ఖరీదవుతాయి, అంటూ గతాన్ని, భవిష్యత్‌ను పోల్చుతూ చెప్పేవారు త్రిపాఠి తాతయ్య. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు. అంతేకాక ప్రకృతి ప్రేమికుడు. దాంతో ఆయన ఏది చెప్పిన మంచికే చెబుతారని ఆమె నమ్మకం. అందుకే చెప్పినవి పాటించేది. చిన్నప్పటి నుంచి మొక్కలు పెంచడం, నీటిని పొదుపుగా వాడటం. సేంద్రియ ఎరువు తయారీ వంటివి చేసేది. త్రిపాఠి తాను చేయడమే కాక తన తోటి పిల్లలకు తాను ఏం చేసింది, ఎలా చేసింది వివరించేది. త్రిపాఠి వాళ్లది ఉత్తరాఖండ్‌లోని నైనితాల్. నాన్న వ్యాపారి. ఆయన కూడా తండ్రి బాటలోనే నడిచారు. ఎప్పుడూ వారి చుట్టుపక్కల ప్రజలు, వారి బాగోగులు, వారికి ఉపాధి వంటి విషయాలే ఆలోచించేవారు. అందుకే జిమ్ కార్బెట్ ప్రాంతంలో 13.5 ఎకరాల భూమిని కొన్నారు. అక్కడ ఒక రిసార్టు కట్టాలన్నది ఆయన ఆలోచన. అక్కడి వారికి ఉపాధి దొరికితే వలసలు వెళ్లరని అనేవారు. అయితే ఏం చేసినా పర్యావరణ హితంగా ఉండాలని కోరుకునేవారు. తండ్రి కొన్నది బీడు భూమి. అక్కడ చెట్లు పెంచి చిన్న అడవి సృష్టించాలనుకున్నారు. చుట్టుపక్కలంతా గడ్డి కూడా పెరగని ఈ ప్రాంతంలో మొక్కలా అంటూ అంతా నవ్వారు. ఆ ప్రాజెక్టుకు త్రిపాఠి చెల్లి అహానా అని పేరు పెట్టుకున్నారు. అలా మొదలైన ప్రాజెక్టులో 80 శాతం మొక్కలకూ, 20 భవన నిర్మాణానికి కేటాయించారు. రెండేళ్లు నిర్విరామంగా శ్రమించారు. స్కూల్ అవగానే రిసార్టుకు వెళ్లి అక్కచెల్లెల్లు నాన్నకు సాయం చేసేవారు. శ్రమకు ప్రతిఫలం లభించింది. అహానా రిసార్టు ప్రకృతి వనాన్ని తలపించింది. ప్రస్తుతం ఇక్కడ దాదాపు 4,500 వృక్షాలు ఉన్నాయి. వీటిలో చాలా వరకు ఔషధ మొక్కలే ఎక్కువ. 200 రకాల పక్షులు విడిదిగా వచ్చేవి. చదువు పూర్తయ్యాక రిసార్టు బాధ్యత తీసుకున్న త్రిపాఠి పట్టణాల నుండి వచ్చినవారంతా చెట్లను, మొక్కలను చూసి ప్రశంసిస్తుంటే ఎంతో ఆనందించేది.



## ఆధ్యాత్మికం

# కఠోపనిషత్తు

కఠోపనిషత్తు - శాశ్వత ఆనందం పరీక్షల్లో ఉత్తమశ్రేణిలో ఉత్తీర్ణులవుతాం, సంతోషం కలుగుతుంది. ఉద్యోగం వస్తుంది. వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మంచి ఇల్లు కొంటాం. అయితే ఇన్ని రకాలుగా కలిగే ఈ సంతోషం కేవలం తాత్కాలికమే. కొద్ది క్షణాలు మాత్రమే ఉంటుంది. ఇది మన అందరికీ అనుభవపూర్వకంగా తెలిసిన విషయమే. మరి శాశ్వత ఆనందం, నిరాటంకమైన ఆనందం లేదా? అది ఎవరికి, ఎప్పుడు కలుగుతుంది? సమాధానం కఠోపనిషత్తులో కనబడుతుంది.

**ఏకోవశీ సర్వభూతాంతరాత్మా**
**ఏకం రూపం**
**బహుధాయః కరోతి**
**తమాత్మస్థం యేను**
**పశ్యంతి ధీరా**
**స్తేషాం సుఖం శాశ్వతం**
**నేతరేషామ్**

ఇది కఠో పనిషత్తులోని పంచమవల్లి 12వ శ్లోకం.

భావం: ఆ ఒక్క జగన్నియామకుని సకల జీవుల అంతరాత్మను తన ఒక్క రూపాన్నే అనేక విధాలుగా కల్పించే దానిని, తమ ఆత్మయందే ఉన్నదని దర్శించే ప్రాజ్ఞులదే శాశ్వతమైన ఆనందం, ఇతరులది కాదు. (పుట 92 - కఠ ఉపనిషత్తు - శ్రీరామకృష్ణమఠం, మద్రాసు).

పూజలు, పునస్కారాలు, హారతులు, అర్చనలు, యజ్ఞాలు, యాగాలు, దానాలు, ధర్మాలు చేసినా పుణ్యం రావచ్చు.

మనం స్వర్గానికి వెళ్లవచ్చు. అయితే స్వర్గసుఖాలు కూడా తాత్కాలికమే. క్షీణపుణ్యేమర్త్యలోకం విశంతి - పుణ్యంక్షీణిస్తానే మళ్లీ ఈ లోకంలోకి వచ్చి పడతాం. కష్టాల పాలవుతాం.

శాశ్వత ఆనందాన్ని పొందాలంటే మాత్రం సర్వభూతాంతరాత్మలలో ఉన్న ఆ పరమాత్మ మన ఆత్మయేయని గ్రహించి జీవించాలి. అంతర్ముఖులమైతేనే అలా గ్రహించగలం.

**- రాచమడుగు శ్రీనివాసులు**

## మొక్కజొన్నలో పోషకాలెన్నో..

మొక్కజొన్న చౌకగా లభించే పోషకాహారం. ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. మొక్కజొన్న పొత్తులను బొగ్గుల మీద కాల్చినా, నీళ్లలో ఉడికించినా అవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో! సీజన్‌లో లభించే మొక్కజొన్న గింజలు తినడం వలన శరీరానికి లినోలిక్ యాసిడ్, ఫోలిక్ యాసిడ్‌తో పాటు, ఎ,ఇ, బీ1, బీ6. రైబోఫ్లవిన్, థయమిన్ అనే విటమిన్లు అందుతాయి. మధుమేహం నియంత్రణలో ఉంటుంది. రక్తహీన తగ్గి ఎర్ర రక్తకణాలు వృద్ధి చెందుతాయి. కంటిచూపు మెరగవుతుంది. మొక్కజొన్నలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మం మీద ముడతలు రాకుండా చేస్తాయి. ఈ గింజల నుంచి తీసిన నూనె చర్మవ్యాధులకు ఔషధంలా పని చేస్తుంది. మొక్కజొన్న గింజల నుంచి తయారు చేసే పాప్‌కార్న్, కార్న్ ఫ్లేక్స్ పిల్లలలే కాదు పెద్దలూ ఇష్టంగా తింటారు.

## ఆరోగ్య భాగ్యం

# పెరి ఆనల్ ట్యూబర్ క్యులోసిస్ - ఆసన క్షయ

ఆసనం చుట్టు ఉండే ప్రాంతాన్ని పేరిఆనల్ రీజన్ అంటారు.

క్షయవ్యాధి పెరిఆనల్ రీజన్‌లో రావడం వల్ల దీన్ని పెరిఆనల్ ట్యూబర్ క్యులోసిస్ లేదా ఆనోరెక్టల్ ట్యూబర్ క్యులోసిస్ అని అంటారు. ఇది అరుదుగా 1% మందిలో కన్పించే క్షయవ్యాధి అని చెప్పవచ్చు. ఇది సెకండరీ పల్మోనరీ టివి వల్ల వస్తుంది. ఇది స్త్రీలలో కన్నా పురుషుల్లోనే ఎక్కువగా (4:11) కన్పిస్తుంది. ముఖ్యంగా 5-65 సంవత్సరాల మధ్య వారిలో కన్పిస్తుంది. ఇంతకు ముందు ఆక్టివ్ పల్మోనరీ ఇన్ఫెక్షన్ లేకపోయినా ఇది వచ్చే అవకాశముంది. ఇది ఇన్ఫెక్షవాస్ గ్రాన్యులోమాటస్ డిసీజ్, ట్యూబర్ క్యులార్ భాగంలో వాపు నొప్పితో గట్టిగా ఉన్న నోద్యుల్ ఏర్పడి తర్వాత అబ్సెస్, కేషియోషన్, సైనస్, ఫిస్టులా ఏర్పడుతుంది. ఇది టి.బి. ఎక్కువగా ఉండే ఎండమిక్ ఏరియాలో వస్తుంది.

ఆసన క్షయ ఏర్పడే ప్రాంతాన్ని బట్టి ఆనల్ ట్యూబర్ క్యులోసిస్, పెరిఆనల్ ట్యూబర్ క్యులోసిస్ అని, ఆంటిరియర్/ పోస్టిరియర్ ఆనల్ ట్యూబర్ క్యులోసిస్ అని, సింగిల్ లేదా మల్టీఫుల్ పిస్టులా అని గుర్తించవచ్చు.

దీన్ని 1970లో మొదట గుర్తించమైనది. ఇంతవరకు ప్రపంచ వ్యాప్తంగా 58-60 కేసుల్ని గుర్తించడమైనది.

ఇది శరీరంలో ఎక్కడైనా టిబి ఉన్నా (ఉదర క్షయ జనేంద్రియా క్షయ) రావచ్చు.

బాసిల్లై ఉన్న స్రావాల్ని (కఫం, మ్యూకస్) బైటికి ఉమ్మివేయకుండా మ్రింగి వేయడం వల్ల వస్తుంది. సెల్ఫ్ ఇనీక్యులేషన్ వల్ల, డైరక్ట్‌గా, రక్తం, లింఫాటిక్స్ ద్వారా రోగ గ్రస్తులతో సన్నిహితంగా ఉండడం వల్ల వ్యాప్తిస్తుంది.

ఆసన చీము మలద్వారం చుట్టు ప్రక్కల ఉన్న కణజాలంతో బాక్టీరియా సంక్రమణ వల్ల కలిగే బాధాకరమైన చీముతో కూడిన గాయమే ఆసన క్షయ అని చెప్పవచ్చు. చూడటానికి ఆసనం దగ్గర రంధ్రం ఏర్పడుతంది. ఇది లోపలి నుంచి బైటికి, బైటి నుంచి లోపలికి 3 %-10 సెం.మీ. ద్వారంగా ఉంటుంది. కొన్ని సార్లు బైట రంధ్రం మూసుకొని ఉంటుంది. దీన్ని బట్టి క్లోజ్డ్ టైప్ లేదా ఓపెన్ టైప్ అని అంటారు. ఇది చికిత్స తీసుకున్నా తగ్గక తరుచుగా వస్తుంటే దాన్ని రికరెంట్‌టైప్ అని అంటారు. ఇది శరీరంలో మూడు విధాలుగా ఏర్పడే అవకాశం ఉంది.

1. హేమరాయిడ్‌లో నోద్యుల్స్
2. పెరిఆనల్ అబ్సెస్.
3. ఆనల్ ఫిస్టులా (80-90%)

ఇది ఏర్పడే విధానాన్ని బట్టి 3 రకాలుగా ఏర్పడతాయి.

1. అల్సరేటివ్ టైప్: ఇది సర్వసాధారణంగా వచ్చే రకం. బాహ్యంగా కన్పించే అల్సర్స్‌తో అంచులు క్లియర్‌గా ఉంటాయి. ఇది నాన్ హీలింగ్ టైప్. ఇది ఊపిరితిత్తులు, ప్రేవుల్లో ట్యూబర్ క్యులార్ బాసిల్లై ఉన్నప్పుడు వస్తుంది.

2. వెర్యుకస్ టైప్ : ఇది పెరిఆనల్ రీజన్ నుంచి ఆనల్ రీజన్‌కి వ్యాపిస్తుంది. ఇది చూడటానికి పులిపిరిలాగా ఉంటుంది.

3. ల్యూపాయిడ్ టైప్ : ఇది శరీరంలో టి.బి. ఇన్ఫెక్షన్ ఎక్కడున్నా సెకండరీ ట్యూబర్ క్యులోసిస్ వల్ల వస్తుంది. మొదట చిన్నగా గుండ్రంగా ఉండే ఎర్రటి, మెత్తటి నోద్యుల్ (కాయలాంటి ) ఏర్పడుతుంది. ఈ నోద్యుల్ మధ్యభాగంలో అల్సర్ ఏర్పడుతుంది.

కారణాలు : (కోన్స్ డిసీజ్, హైడ్రా డెనిటస్, అన్నకోశం యొక్క ఆసన ఫిస్టులా, డైవర్టిక్యులైటిస్, కార్టికోస్టీరాయిడ్స్, ఆంటిబయాటిక్స్ వాడకం, రేడియేషన్ థిరపీ, పోర్టల్ హైపర్ టెన్షన్, ఇన్ఫెక్షువస్ మోనోన్యూక్లియోసిస్, సిర్రోసిస్, సైటో మెగలేవైరస్, ఆనల్ డిజార్డర్స్, (మొలలు, ఫిషర్, అల్సరేటివ్ కొలైటిస్, పాలిప్స్, ఎడినోమా వంటి ఇదర వ్యాధులు, పల్మానరీ ఇన్ఫెక్షన్ లేకపోయినా వచ్చే అవకాశముంది.

వ్యాధి లక్షణాలు : కూర్చున్నప్పుడు. కదులుతున్నప్పుడు, మలం విసర్జించేటప్పుడు విపరీతమైన నొప్పి రావడం, ఆసనం చుట్టు వాపు, ఎరుపు ఉండి చర్మంలో రంధ్రం వలె కన్పించవచ్చే. ఇవి బల్ మూవ్‌మెంట్స్ వల్ల ఎక్కువవుతాయి. తరుచూ విరేచనాలు కావడం నీరసం, అలసటగా ఉండడం, పొడి దగ్గు తరుచుగా రావడం ఉంటుంది. ఆసనం దగ్గర దురద, ఇరిటేషన్ ఉండడం. మలవిసర్జన ఉంటుంది.



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

ఆసనం దగ్గర దురద, ఇరిరేటేషన్ ఉండడం. మలవిసర్జన బాధకరంగా ఉండడం, చలి జ్వరం, అధిక చెమటలు, ఆయాసం, బరువు తగ్గడం ఉంటుంది. సైనస్, ఫిస్టులా వెర్పడడం , దాని నుండి చీము, మ్యూకస్ కారడం ఉంటుంది. తరచు మలవిసర్జన చేయడం ఉంటుంది. చీము, మ్యూకస్ కారడం ఉంటుంది. తరచు మలవిసర్జర చేయడం ఉంటుంది.

కాంప్లికేషన్స్ : ఆనల్ స్టెనోసిస్, కాంప్లెక్స్ ఫిస్టులా , హేమరాయిడీల్ (తాంబోసిస్, రెక్టల్ సబ్ మ్యూకోసల్ ట్యూమర్, పెరిఆనల్ సెప్సిస్ ఆనల్ ఫిషర్, మలకేన్సర్, ఆనల్ స్ట్రిక్చర్, ఆనల్ అల్సరేషన్, ఇంగ్వైనల్ ఎడినోపతీ, అప్రయత్నంగా మ్యూకస్, రక్తంతో కూడిన మలవిసర్జన జరగడం ఉంటుంది. నడుం నొప్పివంటి అనేక కాంప్లికేషన్స్‌వెర్పడతాయి.

# దహీ బెండీ



**కావాల్సిన పదార్థాలు:**

బెండకాయలు (250గ్రాములు), పెద్ద టమోటాలు- రెండు, పెరుగు (ఒక కప్పు), ఉల్లిపాయలు ముక్కలు ఒక కప్పు, అల్లం వెల్లులి పేస్ట్ - ఒక స్పూను, శనగపిండి-మూడు స్పూన్లు, జీలకర్ర అరస్పూను, కాశ్మీరీ కారం - ఒక స్పూను, పసుపు- పావు స్పూను,గరం మసలా- ఒక స్పూను, క్రీమ్ - రెండు స్పూన్లు, నూనె - నాలుగు స్పూన్లు, నెయ్యి- ఒక స్పూను, మెంతి పొడి-పావు టీ స్పూను, ఉప్పు - తగినంత, నీళ్లు - తగినన్ని.

**తయారీ విధానం :**

. బెండకాయలను బాగా కడిగి తుడిచి, చిన్నముక్కలుగా తరగాలి. ఈ ముక్కలను ఒక మూడుడులో నూనెలో వేసి మూతబెట్టాలి. పది నిమిషాల తర్వాత ఈ ముక్కలు మెత్త పడతాయి. మూకుడులో నుంచి బయటకు తీసి చల్లార్చాలి.

. టమోటాలను చిన్న ముక్కలుగా చేయాలి. వీటిని, జీడిపప్పులను ఒక మిక్సీ జార్‌లో వేసి ముద్దగా చేయాలి.

. పెరుగును ఒక గిన్నెలో వేసి ఒక స్పూనుతో బాగా తిప్పాలి.

. బెండకాయ ముక్కలు వేయించిన మూకుడులో నెయ్యి వేయాలి. ముందు జీలకర్రను దానిలో వేసి వేయించాలి. ఆ తర్వాత దానిలో ఉల్లిపాయ ముక్కలు వేయాలి. ఉల్లిపాయ ముక్కలు బాగా వేగిన తర్వాత దానిలో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయాలి. ఆ తర్వాత టమోటా, జీడిప్పు ముద్దను వేసి వేయించాలి.

. ఈ మిశ్రమంలో మసాలా, శనగపిండి, ధనియాల పొడి, కారం, పసుపు వేయాలి. ఈ మిశ్రమాన్ని కొద్దిసేపు మగ్గనివ్వాలి. ఆ తర్వాత చల్లార్చిన బెండకాయ ముక్కలు వేయాలి.

. ఈ మిశ్రమం చల్లారిన తర్వాత దానిలో పెరుగు కలపాలి. అవసరమైతే కొన్ని నీళ్లు కూడా కలపుకోవచ్చు. ఈ మిశ్రమంలో ఉప్పు వేసిన తర్వాత మళ్లీ స్టౌమీద పెట్టి ఇంకొంత సేపు ఉడకనివ్వాలి.

. ఈ మిశ్రమంలో క్రీమ్, తరిగిన కొత్తిమీర వేయాలి. అంతే బెండకాయ పెరుగు కూర రెడీ..

బెండకాయలను ఎక్కువగా వేయించకూడదు. ఎక్కువగా వేగితే రుచి పోతుంది. కూర చల్లారాకే పెరుగు కలపాలి.

---

# జిపిఓ పోస్టులపై ప్రభుత్వం కసరత్తు

## పూర్వ విఆర్ఓ, విఆర్ఎల నుంచి మళ్లీ ఆప్షన్లు

**హైదరాబాద్,ఏప్రిల్ 4 ,ప్రభాత వార్త :** గ్రామ పాలన అధికారుల నియమాకానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది, ఇందులో భాగంగా 10,954 పోస్టుల కోసం పూర్వ విఆర్వో, విఆర్ఏల నుంచి మళ్లీ ఆప్షన్లు తీసుకుంటోంది. గూగుల్ ఫామ్స్ దరఖాస్తులు పూర్తి చేసి 16వ తేదీలోపు సమర్పించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ప్రకటన జారీ చేశారు. స్వయంగా సంతకం చేసిన కాపీని సంబంధిత కలెక్టర్ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. పని స్వభావం, నియమ నిబంధనలతో పాటు పూర్తి సమాచారం వెబ్‌సైట్( హెచ్‌టిటిపిఎస్. సి సి ఎల్ ఎ. తెలంగాణ. జీవోవి. ఇన్ )లో సభిస్తాయనామ్నరు. జిపివో పోస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే పూర్వ విఆర్వో, విఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకుంది. అయితే ఇప్పుడు మరో సారి గూగుల్ ఫామ్ నింపి సమర్పించాలన్న సూచనల నేపథ్యంలో వారి మధ్య చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభుత్వం జీవో నెం 129 జారీ చేయగా పాత సర్వీసులను పరిగణలోకి తీసుకోమని తేల్చి చెప్పింది. దాంతో ఆప్షన్లు ఇచ్చి పూర్వ విఆర్వోలు, విఆర్ఏలు ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు. ఏదో శాఖలో పని చేస్తున్న నేపథ్యంలో సర్వీసు జీరో చేసుకుని రెవెన్యూ శాఖలోకి వెళ్లడం ద్వారా వచ్చే ప్రతిఫలం ఏమి ఉంటుందని ఆలోచిసునతన్నారు. అనేక మంది విఆర్ఏలు కొంత కాలమే పర్మినెంట్ అయ్యారు. ఇందులో ఉన్నత విద్యావంతులు,ఏపిపిఎస్సి ,టిఎస్‌పిఎస్సి ద్వారా పరీక్ష రాసి విఆర్ఏలుగా డైరక్టు రిక్రూట్ అయిన వారు కూడా ఉన్నారు. అలాంటి వారు ఇప్పుడు తమ ఉద్యోగ అనుభవాన్ని కోల్పోయేందుకు సిద్ధంగా లేరని తెలిసింది. జిపివో పోస్టులకు ఇంటర్‌తో పాటు ఐదేండ్ల రెగ్యులర్ సర్వీసు కూడా ఉండాలని నిబంధన విధించారు. మరి ఐదేండ్ల సర్వీసును పరిగణలోకి తీసుకోక పోవడం ద్వారా ఎంత నష్టం వాటిల్లుతోందో అధికారులు ఆలోచించాలని కోరుతున్నారు. ఈ క్రమంలోనే జిపివో పోస్టులకు ఎంత మంది గూగుల్ ఫామ్ ద్వారా ఆప్షన్లు ఇస్తారో వేచి చూడాలి. జీవో, నియమాక ఉత్తర్వుల్లో గ్రామ పాలనాధికారులకు 9 రకాల విధులను డిజైన్ చేశారు. గతంలో విఆర్వో, విఆర్ఏలుగా ఉన్నప్పుడు నిర్వహించినవే కావడం గమనార్హం. ప్రభుత్వం రెండు నెలల క్రితమే పూర్వపు విఆర్వో, విఆర్ఏల నుంచి ఆప్షన్లు స్వీకరించింది. 33 జిల్లాల నుంచి 9654 మంది గూగుల్ ఫామ్‌ల ద్వారా ఆప్షన్‌ళ ఇచ్చారు. 5130 మంది విఆర్వోలలో 3534 మంది,16 వేల మంది విఆర్ఏలలో 5987 మంది రెవెన్యూలోకి వచ్చేందుకు సిద్ధం అయ్యారు. వారందరి వివరాలను సంబంధిత జిల్లా కలెకర్టు పరిశీలించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల గూగుల్ ఫారాలను పరిశీలించి అనుభవజ్ఞులను గుర్తించారు. అయితే రెవెన్యూ పని చేసేందుకు చూపలేదని తెలుస్తోంది. ఇతర శాఖల్లో వివిధ హోదాల్లో రీ ఎంప్లాయిమెంట్ అయిన వారు రెవెన్యూలో మళ్ళి ఇబ్బందులు ఎదుర్కోవడం దేనికన్న అభిప్రాయంతో ఉన్నట్లు సమాచారం. మరి కొందరేమో రిటైర్మెంట్‌కు దగ్గర ఉన్న తాము ఇప్పుడు శాఖ మారడంతో ఎటువంటి సమస్యలు వస్తాయో అన్న అనుమానంతో ఉన్నారు. ఇప్పుడు సర్వీసు జీరో అనే సరికి గతంలో ఆప్షన్లు ఇచ్చిన వారు పునరాలోచనలో ఉన్నట్లు సమాచారం.

# ఇక 'తిరుమల విజన్-2047' పక్కాగా అమలు!

- అన్యమతస్థ ఉద్యోగులను బయటకు పంపండి
- యేళ్లతరబడి తిష్టవేసిన, తెల్లఏనుగులకు తక్షణం స్థానచలనం



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ద హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను "మోడల్‌టౌన్"గా తీర్చిదిద్దే ప్రక్రియను వేగవంతం చేసేదిశగా తిరుమలతిరుపతిదేవస్థానం అడుగులేయనుంది. ఏడుకొండలపై ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించడమే దీని లక్ష్యంగా నిర్దేశించారు. తిరుమలలోమరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దే పనులు మొదలుకానున్నాయి. రానున్న వార్షిక బ్రహ్మోత్సవాల సమయానికి ఈ ప్రణాళికలు ప్రారంభమయ్యే దిశగా టిటిడి అధికారులు కదలనున్నారు. మహిమాన్వితమైన కలియుగప్రత్యక్షదైవం, కులదైవం శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల అత్యంత విశ్వాసం, భక్తిశ్రద్ధలు ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ విషయాలపై బుధవారం అమరావతిలోని సచివాలయంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ వి.హర్షవర్ధన్‌రాజు, జెఇఒ వీరబ్రహ్మం, ఎస్‌ఎస్‌ఐవో బాలాజీ ఇతర అధికారులతో సుదీర్ఘ సమీక్షలో కీలక నిర్దేశం చేశారు.

ఇప్పటికే తిరుమలపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించడానికి వీల్లేకుండా చేశారు. రాజకీయనాయకులు ,ప్రజాప్రతినిధులు తమ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు వస్తే ప్రత్యేక ప్రోటోకాల్, హంగు ఆర్భాటం ఉండకూడదని, ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని మార్పులు తీసుకువచ్చారు. తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత ,సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందు చూపుతో భక్తులకు సౌకర్యాలు ,వసతి, దర్శనాలను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి టిటిడి అధికారులకు దిశానిర్దేశం కూడా చేయడం విశేషం. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై సిఎం స్పష్టమైన నిర్దేశం చేశారు. వారిలో మరింతగా అనందం కనబడాలని స్పష్టం చేయడం సిఎం ఆశయాలకు దర్పణం, రానున్న రోజుల్లో ఇష్టదైవమ్ శ్రీవారిని సామాన్యభక్తులు వీలైనంత సులభంగా, త్వరగా దర్శనం చేసుకునేలా చూడాలనేది యాక్షన్‌ప్లాన్ . క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందిస్తున్నారు.

**- విజన్‌డాక్యుమెంట్ 2047 లక్ష్యాలు :**

ఆధునిక పట్టణప్రణాళిక నిబంధనలను అనుసరించి తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలుచేయడం, ఉత్తమమైన ప్రణాళికలు ,వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యతనివ్వడం ,ప్రపంచవ్యాప్తంగా తిరుమలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి ప్రయత్నిస్తోంది.

తిరుమలలో రాబోవు తరాల్లో మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యంగా పనిచేయాలనేది సిఎం సూచనలు. తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. దళారీవ్యవస్థను కట్టడిచేసిన విజిలెన్స్ వింగ్ అధికారులు , తిరుమలకు వచ్చే భక్తులు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, పలు రకాల ఆర్జిత సేవలు,అన్ని రకాల దర్శన టిక్కెట్లు, టోకెన్లు సహా తిరుమల,తిరుపతిలో ఉండే వసతి భవన సముదాయాల్లో గదులు బుకింగ్, పొందడం వాటికి ఈకెవైసి ఆధార్ అథెంటిఫికేషన్ వ్యవస్థ అమలుచేయాలని సూచించారు.

**- అన్యమత ఉద్యోగులకు కాలం చెల్లినట్లే!:**

హిందూ ఆలయంలో హిందుమతంపై విశ్వాసమున్నవాళ్ళే, ఆచరిస్తున్నవాళ్ళే పనిచేయాలని, దీనికి విరుద్దంగా ఉండేవారిని తక్షణం బదిలీ చేయడానికి సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. టిటిడిలో క్రిందిస్థాయిలో అటెండర్ నుండి డిప్యూటీ ఇఒ హోదా అధికారుల వరకు, టిటిడికి చెందిన పలు కళాశాలలు, విద్యాసంస్థల్లో అధ్యాపకులు, ప్రిన్సిపాళ్ళు, వైస్‌ప్రిన్సిపాళ్ళు, హాస్టల్ వార్డెన్‌లు ఇలా దాదాపు 300మంది ఉన్నట్లు సర్కార్‌కు నివేదిక, ఇప్పటికే 18మంది అన్యమతస్థులైన ఉద్యోగులను బదిలీ చేసినా కొందరు కుర్చీలు వీడకపోవడంపై సిఎం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం అన్యమతస్థులను సాగనంపాలని ఆదేశించడం ప్రత్యేకత సంతరించుకుంది.

**- తిష్టవేసిన వారిని పంపేయండి:**

టిటిడి నిబంధనల మేరకు దేవుని చెంత భక్తివిశ్వాసాలతో సేవచేసుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల నుండి డిప్యూటేషన్ పై వచ్చే ఐఏఎస్, ఐపిఎస్, అటవీశాఖ, రెవెన్యూ, పోలీసుశాఖలు, వైద్యఆరోగ్యశాఖలకు చెందిన ఉద్యోగులు రెండేళ్ళపాటు సేవ చేసుకోవాలి. ఆపై వారందరినీ తిరిగి వారివారి మాతృశాఖకు సాగనంపాలనేది ఉత్తర్వులు. అయితే గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో,

వైసిపి టిటిడి పాలకమండలి పెద్దల అడుగులకు మడుగులు వత్తిన, తానా అంటే తందానా అని వంతపాడిన ఉన్నతాధికారులు, అధికారులు ఇంకా కూటమి ప్రభుత్వంలో పదినెలలుగా తిష్టవేసుకుని టిటిడి లో జరిగే అభివృద్ధి, అన్యాయాలు, అక్రమాలపై చర్యలు సమాచారాన్ని వైసిపి పెద్ద లకు(విశ్వాస పాత్రు లుగా )చేరవేస్తున్నారు.

టిటిడి ఉద్యోగులు దీనిపై ఆగ్రహం చెందారు. ఇప్పుడు తాజా సమీక్షలో అలాంటి వారందరికీ, తిష్టవేసిన వైసిపి అధికారులను పంపేయాలని స్పష్టంగా ఆదేశాలివ్వడంతో తిరుపతి జెఇఒ, తిరుమలలో రెవెన్యూ అధికారి, అటవీశాఖ అధికారి, తిరుపతి విఎస్ఒ, ఎస్వీబిసిలో తెల్ల ఏనుగులు, టిటిడిలో విశ్రాంత అధికారులు, తెల్ల ఏనుగులు పదుల సంఖ్యలో కుర్చీలు వదలాల్సి వచ్చింది.

---

# ప్రభుత్వానికి, మావోయిస్టులకు మధ్య చర్చలు జరగాలి

## రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

**సైఫాబాద్, ఏప్రిల్ 4 ప్రభాత వార్త:** ప్రభుత్వానికి, మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరగాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. శాంతి చర్చలు జరిగితే పౌర సమాజానికి, దేశానికి మేలు జరుగుతుందని వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పీస్ డైలాగ్ కమిటీ (శాంతి-చర్చల కమిటీ) ఆధ్వర్యంలో శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'కేంద్ర ప్రభుత్వానికి, మావోయిస్టు పార్టీ మధ్య చర్చలు' అనే అంశంపై జస్టిస్ బి.చంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ, ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, సాధినేని వెంకటేశ్వర్‌రావు, జీవన్, గాదె ఇన్నయ్య, చంద్రశేఖర్, ప్రొఫెసర్ తిరుమల్, బాలకిషన్‌రావు, తిరుపతి, ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి, ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్ తదితరులు ప్రసంగించారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ నాడు రాజ్యం అమాయక పౌరులను కాల్చి చంపి భూటకపు ఎన్‌కౌంటర్లుగా చిత్రీకరించిందని ఆరోపించారు. నేడు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఆదివాసీల ఆధీనంలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడానికి అమాయకులైన ఆదివాసీలను మావోయిస్టు పేరుతో రాజ్యం హత్యలు చేస్తున్నదని ఆరోపించారు. కార్పోరేట్ సంస్థలకు ఖనిజ సంపదను దోచిపెట్టడం కోసమే కేంద్ర హోం శాఖ మంత్రి అమితషా 2026 నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని బహిరంగంగా పార్లమెంట్ వేదిక ప్రకటన చేయడం దారుణమన్నారు. నక్స్‌లిజాన్ని నిర్మూలిస్తామనే హక్కు రాజ్యానికి లేదన్నారు. ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రి కలయిక చర్చలకు అమోదిస్తారా అన్న విషయం అనుమానంగా ఉందన్నారు. చర్చలు ప్రభుత్వం చేస్తుందో, లేదో తెయదు కాని పౌర సమాజం, మేధావులు, కవులు సమాజంలోకి లోతుగా తీసుకువెళ్ళినప్పుడే శాంతి చర్చలు జరిగే అవకాశం ఉందన్నారు. అల్లం నారాయణ మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో జరుగుతున్న పరిణామాలు తీవ్ర నిర్బంధం నేపథ్యంలో చర్చల ప్రతిపాదన వస్తున్నదని చెప్పారు. దేశంలో ప్రజాస్వామ్య వాతావరణ వస్తుందనే ఒక ప్రయత్నం మాత్రమే చేస్తున్నామని, మనకు మావోయిస్టులు, ప్రభుత్వంపై ప్రేమలు లేవని దీనిని మధ్యవర్తులుగానే చూద్దామని, ప్రభుత్వంతో చర్చలు జరగలన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కాల్పుల విరమణ మాత్రమే అని ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు.

కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిసు ్టలతోపాటు ఆదివాసీలు, సామాన్య ప్రజలు ఎన్‌కౌంటర్లకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసీల ప్రాణాలను రక్షించేందుకు అనే ప్రాతిపదికన చర్చలు జరగాలన్నారు. జస్టిస్ బి .చంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో శాంతి చర్చలు జరగాలనేది తన అభిప్రాయమన్నారు.

# ‘చౌర్యపాఠం’ నుంచి సాంగ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లాంచ్ చేసిన ఇంద్రా రామ్, నిఖిల్ గొల్లమారి, త్రినాథరావు నక్కిన, నక్కిన నెరేటివ్ చౌర్య పాఠం ఒక్కసారిగా సాంగ్ బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన



నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్ తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే ఆడ పిశాచం సాంగ్ వైరల్ అయ్యింది. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఈ సినిమా నుంచి ఒక్కసారిగా సాంగ్ లాంచ్ చేశారు. దావ్‌జాండ్ ఈ సాంగ్ లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. అనురాగ్ కులకర్ణి సాంగ్‌ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. ఈ సాంగ్ ఇన్స్ంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్త్ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహిస్తున్నారు. దావ్‌జాండ్ మ్యూజిక్ అందిస్తు న్నారు. హనుమాన్ ఫేమ్ శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఉతుర ఎడిటర్. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్‌గా చౌర్యపాఠం ఏప్రిల్ 18న థియేటర్లలోకి రాబోతోంది. తారాగణం: ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ, రాజీవ్ కనకాల, మస్త్ అలీ, మాడి మానేపల్లి, అంజి వల్గుమాన్, ఎడ్వర్డ్ పెరేజీ, సుప్రియ ఐసోలా, క్రీష్ రాజ్, సహదేవ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: నిఖిల్ గొల్లమారి, నిర్మాత: నక్కిన త్రినాధరావు, బ్యానర్, నక్కిన నెరేటివ్, కథ అండ్ డీవోపీ: కార్తీక్ ఘట్టమనేని, ప్రొడక్షన్ డిజైన్: శ్రీ నాగేంద్ర తంగాల, సంగీతం: దావ్‌జాంద్ ఎడిటర్: ఉత్తర, సహ నిర్మాత: వి చూడామణి సాహిత్యం: బాస్కర బట్ల, కళ్యాణ చక్ర వర్తి, రోల్ రైడా, కృష్ణకాంత్(కెకె), నిఖిల్ గొల్లమారి, కొరియో గ్రఫీ: విజయ్ బిన్ని, విజయ్ పోలాకి పీఆర్వో: వంశీ శేఖర్.

# ‘హోం టౌన్’ స్పెషల్ ప్రివ్యూ షో

ఆహా సబ్‌స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ నెల 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. మీడియా మిత్రులకు హోం టౌన్ వెబ్ సిరీస్ స్పెషల్ ప్రివ్యూ ప్రదర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ, హోం టౌన్ వెబ్ సిరీస్‌లో నటించే అవకాశం రావడం సంతోషంగా భావిస్తున్నా. ఈ సిరీస్‌ను బిగ్ స్క్రీన్ మీద మీతో పాటే నేనూ చూస్తున్నా. మిగతా ఎపిసోడ్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి. ఈ ప్రివ్యూ చూసిన వారిలో కొందరికి తమ సొంత ఊరు, మరికొందరికి తమ గత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి ఉంటాయి. ఈ సిరీస్‌లో పిల్లల అల్లరి చూస్తుంటే 35 ఏళ్ల వెనక్కి వెళ్లిన ఫీలింగ్ కలిగింది. నవీన్ మేడారం హోం టౌన్ వెబ్ సిరీస్‌కు బ్యాక్ బోన్‌గా ఉండి నడిపించారు. అలాగే మా డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లె అందరికీ కనెక్ట్ అయ్యేలా సిరీస్ రూపొందించారు. టెక్నికల్ సైడ్ మంచి క్వాలిటీతో ఈ సిరీస్ తెరకెక్కింది. నాతో పాటు కలిసి నటించిన ఝాన్సీకి ఇతర టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. నిర్మాత నవీన్ మేడారం మాట్లాడుతూ, 90ఎస్ ఎ మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత మా సంస్థలో చేసిన వెబ్ సిరీస్ హోం టౌన్. 90ఎస్ ఎ మిడిల్ క్లాస్ బయోపిక్‌లో ఆ ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్ స్టార్స్ ఎలా అయ్యారో ఖిహోం టౌన్ఖి సిరీస్ రిలీజ్ తర్వాత కూడా ఇక్కడున్న ఈ ముగ్గురు పిల్లలకు కూడా అలాంటి గుర్తింపు వస్తుంది. ఈ సిరీస్ ను చేసే అవకాశం ఇచ్చిన ఆహా ఓటీటీకి థ్యాంక్స్. హోం టౌన్ ప్రొడ్యూస్ చేయడంలో దేవ్ దీప్ గాంధీ కుందు సినిమాటోగ్రాఫీ, సురేష్ బొబ్బిలి మ్యూజిక్..ఇలా నా టెక్నికల్ టీమ్ అంతా ఎంతో సపోర్ట్ చేశారు. హోం టౌన్ మా ఎంఎన్ ఓపీ బ్యానర్‌కు మంచి పేరు తీసుకొస్తుందని ఆశిస్తున్నా అన్నారు. డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పల్లే మాట్లాడుతూ మనలో చాలా మంది ఊరి నుంచి సిటీకి వచ్చిన వాళ్లమే. విదేశాలకు వెళ్లినా మనకంటూ ఓ స్పెషల్ ప్లేస్ ఉంటుంది. అదే మన సొంతూరు. సొంతూరుతో ముడపడిన జ్ఞాపకాలను మర్చిపోలేం. అలాంటి ఎమోషన్స్ అన్నీ హోం టౌన్ వెబ్ సిరీస్‌లో మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. చివరి ఎపిసోడ్ మాత్రం మిస్ కావొద్దు. ఈ సిరీస్ చేసే అవకాశం ఇచ్చిన నా ప్రొడ్యూసర్ నవీన్‌కి, ఆహాకు థ్యాంక్స్ చెబుతున్నా. మొదటి రోజు నుంచే నన్ను రాజీవ్ కనకాల గారు సపోర్ట్ చేశారు. ప్రజ్వల్ నటుడిగానే కాదు రైటింగ్ సైడ్ కూడా అసిస్ట్ చేశాడు. ప్రతిఆర్టిస్ట్ తమ బెస్ట్ పర్ ఫార్మెన్స్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ అన్నకు, మిగతా టీమ్ అందరికీ థ్యాంక్స్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ, హోం టౌన్ వెబ్ సిరీస్ ఈవెంట్‌కు వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న అందరికీథ్యాంక్స్. ఈ సిరీస్‌కు వర్క్ చేయడం హ్యాపీగా అనిపించింది. డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డిని చూస్తే సందీప్ రెడ్డి వంగాలా అనిపించారు. చివరి ఎపిసోడ్‌లో ఎన్నో ట్విస్ట్స్ ఉంటాయి. మిస్ కాకుండా చూడండి అన్నారు. యాక్టర్ ప్రజ్వల్ యాద్మ మాట్లాడుతూ, హోం టౌన్ వెబ్ సిరీస్‌లో నటించే అవకాశం కల్పించిన నవీన్ మేడారంకి ఆహాకు థ్యాంక్స్. డైరెక్టర్ శ్రీకాంత్ నేను కొత్త యాక్టర్ అని చూడకుండా ఆడిషన్ చూసి అవకాశం ఇచ్చారు. ఆయనకు కృతజ్ఞతలు చెబుతున్నా. రాజీవ్ కనకాల మమ్మల్ని ఎంతో ఎంకరేజ్ చేశారు. మమ్మల్ని ఈ వెబ్ సిరీస్‌లో చూస్తే మన ఫ్రెండ్స్ బ్యాచ్‌లో ఉండే క్యారెక్టర్స్ అన్నీ మీకు గుర్తొస్తాయి. ఝాన్సీతో కలిసి నటించడం హ్యాపీగా ఉంది. 90ఎస్ ఎ మిడిల్ క్లాస్ బయోపిక్‌కు వచ్చిన గుర్తింపు మాలాంటి కొత్త నటీనటుల్లో ఎంతో నమ్మకాన్ని తీసుకొచ్చింది. ఒక వెబ్ సిరీస్‌తో కూడా సినిమా కంటే ఎక్కువగా పేరు తెచ్చుకోవచ్చనే ఆశ కలిగించింది. ఆ సిరీస్ చేసిన సంస్థలో నాకు అవకాశం వచ్చింది, హోం టౌన్ సిరీస్ మా అందరికీ మంచి గుర్తింపు తెస్తుందని ఆశిస్తున్నాం అన్నారు.



# ‘సింగిల్’ ఫస్ట్ సాంగ్ రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ అండ్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్ శిల్పి ఎవరో రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్స్ ని స్టార్ట్ చేశారు. విశాల్ చంద్ర శేఖర్ సంగీత దర్శకుడిగా తన వెర్సటాలిటీని ప్రజెంట్ చేసే ఒక సోల్ ఫుల్ రొమాంటిక్ మెలోడీని కంపోజ్ చేశారు. శ్రీమణి రాసిన సాహిత్యం, హీరో శ్రీ విష్ణు తన జీవితంలోని ఇద్దరు స్పెషల్ అమ్మాయిలు కేతిక శర్మ, ఇవానా అందం పట్ల ప్రశంసలను కురిపిస్తూ పాట ఆకర్షణను పెంచుతుంది. యాజిన్ నిజార్ సోల్ ఫుల్ వోకల్స్‌తో సాంగ్‌ని అద్భుతంగా అలపించారు. బ్యూటీఫుల్ విజువల్స్‌తో కూడిన ఈ సాంగ్‌లో శ్రీ విష్ణు క్యారెక్టర్ చార్మ్ అద్భుతంగా వుంది. శిల్పి ఎవరో యువతకు ఇన్స్ంట్‌గా కనెక్ట్ అవుతోంది. మోడరన్ వైబ్, థీమ్ యూత్‌ని మెస్మరైజ్ చేశాలా వున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడిటింగ్ ప్రవీణ్ కెఎల్. ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. సింగిల్ మూవీ మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. నటీనటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ,ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు సాంకేతిక సిబ్బంది: సమర్పణ: అల్లు అరవింద్, రచన, దర్శకత్వం: కార్తీక్ రాజు, నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి, బ్యానర్లు:గీతాఆర్ట్స్, కళ్యాఫిల్మ్స్.



# 18న ‘అర్జున్ S/O వైజయంతి’

నందమూరి కళ్యాణ్ రామ్ హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్‌ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా అర్జున్ S/O వైజయంతి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా టీజర్‌కు ఇప్పటికే ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ నాయల్ది చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. మూవీ టీం దూకుడుగా ప్రమోషన్లు చేస్తోంది. ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ తల్లిగా విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ని ప్రకటించారు. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సినిమాకి రాబోయే వేసవి సెలవుల అడ్వాంటేజ్ కానున్నాయి. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో కళ్యాణ్ రామ్ ను ఇంతకు ముందెన్నడూ చూడని మాస్, యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్నారు. తన ఇంటెన్స్ ప్రజెన్స్ సినిమాలోని క్యారెక్టర్ పవర్ ఫుల్ వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఈ మూవీ వండర్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది, కళ్యాణ్ రామ్ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తారు. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. రిలీజ్ డేట్‌ని లాక్ చేయడంతో మేకర్స్ ప్రమోషనల్ యాక్టివిటీస్‌ని మరింత ముమ్మరం చేయనున్నారు. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డిఒపి: రామ్ ప్రసాద్, బ్యానర్లు: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, యాక్షన్: రామకృష్ణ, పీటర్ హెయిన్ పీఆర్వో: వంశీశేఖర్, వంశీ కాకా మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 25న ‘సోదరా’ విడుదల

క్యాన్స్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై సంపూర్ణేష్ బాబు,సంజోష్ హీరోలుగా, బాబు మోహన్, ప్రాచీ బంసాల్, ఆర్తి గుప్తా ప్రధాన పాత్రలో మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో చంద్ర చాగండ్ల నిర్మిస్తున్న అన్నదమ్ముల అనుబంధ కుటుంబ కథ చిత్రం “సోదరా”. ఈ చిత్రం అని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుంది. కాగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మని సంపూర్ణేష్ బాబు, సంజోష్, దర్శకుడు మోహన్ మేనం పల్లి, ఇతర సోదర టీమ్ సభ్యులు ఇటీవల గౌరవ ప్రదంగా కలిశారు. వారిని కలిసి సోదరా చిత్ర విశేషాలు తెలియజేసి “ఏప్రిల్ 25న మా సోదరా చిత్రం విడుదల అవుతుంది, మా చిత్రాన్ని తప్పక చూడాలి” అని విన్నపించుకున్నారు యూనిట్ సభ్యులు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చిత్ర కథ విన్నీ “ఇలాంటి పల్లెటూరి కుటుంబ కథలు, అన్న దమ్ముల విలువలుఖచ్చితంగా తెలుగు ప్రేక్షకులకి అందించాలి, ఇలాంటి చిత్రాలు మంచి విజయం సాధించాలి అని కొనియాడారు. ఆయన సోదరా చిత్రాన్ని తప్పక చూస్తాను” అని భరోసా ఇచ్చారు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆర్తి గుప్తా, బాబా భాస్కర్, బాబు మోహన్, గెటప్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ, దర్శకత్వం: మోహన్ మేనంపల్లి, నిర్మాణ సంస్థ: క్యాన్స్ ఎంటర్టైన్మెంట్స్, ప్రొడ్యూసర్: చంద్ర చాగండ్ల సంగీతం: సునీల్ కశ్యప్ డిఒపి: జాన్, ఎడిటర్: శివశర్వాణి లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ మరియు పూర్ణ చారి పి ఆర్ ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు.



# ‘విశ్వంభర’తో ప్రవీణ్ కల నెరవేరింది

తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ తరం నటులు, దర్శకులు, టెక్నీషియన్స్‌లో చాలా శాతం మంది అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవి అనటంలో అతిశయొక్తి లేదు. దిల్ రాజు నిర్మించిన కొత్తబంగారు లోకం చిత్రం నుండి కొత్త టాలెంట్ ఆర్టిస్ట్‌గా ప్రవీణ్ తన నట జీవితాన్ని మెదలుపెట్టారు. ఆచిత్రం తరువాత చాలా చిత్రాల్లో గోదారి స్లాంగ్‌తో కామెడి చేసి తెలుగు ప్రేక్షకుల్ని అలరించాడు. దర్శకుడు మారుతి దర్శకత్వంలో ప్రేమ కథా చిత్రమ్‌లో మరొక్కసారి ప్రేక్షకుల్ని తన నటనతో తన టైమింగ్ కామెడిలో నవ్వించాడు. అంతే కాదు దాదాపు ప్రతి చిత్రం విభిన్న పాత్రలు చేసి ప్రేక్షకుల్ని మెప్పించాడు. ప్రవీణ్ స్వతహాగా మెగాస్టార్ అభిమాని, కాని మెగాస్టార్‌తో ఖైదీ నెంబర్150, వాల్తేరు వీరయ్యలో నటించిన ఆశించినంత స్కీన్ స్పేస్ రాలేదు. ఎవరు ఊహించని విధంగా విశ్వంభర చిత్రంలో దాదాపు మెగాస్టార్‌తో ఎక్కువ స్కీన్ స్పేస్ పంచుకుని అవకాశం దక్కింది. దానికి ప్రవీణ్ ఆనందానికి అవధులు లేవు. అంతేకాదు మెగాస్టార్‌తో తన అభిమాన ముచ్చట్లు షాట్ గ్యాప్‌లో పంచుకున్నాడని ఆయనతో యాక్ట్ చేయడం అంటే అది తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపాడు. కేవలం నటించే అవకాశమే కాదు ఆయనతో కామెడి చేసే ఛాన్స్ వచ్చిందని రేపు థియేటర్స్ ఆ కామెడీ చూసి ప్రేక్షకులు నవ్వుకుంటారని తెలిపాడు.



# ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ‘లెవెన్’

తెలుగు, తమిళ సినిమాల్లో ప్రేక్షకాదరణ పొందిన ట్యాలెంటెడ్ యాక్టర్ నవీన్ చంద్ర అప్ కమింగ్ బైలింగ్వల్ థ్రిల్లర్ లెవెల్‌లో లీడ్ రోల్‌లో నటించారు. గతంలో సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిథర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ వేసవిలో మే 16న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్ పోస్టర్ ఒక ఇంటెన్స్ కథనాన్ని ప్రజెంట్ చేస్తోంది. నవీన్ చంద్ర, శశాంక్, ఆడుకలం నరేన్ పోలీసులుగా, ముసుగు ధరించిన వ్యక్తిగా ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్ చాలా క్యూరియాసిటీని పెంచుతోంది. సిలా నేరంగలిల్ సిలా మణిథర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. ఈ చిత్రంలో అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు వంటి ప్రతిభావంతులైన తారాగణం కీలక పాత్రల్లో నటించించారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ సంగీతం అందించగా, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి. ఎడిటర్‌గా వ్యవహరించడం, ఈ చిత్రం సాంకేతిక నైపుణ్యాన్ని మరింత పెంచుతుంది. ఈ చిత్రం వచ్చే నెలలో విడుదల కానున్నందున, నిర్మాతలు ప్రమోషన్స్ దూకుడు పెంచబోతున్నారు.



# ‘ఒక బృందావనం’ నుంచి లిరికల్ సాంగ్

ఈ మధ్య కాలంలో హృదయానికి హత్తుకునే సాహిత్యంతో.. మనసును తాకే స్వరాలతో.. మైమరిపించే నేపథ్య గానంతో వచ్చే పాటలు చాలా అరుదుగా ఉంటున్నాయి. సరిగ్గా ఇలాంటి ఓ బ్యూటిఫుల్ అండ్ హార్ట్‌టచ్చింగ్ సాంగ్ ఒకటి ఒక బృందావనం నుంచి విడుదలైంది. పసి పసి తనమే... ఎలా.. పరుగులు తీసే ఏరులా అని కొనసాగే ఈ పాటకు ప్రముఖ గీత రచయిత ఆస్కార్ అవార్డ్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యాన్ని అందించారు. చిన్మయ శ్రీపాద ఆలపించిన ఈ పాటకు సన్ని అండ్ సాకేత్ స్వరాలను అందించారు. నూతన నటీనటులు బాలు, షిన్నోవాలతో పాటు శుభలేక శుధాకర్, అన్నపూర్ణమ్మ, శివాజీ రాజా, రూప లక్ష్మి, సాన్విత, కళ్యాణి రాజు, మహేంద్ర, డి.డి. శ్రీనివాస్ మరియు ఇతర సీనియర్ నటీనటులు ఈ చిత్రంలో నటించారు! బొత్స సత్య దర్శకత్వంలో కిషోర్ తాటికొండ, వెంకట్ రేగట్టే, ప్రహ్లాద్ బొమ్మినేని, మనోజ్ ఇందుపూరు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో రాబోతున్న చిత్రమిది. తాజాగా విడుదల చేసిన ఈ పాట అందరి హృదయాలకు హత్తుకుంటుంది. ఎంతో హాయిగా కొనసాగే ఈ పాట థియేటర్‌లో ప్రేక్షకులకు కూడా మంచి అనుభూతి నిస్తుంది. ఈ చిత్రంలో వినోదంతో పాటు మంచి అర్థవంతమైన సందేశాన్ని కూడా ఈ చిత్రంలో జోడించాం. నిర్మాణానంతర పనులు జరుపుకుంటోన్న మా చిత్రం ఆడియోను ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. త్వరలోనే ట్రైలర్‌ను తీసుకు వస్తాం. తప్పకుండా కొత్తదనం కోరుకునే ఆడియన్స్‌కు మా చిత్రం తప్పకుండా నచ్చుతుంది అన్నారు. సినిమాటోగ్రాఫర్ రాజ్ కె నల్లి, ఎడిటర్లు తమ్మిరాజు మరియు సంతోష్ కామిరెడ్డి ప్రతి ఫ్రేమ్‌ను మెరుగుపరిచారు మరియు సంగీత దర్శకులు సన్నీ మరియు సాకేత్ ఆహ్లాదకరమైన సౌండ్‌ట్రాక్‌ను అందించారు. చంద్రబోస్, రామజోగై శాస్త్రి, శ్యామ్ కాసర్ల, శ్రీనివాస మౌళి, కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యంతో, ఈ పాటలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి.





# సన్ రైజర్స్ 300 దమ్ము ఏమైంది?

## ఐపిఎల్‌లో ఆదుకోని విధ్వంసకర బ్యాటింగ్ లైనప్

## మూడు సార్లు మట్టికరిచిన టీమ్



**ఢిల్లీ:** ఐపిఎల్-2025 ఆరంభంలో మూడొందలు కొట్టే దమ్మున్న జట్టుగా గుర్తింపు పొందిన సన్ రైజర్స్ హైదరాబాద్ వరుసగా మూడు ఓటములను చవిచూసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విధ్వంసకర బ్యాటింగ్ లైనప్ ఉన్న జట్లలో సన్ రైజర్స్ హైదరాబాద్ టాప్‌లో ఉంటుంది. క్లాసేన్ బ్యాట్ పడితే బంతి మైదానం అవతల పడాల్సిందే, భారీ షాట్లతో బౌలర్లకు హెడెక్ తెప్పించే హెడ్, అభిషేక్ శర్మ, మిడిల్ ఆర్డర్‌లో ఇరగదీసే ఇషాన్ కిషన్, నితీష్ రెడ్డి, కమిన్స్, ఈ సీజన్‌లో రెచ్చిపోతున్న యువకెరటం అనికేత్ వర్మ ఇలాంటి పటిష్ట బ్యాటింగ్ మిగతా ఏ జట్టులో లేదు. దీంతో ఐపిఎల్ 2025లో 'అబ్ కీ బార్... 300 పార్' (ఈసారి 300+ స్కోరు) ఖాయమని హైదరాబాద్ ఫ్యాన్స్ మాత్రమే కాదు దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రియులు భావించారు. సన్ రైజర్స్ ఆరంభం అదిరినా తర్వాత మ్యాచుల్లో ప్రదర్శనే ఆందోళన కలిగిస్తోంది. ఈ ఐపిఎల్‌ని 286 పరుగులతో ప్రారంభించింది సన్ రైజర్స్, దీంతో ఈసారి 300 పరుగుల రికార్డు ఈ టీంతోనే సాధ్యమని వాదనకు మరింత బలంపెరిగింది. అయితే ప్రస్తుతం హైదరాబాద్ టీం ఆటచూసి అందరూ అవాక్కవుతున్నారు. 300 కాదుకదా కనీసం 200 పరుగులు చేయడానికి ఆ టీం ఆపసోపాలు పడుతోంది. ఇలా మూడొందల స్కోరు చేస్తుందనుకున్న హైదరాబాద్ మూడుసార్లు మట్టికరిచింది. వచ్చాడు, కొట్టాడు, వెళ్లాడు యాటిట్యూడే సన్ రైజర్స్ కొంప ముంచుతోంది.

హిట్టింగ్ ఒక్కటి చాలు తమను గెలిపిస్తుందనే మైండ్‌సెట్‌ను సన్ రైజర్స్ మార్చుకోవాలి. సమయోచితంగా ఆడటం నేర్చుకోవాలి. ఇక ఎస్ఆర్‌హెచ్ ఓ ముగ్గురు నలుగురిపైనే ఆధారపడుతుంటుంది. మరీముఖ్యంగా ఓపెనర్ల హెడ్, అభిషేక్ శర్మ, మిడిల్ ఆర్డర్‌లో క్లాసేన్, కమిన్స్, నితీష్ కుమార్‌ల పైనే ఆ జట్టు ఆశలన్నీ. ఈ సీజన్‌లో ఇషాన్ కిషన్‌కూడా ఈ జాబితాలో చేరిపోయారు. వీరిలో ఎవరో ఒకరు బాగా ఆడితే చాలనుకుంటోంది ఎస్ఆర్‌హెచ్. కానీ అందరూ సమిష్టిగా ఆడితే విజయాలని, ఒకరిద్దరి వల్ల వచ్చే అరకొర విజయాలు తాత్కాలికమే తప్ప శాశ్వతం కాదనేది గుర్తెరగాలి. ఇక గతేడాది రికార్డులు కొల్లగొట్టిన ఓపెనర్లు ఈ ఏడాది ఆశించినస్థాయిలో ఆడటంలేదు. మొదటి మ్యాచ్‌లో బాగా ఆడారు కాబట్టే భారీస్కోరు సాధ్యమయ్యింది. కానీ తర్వాత వారు విఫలమవడంతో వరుస ఓటములు చవిచూస్తోంది. దీన్నిబట్టి ప్రత్యర్థులకు ఎస్ఆర్‌హెచ్ బలం ఓపెనర్లే అని అర్థమయ్యింది. అందువల్లే వారి వికెట్లు త్వరగా తీయడం ద్వారా జట్టును దెబ్బతీయవచ్చని తెలిసింది.

దీంతో ఓపెనర్లను టార్గెట్ చేసి హైదరాబాద్ టీంను మట్టికరిపిస్తున్నారు. ఇక వరల్డ్ క్లాస్ బౌలర్లు ఉన్నప్పటికీ సన్ రైజర్స్ బౌలింగ్ విభాగంలో ఇప్పటికీ బలహీనమే. టీమిండియా బౌలర్లు మహ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఆసిస్ బౌలర్లు పాట్ కమ్మిన్స్, ఆడమ్ జంపా వంటివారు ఉన్నా ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించేలా సత్తాచాటడం లేదు. అందువల్లే బౌలింగ్ కంటే ధనాధన్ బ్యాటింగ్ పైనే సన్ రైజర్స్ ఆధారపడుతోంది. ఈ తీరు మారకుంటే ఎస్ఆర్‌హెచ్ గెలవడం చాలా కష్టమనే చర్చ క్రికెట్ వర్గాల్లో సాగుతోంది.



## వరల్డ్ ర్యాంకింగ్స్‌లో.. 127కు దిగజారిన

# భారత్ ఫుట్‌బాల్ జట్టు

## ఫలితాల సాధనలో పురుషుల టీమ్ విఫలం

**న్యూఢిల్లీ:** భారత్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు పరిస్థితి నానాటికి దిగజారుతోంది. ఏడాది కాలంగా అంతర్జాతీయ స్థాయి మ్యాచ్‌ల్లో ఆశించిన ఫలితాలు సాధించడంలో భారత్ పరుషల జట్టు విఫలమవుతోంది. ఈ నిరాశజనక ప్రదర్శన ప్రభావం ప్రపంచ ర్యాకింగ్స్‌లో భారత్ జట్టుపై చూపించింది. తాజాగా విడుదల చేసిన ప్రపంచ ఫుట్‌బాల్ ర్యాకింగింగ్స్‌లో భారత్ జట్టు 127వ స్థానానికి పడిపోయింది. క్రితం సారి భారత్ జట్టు 126వ స్థానంలో ఉంది. ఇటీవల షిల్లాంగ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన ఆసియా కప్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకుంది. తమ కంటే మెరుగైన స్థానంలో ఉన్న భారత్ జట్టుతో మ్యాచ్‌ను 0-0తో డ్రా చేసుకోవడం బంగ్లాదేశ్ జట్టుకు కలిసొచ్చింది. ర్యాంకింగ్స్‌లో బాంగ్లాదేశ్ రెండు స్థానాల పురోగతి సాధించి 183వ ర్యాంకులో నిలిచింది. అలాగే ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ప్రస్తుత విశ్వవిజేత అర్జెంటీనా టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, స్పెయిన్ ఒక స్థానం మెరుగుపరచుకుని 2వ ర్యాంక్‌కు చేరుకుంది. ఇక ఫ్రాన్ ఒక స్థానం పడిపోయి 2వ ర్యాంక్‌లో నిలిచింది. ఇప్పటికే 2026 ప్రంచ కప్ టోర్నీకి అర్హత సాధించిన ఆసియా దేశాలు జపాన్ 15వ స్థానంలో, ఇరాన్ 18వ స్థానంలో ఉన్నాయి. కాగా గత ఏడాది జూన్‌లో భారత్ స్టార్ ప్లేయర్ సునీల్ ఛెత్రి అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుండి వీడ్కోలు తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. ఫలితంగా సునీల్ జట్టుకు గుడ్ బై చెప్పిన తరువాత భారత్ ప్రదర్శన తీసికట్టుగా మారింది. దాంతో గత నెలలో సునీల్ రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుని మళ్లీ జాతీయ జట్టులోకి వచ్చాడు. బంగ్లాదేశ్ మ్యాచ్, అంతకు ముందు మాల్దీవులతో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్ జట్టుకు సునీల్ నాయకత్వం వహించాడు. కొత్త కోచ్ మనోలో మార్క్వెజ్ వచ్చాక భారత్ జట్టు ఆడిన 13 మ్యాచ్‌ల్లో ఒక్క దాంట్లో మాత్రమే విజయం సాధించింది. భారత్ 1996లో తమ అత్యుత్తమ ర్యాంక్ 94ను సాధించింది. ఆ తర్వాత టీమిండియా తమ అత్యుత్తమ ర్యాంక్‌ను అధిగమించడంలో విఫలమవుతోంది.

# పాకిస్థాన్‌కు భారీ జరిమానా

## ఇప్పటికే వరుస ఓటములతో పరాభవం



**ఢిల్లీ:** వన్డే సిరీస్‌ను కోల్పోయిన బాధలో ఉన్న పాకిస్తాన్‌కు మరో భారీ షాక్ తగిలింది. పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం న్యూజిలాండ్ పర్యటనలో ఉంది. అయితే పాక్ జట్టుకు ఏదీ కలిసిరావడంలేదు. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను 41తో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తరువాత వన్డే సిరీస్‌లోనూ వరుసగా మ్యాచ్‌లు ఓడిపోతోంది. దీనికి సంబంధించి ఇప్పటికే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే పాక్ కోల్పోయింది. సిరీస్‌ను కోల్పోయిన బాధలో ఉన్న పాకిస్తాన్ ఐసిసి షాక్ తగిలింది. రెండో వన్డేలో పాకిస్తాన్ జట్టు స్లో ఓవర్‌రేటును కొనసాగించింది. నిర్ణీత సమయంలో ఓవర్ల కోటాను పూర్తి చేయనందుకు మ్యాచ్ రిఫరీ పాక్ జట్టుకు మ్యాచ్ ఫీజులో 5 శాతం ఫైన్ పడింది. పాకిస్తాన్ నిర్ణీత సమయానికి కన్నా ఓ ఓవర్ తక్కువగా వేసింది. పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ నేరాన్ని అంగీకరించాడు. శిక్షను అంగీకరించాడు. దీంతో అధికారిక విచారణ అవసరం లేదని ఐసిసి గురువారం ధృవీకరించింది.

# ఇంగ్లండ్‌కు వరుస షాక్‌లు

## టీమిండియాతో టెస్టు సిరీస్‌కు కష్టాలు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. టీమిండియాతో టెస్టు సిరీస్‌కు సన్నద్ధమవుతున్న ఇంగ్లీష్ జట్టును కష్టాలు వెంటాడుతున్నాయి. టీమిండియాతో స్వదేశంలో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ క్రికెట్ జట్టును గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే స్టార్ పేసర్ మార్క్ వుడ్, స్టోక్స్ సేవలకు దూరమైన ఇంగ్లండ్ తాజాగా మరో ఫాస్ట్ బౌలర్ ఈ జాబితాలో చేరాడు. ఓలీ స్టోన్ గాయం కారణంగా భారత్‌తో సిరీస్‌కు దూరం కానున్నాడు. ఈ విషయాన్ని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ధృవీకరించింది. స్టోన్ ఇంగ్లండ్ తరపున ఇప్పటి వరకూ ఐదు టెస్టులు ఆడాడు. గత వేసవిలో ఇంగ్లండ్ జట్టులో రెగ్యులర్‌గా స్టోన్ ఉన్నాడు. అయితే గత నెలలో అతడి కుడి మోకాలికి గాయమైంది. దీంతో రాబోయే 14 వారాల పాటు ఆటకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి తప్పడం లేదు. కానీ భారత్-ఇంగ్లండ్ మధ్య సిరీస్ అగస్టు 4తో ముగియనుంది. మరోవైపు కెప్టెన్ బెన్ స్టోక్స్ ఫిట్‌నెస్ కూడా ఇంగ్లండ్ జట్టును కలవరపెడుతోంది. స్టోక్స్ ప్రస్తుతం తొడకండరాల గాయంతో బాధపడుతున్నాడు. గత ఏడాది చివరిలో తన గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. దీంతో అతడు ఇంకా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. ఈ పరిస్థితుల్లో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియాతో తలపడటంపై ఇంగ్లండ్ జట్టు కలవరపాటుకు గురవుతోంది.

# వరల్డ్ బాక్సింగ్ కప్..

# సెమీఫైనల్లోకి భారత్ బాక్సర్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ కప్-2025 భారత్ బాక్సర్లు దూసుకుపోతున్నారు. బ్రెజిల్‌లో జరిగిన వేర్వేరు బరువు విభాగాల్లో మనీష్ రాథోడ్, హితేష్, అభినాష్ జామ్వాల్ ప్రత్యర్థులను చిత్తు చేస్తూ ఆధిపత్య విజయాలతో సెమీఫైనల్లోకి చేరుకున్నారు. బ్రెజిల్ జరుగుతున్న ప్రపంచ బాక్సింగ్ కప్ పురుషుల 65 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ అభినాష్ జర్మనీకి చెందిన డేనిస్ బ్రిల్‌ను ఏకగ్రీవ నిర్ణయంతో అలవోక విజయాన్ని సొంతం చేసుకున్నాడు. అలాగే 70 కిలోల విభాగంలో మరో భారత్ బాక్సర్ హితేష్ ఇటలీకి చెందిన గాబ్రియెల్ గైడి రోంటానిని అదే స్కోరుతో ఓడించాడు. ఇక 55 కిలోల విభాగం ఆస్ట్రేలియాకు చెందిన పారిస్ ఒలింపియన్ యూసుఫ్ చోదియాపై భారత్ జాతీయ ఛాంపియన్ మనీష్ రాథోడ్ విజయం సాధించాడు. మూడు రౌండ్లలో ఈ ఇద్దరు బాక్సర్లు హోరా హోరీగా సాగిన ఈ పోటీలో ఉభయులూ సమాన పాయింట్లు సంపాదించారు. దీంతో ఇందులో చూపించిన ప్రతిభ ఆధారంగా ముగ్గురు న్యాయ నిర్ణేతలు మనీష్ గెలుపొందినట్లు ప్రకటించారు. సెమీ ఫైనల్‌లోలన రాథోడ్ కజకిస్తాన్‌కు చెందిన నూర్సుల్తాన్ అల్టిన్‌బెక్‌తోను, హితేష్ మకాన్ ట్రోర్‌తోను, జమ్వాల్ ఇటలీకి చెందిన జియాన్‌లుయిగి మలంగాతో తలపడనున్నారు.

# వాణిజ్యం

# ఇన్వెస్టర్లకు రూ.9.5 లక్షల కోట్లు లాస్

**ముంబై, ఏప్రిల్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లనుంచి ప్రతికూల సంకేతాలతో భారీ నష్టాలను చవిచూశాయి. ట్రంప్ విధించిన టారిఫ్‌ల కారణంగా వాణిజ్య యుద్ధ భయాలు గురువారం అమెరికా మార్కెట్లతో పాటు శుక్రవారం ఆసియా మార్కెట్లనూ కుదిపేశాయి. ముఖ్యంగా మెటల్, ఐటి, ఫార్మా స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో సెన్సెక్స్ 900 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 23 వేల దిగువకు చేరింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9.5 లక్షల కోట్లు క్షీణించి రూ.403 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు క్షీణించి 75,364.69 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 345.65 పాయింట్లు నష్టపోయి 22,904 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.22గా ఉంది. టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, అదానీ పోర్ట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. వివిధ దేశాల నుంచి అమెరికా చేసుకునే దిగుమతులపై సుంకాలు విధించడం ద్వారా వాణిజ్య యుద్ధానికి తెరతీశారు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.



ఇప్పటికే కెనడా టారిఫ్‌లను ప్రకటించగా, చైనా, యూరోపియన్ యూనియన్ దేశాల ప్రతీకార సుంకాలకు సిద్ధమవుతున్నాయి. వాణిజ్య యుద్ధాలు ప్రపంచ ఆర్థికంగా ప్రభావం చూపుతాయని, దాని ప్రభావం భారత్‌పైనా ఉంటుందన్న ఆందోళనలు మన మార్కెట్‌లను పడేశాయి. ప్రతీకార సుంకాల మూలంగా అగ్రరాజ్యం మాంద్యంలోకి వెళుతుందన్న భయాలు నెలకొన్నాయి. ఫైనాన్షియల్, ఎఫ్ఎంసిజి షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్ 6శాతం, నిఫ్టీ ఫార్మా 4శాతంతో పాటు ఐటి, ఆటో, రియాల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి.

## భారీగా పెరగనున్న ఐఫోన్ ధరలు!

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం దెబ్బకు ఆపిల్ సంస్థ విలవిల్లాడనుంది. ఐఫోన్ ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోడల్‌ను బట్టి వీటి ధరలు 30-40శాతం వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఐఫోన్లు చైనాలో తయారవుతాయి. దీంతో ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లు వీటిపై పడతాయి. ఈ నేపథ్యంలో సంస్థ వీటిని భరించడమా, లేక వినియోగదారులపై మోపడమా అనేది యాపిల్ నిర్ణయించాల్సి ఉంది. చాలా మందికి అందుబాటులో ఉండే ఐఫోన్ 16 మోడల్ ధర 799 డాలర్లు అంటే రూ.68 వేలు. ఆపిల్ కనుక పన్నుల భారం వినియోగదారుల పైకి బదలాయిస్తే, ఇది 1,142 డాలర్లకు అంటే రూ.97వేలకు చేరవచ్చని అంచనా. ఇక ప్రీమియం మోడల్ ఐఫోన్ 16 ప్రోమ్యాక్స్ 2,300 డాలర్లకు అంటే రూ.2లక్షలకు చేరవచ్చు. గతంలో ఆపిల్ అదనపు పన్నులు తప్పించుకొనేందుకు ప్రత్యేక మినహాయింపులు పొందింది. కానీ ఈ సారి అనేవీ లభించేలా లేవు. అమెరికా వ్యాపారసంస్థలు చైనా నుంచి తమ ఫ్యాక్టరీలను తరలించేలా ఒత్తిడి పెంచేందుకు ట్రంప్ అదనపు పన్నులు విధించారు. ఇప్పటికే ఐఫోన్ల విక్రయాలు ప్రధాన మార్కెట్లలో అనుకున్న స్థాయిలో లేవు. దీనికి తోడు తాజా పన్నుల కారణంగా ధరలు పెరిగితే, వాటిపై మరింత ప్రతికూల ప్రభావం పడొచ్చు. దీంతో కస్టమర్లు ఇతర ఆప్షన్లపై దృష్టిపెట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆపిల్ ప్రధాన పోటీదారు శాంసంగ్ లబ్ధిపొందే అవకాశం ఉంది.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ఢంకా మోగించిన విషయం విదితమే. అమెరికాకు దిగుమతయ్యే ప్రతి వస్తువుపైనా కనిష్టంగా 10శాతం నుంచి గరిష్టంగా 49శాతం వరకు సుంకాలు విధించారు. మనదేశంపై 26శాతంతో విరుచుకుపడ్డారు. చైనాపై 34శాతం బాదేశారు. ఐరోపా దేశాలపై 20 శాతం విధించారు.


## ఫార్మా స్టాక్ డీలా

**ముంబై, ఏప్రిల్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో కొనసాగాయి. ఈ నేపథ్యంలో ఫార్మా స్టాక్స్ కూడా నష్టాల్లోకి జారుకున్నాయి. త్వరలో ఫార్మా ఉత్పత్తులపై సుంకాలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతో నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ ఏకంగా 4.2శాతం పతనమైంది. ఇంట్రాడేలో 20,521.70 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై ఇప్పటికే సుంకాల్ని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ త్వరలో ఫార్మా ఉత్పత్తులు, సెమీ కండక్టర్లపై కూడా పన్ను విధిస్తానని వ్యాఖ్యానించారు. ఫార్మా ఒక ప్రత్యేక వర్గం అని పేర్కొన్న ట్రంప్ ఈ రంగంపై టారిఫ్ అంశం పరిశీలనలో ఉందని తెలిపారు. త్వరలో దీనిపై ప్రకటన వెలువడనుందని పేర్కొన్నారు. పరస్పర సుంకాల్లో ఫార్మాకు మినహాయింపు లభించిందన్నకారణంతో గురువారం ఔషధ రంగ స్టాక్స్ తాజా ప్రకటనతో కుదేలవుతున్నాయి. అరబిందోఫార్మా 6.25శాతం, ఐపిసిఎ లేబొరేటరీస్ 6.51శాతం, లూపిన్ 5.35శాతం, బయోకాన్ 5.05శాతం నష్టపోయాయి. సిప్లా, దివీస్ లేబోరేటరీస్, డాక్టర్‌రెడ్డీస్, సన్‌ఫార్మా షేర్లు దాదాపు 3శాతంమేర నష్టాల్లో ట్రేడయ్యాయి.



## బిలియనీర్లకు రూ.17 లక్షల కోట్ల నష్టం

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల దెబ్బకు అంతర్జాతీయంగా అనేక ఎక్స్ఛేంజీ మార్కెట్లు కుదేలైన విషయం విదితమే. అటు అమెరికా మార్కెట్లు కూడా భారీగా పతనమయ్యాయి. ఈ ఎఫెక్ట్ బిలియనీర్లపైనా తీవ్రంగానే పడింది. ప్రపంచవ్యాప్తంగా 500 మంది కుబేరుల మొత్తం సంపద 208 బిలియన్ డాలర్లు కరిగిపోయింది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.17 లక్షల కోట్లకు పైమాటే. సంపన్నుల సంపద ఈ స్థాయిలో తరగడం గత దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి. ట్రంప్‌నకు అత్యంత సన్నిహితుడైన ఎలాన్ మస్క్ ఆస్తి కూడా భారీగా తగ్గడం విశేషం. ఈ జాబితాలో అత్యధికంగా నష్టపోయింది మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్. ఆయన సంపద ఏకంగా 17.9 బిలియన్ డాలర్ల మేర ఆవిరైంది. జుకర్‌బర్గ్ మొత్తం సంపదలో ఈ నష్టం 9శాతానికి సమానం. ఇక అమెజాన్ షేర్లు 9శాతం మేర కుంగాయి. 2022 ఏప్రిల్ తర్వాత ఈ కంపెనీ షేర్లు ఇంత భారీగా తగ్గడం ఇదే తొలిసారి. దీంతో సంస్థ అధినేత జెఫ్ బెజోస్ వ్యక్తిగత నికర సంపద 15.9 బిలియన్ డాలర్లు తరిగి పోయింది.



టెస్లా షేర్లు 5.5శాతం మేర తగ్గడంతో ఎలాన్ మస్క్ సంపద 11 బిలియన్ డాలర్లు మేర కరిగిపోయింది. డెల్ సిఇఒ మైఖేల్ డెల్ సంపద 9.53 బిలియన్ డాలర్లు, ఒరాకిల్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ల్యారీ ఎలిసన్ ఆస్తి 8.1 బిలియన్ డాలర్ల మేర తగ్గింది. ఎన్విడియా సిఇఒ జేసెన్ హువాంగ్‌కు 7.36 బిలియన్ డాలర్లు, గూగుల్ మాజీ సిఇఒ ల్యారీ పేజ్‌కు 4.79 బిలియన్ డాలర్లు, గూగుల్ సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్‌కు 4.46 బిలియన్ డాలర్ల మేర నష్టం వాటి ల్లింది. ఫ్రాన్స్ సంపన్నుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద 6 బిలియన్ డాలర్లు తరిగిపోయిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ సూచి వెల్లడించింది.

# బ్యాంకుల ఎఫ్‌డి రేట్లలో కోత

**ముంబై, ఏప్రిల్ 4:** గత కొన్ని నెలలుగా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీరేట్లను అందించిన బ్యాంకులు, ఇప్పుడు రేట్లు తగ్గించడం మొదలుపెట్టాయి. ప్రముఖ బ్యాంకులు ఇప్పటికే వడ్డీ రేట్లను సవరించాయి. ప్రైవేటు రంగ బ్యాంకింగ్ దిగ్గజంహెచ్‌డిఎఫ్‌సి సవరించిన వడ్డీరేట్లు అమల్లోకిరాగా, ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అమృత్ కలశ్ పేరిట అందిస్తున్న స్పెషల్ డిపా జిట్ స్కీమ్‌ను మార్చి 31తో నిలిపివేసింది. 2023 ఏప్రిల్‌లో 400 రోజుల కాలపరిమితితో ఈ డిపాజిట్ స్కీమ్‌ను అందిస్తున్న విషయం విదితమే. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ వచ్చే వారం భేటీ కాబోతోంది. 7వతేదీన ఈ భేటీ ప్రారంభమైన 9వ తేదీన నిర్ణయం వెలువడనుంది. రెండునెలల క్రితం జరిగిన ఎంపిసీ భేటీలో 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లను తగ్గించిన ఆర్‌బిఐ, వృద్ధికి ఊతం ఇచ్చే ఉద్దేశంతో మరోమారు రెపో రేటును తగ్గించే అవకాశం ఉందనన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు రంగ బ్యాంకులైన హెచ్‌డిఎఫ్‌సి, ఎస్ బ్యాంకు, పంజాబ్ అండ్ సింధ్, బంధన్ బ్యాంకులు ఎఫ్‌డి రేట్లను సవరించాయి.



హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రెండు ఎంపిక చేసిన కాలవ్యవధులపై ఎఫ్‌డి రేట్లను తగ్గించింది. 35 నెలల కాలవ్యవధి కలిగిన ఎఫ్‌డిపై 35 బేసిస్ పాయింట్లు, 55 నెలల ఎఫ్‌డిపై 40బేసిస్ పాయింట్లు మేర కోత పెట్టింది. ఇకపై ఈ రెండు కాల వ్యవధులపై రూ.3 కోట్లలోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్టంగా 7శాతం మాత్రమే వడ్డీ లభించనుంది. సీనియర్ సిటిజన్లకు 50బేసిస్ పాయింట్లు అదనం. 21 నెలల కాలవ్యవధిపై మాత్రం అత్యధికంగా 7.25 శాతం వడ్డీని అందిస్తోంది. ఎస్‌బ్యాంకు కూడా ఎంపిక చేసిన కాలవ్యవధులపై 0.25శాతం వడ్డీరేట్ల లో కోత పెట్టింది. 12 నుంచి 24 నెలల మధ్య ఇంతకుముందు 8శాతం వడ్డీని అందించగా, ఇకపై 7.75శాతం మాత్రమే ఆఫర్ చేయనుంది. పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకు స్పెషల్ ఎఫ్‌డిలపై అందిస్తున్న వడ్డీరేట్లలో కోత పెట్టి వాడి గడువును ఈ యేడాది జూన్ 30 వరకు పొడిగించింది. సవరించినరేట్లు అమల్లోకి వచ్చాయి. 333, 555 రోజుల ఎఫ్‌డిలను నిలిపివేసింది. 444 రోజుల కాలవ్యవధిపై వడ్డీరేటును 7.30శాతం నుంచి 7.10శాతానికి, 777 రోజుల కాలవ్యవధిపై 0.75శాతం వడ్డీని తగ్గించి 6.50 శాతానికి, 999రోజుల కాలవ్యవధి డిపాజిట్లపై 30బేసిస్ పాయింట్లు కోతపెట్టి 6.35 శాతానికి పరిమితం చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.